बालभारती
हीरक महोत्सव

# చరిత్ర మరియు పౌరశాస్త్రం

## ఆరవ తరగతి



Tele MANAS
National Tele Mental Health Programme
14416

# టెలీ మానస్ హెల్ప్ లైన్

**Tele-MANAS (Tele Mental Health Assistance and Networking Across States)**

**(14416/1800-89-14416)**

జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం క్రింద టెలీ-మానస్ అను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం అక్టోబర్ 2022 నుంచి మహారాష్ట్ర రాష్ట్రంలో అమలు చేయబడుతుంది. టెలీ-మానస్ కార్యక్రమం కింద హెల్ప్ లైన్ నంబర్ 14416 ద్వారా ఉచిత 24×7 ఏకీకృత మరియు సమగ్ర మానసిక ఆరోగ్య సేవలు అందించబడతాయి. ఇందులో వివిధ మానసిక సమస్యలకు నిపుణుల ద్వారా చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించబడతాయి. టెలీ-మానస్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిన తరువాత మీరు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుంది. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎలాంటి సందేహాలు, సంకోచాలు లేకుండా ఈ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసి (కాల్ చేసి) చెప్పండి. మార్గదర్శనం పొందండి. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఇతరులను కూడా సహాయం కోరమని చెప్పండి.

# మనోదర్పణ్

మనోదర్పణ్ (8448440632) ఈ సేవ ఉచిత చరవాణి సేవ జూలై 2020 నుంచి శిక్షా మంత్రాలయం ద్వారా జాతీయ శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్ లోని మనోదర్పణ్ కక్ష్య ద్వారా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మానసికశాస్త్ర మార్గదర్శనం మరియు సహాయం అందించడానికి ఉదయం 8 గంటలనుంచి సాయంత్రం 8 గంటల సమయంలో వారంలోని అన్ని రోజుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం, కౌన్సెలింగ్ పొందడానికి ఈ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్ చేయవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ, మహారాష్ట్ర, పుణె రూపొందించిన
పాఠ్యప్రణాళిక ప్రకారం తయారుచేయబడి, వారి ద్వారా ధ్రువీకరించబడింది.
ప్రభుత్వ నిర్ణయ సంఖ్య : అభ్యాస్-2116/(ప్ర.సం. 43/16) ఎస్‌డి–4 తేది 25.04.2016 కు
లోబడి స్థాపించబడిన సమన్వయ సమితి తేది 19.05.2026 రోజున జరిగిన సభలో ఈ పాఠ్యపుస్తకాన్ని
2026-2027 విద్యా సంవత్సరం నుండి అమలులోనికి తీసుకురావడానికి ఆమోదం తెలుపబడినది.



# చరిత్ర మరియు పౌరశాస్త్రం

## ఆరవ తరగతి



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411 004.

ప్రక్కనున్న చదరంలోని క్యూఆర్ కోడ్ (QR CODE) ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేసినచో మీకు డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు పాఠ్యపుస్తకంలోని అంశాలకు సంబంధించిన దృశ్య, శ్రవణ, దృశ్య-శ్రవణ స్వరూపంలోని అధ్యయన-అధ్యాపన సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ముద్రణ:
2026

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె-411004.

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. ఈ పుస్తకము నందలి ఏ భాగమును సంచాలకులు, మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ వారి లిఖిత అనుమతి లేకుండా ఉటంకించటం చేయరాదు.

## చరిత్ర సమితి

డా. శుభాంగన అత్రె, అధ్యక్షులు
శ్రీ. కిశోర్ పాటిల్, సభ్యులు
సౌ.ముగ్ధ లేలే, సభ్యులు
డా. శివాని లిమయె, సభ్యులు
శ్రీ. పంకజ్ శిందే, సభ్యులు
డా. అనుజ శిందే, సభ్యులు
శ్రీ. అరుణ్ ఇంగలే, సభ్యులు
శ్రీమ. సుమన్ గాయక్వాడ్, సభ్యులు
శ్రీ. తారాచంద్ర ఆవలే, సభ్యులు
శ్రీ. కుశల్‌కుమార్ సమరీత్, సభ్యులు
శ్రీ. విక్రమ్ అడసూళ్, సభ్యులు
శ్రీ. ప్రశాంత్ శేవతకర్, సభ్యులు
శ్రీ సుహాస్ ధస్, సభ్యులు
డా. సచిన్ డేంగళే, సభ్యులు
శ్రీ. నీలేశ్ బన్కర్, సభ్యులు
శ్రీ. శ్రీకాంత్ బాపట్, సభ్యులు
శ్రీ. సోమేశ్ శర్మ, సభ్యులు
శ్రీ. నినాద్ తెండుల్కర్, సభ్యులు
డా. సిద్ధార్థ్ జాధవ్, సభ్యులు
డా. విజయ్ మానె, సభ్యులు
శ్రీ. శంకర్ ఖరాత్, సభ్యులు
డా. ప్రశమ్ కోల్తే, సభ్యులు
డా. రాజానంద్ పట్టేబహాదూర్, సభ్యులు
డా. నళిని వాఘ్మరే, సభ్యులు
శ్రీ. రామేశ్వర్ లోట్కే, (పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
శ్రీ. అరుణ్ జాధవ్, (పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
శ్రీమతి వర్షా సరోదే, (సభ్య కార్యదర్శి)

## పౌరశాస్త్ర సమితి

డా. హర్షద్ భోస్లే, అధ్యక్షులు
డా. ప్రియ ఇంరుఖ్కర్, సభ్యులు
శ్రీ. అవినాశ్ బగాడే, సభ్యులు
శ్రీ. చంద్రహాస్ హిప్పర్కర్, సభ్యులు
శ్రీ. ప్రశాంత్ జోషి, సభ్యులు
ప్రొ. సునిత దళవి, సభ్యులు
శ్రీ. శామ్ రావూత్, సభ్యులు
డా. శివాజీ రేణాపురె, సభ్యులు
శ్రీ. కృష్ణ రోకడే, సభ్యులు
శ్రీమతి అంజలి ధమాల్, సభ్యులు
శ్రీ. శివాజీ కరాళే, సభ్యులు
డా. రాజేశ్ పానడే, సభ్యులు
శ్రీ. బాలూ భోస్లే, సభ్యులు
డా. సుచిత్ర ఫౌగరే-కాట్కర్, సభ్యులు
డా. వెంకటేశ్ ఖరాత్, సభ్యులు
డా. జ్యోతి బువా, సభ్యులు
డా. ప్రభాకర్ లోండే, సభ్యులు
డా. నందకిశోర్ బోకాడే, సభ్యులు
శ్రీ నారాయణ్ ముద్గల్వాడ్, సభ్యులు
శ్రీ దత్తాత్రయ రాఠోడ్, సభ్యులు
డా. బాలాసాహెబ్ కిల్చే, సభ్యులు
శ్రీ. రవీంద్ర జిందే, సభ్యులు
డా. సంహిత జోషి, సభ్యులు
డా. నేహా ఆగాశే, సభ్యులు
శ్రీమతి వర్షారాణి భోసలే, (పాఠ్యప్రణాళిక సమన్వయకులు)
శ్రీమతి వర్ష సరోదే, సభ్య కార్యదర్శి

## మౌలిక సమితి సభ్యులు

డా. మహేశ్వర్ కళలావే
శ్రీ. ప్రశాంత్ దివేకర్
శ్రీ. మోహన్ శేటే
శ్రీమతి ప్రతిమ గుప్తే

## సమీక్షకులు

డా॥ మంజిరి భాలేరావ్
చరిత్ర
(నాణ్యత నిపుణులు)

అడ్వకేట్ జయశ్రీ ఆహ్వాడ్
(నాణ్యత నిపుణులు)

డా॥ సంజ్యోత్ ఆప్టే
పౌరశాస్త్రం
(నాణ్యత నిపుణులు)

డా॥ శర్మిష్ట ఓక్
(CWSN నిపుణులు)

## రచయితలు

డా॥ ప్రియా గోహాడ్
డా॥ పరిమల్ సుధాకర్
ప్రొ. శివాజీ మోటేగావర్

## సంయోజకులు

శ్రీమతి వర్షా సరోదే (ప్ర. విశేషాధికారి)
చరిత్ర మరియు పౌరశాస్త్రం, పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

## అనువాదం, సమీక్ష

శ్రీ. బొడ్డు శంకర్
శ్రీ. మల్లేశం బేతి

## సంయోజకులు :

డా. శ్రీమతి తులసీ భారత్‌భూషణ్
విశేషాధికారిణి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

శ్రీ భూమనపల్లి విజయభాస్కర్ రెడ్డి
సహాయ విశేషాధికారి తెలుగు (వి.క.),
పాఠ్యపుస్తక సంస్థ, పుణె.

ముఖచిత్రం - చిత్రకారులు : శ్రీ. దేవదత్త బలక్వడే

అక్షర కూర్పు : విజయ్ ఆర్ట్ ప్రింటర్స్, పుణె

కాగితం : 70 జి.ఎస్.ఎమ్. క్రీమ్‌వోవ్

ముద్రణాదేశం :

ముద్రకులు :

## నిర్మితి

శ్రీమతి మిథాలి శితప్
I/C ముఖ్య నిర్మితి అధికారి

శ్రీ శశాంక్ కణికదళె
నిర్మితి అధికారి

## ప్రకాశకులు

శ్రీ హేమంత్ వ. బాబర్
I/C నియంత్రకులు
పాఠ్యపుస్తక నిర్మితి సంస్థ, ప్రభాదేవి, ముంబయి - 25

## భారత సంవిధానము

ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ** నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**, భావము, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**, అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును** చేకూర్చుటకు; మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను, అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**, పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని, ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ, ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష ప్రాంతీయతత్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణార్ద్రత.

హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్ధ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టికృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరంకృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ 6 నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే

భారత – భాగ్యవిధాతా

పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,

ద్రావిడ, ఉత్కల, బంగ,

వింధ్య, హిమాచల, యమునా, గంగా,

ఉచ్ఛల జలధితరంగ,

తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,

గాహే తవ జయగాథా,

జనగణ మంగలదాయక జయ హే,

భారత – భాగ్యవిధాతా

జయ హే, జయ హే, జయ హే,

జయ జయ జయ, జయ హే

# ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# राज्यगीत

जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।धृ।।

भिती न आम्हा तुझी मुळी ही गडगडणाऱ्या नभा
अस्मानाच्या सुलतानीला जबाब देती जिभा
सह्याद्रीचा सिंह गर्जतो शिव शंभू राजा
दरी दरीतून नाद गुंजला महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा ।।१।।

काळ्या छातीवरी कोरली, अभिमानाची लेणी
पोलादी मनगटे खेळती, खेळ जीवघेणी
दारिद्र्याच्या उन्हात शिजला
निढळाच्या घामाने भिजला
देश गौरवासाठी झिजला
दिल्लीचे ही तख्त राखितो, महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा, गर्जा महाराष्ट्र माझा
जय जय महाराष्ट्र माझा ।।२।।

# ప్రస్తావన

'జాతీయ పాఠ్యప్రణాళిక 2020' ప్రకారం 'మహారాష్ట్ర రాష్ట్ర పాఠశాల విద్యా పాఠ్యప్రణాళిక 2026' తయారు చేయబడింది. ప్రభుత్వం ఆమోదించిన ఈ పాఠ్యప్రణాళిక అమలు 2026-27 విద్యా సంవత్సరం నుండి క్రమంగా ప్రారంభమైంది. ఈ పాఠ్యప్రణాళికలో మూడవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు చరిత్ర మరియు పౌరశాస్త్రం విషయాలను 'మన చుట్టూ ఉన్న ప్రపంచం, భాగం-2' లో చేర్చడం జరిగింది. ఆరవ తరగతి నుండి చరిత్ర మరియు పౌరశాస్త్రానికి ప్రత్యేక పాఠ్యపుస్తకాలు ఉంటాయి. ఈ పాఠ్య పుస్తకాన్ని మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము.

భారతీయ జ్ఞాన సంప్రదాయం, పంచకోశం, 21 వ శతాబ్దపు నైపుణ్యాలు, బహుళవిషయ విధా నం, చురుకైన విద్యార్థి కేంద్రిత అభ్యసన-బోధన ప్రక్రియ వంటి విస్తృత దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పాఠ్య పుస్తకాన్ని తయారు చేయడం జరిగింది. ప్రాథమిక విద్య యొక్క ఈ దశలో విద్యార్థులలో పెంపొందిచాల్సిన అధ్యయన ఫలితాలకు అనుగుణంగా, పాఠంలోని వివిధ కృత్యాలు, అధ్యయన అనుభవాలు మరియు ఉపక్రమాలు వంటి వాటిని వినూత్నంగా రూపొందించడం జరిగింది. విద్యార్థులలో అధ్యయన ఫలితాలను చొప్పించడమే జాతీయ విద్యా విధానం యొక్క ప్రధాన లక్ష్యం. అందువలన ఈ పాఠ్య పుస్తకంలో దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది.

చరిత్ర విభాగంలో 'ప్రాచీన భారతదేశ చరిత్ర' ఇవ్వబడింది. మన సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించడం దాని ద్వారా సామాజిక సమైక్యతకు సంబంధించిన అవగాహన పెంపొందించడం దీని ఉద్దేశం.

ప్రాచీన భారతదేశ చరిత్ర మానవ పరిణామం, సంస్కృతి అభివృద్ధి మరియు గొప్ప నాగరికత సంప్రదాయానికి సాక్షిగా నిలిచింది. ఈ పాఠ్యపుస్తకంలోని చరిత్ర విభాగంలో భౌతిక ఆధారాలు, శిలాశాసనాలు, నాణేలు, సాహితీ గ్రంథాలు, విదేశీ యాత్రికుల యాత్రా వర్ణనలు వంటి చారిత్రక ఆధారాల ననుసరించి ప్రాచీన భారతదేశ చరిత్రను ఎలా ఆవిష్కరించవచ్చో సవివరంగా సమీక్షించబడింది. రాతి యుగంనాటి సంచార జీవనం నుండి స్థిర వ్యవసాయం, నివాసాలు మరియు పట్టణ సంస్కృతి వరకు జరిగిన ప్రస్థానాన్ని ఈ పాఠ్యపుస్తకంలో ప్రస్తావించబడింది. హరప్పా సంస్కృతి, వేదకాలం, మహాజనపదాల ఆవిర్భావం, మౌర్య, శుంగ, శాతవాహన, గుప్త మొదలైన వివిధ రాజవంశాల రాజకీయ, సామాజిక మరియు ఆర్థిక చరిత్రను సరళంగా మరియు అభ్యాసపూర్ణ పద్ధతిలో కూర్పు చేయడం జరిగింది. ఈ కాలంలోని పరిపాలన, ఆర్థిక వ్యవస్థ మరియు సమాజ నిర్మాణం వాటి పరస్పర సంబంధం స్పష్టం చేయబడింది. అదేవిధంగా కళలు, నిర్మాణాలు, సాహిత్యం, విజ్ఞానం, గణితం, ఆయుర్వేదం, తత్వజ్ఞానం మరియు మతం వంటి సాంస్కృతిక అంశాల ద్వారా ప్రాచీన భారతదేశ సంస్కృతి యొక్క విశిష్టతలను వెల్లడి చేయడం జరిగింది. ప్రాచీన భారతదేశ ప్రభావం కేవలం భారత ఉపఖండానికే పరిమితం కాకుండా ఆసియా మరియు మిగిలిన ఇతర ప్రాచీన ప్రపంచానికి ఎలా విస్తరించిందో కూడా ఆలోచించడం జరిగింది. వాణిజ్యం, మతం, కళలు మొదలైన వాటి ద్వారా చైనా, ఆగ్నేయ ఆసియా, మధ్య ఆసియా మరియు మధ్యధరాప్రాంతాలతో భారతదేశానికి ఉన్న సంబంధాలు వివరించబడ్డాయి. పాఠ్య పుస్తకం సంభాషణాభరితంగా తయారు చేసే ప్రయత్నం చేస్తున్నపుడు విభిన్న చిత్రాల మాధ్యమాల ద్వారా విద్యార్థులను అధిక క్రియాశీలురుగా తయారు చేసే ఒక ప్రయత్నం కూడా జరిగింది. విద్యార్థులలో చరిత్ర పట్ల ఉత్సుకతను కలిగించడం, గతంపై వారి అవగాహనను పెంచడం మరియు భారతదేశపు గొప్ప వారసత్వం గురించి వారికి తెలియజేయడం ఈ పాఠ్యపుస్తకం యొక్క ప్రాథమిక లక్ష్యం.

పౌరశాస్త్ర విభాగంలో 'స్థానిక ప్రభుత్వ సంస్థల' గురించి నేర్చుకునేటప్పుడు, అభివృద్ధి ప్రణాళికలలో స్థానిక ప్రజల భాగస్వామ్యం, మహిళల భాగస్వామ్యం మరియు వారి భాగస్వామ్యం వల్ల కలిగే మార్పుల గురించి ప్రస్తావించబడింది. మన దేశ పరిపాలన రాజ్యాంగ, చట్టాలు మరియు నిబంధనల ప్రకారం జరుగుతుందని విద్యార్థులకు సరళమైన భాషలో చెప్పబడింది. పాఠంలోని చిత్రాలలో ఇవ్వబడిన సమాచారం విద్యార్థుల అధ్యయనాన్ని మరింత ప్రభావవంతంగా చేయగలుగుతుంది. ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు ఇవ్వబడ్డాయి. బోధన అత్యధికంగా కృతి ప్రధానం చేయడానికి ఉపక్రమాలు ఇవ్వబడినవి. ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనే విజ్ఞానవంతులైన పౌరులను తయారు చేయడానికి ఈ పాఠంలోని విషయం ముఖ్యమైనది అవుతుంది.

పాఠ్యపుస్తకం సాధ్యమైనంత దోషరహితంగా మరియు అత్యున్నత నాణ్యతతో ఉండేలా చూసేందుకు మహారాష్ట్ర నలుమూలలనుండి ఎంపిక చేసిన ఉపాధ్యాయులతో పాటు కొంత మంది విద్యావేత్తలు మరియు విషయ నిపుణులచే దీనిని సమీక్షించడం జరిగింది. అందిన సూచనలు మరియు అభిప్రాయాలను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత ఈ పాఠ్యపుస్తకానికి తుది రూపం ఇవ్వబడింది. సంస్థ చరిత్ర విషయ సమితి మరియు పౌరశాస్త్ర విషయ సమితి సభ్యులు, రచయితలు మరియు చిత్రకారులు ఈ పాఠ్యపుస్తకాన్ని ఎంతో శ్రద్ధతో తయారు చేశారు. సంస్థ వారందరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తుంది.

విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు ఈ పాఠ్యపుస్తకాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాం.

చరిత్ర మరియు పౌరశాస్త్ర అధ్యయనాన్ని ఆనందదాయకంగా చేయుటకు శుభాకాంక్షలు!

(అనురాధ ఓక్)
**సంచాలకులు**
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్య పుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

పుణె
**తేది : 1 మే 2026**
**భారతీయ సౌరమాన తేది : వైశాఖం 11 శకం 1948,**
మహారాష్ట్ర దినోత్సవం

## పాఠాల వారిగా అధ్యయన ఫలితాలు

| క్ర.సం. | పాఠ్యప్రణాళిక సామర్థ్యాలు | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్య |
|---|---|---|---|
| పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-1 మానవ జీవనం యొక్క వివిధ అంశాలకు సంబంధించిన వనరులను అర్థం చేసుకొనుట మరియు అర్థవంతమైన వివరణ ఇవ్వడం. | | | |
| 1 | **చారిత్రక ఆధారాలు**<br>C1.1 మానవ జీవితంలోని చారిత్రక, సాంస్కృతిక, భౌగోళిక మరియు సామాజిక, రాజకీయ అంశాలను అర్థం చేసుకోవడానికి బహుళ సమాచార వనరులను (ప్రాథమిక మరియు ద్వితీయ) సేకరించును మరియు అర్థ వివరణ | • ప్రాచీన కాలంలో మానవ జీవనంలోని వివిధ అంశాలను అర్థం చేసుకోవడానికి చరిత్రయొక్క ఆధారాలను స్పష్టం చేసి తద్వారా వివిధ సమాచారాలను సేకరించును మరియు దాని అర్థ వివరణ గావించును. | 1, 2, 3, 4, 5, 6,7 |
| | | అ) ప్రాచీన చరిత్ర ప్రాథమిక ఆధారాలను చెప్పును. | 2,3,4,5,6,7 |
| | | బ) చరిత్ర యొక్క ఇతర ఆధారాలను తెలుపును. | 2,3,4,5,6,7 |
| | | ఇ) చరిత్ర యొక్క భౌతిక ఆధారాల పేర్లను చెప్పి సమాచారాన్ని అర్థం చేసుకొనును. | 2,3,4,5,6,7 |
| | | ఈ) చరిత్రయొక్క లిఖిత ఆధారాలను గుర్తించి మానవ జీవనం యొక్క వివిధ అంశాలను అర్థం చేసుకొనును. | 2,3,4,5,6,7<br>2,4,5,6,7 |
| | | ఉ) చరిత్ర మౌఖిక ఆధారాలను గుర్తించి సమాచారాన్ని అర్థం చేసుకొనును. | 2,3,4,5,6,7 |
| | | ఊ) చరిత్ర అధ్యయనం యొక్క వివిధ (భౌతిక/లిఖిత/మౌఖిక) ఆధారాలను వర్గీకరించును. | |
| | | • మహారాష్ట్రలోని వివిద త్రవ్వకాల ప్రదేశాలు, వారసత్వ ప్రదేశాలు, వస్తు ప్రదర్శన శాలల పేర్లను చెప్పి మహారాష్ట్ర మానచిత్ర పటంలో చూపించి వాటి వివరాలు తెలుపును. వాటిని కాపాడుట మరియు సంవర్ధనం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొనును మరియు మానవ జీవనంలోని వివిధ అంశాలను వాటికి గల పరస్పర సంబంధం జోడించును. | 5,6,7,13,14,15 |
| | | అ) మహారాష్ట్రలోని వివిధ త్రవ్వకపు ప్రదేశాలను, వారసత్వ స్థలాలను తెలిపి మహారాష్ట్ర మానచిత్రపటంలో చూపించును. | 13,14,15<br>13, 14 |
| | | ఆ) మహారాష్ట్రలోని వివిధ వస్తుప్రదర్శనశాలను సందర్శించి సమాచారాన్ని రాయును. | |
| | C-1.2 ఆశయం, పట్టికలు, ఆకృతులు, పటాల స్వరూపంలో ఇచ్చిన మానవ జీవితంలోని వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రదర్శించును మరియు విశ్లేషించును. | • సారాంశం, పట్టికలు, ఆకృతులు, పటాలను పరిశీలించి ప్రాచీన కాలంలోని మానవ జీవన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించును మరియు వర్గీకరించును. | 8, 9, 10, 11, 12, 13, 14, 15 |
| | | అ) మానవ జీవన అంశాల సంబంధించిన ఆశయసమచారాన్ని సేకరించి వర్గీకరించి అర్థం చేసుకొనును. | |
| | | ఆ) మానవ జీవన అంశాలకు సంబంధించిన సమాచారం ఆకృతుల సహాయంతో సంకలనం చేసి వర్గీకరించి అర్థం చేసుకొనును. | 8,9,14 |
| | | ఇ) నైసర్గిక మరియు చారిత్రక మానచిత్ర పటాలను పరిశీలించి మానవ జీవనంతో ముడివడిన చారిత్రక దృష్ట్యా ముఖ్యమైన స్థలాలను పటంలో చూపించును మరియు దాని ఆధారంగా సమాచారాన్ని సంకలనం చేసి వర్గీకరించి అర్థం చేసుకొనును. | 9,14,15 |
| | | ఈ) మానవ జీవనం యొక్క అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పట్టికల సహాయంతో సంకలనం చేసి వర్గీకరించి అర్థం చేసుకొనును. | 8,10,13,14,15 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-1 మానవ జీవనం యొక్క వివిధ అంశాలకు సంబంధించిన వనరులను అర్థం చేసుకొనుట మరియు అర్థవంతమైన వివరణ ఇవ్వడం.<br>CG-2 మానవ సంస్కృతిలోని నిరంతరత మరియు మార్పు ఈ ప్రక్రియల పరిశీలన కొన్ని ప్రత్యేక ఉదాహరణలు మరియు వాటి సందర్భాలు అలాగే కొన్ని చారిత్రక సంఘటనల సహాయంతో అన్వేషించుట. | | | |
| 2 | **మానవ పరిణామ దశలు**<br>C1.1 మానవ జీవితంలోని చారిత్రక, సాంస్కృతిక, భౌగోళిక మరియు సామాజిక, రాజకీయ అంశాలను అర్థం చేసు కోవడానికి బహుళ సమాచార వనరులను (ప్రాథమిక మరియు ద్వితీయ) సేకరించును మరియు అర్థ వివరణగావించును.<br>C2.1 భూతకాలంలో జరిగిన ముఖ్యమైన మార్పులు, వాటి వలన సమాజంపై జరిగిన స్పష్టమైన పరిణామాలను విశ్లేషించును. | • మహారాష్ట్రలోని వివిధ త్రవ్వకాల ప్రదేశాలు, వారసత్వ ప్రదేశాలు, వస్తు ప్రదర్శన శాలల పేర్లను చెప్పి మహారాష్ట్ర మానచిత్ర పటంలో చూపించి వాటి వివరాలు తెలుపును. వాటిని కాపాడుట మరియు సంవర్ధనం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొనును మరియు మానవ జీవనంలోని వివిధ అంశాలను వాటికి గల పరస్పర సంబంధం జోడించును. | 13,14,15<br>6, 15 |
| | | అ) మహారాష్ట్రలోని వివిధ వారసత్వ స్థలాలను మాన చిత్రపటంలో చూపి సమాచారాన్ని చెప్పును మరియు వాటిని కాపాడుకొనవలసిన ప్రాముఖ్యతను తెలుసు కొనును. | 10,11,12,13 |
| | | • ప్రాచీన కాలంలోని మానవ సంస్కృతి గురించిన సమాచారం ఆధారంగా వివిధ మార్పులను గుర్తించి ప్రాచీనభారతదేశ సాంస్కృతిక ప్రస్థానంపై జరిగిన పరిణామాన్నిస్పష్టం చేసి మానవ సంస్కృతిలో నిరంతర మార్పు ప్రక్రియలను అర్థం చేసుకొనును. | 9,10,16,17,18, |
| | | అ) వివిధ భౌగోళిక విశిష్టతలు ప్రాచీన భారతదేశ సాంస్కృతిక ప్రస్థానంపై చూపిన పరిణామాన్ని స్పష్టం చేయును. | 10,11,12,13,14 |
| | | ఆ) చరిత్ర పూర్వకాలం అను భావనను అర్థం చేసు కొని చరిత్ర పూర్వకాలం మరియు చారిత్రక కాలాలలో మానవ సంస్కృతి యొక్క పురోగతి మరియు పరివర్తనల గురించి వివరించును. | 110, 11, 13, 14, |
| | | • రాతియుగం మరియు తామ్రపాషాణ యుగం యొక్క అర్థం మరియు సమాచారం చెప్పి ఆ కాలంలోని మానవజీవనంలోని మార్పువ వలన సమాజంపై జరిగిన పరిణామాన్ని అర్థం చేసుకొనును. | |
| | | అ) రాతి యుగం యొక్క అర్థాన్ని వివిరించి, మహారాష్ట్రలోని రాతియుగ ప్రదేశాలను మానచిత్ర పటంలో చూపును. | 10,11,13,14,15 |
| | | ఆ) ప్రాచీన రాతియుగం, మధ్యరాతి యుగం మరియు నవీన రాతియుగాలను పోల్చి సమాచారాన్ని తెలుపును. | 10,11,15 |
| | | ఇ) ప్రాచీన రాతియుగం, మధ్యరాతి యుగం మరియు నవీన రాతియుగాలలో మానవ జీవనంలో జరిగిన మార్పులను తెలుపును. | 11,12,13,14, 15 |
| | | ఈ) తామ్రపాషాణ యుగం అర్థం వివరించును. | 11,12,13,14, 15 |
| | | ఉ) మహారాష్ట్రలోని తామ్రపాషాణ యుగంనాటి సవల్దా, జోర్వే, ఇనామ్‌గావ్, దయామాబాద్ మొదలైన ప్రదేశాలను మానచిత్ర పటంలో చూపి వాటి ప్రాముఖ్యతను వివరించును. | 13,14,15 |
| | | ఊ) తామ్రపాషాణ యుగం విశిష్టతలను వివరించును. | 13,14,15 |
| | | • మానవ సమాజంలోని వివిధ అభివృద్ధి దశలను అర్థం చేసుకొని మానవ నివాసాలు, నాగరికత, సంస్కృతి మొదలగు వాటిననుసరించి జరిగే కాలానుగుణ వివిధ మార్పులవలన మానవ సమాజంపై జరిగిన పరిణామాలను విశ్లేషించును. | 8,9,10,11,12, 13,14,15 |

<table>
<tr><td colspan="4">CG-2 మానవ సంస్కృతిలోని నిరంతరత మరియు మార్పు ఈ ప్రక్రియల పరిశీలన కొన్ని ప్రత్యేక ఉదాహరణలు మరియు వాటి సందర్భాలు అలాగే కొన్నిచారిత్రక సంఘటనల సహాయంతో అన్వేషించుట.</td></tr>
<tr><td>3</td><td>హరప్పా సంస్కృతి<br>C2.1 భూతకాలంలో జరిగిన ముఖ్యమైన మార్పులు, వాటి వలన సమాజంపై జరిగిన స్పష్టమైన పరిణామాలను విశ్లేషించును.</td><td>• ప్రాచీన కాలంలో హరప్పా సంస్కృతి యొక్క తవ్వకాల ప్రాంతాలు మానచిత్రపటంలో చూపించి ప్రజల జీవన విశిష్టతలను, మార్పులను స్పష్టం చేయును మరియు హరప్పా సంస్కృతి యొక్క క్షీణతకు కారణాలు చెప్పును.<br>అ) హరప్పా నాగరికత కాలాన్ని తెలియజేయును.<br>ఆ) మానచిత్ర పటంలో హరప్పా సంస్కృతికి చెందిన ప్రదేశాలను మరియు సమకాలీన ప్రపంచ సంస్కృతికి చెందిన ప్రదేశాలను చూపును.<br>ఇ) హరప్పా సంస్కృతిలో పట్టణ ప్రణాళిక లక్షణాలను వివరించడం ద్వారా ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించండి.<br>ఈ) హరప్పా నాగరికత పతనానికి గల కారణాలను వివరించును.</td><td>16,17,18, 19, 20, 21,21, 22, 23, 24, 25<br>17,24<br>17, 18, 25<br>18,19,20,21<br>22,23,24</td></tr>
<tr><td>4</td><td>వైదిక సంస్కృతి<br>C2.1 భూతకాలంలో జరిగిన ముఖ్య మైన మార్పులు, వాటి వలన సమాజం పై జరిగిన స్పష్టమైన పరిణామాలను విశ్లేషించును.</td><td>• వైదిక సంస్కృతిలోని వాఙ్మయం, రాజకీయం, సామాజిక, సాంస్కృతిక జీవనంలో జరిగిన మార్పులను స్పష్టం చేయును.<br>అ) వేద సాహిత్యంలోని గాథలను వర్ణించి, భారతీయ సంస్కృతిలో వాటి ప్రాముఖ్యతను వివరించును.<br>ఆ) వేదకాలంలోని రాజకీయ, సామాజిక, మత, ఆర్థిక, సాంస్కృతిక జీవితం మరియు ఆశ్రమ వ్యవస్థ మొదలైన వాటి గురించి సమచారాన్ని తెలుపును.</td><td>26, 27, 28, 29, 30, 31, 32<br>27,28,29,30, 31, 32<br>28, 29, 30, 31, 32</td></tr>
<tr><td colspan="4">పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-4 సామాజిక సాంస్కృతిక మరియు రాజకీయ సంస్థల పనితీరు సమాజంపై చూపే పరిణామం మరియు వ్యక్తులు, సామూహిక సంస్థలు సమాజాన్ని ఎలా తీర్చిదిద్దాయో అర్థం చేసుకొనుట.<br>పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-7 అ) భారతదేశ పు సుసంపన్నమైన గతం, వర్తమానం దాని అద్భుతమైన సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత, బహుళత్వం, వారసత్వం, సంప్రదాయం, సాహిత్యం, కళలు, వాస్తు నిర్మాణం, తత్వశాస్త్రం, వైద్యం, విజ్ఞానశాస్త్రం మరియు మానవాళికి చేసిన ఇతర సేవలను అర్థం చేసుకొనుట. బ) భౌగోళిక వైవిధ్యం ఉన్నప్పటికి ఐక్యత యొక్క ఇతర ముఖ్యమైన అంశాల ద్వారా భారతీయుడుగా ఉండటంలోని అర్థాన్ని, ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.</td></tr>
<tr><td>5</td><td>వివిధ మతాల బోధనలు<br>C-7.3 భారతీయ సంప్రదాయంలో సమాజాలు మరియు సామాజిక సమూహాల భాగస్వామ్యాన్ని మరియు సాంస్కృతిక అంశాల ద్వారా దాని ప్రపంచ వ్యాప్త ప్రభావాన్ని అర్థం చేసుకొనును.</td><td>• ప్రాచీన కాలంలోని వివిధ సమూహాలు వారి వస్త్రధారణ, జీవన పరిస్థిలు, జీవనశైలి, ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాలు, విద్య మరియు వృత్తులను పరిచయం చేసుకొనును.<br>అ) ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాలపై ప్రాచీన భారతీయ సంప్రదాయాల ప్రభావాన్ని వివరించును.<br>ఆ) ప్రాచీన భారతదేశంలోని వివిధ మతాలను మరియు వాటి ఆలోచనలను తెలుపును.</td><td>33, 34, 35, 36 37, 38, 39, 40, 41, 42<br>33, 34, 35, 36. 37, 38, 39, 40, 41, 42</td></tr>
<tr><td colspan="4">పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-4 సామాజిక సాంస్కృతిక మరియు రాజకీయ సంస్థల పనితీరు సమాజంపై చూపే పరిణామం మరియు వ్యక్తులు, సామూహిక సంస్థలు సమాజాన్ని ఎలా తీర్చిదిద్దాయో అర్థం చేసుకొనుట.</td></tr>
<tr><td>6</td><td>జనపదాలు మరియు మహాజనపదాలు<br>C-4.1 విద్యార్థి పరిసరాలలో లేక ప్రాంతంలో వివిధ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ సంస్థల పనుల గురించి సమాచారం సేకరించును, ఆ సమాచారం వ్యవస్థీకరించును మరియు అర్థం వివరించును. మానవ సమాజంకోసం దాని ప్రాముఖ్యతను తెలుసుకొనును.</td><td>• వేదానంతర కాలంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ సంస్థల పనులు మరియు వాటి వివరాలను సంకలనం చేసి మానవ సమాజం కోసం వాటి ప్రాముఖ్యతను చెప్పును.<br>అ) వేదానంతర కాలంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ సంస్థల గురించి సమాచా న్ని సేకరించి, ఆ కాలంలో మానవ జీవితంలో వాటి ప్రాముఖ్యతను వివరించును.<br>ఆ) ప్రాచీన భారతదేశంలోని జనపదాలను పేర్కొని, వాటి విశిష్టతలను మరియు ప్రాముఖ్యతను ఉదాహరణలతో తెలుపును.<br>ఇ) ప్రాచీన భారతదేశంలోని వివిధ మహాజనపదాలు చేసిన కృషిని తులనాత్మకంగా వివరించును.</td><td>43, 44, 45, 46, 47, 48<br>43, 44, 45, 46, 47, 48<br>43, 44, 45, 46, 47, 48<br>43, 44, 45, 46, 47, 48</td></tr>
<tr><td colspan="4">పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-4 సామాజిక సాంస్కృతిక మరియు రాజకీయ సంస్థల పనితీరు సమాజంపై చూపే పరిణామం మరియు వ్యక్తులు, సామూహిక సంస్థలు సమాజాన్ని ఎలా తీర్చిదిద్దాయో అర్థం చేసుకొనుట.</td></tr>
<tr><td>7</td><td>మౌర్య కాలం నాటి భారతదేశం<br>C4.2 సాధారణంగా వ్యక్తి/సమూహం/సంఘాల సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ సంస్థల ప్రభావాన్ని మూల్యాంకనం చేయును.</td><td>• ప్రాచీన కాలంలో వివిధ సామ్రాజ్యాలు, వ్యక్తులు మరియు సమాజాల ప్రభావం ఆనాటి సమాజంపై ఎంత పడిందో మూల్యాంకనం చేయును.<br>అ) మౌర్య సామ్రాజ్య స్థాపన మరియు విస్తరణలోచంద్రగుప్త మౌర్యుడు మరియు చక్రవర్తి బిందుసారుడు వంటి వారి తోడ్పాటును స్పష్టం చేయును.<br>ఆ) చక్రవర్తి అశోకుని కళింగ దండయాత్ర సమాచారం మరియు ఫలితాలను తెలిపి మూల్యాంకనం చేయును.<br>ఇ) అశోక చక్రవర్తి యొక్క కళింగ యుద్ధం, మత ప్రచారం మరియు ప్రజా సంక్షేమ పనుల గురించి తెలుపును.<br>ఈ) అశోక చక్రవర్తి యొక్క మత ప్రచార కృషిని విశ్లేషించి మూల్యాంకనం చేయును.<br>ఉ) అశోక చక్రవర్తి ప్రజా సంక్షేమం పనుల ప్రాముఖ్య తను తెలుపును.<br>ఊ) మౌర్య కాలంనాటి రాజ్య వ్యవస్థ మరియు ప్రజల జీవనం గురించి వివరించును.<br>ఎ) మౌర్య కాలంనాటి కళలు, వాస్తుకళ, సాహిత్యాల సమాచారాన్ని తెలిపి భారతదేశ జాతీయ చిహ్నాలు మరియు మౌర్యకాలం నాటి వాస్తు కళల మధ్యగల పరస్పర సంబంధం గురించి తెలుపును.</td><td>51,52,53,54, 55, 56<br>51,52,53,54, 55, 56<br>52,53,55,56<br>52,53,55,56<br>52,53,55,56<br>52,53,55,56<br>52,53,55,56<br>54,55,56</td></tr>
</table>

CG-3 వివిధ సామాజిక చారిరతక సంఘటనలు లేక సందర్భాలకు కారణాలు పరిణామాల మధ్య సంబంధం అన్వేషించడం మరియు వాటిని మానవ జీవన పరిణామంతో జోడించడం.
పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-7 అ) భారతదేశపు సుసంపన్నమైన గతం, వర్తమానం దాని గౌరవప్రదమైన సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత, బహుళత్వం, వారసత్వం, సంప్రదాయం, సాహిత్యం, కళలు, వాస్తు నిర్మాణం, తత్వశాస్త్రం, వైద్యం, విజ్ఞానశాస్త్రం మరియు మానవాళికి చేసిన ఇతర సేవలను అర్థం చేసుకొనుట. బ) భౌగోళిక వైవిధ్యం ఉన్నప్పటికి ఐక్యత యొక్క ఇతర ముఖ్యమైన అంశాల ద్వారా భారతీయుడుగా ఉండటంలోని అర్థాన్ని, ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.

| | | | |
|---|---|---|---|
| 8 | **ప్రాచీన భారతదేశం మరియు మహారాష్ట్ర రాజ్యాలు మరియు రాజవంశాలు**<br>C-7.4 ప్రాచీన భారతదేశం మరియు మహారాష్ట్రలోని ముఖ్యమైన రాజ్యాలు మరియు రాజవంశాలను పరిచయం చేసుకొనును.<br><br>C-3.2 సామాజిక సమూహాలు మరియు సముదాయాల మధ్య, వారి ప్రాంతంలో మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సామరస్యం మరియు సంఘర్షణకు గల కారణాలును మరియు మానవసమాజంపై వాటి ప్రభావాన్ని గురించును. | • ప్రాచీన భారతదేశంలోని మరియు మహారాష్ట్రలోని ముఖ్యమైన రాజ్యాలు మరియు రాజధానులు (శుంగ, కణ్వ, శాతవాహన, కుషాన, గుప్త, వర్ధన మొ.) యొక్క సహకారాన్ని వివరించును.<br>అ) శుంగ సామ్రాజ్య విస్తరణను వివరించి దాని గ్రీకు సామ్రాజ్య వ్యతిరేక ధోరణులను విశ్లేషించును.<br>ఆ) కణ్వ సామ్రాజ్య విస్తరణను స్పష్టం చేయును.<br>ఇ) ప్రాచీన మహారాష్ట్రలో మరియు భారతదేశంలో శాతవాహన వంశాల పేర్కొనదగిన తోడ్పాను స్పష్టం చేయును.<br>ఈ) ఇండో-గ్రీకుల భారతీయ నాణేలలో నిర్మాణంలో వినూత్న తోడ్పాటును అర్థం చేసుకొనును.<br>ఉ) శకుల సామ్రాజ్య విస్తరణను స్పష్టం చేయును.<br>ఊ) కుషాణుల సామ్రాజ్య విస్తరణ, పరిపాలనా వ్యవస్థ వాటిపై భారతీయ సంస్కృతి యొక్క ప్రభావాన్ని స్పష్టం చేయును.<br>ఎ) గుప్తుల కాలంనాటి రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనాన్ని పరిచయాన్ని స్పష్టం చేయును.<br>ఏ) చక్రవర్తి హర్షవర్ధన్ సామ్రాజ్య విస్తరణలో తోడ్పాటును స్పష్టం చేయును.<br>ఐ) కుషాణుల రాజ్యాధికారంలో మరియు సాంస్కృతిక రంగంలో చేసి తోడ్పాటును స్పష్టం చేయును.<br>ఒ) విదేశీ దాడుల వలన భారతీయుల యుద్ధనీతి, ఆహారం, ఆచారవ్యవహారాలు మరియు సంప్రదాయాలలో జరిగిన మార్పులను చెప్పి పరిణామాలను స్పష్టం చేయును. | 57, 58, 59, 60, 61, 62, 63, 64<br><br><br>58,63,64<br>59, 63,64<br>58, 63,64<br>58.63,64<br>60,63,64<br>61,63,64<br>62,63,64<br>60,61,64<br>57,58,60 |

పాఠ్యప్రణాళిక ధ్యేయాల : CG-7 అ) భారతదేశపు సుసంపన్నమైన గతం, వర్తమానం దాని గౌరవప్రదమైన సాంస్కృతిక వైవిధ్యం, ఐక్యత, బహుళత్వం, వారసత్వం, సంప్రదాయం, సాహిత్యం, కళలు, వాస్తు నిర్మాణం, తత్వ శాస్త్రం, వైద్యం, విజ్ఞానశాస్త్రం మరియు మానవాళికి చేసిన ఇతర సేవలను అర్థం చేసుకొనుట. బ) భౌగోళిక వైవిధ్యం ఉన్నప్పటికి ఐక్యత యొక్క ఇతర ముఖ్యమైన అంశాల ద్వారా భారతీయుడుగా ఉండటం లోని అర్థాన్ని, ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట.

| | | | |
|---|---|---|---|
| 9 | **ప్రాచీన భారతదేశ సాంస్కృతిక వార సత్వం.**<br>C7.1 భారతదేశపు సుసంపన్న మరియు వైవిధ్యభరితమైన సాంస్కృతిక అంశాలు, భాష, కళలు, తాత్విక భావనలువిలువలు, వస్త్రధారణ, ఆహారం, సంప్రదాయాలు, పండుగలు, వర్తకం, వాణిజ్యం, ఆయుర్వేదం మరియు యోగా, ఆరోగ్య పద్ధతులు సారూప్యతలను గుర్తించి భిన్నత్వంలో ఏకత్వాన్ని వివరించును.<br><br>C-7.3 భారతీయ సంప్రదాయంలో సమాజాలు మరియు సామాజిక సమూహాల భాగస్వామ్యాన్ని మరియు సాంస్కృతిక కారకాల ద్వారా దాని ప్రపంచ వ్యాప్త ప్రభావాన్ని అర్థం చేసుకొనును. | • ప్రాచీన భారతీయ సంస్కృతి యొక్క గొప్ప మరియు విభిన్న సాంస్కృతిక అంశాల సారూప్యతల ను అర్థం చేసుకొని గుర్తించడం ద్వారా భిన్నత్వంలో ఏకత్వాన్ని స్పష్టం చేయును.<br>అ) ప్రాచీన భారత దేశ సాంస్కృతిక జీవనంలోని భాష, కళ, సంప్రదాయం, వస్త్రధారణ, ఆహారం మొదలైన అంశాలను ఉదాహరణలతో వివిరించును.<br>ఆ) ప్రాచీన భారతదేశ ఆర్థిక జీవనంలోని వ్యాపారం మరియు వాణిజ్య అంశాలను ఉదాహరణలతో స్పష్టం చేయును.<br>ఇ) ప్రాచీన భారతదేశంలోని వేదశాస్త్రాల జ్ఞాన శాఖలలోని ఆయుర్వేదం మరియు యోగా మరియు ఆరోగ్య సంబంధిత అలవాట్లును వర్గీకరించి సమాచారాన్ని స్పష్టం చేయును.<br>ఈ) ప్రాచీచన భారతదేశంలోని వివిధ ప్రాంతాలు మరియు మహారాష్ట్ర ప్రాంతపు సంస్కృతిక అంశాలలో సారూప్యత మరియు భేదాలను స్పష్టం చేసి భిన్నత్వంలో ఏకత్వం గురించి ఉదాహరణలతో వివరించును.<br>• ప్రాచీన కాలంలోని వివిధ సమాజాలను వారి వస్త్రధారణ, జీవనశైలి, ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాలు, విద్య మరియు వృత్తులను పరిచయం చేసుకొనును.<br>అ) భారతదేశంలోని ప్రాచీన విశ్వవిద్యాలయాల సమాచారాన్ని సేకరించి అర్థం చేసుకొనును.<br>ఆ) ప్రాచీన భారతదేశ వృత్తులు చాలా సుసంపన్నంగా అభివృద్ధి చెందిందనే విషయాన్ని కారణయుక్తంగా ఆలోచించును. | 69,70<br>65,66,67,72,73<br>69<br>69, 70, 79 72<br>70, 71,<br>70,71,72,73<br>71,72,73<br>69 |

CG-2 మానవ సంస్కృతిలోని నిరంతరత మరియు మార్పు ఈ ప్రక్రియల పరిశీలన కొన్ని ప్రత్యేక ఉదాహరణలు మరియు వాటి సందర్భాలు అలాగే కొన్ని చారిత్రక సంఘటనల సహాయంతో అన్వేషించుట.
CG-3 వివిధ సామాజిక చారిత్రక సంఘటనలు లేక సందర్భాలకు కారణాలు పరిణామాల మధ్య సంబంధం అన్వేషించడం మరియు వాటిని మానవ జీవన పరిణామంతో జోడించడం.

| | | | |
|---|---|---|---|
| 10 | ప్రాచీన భారతదేశం మరియు ప్రపంచం<br>C2.2 మానవ జీవితంలో రక్త సంబంధాలు, ఆచారాలు మరియు పద్ధతుల సమాజంలోని పెద్ద మార్పులు నిలబడి పోతాయి. అటువంటి విశిష్టమైన అంశాల ప్రచార సాధనాలను గురించును.<br>C-3.2 సామాజిక సమూహాలు మరియు సముదాయాల మధ్య, వారి ప్రాంతంలో మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో సామరస్యం మరియు సంఘర్షణకు గల కారణాలును మరియు మానవసమాజంపై వాటి ప్రభావాన్ని గురించును. | • మానవ జీవనంలోని విశిష్ట సంబంధాలు, ఆచారాలు మరియు కృత్యాలు, సమాజంలోని జరిగిన పెద్ద మార్పులు నిలిచి ఉంటాయి తెలిపి పర్షియన్ మరియు గ్రీకు సంస్కృతి యొక్క కలయిక గురించి తెలుపును.<br>అ) భారతదేశంపై పర్షియా సంస్కృతి యొక్క సానుకూల మరియు ప్రతికూల పరిణామాలను చెప్పును.<br>ఆ) భారతదేశంపై గ్రీకు సంబంధాల యొక్క సానుకూల మరియు ప్రతికూల పరిణామాలను చెప్పును.<br>• మన చుట్టూ ఉన్న మానవ జీవనంలోని వైవిధ్యాన్ని స్పష్టం చేసి అనేక ప్రాచీన సంస్కృతుల పరస్పర సంబంధం మరియు వివిధ ప్రాంతాలతో పరస్పర సామరస్యం, సంఘర్షణలను అర్థం చేసుకొని వాటి వలన మానవ జీవనంపై జరిగిన పరిణామాలను స్పష్టం చేయును.<br>అ) భారతదేశం మరియు పొరుగు దేశాలతో కలిగిన పరస్పర సంబంధాలను స్పష్టం చేయును.<br>ఆ) భారత ఉపఖండం మరియు ఇరాణ్, గ్రీకు దేశాల మధ్య సంబంధాలను స్పష్టంచేసి పశ్చిమ ఆసియా దేశాల సామ్రాజ్య విస్తరణ వలన భారత ఉపఖండం పై జరిగిన రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యాపార, రవాణా, పరిపాలన, శైక్షణిక పరిణామాన్ని విషద పరచును.<br>ఇ) భారతదేశంపై అలెగ్జాండర్ యొక్క దండయాత్ర వలన సామాజిక మరియు రాజకీయ పరిస్థితులలో జరిగిన మార్పుల గురించి చెప్పును. | 74, 75<br>74,75,76<br>76,77<br>78, 80, 81 \|<br>78,79, 81<br>80,81<br>76,77,81 |

## ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాన్ని ఉపయోగిస్తున్నపుడు

- రాష్ట్రంలోని విద్యార్థులందరి అధ్యయన ఫలితాలను మెరుగుపరచడమే జాతీయ విద్యావిధానం యొక్క ప్రధాన లక్ష్యం కాబట్టి పాఠ్యపుస్తకంలోని మొదటి పుటలలో చేర్చబడిన అధ్యయన ఫలితాలను బోధన సమయంలో ప్రతి ఒక్కరు ముందుంచుకోవడం అవసరం.
- ప్రతి పాఠం యొక్క అధ్యయన ప్రక్రియను ప్రణాళిక చేసేటప్పుడు పాఠంలోని అధ్యయన అనుభవాలు మరియు వివిధ కృత్యాలను అధ్యయన ఫలితాలకు అనుగుణంగా ప్రణాళిక చేయాలి.
- పాఠాలలో బహుళవిద్యాశాఖీయ దృక్పథంతో వివిధ అధ్యయన అనుభవాలు సూచించబడ్డాయనే విషయాన్ని ఒక గొలుసుకట్టుగా ఆలోచించాలి. వివిధ విషయాలసహాయంతో వారు సమగ్ర పద్ధతిలో సులభంగా అధ్యయనం చేయగలరని విద్యార్థులకు అవగాహన కల్పించాలి.
- విద్యార్థులకు ప్రాచీన భారతదేశ చరిత్రను బోధించడం యొక్క ముఖ్య ఉద్దేశం వారికి మన సంస్కృతి మరియు సంప్రదాయాలపై సమగ్ర అవగాహన కల్పించి, తద్వారా వారిలో సామాజిక మరియు జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించడం. ప్రాచీన భారతదేశ చరిత్ర అనే విషయాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయులు ఈ ఉద్దేశ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బోధన మరియు అధ్యయన ప్రక్రియను ప్రణాళిక చేయాలి.
- వివిధ కృత్యాల ఆధారంగా విషయంపై అవగాహన పెంపొందించవచ్చును. పాఠ్యాంశాల భారం నివారించడానికి పాఠ్యపుస్తకంలోని ప్రతి అంశంపై ఉదాహరణలు మరియు వివరణలతో కూడిన సవివరమైన సమాచారాన్ని అందించడం సాధ్యం కాదు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభతరం చేయడానికి ఉపాధ్యాయులు వివిధ సందర్భాల ఆధారంగా అధ్యయనం చేసే ముందు అవసరమైన సమాచారాన్ని తగిన చోట్ల అందించాలి.
- మన సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన అవగాహన ప్రాచీన భారతదేశ చరిత్ర అధ్యయనం ద్వారా కలుగుటకు వివిధ రకాల ప్రాచీన వస్తువులు, నాణేలు, ప్రాచీన కట్టడాల నమూనాల గురించి అత్యధిక సమాచారం అందించే ఆధారాల గురించి విద్యార్థులకు మార్గదర్శనం చేయాలి. పాఠ్యపుస్తకంలోని సమాచారంతోబాటు అదనంగా మరింత సమాచారాన్ని సేకరించేలా వారిని ప్రోత్సహించాలి.
- హరప్పా సంస్కృతి కాలంనుండి సుదూర దేశాలతో భారతదేశం నెలకొల్పిన వాణిజ్య సంబంధాలే ప్రాచీన భారదేశ శ్రేయస్సుకు మూలమని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అంతర్జాతీయ వాణిజ్య స్వభావాన్ని క్లుప్తంగా వివరించాలి. విశ్వ సౌభ్రాతృత్వం, అంతర్జాతీయ సామరస్యం లేకుండా అటువంటి వాణిజ్యం సాధ్యం కాదని విద్యార్థులకు గుర్తుచేయాలి.
- ఇండోనేషియా, కంబోడియా వంటి ఆగ్నేయ ఆసియా దేశాలలో రామాయణ, మహాభారత ఇతిహాసాలను నృత్య నాటకాల రూపంలో ప్రదర్శించే సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. ఈ ఇతిహాసాలలోని కథలు అక్కడి ప్రాచీన శిల్పాలలో కూడా కనిపిస్తాయి. వాటి గురించి మరింత సమాచారం తెలుసుకుని తరగతిలో ప్రదర్శించేలా విద్యార్థులకు ప్రాజెక్టులు ఇవ్వాలి.
- పౌరశాస్త్రం అనే విషయాన్ని ప్రారంభించే ముందు మన దేశంలోని ప్రభుత్వ నిర్మాణాన్ని వివరించాలి. సమాఖ్య ప్రభుత్వం, ఏక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ప్రభుత్వం యొక్క స్వభావాన్ని క్లుప్తంగా వివరించాలి.
- భారతదేశంలోని ఆహార వైవిధ్యాన్ని చూపించడానికి 'మన సామాజిక జీవనం' అను పాఠంలో భారత దేశ స్థూల మానచిత్ర పటాన్ని ఉపయోగించబడింది.
- స్థానిక పరిపాలనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాల గురించి విద్యార్థులకు సవివర సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదు. అయినప్పటికీ మనదేశ పరిపాలన రాజ్యాంగం, చట్టాలు మరియు నిబంధనల ప్రకారం జరుగుతుందని వారికి అవగాహన కల్పించాలి. చట్టబద్ధమైన పాలన వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివిధ ఉదాహరణల ద్వారా చూపించాలి. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలు స్థానిక ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేశాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రభుత్వ సంస్థలలో జరిగిన మార్పుల గురించి విద్యార్థులకు తెలియజేయాలి.
- స్థానిక ప్రభుత్వ సంస్థలలో మహిళల భాగస్వామ్యం మరియు వారి భాగస్వామ్యం వలన జరిగిన మార్పులను తప్పక ప్రస్తావించండి.
- బ్రిటిష్ పాలనలో స్థానిక ప్రభుత్వాన్ని 'స్థానిక స్వరాజ్య సంస్థలు' అని పిలిచేవారు. స్వాతంత్ర్యం తర్వాత అన్ని స్థాయిలలో స్వరాజ్యం ఉన్నందున ఇప్పుడు వాటిని 'స్థానిక ప్రభుత్వ సంస్థలు' అని అంటున్నారు.
- ఉపాధ్యాయుల కోసం ఈ పుటలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకోసం, బోధన అభ్యసన ప్రక్రియంలో సంకేత భాష (Sign Language ) మరియు ఇతర అనుబంధ బోధనాపద్ధతులను ఉపయోగించాలి. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు సాధ్యమైన, ఏ విధంగానైనా తమను తాము వ్యక్త పరచుకోవడానికి అవకాశం కల్పించాలి.

# విషయ సూచిక


| క్ర.సం | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1 | చరిత్ర ఆధారాలు | 1 |
| 2 | చరిత్రకు పూర్వకాలం | 8 |
| 3 | హరప్పా సంస్కృతి | 16 |
| 4 | వైదిక (వేద) సంస్కృతి | 26 |
| 5 | వివిధ మతాల బోధనలు | 33 |
| 6 | జనపదాలు మరియు మహా జనపదాలు | 43 |
| 7 | మౌర్యకాలంనాటి భారతదేశం | 49 |
| 8 | ప్రాచీన భారతదేశంలోని మరియు మహారాష్ట్రలోని రాజ్యాలు మరియు రాజవంశాలు | 57 |
| 9 | ప్రాచీన భారతదేశ సాంస్కృతిక వారసత్వం | 65 |
| 10 | ప్రాచీన భారతదేశం మరియు ప్రపంచం | 74 |

# 1 చరిత్ర ఆధారాలు




1.1 చరిత్ర కూర్పు
1.2 భౌతిక ఆధారాలు
1.3 లిఖిత ఆధారాలు
1.4 మౌకిక ఆధారాలు
1.5 ప్రాచీన భారతదేశ చరిత్ర మూలాలు
1.6 మహారాష్ట్రలోని వస్తుప్రదర్శనశాలలు, వారసత్వ స్థలాలు


**మన దేశ చరిత్ర చాలా పురాతనమైనది కాని అది మనకు ఎలా తెలియాలి? మన పూర్వీకులు ఎలా ఉండేవారు? వారి జీవనంలో జరిగిన సంఘటనలు, వారి సంస్కృతి, సమాజం మరియు రాజ్య వ్యవస్థలను ఎలా అభ్యసించబడుతుంది?**

ఇలాంటి ప్రశ్నలు మీకు కూడా మనసులో మెదిలాయా? ఆ ప్రశ్నలను రాయండి.



**ఊహించండి.**

మీరు ఒక కోటలో తిరుగుతున్నప్పుడు అకస్మాత్తుగా మీకు నేలపై నాణాలు దొరికాయి, లేక ఒక గోడపై చెక్కిన రాతలు కనిపించాయి, ఒక చెట్టు వ్రేళ్లవద్ద పగిలిన పెంకులు కనిపించినట్లుయితే మీకు తప్పకుండా అవి ఏ కాలంనాటివో అనే సందేహం కలుగుతుంది? దాని అర్థం ఏమిటి? ఆ వస్తువులు మనకు భూతకాలంలోని ఏ విషయాలను చెబుతాయి?

ఈ ప్రశ్నలకు జవాబులు వెదకడానికి మనం చరిత్రయొక్క వివిధ ఆధారాలను అభ్యసిస్తాం. అదే ఇంద్రజాలపు తాళం దానివల్ల మనకు వేల సంవత్సరాల ప్రజల జీవనంలోకి తొంగి చూడవచ్చును.

ఐదవ తరగతిలో మీరు ఈ విషయం గురించిన వివరాలు తెలుసుకున్నారు. మనం చరిత్రలో ఏం నేర్చుకుంటామో ఆ చరిత్రను సాక్ష్యాల ఆధారంగా రాస్తారు. ఏ అంశాల ఆధారంగా చరిత్ర ఆధారాలు లభిస్తాయో ఆ అంశాలను చరిత్ర వివరాలను తెలుసుకొనే మూలాధారం అంటారు.

## 1.1 చరిత్ర కూర్పు

చరిత్ర కూర్పు అనగా ముక్కలు ముక్కలుగా ఉన్న ఒక ప్రహేళికను కలపడం వంటిది. భూతకాలం లోని నాణాలు, శిలాశాసనాలు, చిత్రాలు, మట్టికుండలు వంటి అనేక వస్తువులు ఆ ప్రహేళిక యొక్క చిన్న చిన్న ముక్కలు. చరిత్రకారుడు ఈ ముక్కలను సరిగా సంయోగం చెందిస్తాడో అప్పుడు మన భూతకాలపు ఒక అందమైన చిత్రం తయారు అవుతుంది.

పరిశోధన యొక్క మూలాల ఆధారంగా మనం భూతకాలంలోని సంఘటనలు, ఆలోచనలు, సంస్కృతి మరియు జీవనశైలి తెలుసుకోవచ్చును. ఈ ఆధారాలను ప్రాథమిక ఆధారాలు, సాధారణ ఆధారాలు మరియు మౌఖిక ఆధారాలుగా విభజించవచ్చును.

**మన పూర్వీకులు వాడిన వస్తువులు, చెక్కిన శాసనాలు, నిర్మించిన కట్టడాలు ఆ కాలంలోని ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు, జానపద కళలు, జానపద సాహిత్యం, చారిత్రక దస్తావేజులు వంటి వివిధ ఆధారాలనుండి మనకు మన చరిత్రను వెలికితీయవచ్చును. వీటన్నిటిని 'చారిత్రక ఆధారాలు' అంటారు.**

| ప్రాథమిక ఆధారాలు | సాధారణ ఆధారాలు | మౌఖిక ఆధారాలు |
|---|---|---|
| ఈ సాధనాలు నేరుగా సంబంధిత కాలంనాటివై ఉంటాయి. | ఈ ఆధారాలలో ప్రాథమిక ఆధారాలను అధ్యయనం చేసి వివరాలు ఇవ్వబడతాయి. | ఈ ఆధారాలలో భూతకాలంలోని సంఘటనలు, సంప్రదాయాలు, సంస్కృతి లేక అనుభవాలను మౌఖిక స్వరూపంలో తరతరాలుగా కాపాడబడతాయి. |
| ఉదాహరణకు, శిలా శాసనాలు, రాగిపలకాలు, నాణెములు, మౌలిక దస్తావేజులు (భూర్జ పత్రాలు, ఒప్పంద పత్రాలు, లేఖలు మొదలగునవి) పాత వస్తువులు, ఆయుధాలు, పురాతన కట్టడాలు, దేవాలయాలు మొదలగునవి. | ఉదాహరణకు, చారిత్రక సంబంధిత పుస్తకాలు, అభ్యసన సంబంధిత రచనలు, సమాచార ఫలకములు, పరిశోధన వ్యాసాలు, నిపుణుల వ్యాఖ్యానాలు, విశ్వకోశం మొదలగునవి. | ఉదాహరణకు, జానపద కథలు, జంతువుల కథలు(నీతికథలు), జానపదగేయాలు, ఓవీలు, భారూడ్లు, లావణీలు, పోవాడాలు, జానపద నాటకాలు, కీర్తనలు, తమాషాలు, మొదలగునవి. శౌర్యకథలు మరియు వీరగాథలు, గ్రామస్థుల, వృద్ధుల జ్ఞాపకాలు మరియు అనుభవాలు, యాత్రావర్ణనలు, వ్యాపారి లేక సైనికులు చెప్పిన కథలు. |
| ప్రాముఖ్యత: ఈ ఆధారాలు చారిత్ర రాస్తున్నపడు ఆ కాలం నాటి యథాతథంగా సమాచారాన్ని అందిస్తాయి. | ప్రాముఖ్యత: ఈ ఆధారాల నుండి చరిత్ర యొక్క సుసంగతమైన (అనుకూలమైన) వివరాలు లభిస్తాయి. ఈ ఆధారాలను పరిశోధకులు విశ్లేషించి తయారు చేస్తారు. | ప్రాముఖ్యత: లిఖిత ఆధారాలు లేని కాలంలోని ప్రజల జీవన విధానం, సంప్రదాయాలు మరియు సంస్కృతులను తెలుసుకొనుటకు మౌఖిక ఆధారాలు ఉపయోగపడతాయి. |

## 1.2 భౌతిక ఆధారాలు.



**చేసి చూడండి.**

మీ ఇంటిలోని పాత వస్తువులు మీ ఇంటి లేక కుటుంబ చరిత్రను చెబుతాయి. ఉదాహరణకు ఫోటో సంకలనం, ఏవేని పాత పాత్రలు, ఏదేని చిత్రం లేక అవ్వ పెట్టెలోని చీర మొదలగునవి ఒక పెట్టెలో భద్రపరచండి. దానికి మనం 'వారసత్వ పెట్టె' అని అందాం. ఈ వస్తువులు ఎలాంటి చరిత్రను చెబుతాయో తరగతిలో చెప్పండి.

ఈ వస్తువులు అనగా చరిత్ర యొక్క భౌతిక ఆధారాలు. **భౌతిక ఆధారాలు అనగా మనం కళ్లతో చూడగలిగేవి మరియు చేతితో స్పర్శించ గలిగే వస్తువులు.** ఈ వస్తువుల ఉపయోగం చరిత్ర అధ్యయనంలో చాలా ప్రాముఖ్యతమైనదిగా ఉంటుంది. భౌతిక ఆధారాలు ఆ కాలంనాటి మానవుల జీవనం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆటలు, కళలు మరియు విజ్ఞానాల గురించి వివరిస్తాయి. ఈ ఆధారాలు చరిత్ర పరిశోధనలో ప్రాథమిక సాధనాలుగా భావింప బడతాయి. ప్రాచీన కాలంలోని మానవుడు ఉపయోగించిన అనేక వస్తువులు నేటికి లభిస్తాయి. అందులో శిలాశాసనాలు, రాగిపలకాలు, పాత నాణాలు, ఆయుధాలు, పాత్రలు, శిలా లేక లోహవిగ్రహాలు, పాత భవనాలు, కోటలు, దేవాలయాలు, జలాశయాలు మొదలగునవి ఉంటాయి. వీటిని 'భౌతిక ఆధారాలు' అంటారు. ఈ ఆధారాలు నేటికి పురావస్తు వస్తుప్రదర్శన శాలలో మరియు చారిత్రక స్థలాల్లో దర్శనమిస్తాయి. త్రవ్వకాలలో దొరికిన మట్టిపాత్రల







భౌతిక ఆధారాలు

ముక్కలు (మట్టి పెంకులు), అందుకోసం వాడిన మట్టి, దానిపై పూత మరియు రంగులు నగిషీలు లేక కళాకృతులను బట్టి ఆ పాత్రలు ఏ కాలంనాటి అవి ఎందుకు ఉపయోగింపబడేవో అనునది శాస్త్రీయ పద్ధతి ఆధారంగా తెలుస్తుంది. ధాన్యం, పండ్ల విత్తనాలు మరియు జంతువుల ఎముకల అవశేషాల ఆధారంగా ఆయా కాలంలోని ఆహారపద్ధతులు తెలుసుకొనవచ్చును. చెక్కిన శిలాశాసనాలు ఆనాటి ప్రభుత్వం, మత మరియు సామాజిక జీవనవిధానం గురించి తెలుపుతాయి. ఆ కాలంలోని ఆయుధాలు మరియు ప్రహరీ గోడలు, అంత:పురాలు, పురాతన కట్టడాల గురించి అధ్యయన చేయటం వలన ఆ కాలంనాటి రక్షణ వ్యవస్థ, యుద్ధ పద్ధతులు మరియు భవన నిర్మాణ కళల గురించిన వివరాలు లభిస్తాయి. అదేవిధంగా పాత నాణేలు లేక ముద్రల ద్వారా ఆ కాలంలోని అర్థవ్యవస్థ, రాజుల పేర్లు, మతపరమైన సంప్రదాయాలు మరియు కళలపై దృష్టి సారించవచ్చును. అనగా భౌతిక ఆధారాలు ఆ కాలం నాటి మానవ జీవన చరిత్రను అర్థం చేసుకొనుటకు చాలా ముఖ్యమైనవి.

## 1.3 లిఖిత ఆధారాలు

వ్రాత స్వరూపంలో ఉన్న ఆధారాలు లభించాయో వాటిని మనం 'లిఖిత ఆధారాలు' అంటాం. ఈ లిఖిత ఆధారాల వలన ఆ కాలంనాటి భాష, లిపి, సంస్కృతి, రాజనీతి ధోరణులు, సమాజ రచన, మత మరియు సామాజిక ఆలోచన సరళి గురించి సమాచారం లభిస్తుంది.

రాతియుగం(శిలాయుగం)లోని అనగా చరిత్రకు పూర్వకాలంలో, మానవునికి లిఖించే కళ అవగతం కాలేదు. ఆ కాలంలోని వివరాలు మనం భౌతిక ఆధారాలను బట్టి తెలుసుకుంటాం. కాలక్రమేణా మానవుని ఆకలన సామర్థ్యం మరియు భాషాభివృద్ధి కొనసాగుతుండగా వారు తమ అనుభవాలను మరియు సమాచారాన్ని చిత్రాల ద్వారా మరియు చిహ్నాల ద్వారా వ్యక్తం చేయడం ప్రారంభించారు. ఇదే లేఖన కౌశల్యానికి ప్రారంభం. తరువాత లేఖన పద్ధతి అభివృద్ధి చెందుటకు చాలా కాలం పట్టింది.



### మీకు తెలుసా?

చరిత్ర రాయుట కొరకు లిఖిత ఆధారాలు ఏ కాలంలో లభించాయో ఆ కాలాన్ని మనం 'చారిత్రక యుగం' అని గుర్తిస్తాం. ఏ కాలంలో లిపుల పుట్టుక మరియు అభివృద్ధి జరగలేదో ఆ కాలాన్ని చరిత్ర పూర్వయుగం' అని అంటాం.

ప్రాచీన కాలంలో వ్యాపారస్థులు, యాత్రికులు, రాజులు మరియు విద్వాంసులు తమ అనుభవాలను, సంఘటనలను, లేక ఆదేశాలను నమోదు చేసి పెట్టారు. లిఖిత ఆధారాల నుండి ఆకాలపు లిపి, భాష, లేఖన శైలి మరియు ప్రజల ఆచార విచారాలు, సంప్రదాయాలు మరియు జీవన పద్ధతుల గురించి తెలుస్తుంది. ఆకాలంలోని నమోదుల ఆధారంగా కాలఖండం గురించి తెలుస్తుంది. ఈ ఆధారాలను ప్రకారం చరిత్రకారులు విశ్లేషణ చేసి ఆయా కాలఖండాల చరిత్రను రాస్తారు. వివిధ వస్తు ప్రదర్శనశాలలు, గ్రంథాలయాలు మరియు దేవాలయాలు ఉన్న స్థలాల్లో ప్రాచీన కాలంలోని లిఖిత ఆధారాలు దర్శనమిస్తాయి.



### చేసి చూడండి.

మీ బామ్మ-తాతయ్యలతో లేక కుటుంబంలోని ఇతర పెద్దలతో మాట్లాడండి. వారి బాల్యపు జ్ఞాపకాలు, వారి గ్రామంలోని/పట్టణంలోని కథలు, పండుగలు-ఉత్సవాలు, వారు అనుభవించిన ఏదేని ఒక చారిత్రక సంఘటనల గురించి తెలుసుకోండి. మీ నమోదు పుస్తకంలో దానిని నమోదు చేయండి. అనగా చరిత్ర ఎంత సజీవమైనదో, ఎంత మనోరంజకమైనదో మీకు తెలిసివస్తుంది!

## 1.4 మౌఖిక ఆధారాలు

**మౌఖిక ఆధారాలు అనగా రాసిపెట్టకుండా నోటిద్వారా చెప్పబడే సమాచారం.** దానిని సమాజం యొక్క జ్ఞాపకాల ద్వారా కాపాడబడుతుంది. అందులో జానపద కథలు, నీతికథలు, ఓవీలు, పొవాడాలు, సామెతలు, జానపద గేయాలు ఉంటాయి. కొన్నిసార్లు మౌఖిక స్వరూపంలో ఏదేని ఒక సమాజం చరిత్ర, జీవనశైలి, సామాజిక సంఘటనలు, పండుగలు-ఉత్సవాల వర్ణన తరతరాలుగా కాపాడబడతాయి. కొన్ని జంతువుల కథలు ఊహాజనితమైనప్పటికి వాని వెనుక ఏదో ఒక సామాజిక, చారిత్రక సంఘటనలతో అనుసంధానింపబడి ఉంటాయి. వ్యక్తి ఆలోచనా సరళి మరియు సమూహం యొక్క ఆలోచనా సరళి పెంపొందించుటకు మౌఖిక పరంపర యొక్క భాగస్వామ్యం ఉంటుంది. అందువల్ల చరిత్ర అధ్యయనంలో మౌఖిక ఆధారాల ఉపయోగం చేస్తున్నపుడు చరిత్రకారులు ఆ విషయాలను పరీక్షించి, తులనాత్మక పద్ధతితో ఆలోచిస్తారు మరియు ఇతర ఆధారాల సహాయంతో చరిత్ర లేఖనం కొరకు వాటిని ఉపయోగించుకొంటారు.

## 1.5 ప్రాచీన భారతదేశ చారిత్రక ఆధారాలు

ప్రాచీన కాలఖండం అనగా రాతియుగం కాలం నుండి సాధారణంగా క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దం వరకు గల కాలఖండం. రాతియుగం చరిత్ర పూర్తిగా పురావస్తు త్రవ్వకాల నుండి లభించిన భౌతిక సాధనాలపై ఆధారపడిఉంది. ఆతరువాతి కాలంలోని చరిత్ర అర్థం చేసుకొనుటకు లిఖిత ఆధారాలు పెద్ద యెత్తున ఉపయోగపడతాయి.

భారతదేశ చరిత్ర యొక్క అతి ప్రాచీన ఆధారాలు అనగా వేదాలు. ప్రారంభంలో వేదాలు లిఖిత స్వరూపంలో లేకుండెను. వాటిని కంఠస్థంచేసే తంత్రాన్ని ప్రాచీన భారతీయులు అభివృద్ధి చేశారు. కాలక్రమేణా వేదాలు లిఖింపబడ్డాయి. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదం అను నాలుగు వేదాలలో దేవతల స్తుతులు, యజ్ఞకర్మలు మరియు సామాజిక జీవన వివరాలు లభిస్తాయి. వేదాల తరువాత బ్రాహ్మణ గ్రంథాలు, అరణ్యకాలు, మరియు ఉపనిషత్తులు రాయబడ్డాయి. ఈ గ్రంథాల ద్వారా ప్రాచీన భారతదేశ తత్త్వజ్ఞానం పరిచయమవుతుంది. అదే విధంగా రామాయణం మరియు మహాభారత మహాకావ్యాలు కూడా ప్రాచీన భారతదేశ చరిత్ర ఆధారాలు.



**వెదకండి చూద్దాం.**

సంగం సాహిత్యం అనునది తమిళ భాషలోని అతి ప్రాచీన సాహిత్యం. దాని గురించిన వివరాలు వెదికి రాయండి.

ప్రాచీన భారతదేశంలో జైన మరియు బౌద్ధ తత్త్వజ్ఞానం ఆధారంగా పెద్ద యెత్తున లిఖిత సాహిత్యం తయారైంది. 'త్రిపిటకములు అనే పేరుతో గుర్తింపు పొందిన బౌద్ధ గ్రంథాలలో గౌతమ బుద్ధుని బోధనలు, భిక్కుల కొరకు చేసిన నియమాలు మరియు తాత్విక చర్చలు ఇవ్వబడ్డాయి. ఈ గ్రంథాలు పాలి ప్రాకృత భాషలో రాయబడినవి. జైన మత గ్రంథాలలో ఆగమ సాహిత్యం, అందులో వర్ధమాన మహావీరుని బోధనలు మరియు అహింస యొక్క ప్రాముఖ్యత వర్ణించబడింది. ఈ గ్రంథాలు అర్ధమాగధి అను ప్రాకృత భాషలో రాయబడినవి. ఈ మత గ్రంథాలతోబాటు కొన్ని గ్రంథాలు ప్రభుత్వం, నీతినియమాలు మరియు శాసనాలు అదే విధంగా సమాజవ్యవస్థకు సంబంధించినవిగా ఉండెను. రాయబడిన వివరాలు కేవలం గ్రంథాలలోనే కాకుండా అవి శిలలపై, రాగి పలకాలపై చెక్కబడి ఉంటాయి. అశోక చక్రవర్తి అనేక శిలాశాసనాలు తయారు చేసి ధర్మనీతి మరియు సమాజనీతి వంటి విషయాల గురించిన ఆలోచనలు ప్రజలవరకు చేరవేశాడు. ఈ రచనలు ముఖ్యంగా బ్రాహ్మి లిపిలో చెక్కబడినవి. అందులోని ఖరోష్ఠి మరియు అరెమాయిక్ లిపులలో చెక్కబడినవి. అదే విధంగా భూదానం మరియు పన్ను మినహాయింపు వంటి విషయాల గురించి ఆదేశాలు రాగిపలకాలపై రాయబడేవి. ఈ నమోదుల నుండి ప్రభుత్వం యొక్క వివరాలు తెలుస్తాయి.



**చేసి చూడండి.**

మీ మిత్రులు-మిత్రురాండ్రు లేక కుటుంబంలోని సభ్యుల పేర్లు ప్రక్కన ఇవ్వబడిన పట్టిక ఆధారంగా బ్రాహ్మి లిపిలో రాయండి.



ప్రాచీన భారతదేశం గురించి వివరాలు సేకరించుటకు విదేశీ యాత్రికులు రాసిన యాత్రావర్ణనలు కూడా ముఖ్యమైనవి. వారు ఇక్కడ చూసిన విద్యావ్యవస్థ, మత జీవనం, ప్రజా జీవనం మొదలగువాటి గ రించి సవిస్తరంగా వర్ణించారు. అందువల్ల మనకు ఆ కాలంనాటి భారతీయుల జీవినం ఎలా ఉండే దో తెలుస్తుంది.

## 1.6 మహారాష్ట్రలోని వస్తుప్రదర్శనశాలలు మరియు వారసత్వ స్థలాలు

### మహారాష్ట్రలోని వస్తుప్రదర్శనశాలలు

చరిత్రకు సంబంధించిన వస్తుసంగ్రహాలయంలో చరిత్రకు సంబంధించిన వస్తువులను సంగ్రహించి ప్రదర్శించబడును. మహారాష్ట్రలో అనేక పేరుగాంచిన వస్తుప్రదర్శన శాలలు ఉన్నాయి. అక్కడ మనకు ప్రాచీన కాలంనాటి వస్తువులు, నాణేలు, ఆయుధాలు, చిత్రకళ, విగ్రహాలు, హస్తలిఖితాలు, వేషధారణలు, హస్తకళలు మరియు ఇతర చారిత్రక వస్తువులు దర్శనమిస్తాయి. మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుసంగ్రహాలయం, ముంబయి చాలా ప్రసిద్ధి చెందినది. అక్కడ భారత దేశ చరిత్రకు సంబంధించిన అనేక వస్తువులు సంగ్రహింపబడ్డాయి. పుణెలోని డెక్కన్ కాలేజి స్నాత కోత్తర మరియు పరిశోధన సంస్థ వద్ద వస్తు ప్రదర్శనశాలలో వివిధ కాలంలోని పురావస్తువులు చూడవచ్చును. రాజా దినకర్ కేల్కర్ వస్తుసంగ్రహాలయంలో వివిధ గృహోపకరణాలు, ఆభరణాలు, ఆయుధాలు, వాద్యాలు, వస్త్రాలు మరియు కళాకృతుల ప్రదర్శన గదులు (స్టాల్స్) కలవు. అవి పూర్వకాలపు ప్రజల జీవనశైలిని చూపుతాయి. నాగపూర్లోని కేంద్ర వస్తుప్రదర్శనశాల, ఛత్రపతి సంభాజీనగర్లోని ఛత్రపతి శివాజీమహారాజు వస్తుప్రదర్శనశాల, కొల్హాపూర్లోని శ్రీ ఛత్రపతి శాహూ వస్తుప్రదర్శనశాల మరియు సాతారా లోని శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శనశాల, నాసిక్ జిల్లాలోని త్ర్యంబకేశ్వర్ దగ్గర అంజనేరి వద్ద శాంతి–కృష్ణ మ్యూజియమ్ ఆఫ్ మని అండ్ హిస్టరీ మొదలగునవి చారిత్రక దృష్ట్యా చాలా ముఖ్యమైన వస్తుప్రదర్శనశాలలకు ఉదాహరణలు.



ఛత్రపతి శివాజీ మహారాజు వస్తుప్రదర్శనశాల

### మహారాష్ట్రలోని వారసత్వ స్థలాలు

మహారాష్ట్ర ఒక సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక పరంపర కలిగిన రాష్ట్రం. యునెస్కో ప్రపంచ స్థాయి సంస్థ గుర్తించబడి, రాష్ట్రప్రభుత్వం ద్వారా రక్షింపబడుతున్న అనేక ముఖ్యమైన వారసత్వ స్థలాలు



అజంతా గుహలు

మహారాష్ట్రలో ఉన్నాయి. అవి మన గౌరవప్రదమైన చరిత్ర యొక్క ప్రతీకలు. అన్నింటిలోకెల్ల ముఖ్యమైన వారసత్వ స్థలం అజంతా మరియు వేరుళ్ వద్ద గల గుహలు. అవి యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో 1983 సంవత్సరంలో చేర్చబడినవి. ముంబయి వద్దగల ఘరాపురి గుహలు, కాన్హేరి గుహలు కూడా ప్రసిద్ధమైనవి. వీటిలో ఘరాపురి గుహలను 1987 సంవత్సరంలో సమావేశపరిచారు. ముంబాయిలోని విశేష అలంకరణ (ఆర్ట్–డెకో) 76 భవనాలను 2018లో యునెస్కో ప్రపంచవారసత్వ జాబితాలో చేర్చారు.

ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజు టర్మినస్ అను గొప్ప రైల్వేస్టేషన్ బ్రిటిష్ కాలంలో ని 'గోథిక్' వాస్తుశైలికి ఉత్కృష్ట ఉదాహరణ. 1997 సంవత్సరంలో ఇది ప్రపంచ వారసత్వ స్థలంగా ప్రకటింపబడింది.

'పశ్చిమ కనుమలు' గా గుర్తింపబడే మహారాష్ట్రలోని సహ్యాద్రిపర్వత శ్రేణులు జీవవైవిధ్యంతో నిండియున్నందున వాటిని 2012 సంవత్సరంలో యునెస్కో నైసర్గిక వారసత్వ స్థలంగా గుర్తించింది.

ఇక్కడ అనేక దుర్లభమైన జంతువులు, పక్షులు మరియు మొక్కలు కనిపిస్తాయి. యునెస్కో ఇటీవల

'మరాఠా మిలిటరీ లాండ్స్కేప్' అను పేరుతో 12 కోటలను ప్రపంచ వారసత్వ స్థలాలుగా గుర్తింపు నిచ్చింది. అందులోని 11 కోటలు మహారాష్ట్రలో ఉన్నాయి. జింజికోట తమిళనాడు రాష్ట్రంలో ఉన్నది. ఈ కోటలు మరాఠా సామ్రాజ్యం యొక్క సైనిక కౌశల్యానికి, వాస్తుకళాకౌశల్యానికి మరియు సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యతకు ప్రతీకలుగా భావింపబడుతున్నాయి.

మహారాష్ట్రలోని వారసత్వ స్థలాలు మన సంస్కృతి, చరిత్ర మరియు పరంపరకు ప్రతీకలు. ఈ స్థలాలు చారిత్రక పర్యటకు ఆకర్షణగా ఉన్నాయి. వాటిని అభ్యసించుట వలన మన సంస్కృతి పట్ల మరియు చారిత్రక వారసత్వం పట్ల అభిమానం పెంపొందుతుంది.

**మీ అభిప్రాయం ఏమిటి?**

వారసత్వస్థలాలను కాపాడుకొనుట మనందరి కర్తవ్యం. దాని కొరకు మీ వంతు సహకారం ఏమిటి?



## స్వీయ అధ్యయనం

**ప్ర.1 అ) ఇవ్వబడిన పర్యాయాలలో సరైన పర్యాయాన్ని ఎన్నుకొని వాక్యాలను పూరించండి.**

1. వర్ధమాన మహావీరుని బోధనలు ................ గ్రంథంలో లభిస్తాయి.
   - అ) ఉపనిషత్తులు   క) ఆగమ సాహిత్యం
   - బ) త్రిపిటకములు   డ) సంగం సాహిత్యం
2. భారతీయ చరిత్ర యొక్క అత్యంత ప్రాచీన ఆధారాలు అనగా .....................
   - అ) అరణ్యకములు   క) బ్రాహ్మణ గ్రంథాలు
   - బ) వేదాలు   డ) ఉపనిషత్తులు

**బ) సరిగా జతపరచుము**

| సమూహం 'అ' | సమూహం 'బ' |
|---|---|
| 1. లిఖిత ఆధారాలు | అ) జానపద గేయాలు |
| 2. భౌతిక ఆధారాలు | బ) విదేశీ యాత్రికులు రాసిన యాత్రావర్ణనలు |
| 3. మౌఖిక ఆధారాలు | క) నాణేలు, ఆయుధాలు |

**ప్ర. 2 అ) సంకల్పనా చిత్రాన్ని పూరించండి.**

**చరిత్ర ఆధారాలు**

**బ) కింది చిత్రాలు ఏ చారిత్రక ఆధారాలలో రాయండి.**



..........................................................



..................................



..................................

**ప్ర. 3 అ) కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. చరిత్ర యొక్క లిఖిత మరియు మౌఖిక ఆధారాలలోని భేదం స్పష్టం చేయండి.
2. భౌతిక ఆధారాల పేర్లు రాసి చరిత్ర అధ్యయనంలో వాటి ప్రాముఖ్యతను రాయండి.
3. ఆధునిక కాలంలోని ఏ ఆధారాలు భవిష్యత్తు తరాలకు చరిత్రను చెప్పగలవో రాయండి.

ప్ర. 4.

అ) ఏవేని పాత వస్తువులు ఉదాహరణకు విగ్రహాలు, రాజముద్రలు, నాణేలు, పాత్రలు, ఆభరణాలు, దస్తావేజులు, ఆటవస్తువులు, మొదలగు వాటిని బట్టి మానవ జీవనంలోని మార్పు గురించిన ఏ వివరాలు లభిస్తాయో రాయుము.

బ) కింది పట్టికను పూరించండి.

| పట్టణ/ స్థలం పేరు | వస్తు ప్రదర్శనశాల పేరు | విశిష్టతలు |
|---|---|---|
| ముంబయి | ............. | ...............<br>............... |
| .............. | రాజా దినకర్ కేల్కర్ వస్తుప్రదర్శన శాల | ...............<br>............... |
| .............. | ...............<br>............... | వివిధ పురాతనమైన వస్తుప్రదర్శనశాల |

ప్ర.5 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్' అను పేరుతో ప్రకటించబడిన పన్నెండు కోటల పేర్లను అంతర్జాలం సహాయంతో వెదకండి.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సా | తే | ర్ | జ | య | గ | డ్ | ఖాం | తుం | గ | ళా | అ |
| కు | కే | అ | వ | చీ | త | గ | డ్ | చె | న్యా | ర | త |
| లా | ళ | క | సు | వ | ర | దు | ర్ | ప | రి | స | ళ |
| బా | నా | హ | వం | నా | రూ | గ | డ | వా | సే | టా | సిం |
| వి | వి | రి | ద | శి | భీ | సి | మా | ల | వ | ణ | ధు |
| జ | శా | శ్చం | న | వ | వ | హ | పా | స | డ | ప | దు |
| య | ళ | ద్ర | గ | నే | గ | గ | లీ | గ | భో | ర | ర్ |
| చు | గ | గ | డ్ | రీ | డ | డ | హ | నా | ద | గి | రి |
| ర్ | డ్ | డ్ | ఉం | దే | రీ | లో | నా | రూ | గ | డ్ | రా |
| ప్ర | తా | ప | గ | డ్ | తో | ర | ణా | కాం | గో | రీ | య |
| వ | స | యూ | చా | కి | లా | క | మ | ల | గ | డ్ | గ |
| రా | జిం | జీ | సిం | ఖ్ | గ | డ్ | రా | జ | గ | డ్ | డ్ |

1. రాయగడ్
2. ____________
3. ____________
4. ____________
5. ____________
6. ____________
7. ____________
8. ____________
9. ____________
10. ____________
11. ____________
12. ____________

**కృత్యం**

- పండుగలు–ఉత్సవాలుకు సంబంధించిన జానపదగేయాలు, కథలు, పొవడాలు, భారూడ్లు, ఓవీల ను సంగ్రహించి పరిపాఠ్‌లో ప్రదర్శించండి.
- మహారాష్ట్రలోని 'వారసత్వ స్థలాల' చిత్రపట్టికను తయారు చేయండి. దానిని ఉపయోగించి వారసత్వ గోడను తయారు చేయండి.

**ఉపక్రమం**

- మీ గ్రామం దగ్గరలోని/ జిల్లా దగ్గరలోని వస్తుప్రదర్శనశాలను సందర్శించండి. దాని నివేదిక లేఖనం చేయండి.

***

# 2 చరిత్రకు పూర్వ కాలం



2.1 ప్రాచీన భారతదేశం - భౌగోళిక నేపథ్యం.
2.2 రాతి యుగం
2.3 మధ్య శిలాయుగం నుండి నవీన శిలాయుగం వరకు
2.4 రాగి శిలాయుగం
2.5 మహారాష్ట్రలోని త్రవ్వకాల ప్రదేశాలు

విద్యార్థులారా, ఒక్క క్షణం కళ్ళు మూసుకొని మొబైల్ ఫోన్లు, కార్లు, బొమ్మలు, ఇళ్ళు, గ్రామాలు, పాఠశాలలు, రోడ్లు ఏమీ లేని కాలంలో మీరు జీవిస్తున్నారని ఊహించుకోండి.!



### చెప్పుకోండి చూద్దాం!

- మీరు అలాంటి కాలంలో జీవించి ఉంటే మీ దైనందిన జీవనం ఎలా ఉండేది?
- మీరు ఎక్కడ నివసించి ఉండేవారు?
- అతి శీతల ప్రాంతంలో ఉన్నట్లయితే వెచ్చదనం లభించుటకు మీరు ఏమి చేసి ఉండేవారు?
- వంట ఎలా చేసి ఉండేవారు?
- ఒక అడవి మృగం మీ వైపు వస్తుంటే మీరు ఏం చేసి ఉండేవారు?

లక్షల వేల సంవత్సరాలకు పూర్వం ఆదిమ మానవుని కాలంలో అతనికి ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవలసి వచ్చింది. మనం ఈనాడు చూస్తున్న సౌకర్యాలను సాధించడానికి లక్షల సంవత్సరాలు పట్టింది. ఈ కాలంలో సంచార జీవితం నుండి స్థిర నివాసానికి అడవుల నుండి గ్రామాలకు ఆపై ఉన్నత నాగరికతల వరకు ఒక అద్భుతమైన చరిత్ర ఇమిడి ఉంది. మానవ ఉనికి యొక్క ఈ తొలిదశ గురించి మనం అంచెలంచెలుగా తెలుసుకుందాం.



### మీకు గుర్తుందా?

ఇంతకుముందు మీరు మానవపరిణామ దశలు మరియు ఆదిమ మానవుని జీవితం, ఆహారం, పనిముట్లు, కళలు మొదలైన వాటి గురించి అధ్యయనం చేశారు. మీకు గుర్తున్న విషయాలను తరగతి గదిలో పునశ్చరణ చేయండి.

## 2.1 ప్రాచీన భారతదేశం-భౌగోళిక నేపథ్యం




మానవ చరిత్ర అభివృద్ధిలో ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు చాలా ముఖ్యమైన పాత్ర పోషించాయి. మానవులు నివసించే ప్రాంతాలలోని పర్వతాలు, నదులు, వాతావరణం, నేల మరియు ప్రకృతి వనరులు అక్కడి మానవ సమూహాల జీవన

శైలిని తీర్చిదిద్దుతాయి. ఏ పంటలు పండించాలి, ఏ జంతువులను పెంచుకోవాలి, ఎక్కడ నివాసాలు ఏర్పరచుకోవాలి, ఏ విధంగా సంభాషించుకోవాలి అనేవన్నీ ఆ ప్రాంతపు భౌగోళిక లక్షణాలపై ఆధారపడి ఉంటాయి. ప్రాచీన భారతదేశంలో మానవ సంస్కృతి వివిధ రూపాల్లో అభివృద్ధి చెందింది. దీనికి ప్రధాన కారణం భారతదేశపు భౌగోళిక వైవిధ్యమే.

భారతదేశం ఒక విశాలమైన, వైవిధ్యభరితమైన దేశం. ఉత్తరం నుండి వీచే గాలులు, తుపానులు, గడ్డకట్టే చలి వంటి ప్రకృతి వైపరీత్యాలనుండి హిమాలయ పర్వత శ్రేణులు కాపాడతాయి. ఉత్తర భారత దేశంలో వాతావరణం చల్లగా, పొడిగా ఉండగా, దక్షిణ భారతదేశంలో వాతావరణం వేడిగా, తేమగా ఉంటుంది. దీని ఫలితంగా వ్యవసాయ పద్ధతులు, పంటలు, మానవ జీవనశైలిలో తేడాలు కనిపిస్తాయి.

ప్రాచీన కాలంలో భారతదేశంలోని నదులచే ఏర్పడిన సారవంతమైన ఒండ్రు నేలల్లో వ్యవసాయం అభివృద్ధి చెందింది. మధ్య భారతదేశంలోని విశాలమైన



పీఠభూములు మరియు గంగా-యమునా దోఆబ్ మైదానాలు భారతదేశంలో వ్యవసాయానికి అత్యంత అనుకూలమైనవి.

దక్కన్ పీఠభూమి నేల సమృద్ధంగా ఉండేది. అది నల్లమట్టి భూములు పిలుస్తారు. ఈ ప్రాంతంలో రాగియుగ సంస్కృతుల అభివృద్ధికి జరిగింది. గోదావరి, కృష్ణా వంటి నదులు మరియు వాటి ఉపనదులు ప్రాచీన మహారాష్ట్రలోని రాగియుగ నివాసాలకు వ్యవసాయానికి మరియు జీవనశైలికి తోడ్పడ్డాయి.

భారతదేశ పశ్చిమ తీరంలో అరేబియా సముద్రం, తూర్పు తీరంలో బంగాళాఖాతం ఉండటంతో, ప్రాచీన కాలం నుండి సముద్ర వ్యాపారం అభివృద్ధి చెందింది. దీనివల్ల భారతీయులు సుదూర ప్రాంతాల ప్రజలు మరియు సంస్కృతులతో సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఈ విభిన్న భౌగోళిక లక్షణాలు భారతదేశంలో అనేక సంస్కృతులు, సంప్రదాయాలు మరియు జీవన విధానాలు ఆవిర్భవించాయి.

## 2.2 రాతియుగం

'ఏప్' అను కోతి యొక్క కొన్ని జాతుల పరిణామ క్రమంలో మానవులు ఆవిర్భవించారని గత సంవత్సరం మీరు నేర్చుకున్నారు. ప్రారంభంలోని ఆ మానవున్ని 'ఆదిమ మానవుడు' అని అంటారు. మానవ పరిణామంలో ముఖ్యమైన దశలు-

నైపుణ్యం గల మానవుడు-

నైపుణ్యం గల మానవుడు (హోమో హాబిలిస్) → నిటారుగా ఉన్న మనిషి (హూమో ఎరెక్టస్) → శక్తిమంతుడైన మానవుడు (నియండర్తల్ మానవుడు) → తెలివైన మానవుడు (హూమో సేపియన్) → అభివృద్ధి చెందిన మానవుడు (హూమో సేపియన్ సేపియన్)



**మీకు తెలుసా?**

మీకు ఒక వింత విషయం తెలుసా? 'యతి' అనేది హిమాలయాలలో నివసించే ఒక రహస్య మైన, పెద్దనైన రోమాలుగల జంతువు ఉండేదని ఒక పురాణగాథ ఉంది. దానిని 'మంచు మనిషి' అని అంటారు. చాలా సార్లు ఈ ప్రాంతంలో పెద్ద పాదముద్రలు కనిపించాయని చెబుతారు. కాని పరిశోధనలో ఆ పాదముద్రలు హిమాలయ ఎలుగుబంట్లవి లేదా ఇతర జంతువులవి అని తేలింది. అయినప్పటికీ, మానవ శాస్త్రవేత్తలు ఈ కథలను అధ్యయనం చేస్తారు. ఎందుకంటే ఇటువంటి పురాణగాథలు అక్కడి ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఊహాశక్తి గురించి చాలా విషయాలు తెలియ జేస్తాయి.

ఆదిమ మానవుని జీవితం చాలా కష్టంగా ఉండేది. సంచారజీవి అయినందున అతడు ఆహారం, నీరు, ఆశ్రయం మరియు భద్రతకోసం నిరంతరం తిరుగుతూ ఉండేవాడు. అతడు ఆహారం కోసం వేటాడేవాడు. పండ్లు మరియు దుంపలను సేకరించేవాడు. అతని పనిముట్లు చెక్క, రాయి లేదా ఎముకలతో తయారు చేయడ్డాయి. ఆదిమమానవుడు సంజ్ఞలు, వివిధ రకాల శబ్దాలు లేదా హావభావాల సహాయంతో సంభాషించి ఉండవచ్చు.

ఈ కాలాన్ని చరిత్రపూర్వ కాలం అని అంటారు. గత పాఠంలో, లిపి ఆవిర్భవించని లేదా అభివృద్ధి చెందని కాలాన్ని 'చరిత్రపూర్వ కాలం' అని అంటారు.

ఈ కాలంలో మానవుడు గణనీయమైన పురోగతిని సాధించాడు. వారి జీవితాల అధ్యయనం ప్రధానంగా రాతి పనిముట్లు, ఎముకలు, మట్టి పాత్రలు, గుహచిత్రాల ఆధారంగా జరుపబడుతుంది. మానవుని పనిముట్లు, జీవనశైలి, ఆహార అలవాట్లు మరియు నివాసాలలో మార్పులు జరిగాయి.

### ■ ఆశ్మయుగం

ఏ కాలంలోని ఆయుధాలలో ముఖ్యంగా రాతి ఆయుధాలు లభిస్తాయో, ఆకాలాన్ని మనం 'ఆశ్మయుగం' అని అంటాం. 'అష్మం' అనగా రాయి.

**ఆలోచించండి.**

రాతియుగం నాటి మానవుడు రాతి ఆయుధాలను ఏ ప్రయోజనాలకోసం ఉపయోగించి ఉంటాడు?

మానవుడు రాతి దిమ్మలను సానబెట్టి పగులగొట్టే ఆయుధాలను తయారుచేసి ఉండవచ్చును. వారు గట్టి కవచం గల పండ్లను పగులగొట్టడానికి లేదా లోపలి మజ్జ కోసం ఎముకలను విరగ్గొట్టడానికి ఈ పగులగొట్టే ఆయుధాలను ఉపయోగించి ఉండవచ్చును. రాయికి ఆకారం ఇవ్వడమే వారి మేధస్సు అభివృద్ధికి మొదటి అడుగు. ఆయుధాల ఆకారం మరియు రకాన్ని బట్టి రాతి యుగాన్ని మూడు కాలాలుగా విభజించారు. అవి పాత రాతియుగం, మధ్య రాతియుగం మరియు కొత్త రాతియుగం.

### ■ పాత రాతియుగం

పాత రాతియుగంలోని మానవుడు పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి ఉండేవాడు. అతడు గుహలలో లేదా పెద్ద చెట్ల కొమ్మలపై నివసిస్తూ తనను తాను రక్షించుకునేవాడు. పాత రాతియుగంలోని తొలి ఆయుధాలు ముతకగా ఉండేవి. వాటిని వేటాడడం, గీరడం, తవ్వడం మొదలగు వాటికి ఉపయోగించేవాడు. మానవ చరిత్రలో అత్యంత ముఖ్యమైన ఆవిష్కరణ అనగా నిప్పును కనుగొనడం ఈకాలంలోనే జరిగింది.

**ఆలోచించండి.**

అగ్నిని ఉపయోగించడం నేర్చుకొన్నందువలన మానవ జీవితంలో ఎలాంటి మార్పులు జరిగి ఉండవచ్చు? ఆలోచించి రాయండి.

- ఆహారాన్ని వండడం ప్రారంభమైనది, అందువల్ల ఆహారం జీర్ణం కావడం సులభమైంది.
- ---------------------------
- ---------------------------
- ---------------------------

పాత రాతియుగం ఆయుధాలు నదులు లేక వాగుల ఒడ్డున లభిస్తాయి. మహారాష్ట్రలోని పాత రాతియుగపు ప్రాంతాలలో నాసిక్ సమీపంలోని గంగాపూర్ మరియు నేవాసా సమీపంలోని చిర్కి-నేవాసాలు ప్రసిద్ధి చెందినవి.

## 2.3 మధ్య రాతియుగం నుండి కొత్త రాతియుగం

### ■ మధ్యరాతియుగం

ఈ కాలంలో తెలివైన మానవుడు (హెమో సేపియన్) పర్వత వాలుల వల్ల ఏర్పడిన సహజ గుహలలో మరియు రాతి గుహలలో తలదాచుకున్నాడు. రాతి గుహలు అనగా పర్వతాల యొక్క ముందుకు చొచ్చుకు వచ్చిన భాగం. అక్కడ అతడు సమూహాంలో నివసించసాగాడు. ఈ కాలంలో రాతి ఆయుధాలు తయారుచేసే సాంకేతికతలో చాలా అభివృద్ధి జరిగింది. ఆయుధాల ఆకారం చిన్నదిగా ఉండేది. ఇప్పుడు అతడు వివిధ రకాల రాళ్లను ఉపయోగించసాగాడు. వేట, చేపలు పట్టుట, కోత, నూర్చడం వంటి అనేక రకాల పనులకోసం ఈ పనిముట్లు ఉపయోగకరంగా ఉండేవి. అతడు కొమ్ములు మరియు ఎముకలు నూరి పదునైన పనిముట్లను తయారు చేయసాగాడు. మానవుడు కుక్కలు, మేకలు, గొర్రెల వంటి జంతువులను మచ్చిక చేసుకోవడం ప్రారంభించాడు. కుక్క మొదట మచ్చిక చే సుకున్న జంతువు! చేపలు పట్టడం ఈ కాలంలోనే ప్రారంభమైనది. తరవాత అతడు గుహలో లేక తాత్కాలిక నివాసంఏర్పాటు చేసుకుని నివసించసాగాడు. ఈ కాలం అనగా సంచార జీవనం నుండి స్థిర జీవనం వైపు సాగిన పరివర్తన కాలం. మహారాష్ట్రలో జలగావ్ జిల్లాలోని పాటణే మధ్యరాతియుగపు ముఖ్యమైన స్థలం.

**చెప్పుకోండి చూద్దాం !**

ఇవ్వబడిన చిత్రాన్ని పరిశీలించి దానిపై తరగతిలో చర్చించండి.



సహజసిద్ధమైన గుహ

## కొత్త రాతియుగం

కొత్త రాతియుగంలో ఆయుధాలు తయారుచేసే సాంకేతికలో మరింత అభివృద్ధి జరిగింది. అందులో సానబెట్టి నునుపుగా చేసిన 'గొడ్డలి' అనే కొత్త రాతి ఆయుధం చేరింది. పాత రాతియుగంలో గొడ్డళ్ళ ఆకారం సన్నని ఆకుల ఆకారంలో ఉండేవి. కాని ఇప్పుడు మానవుడు వాటికి కర్రను జతచేసే ఉపాయాన్ని కనుగొన్నాడు. ఆధునిక గొడ్డలికి నమూనా అని చెప్పవచ్చును.



కొత్త రాతియుగపు గొడ్డలి.

ఈ కాలంలో జరిగిన అతి పెద్ద మార్పు వ్యవసాయంలో జరిగిన సాంకేతిక అభివృద్ధి. మధ్య రాతియుగంలో మానవుడు సహజంగా పెరిగిన ధాన్యాలను కోయడం నేర్చుకున్నాడు. కొత్త రాతియుగంలో అతడు సరైన కాలంలో విత్తనాలను విత్తడం ప్రారంభించాడు. ఈ కాలంలో విత్తడం నుండి కోత వరకు ఒకేచోట ఉండవలసి వచ్చింది. అందువల్ల అతడు కొంతకాలం ఒకే చోట ఉండటం ప్రారంభిం చాడు. దాని నుండే క్రమంగా గ్రామ నివాసాలు ఆవిర్భవించాయి.

### చేసి చూడండి.

పాతరాతియుగం, మధ్య రాతియుగం మరియు కొత్త రాతియుగంలో మానవుని జీవన శైలిలో సంభవించిన మార్పులను చూపే తులనాత్మక పట్టికను తయారు చేయండి.

వ్యవసాయ ఆవిష్కరణ కొత్త రాతియుగంలోని ముఖ్యమైన పరిణామం. ఈ కాలంలో మానవు డు ఆహార ధాన్యాలు, పాలను ఉత్పత్తి చేసే కళను నేర్చుకున్నాడు. వ్యవసాయాన్ని ప్రారంభించిన ఘనత మహిళలకు ఇవ్వబడింది. మొనదేలిన కర్రల సహాయంతో మహిళలే విత్తనాలు నాటి యుండవచ్చును. విత్తనాలు నాటడానికి ఉపయోగించే మొనదేలిన కర్రలకు తగినంత బరువు కల్పించి అవి నేలలోకి లోతుగా దిగడానికి వీలుగా ఆ కర్రలపై మధ్యలో రంధ్రాలు ఉన్న రాళ్ళను అమర్చేవారు. కొన్ని గిరి జన తెగలలో స్త్రీలు ఇప్పటికీ ఇటువంటి పద్ధతిలోనే విత్తనాలు నాటుతారు. అవసరాలకు తగిన ఆహార ధాన్యాలు అందుబాటులోకి రావడంతో మానవుని దైనందిన



మొనదేలిన కర్రతో విత్తనాలు నాటే స్త్రీలు

సంచారం ఆగిపోయింది. వ్యవసాయం ద్వారా లభించిన స్థిరత్వం వలన పండించిన ఆహార ధాన్యాలను చాలా కాలం పాటు నిల్వ చేసుకోవడం సాధ్యమైంది. సమూహంలోని ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చడానికి సరిపపోగా మిగులు ధాన్యం కూడా లభించసాగింది. అందువల్ల సమూహంలోని కొందరు స్త్రీ-పురుషులు కొత్త విషయాలను కనుగొనడానికి సృజనాత్మకత ఆధారంగా కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి తగినంత సమయం లభించసాగింది. జీవితంలో స్థిరత్వం రావడం వల్లే మానవుడు అనేక రంగాలలో పురోగతి సాధించగలిగాడు.

వ్యవసాయంతో బాటు మానవుడు జంతువులను మచ్చిక చేసుకోవడం నేర్చుకున్నాడు. కొన్ని జంతువులను శ్రమ కోసం మరియు బరువులు మోయడం కోసం ఉపయోగించడం జరిగింది.

వ్యవసాయ అభివృద్ధితో బాటు మట్టిపాత్రలు తయారు చేసే కళ ఉనికిలోకి వచ్చింది. మానవుడు వివిధ ఆకారాల మరియు రంగుల పాత్రలు తయారు చేసి వాటిపై అందమైన కళాకృతులను సృష్టించడం చేయసాగాడు. ఈ సమయంలోనే మానవుడు బట్టలు నేసే కళను నేర్చుకున్నాడు. కలపతో ఓడలను తయారు చేసి నీటిలో ప్రయాణం చేసే సాంకేతికత అతడు కొత్త రాతియుగంలో నేర్చుకున్నాడు. కొత్త రాతియుగంలో వ్యవసాయాభివృద్ధితోబాటు నదీ తీరాల వెంబడి ఉన్న సారవంతమైన ప్రాంతాలలో మానవుడు స్థిరపడ సాగాడు. అతని సంచారం ఆగిపోయింది. ఈ కాలంలోనే కుటుంబవ్యవస్థ రూపుదిద్దుకోవడం ప్రారంభమైంది.

## 2.4 రాగి శిలాయుగం

మానవులు రాగి లోహాన్ని కనుగొన్నారు. రాగి వాడకం ప్రారంభమైంది. అయితే ఈ కాలంలో రాతి ఆయుధాలు కూడా ఉపయోగించబడేవి. అందువల్ల ఈ కాలాన్ని 'రాగి శిలాయుగం' అని అంటారు. రాగి శిలాయుగంలో చక్రం కనుగొనబడింది. చక్రం వల్ల రవాణా వేగవంతం మరియు సులభతరం అయింది. ఈ కాలంలో పెద్ద మొత్తంలో భూమి సాగులోకి తీసుకురాబడింది.

వస్తువుల రవాణా కూడా ప్రారంభమైంది. వ్యాపారం పెరిగింది. రాగి శిలాయుగంలో వ్యాపారం పెరగడంతో పాటు, చెక్కపని, లోహపుపని వంటి నైపుణ్యం గల వృత్తులు కూడా మొదలయ్యాయి. దీనివల్ల వ్యాపార కేంద్రాలు ఏర్పడినవి. అవి విస్తరించి నగరాలుగా రూపుదిద్దుకున్నాయి.

రాగి శిలాయుగ మానవుడు గోధుమ, జొన్న, వరి, పప్పుధాన్యాలు మరియు పత్తిని పండించేవాడు. అతడు వేట మరియు చేపలు పట్టడం కొంత వరకు చేస్తుండేవాడు. కాని ఇవి అతని ప్రధాన జీవనాధారాలు కావు. వ్యవసాయానికి తోడ్పడే ఆవులు ఎద్దులు మరియు కోళ్లవంటి పశువులను పెంచడం కూడా అతని జీవితంలో ఒక ప్రధాన భాగం అయింది.

ఈ కాలంలో మరణించిన వ్యక్తిని ఇంట్లోనే లేక ఇంటి ఆవరణలోనే ఖననం చేసేవారు. ఖనన సమయంలో కొన్నిసార్లు మృతుడు వాడే వస్తువులను అతని ప్రక్కన ఉంచి ఖననం చేసే వారు.

## 2.5 మహారాష్ట్రలోని తవ్వకాల ప్రదేశాలు

మహారాష్ట్రలో తాపి, గోదావరి, కృష్ణ, భీమా, ప్రవర మొదలైన నదుల ఒడ్డున రాగి శిలాయుగం నాటి సంస్కృతికి చెందిన స్థలాలు కనుగొనబడ్డాయి. తవ్వకాలలో రాతి పనిముట్లు, మట్టి పాత్రలు, రాగి వస్తువులు, ధాన్యం నిల్వ చేయడానికి చేతితో తయారు చేసిన కాగుల ఆధారాలు లభించాయి.

| ముఖ్యమైన తవ్వక ప్రాంతాలు | తవ్వకాలలో లభించిన ప్రధాన ఆధారాలు |
| --- | --- |
| దాయమాబాద్ (జిల్లా-అహిల్యానగర్)<br>దాయమాబాద్ మహారాష్ట్రలోని అత్యంత ప్రసిద్ధ మరియు పరిశోధనాత్మక దృష్ట్యా ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలలో ఒకటి. దీనిని భారత పురావస్తు శాఖకు చెందిన బి.పి.బోపర్డీకర్ కనుగొన్నాడు. | నాలుగు కంచు వస్తువులు లభించాయి. ఆ నాలుగు వస్తువులు బండికి కట్టిన ఒక ఎద్దు, ఒక దున్నపోతు, ఒక ఖడ్గమృగం మరియు ఏనుగు. వీటిని ఇప్పుడు 'దాయమాబాద్ బ్రాంజెస్' అని అంటారు. |
| ఇనామ్‌గావ్ (జిల్లా-పుణె)<br>ఇనామ్‌గావ్ అభివృద్ధి చెందిన రాగి శిలాయుగపు గ్రామ నివాసానికి ఒక మంచి ఉదాహరణ. ఈ ప్రదేశంలో పురావస్తు శాస్త్రవేత్తలైనకూడా. హ.ధీ. సాంకలియా, డా. జెడ్.డీ. అన్సారీ మరియు డా. మ. కే. ఢవలీకర్ తవ్వకాలు జరిపారు. | గోధుమలు, బార్లీ, వరి, పప్పుధాన్యాలు, జొన్న మరియు నువ్వుల సాగుకు సంబంధించిన ఆధారాలు లభించాయి.<br>పశువులు, గొర్రెలు, మేకలు వంటి పెంపుడు జంతువుల ఎముకలు లభించాయి. అదేవిధంగా అడవి జంతువులను (ఉదా. జింకలు, నీల్గాయ్, అడవి పందులు) వేట చేపలను పట్టిన ట్లు ఆధారాలు కూడా లభించాయి.<br>చక్రంపై తయారు చేయబడిన ఎరుపు, నలుపు రంగుల జ్యామితీయ ఆకృతుల నగిషీలు గల మట్టి పాత్రలు ప్రత్యేక అంశం – రెండు కుండల మూతలను ఒక దానికొకటి జోడించి అందులో చిన్న పిల్లలను ఖననం చేసే పద్ధతి కనిపించింది. |

| | |
|---|---|
| జోర్వే (జిల్లా – అహిల్యానగర్)<br>జోర్వే సంస్కృతి మహారాష్ట్రలోని అత్యంత ప్రసిద్ధ రాగిశిలాయుగ సంస్కృతి గా పరిగణించబడుతుంది. ఈ సంస్కృతికి సంబంధించిన మొదటి ఆధారాలు జోర్వేలో లభించాయి. పురావస్తు శాస్త్రవేత్తలైన డా. హ. ధి. సాంకాలియా మరియు డా. శాం. భా. దేవ్ గారి మార్గదర్శకత్వంలో ఈ ప్రదేశంలో తవ్వకాలు జరిగాయి. | ఎరుపు రంగుపై నలుపు రంగుతో నగిషీ చేసిన మట్టి పాత్రలు, రాగి కంకణాలు, పూసలు.<br>గుండ్రని లేక దీర్ఘ చతురస్రాకార గృహనిర్మాణాలు, అలాగే ధాన్యం నిల్వ చేయడానికి మట్టి గదులు. జొన్న సాగుచేసినట్లు ఆధారాలు దొరికాయి. |
| సావల్దా (జిల్లా–నందుర్బార్)<br>మహారాష్ట్రలోని తొలితరం రైతుల అత్యంత పురాతన సంస్కృతులలో సావల్దా సంస్కృతి ఒకటి. సావల్దా ప్రదేశాన్ని పురావస్తు శాస్త్రవేత్త డా. హ.ధీ. సాంకాలియా తవ్వకాలు జరిపాడు. | ఎరుపు రంగు మట్టి పాత్రలు, వాటిపై నల్లని రంగుతో చేసిన నగీషీ పనులు కనిపిస్తాయి. |
| నేవాసా (జిల్లా–అహిల్యానగర్)<br>మహారాష్ట్రలోని నేవాసా ఒక ముఖ్యమైన రాగి శిలాయుగపు తవ్వకాల ప్రదేశం. ఈ ప్రదేశాన్ని భారత పురావస్తు పరిశోధన శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ అయిన డా. ఎం.ఎస్. దేశ్‌పాండే కనుగొన్నాడు. | రంగురంగుల మట్టిపాత్రలు, రాతి గొడ్డళ్ళు, రాగి ఆభరణాల అవశేషాలు, ఆవులు, మేకలు, గొర్రెలు, ఎద్దుల వంటి జంతువుల అవశేషాలు లభించాయి. |



**తెలుసుకుందాం.**

పై పట్టికలో ఉన్న తవ్వకాల ప్రదేశాలు మహారాష్ట్రలో ఏ నదుల ఒడ్డున ఉన్నాయో అంతర్జాలంలో కనుక్కోండి.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) పేర్లు రాయండి.**

1. భారతదేశంలో నల్లరేగడి భూమి గల పీఠభూమి ------------
2. భారతదేశంలో వ్యవసాయానికి అత్యధిక అనుకూలమైన ప్రాంతం ------------
3. లిపుల పుట్టుక లేదా అభివృద్ధి చెందని కాలం ------------
4. దాయమాబాద్ తవ్వకం ప్రదేశాన్ని కనుగొన్న వ్యక్తి భారతదేశ పురాతత్వ పరిశోధకుడు ------------

**బ) జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1) పాత రాతియుగం | అ) పెద్ద పదునైన ఆయుధాలు |
| 2) మధ్య రాతియుగం | బ) చక్రమును కనుగొనడం |
| 3) కొత్త రాతియుగం | క) వ్యవసాయ పద్ధతులలో పురోగతి |
| 4) రాగి శిలాయుగం | డ) అగ్నిని కనుగొనడం |

ప్ర. 2 అ) కింది పట్టికను పూరించండి.

| సం. | లక్షణాలు | మధ్య రాతియుగం | కొత్త రాతియుగం |
|---|---|---|---|
| 1. | నివాసం | గుహలు | ----------- |
| 2. | వృత్తి | ----------- | వ్యవసాయం, పశుపోషణ |
| 3. | పనిముట్లు | చిన్న రాతి ఆయుధాలు | ----------- |
| 4. | కళలు | ----------- | రంగుల మట్టి పాత్రలు |
| 5. | జీవన శైలి | సంచారం | ----------- |

**ఆ) కింది వాక్యాలు నిజమో అబద్ధమో సరిచేసి చూసి రాయండి.**

1. జోర్వే వద్ద నాలుగు కంచు వస్తువులు లభ్యమయ్యాయి. ☐

-----------------------------------------

2. నేవాసా వద్ద జోర్వే సంస్కృతికిచెందిన తొలి ఆధారాలు కనుగొనబడ్డాయి. ☐

-----------------------------------------

3. మహారాష్ట్రలోని తొలితరం రైతుల ఒక రాగిశిలాయుగం సంస్కృతి ఇనామ్‌గావ్ ఉంది. ☐

-----------------------------------------

**ప్ర. 3 అ) కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. కొత్త రాతియుగంలో మానవ జీవనశైలి ఎలా మారింది?
2. రాగి శిలాయుగం యొక్క ప్రధాన లక్షణాలను రాయండి.

**ఆ) కింది యుగం యొక్క రెండు లక్షణాలను రాయండి.**

1. పాత రాతియుగం.
2. మధ్యరాతియుగం.

**ప్ర. 4 అ) కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. ఒకవేళ కొత్త రాతియుగపు మానవుడు వ్యవసాయ సాంకేతికతను కనిపెట్టకపోయినట్లయితే నేటి కారణాలతోసహా జవాబులు ఇవ్వండి.
2. కొత్త రాతియుగం ఎలాంటి సాంకేతిక అభివృద్ధి చెందినది, దానివలన మానవుని దైనందిన జీవనం ఎలా మారింది?

**ప్ర. 5 మీరు కొత్త ఇల్లు కొనాలనుకుంటున్నారు. అందుకోసం ఏయే అవసరమైన వస్తువులు కావాలో ఆలోచించి మీరు కొత్త ఇల్లు కొంటారు?**

ఉదా. నీరు

**కృత్యం**

- చక్రం ఉపయోగించి కుండలు తయారు చేయు ప్రక్రియలోని దశల గురించి తెలుసుకోవడానికి నైపుణ్యం గల కళాకారులను మీ పాఠశాలకు ఆహ్వానించి వారితో ముఖాముఖి తీసుకోండి. మీరే స్వయంగా కొన్ని వస్తువులను తయారు చేసి చూడండి.
- మన దేశ అభివృద్ధిలో భౌగోళిక పరిస్థితులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ క్రింది అంశాల ఆధారంగా దీని గురించి సమాచారాన్ని మీ నోటు పుస్తకంలో రాయండి.
  1. భారతదేశ పర్వత శ్రేణులు
  2. భారతదేశ నదులు
  3. భారతదేశానికి లభించిన తీరప్రాంతం

**ఉపక్రమం**

1. మహారాష్ట్రలోని తవ్వకాల ప్రదేశాలను మహారాష్ట్ర పటంలో చూడండి.
2. నేను ఆదిమ మానవుడినైతే..... ఎక్కడ నివసించి ఉండేవాడిని? ఏమి తిని ఉండేవాడిని? దీని ఆధారంగా ఒక నాటకం లేక పాత్రాభినయం (రోల్ ప్లే) ప్రదర్శించండి.

***

# 3 హరప్పా సంస్కృతి




3.1 కాలఖండం
3.2 స్థానం మరియు విస్తరణ
3.3 జనజీవనం
3.4 హరప్పా సంస్కృతి క్షీణించడానికి కారణాలు


భారత ఉపఖండంలో సుమారు 4500 సంవత్సరాల క్రితం ఒక పట్టణ సంస్కృతి అభివృద్ధి చెందింది. దానిని మనం 'హరప్పా సంస్కృతి' అంటాం. ఆశ్చర్యమేమిటంటే ఈ సంస్కృతి ఎంతగా అభివృద్ధి చెందిందంటే ఆ సంస్కృతికి చెందిన పట్టణాలలో స్వచ్ఛమైన మరియు వెడల్పయిన బాటలు, ప్రణాళికాబద్ధమైన పట్టణ నిర్మాణం, సంపన్నమైన వ్యాపారం, రచనలను ఉపయోగించబడినవి. వేల సంవత్సరాల పూర్వం కూడా మన పూర్వీకుల జీవన శైలి చాలా క్రమశిక్షణాభరితమై మరియు అభివృద్ధి చెందినదిగా ఉండేదని హరప్పా సంస్కృతి వలన మనకు తెలుస్తుంది.



**చెప్పుకోండి చూద్దాం!**

మీకు పట్టణ సంస్కృతి గురించి తెలుసు. దాని గురించి తరగతిలో చర్చించండి.

- హరప్పా కాలంలో పట్టణాల రచన ఎలా ఉండేది?
- ప్రజల జీవనం ఎలా ఉండేది?
- వ్యాపార వ్యవస్థ మరియు వ్యవసాయం ఏ సాంకేతిక పద్ధతిలో ఉండేది?
- ఈ పట్టణాలు ఎందుకు మరియు ఎలా నశించాయి?

పదండి, ఈ ప్రశ్నలన్నిటికీ జవాబులను అర్థం చేసుకోవడానికి చరిత్ర కిటికీ నుండి నేరుగా హరప్పా సంస్కృతి కాలంలోకి తొంగి చూద్దాం.

'సంస్కృతి అనగా ప్రకృతి వనరులు ఆధారంగా అభివృద్ధి చెందిన జీవన పద్ధతి'. ఈ వాక్యాన్ని బట్టి మనకు ఏం అర్థం అవుతుందో దానిపై తరగతిలో చర్చించండి.

ఈ సంస్కృతి ఒక సామాజిక మరియు సాంస్కృతిక వ్యవస్థ అవుతుంది. మనం గత పాఠంలో నదీ తీరంలోని సంస్కృతులు ఏ విధంగా ఉద్భవించాయో తెలుసుకున్నాం. అవి మెల్లమెల్లగా అభివృద్ధి చెందుతూ పట్టణ సంస్కృతులుగా రూపాంతరం చెందాయి. అందులోని ఒక ప్రాచీన మరియు అభివృద్ధి చెందిన సంస్కృతి హరప్పా సంస్కృతి. ఈ సంస్కృతి యొక్క అనేక స్థలాలు సింధు నదీ లోయలో లభ్యమయ్యాయి. అందువలన ఆ సంస్కృతిని సింధు సంస్కృతి అని కూడా అంటారు. పురావస్తు శాస్త్రంలో పద్ధతి ప్రకారం ఏదేని సంస్కృతి రుజువులను చూపే మొదటి త్రవ్వకాలు ఏ పట్టణంలో జరుగుతాయో ఆ పట్టణం పేరునే ఆ సంస్కృతికి పెట్టబడుతుంది. పంజాబ్ వద్ద రావి నది తీరంలో హరప్పా వద్ద 1921 సంవత్సరంలో త్రవ్వకాలు మొదటిసారి ప్రారంభమయ్యాయి. అందువలన ఆ సంస్కృతికి 'హరప్పా సంస్కృతి' అనే పేరు లభించింది.

**నదీతీర సంస్కృతులు :**

కొత్త శిలాయుగంలో, మానవ జీవితం వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడి ఉండేది.

అందువలన స్థిర నివాసాలు ప్రారంభమయినాయి. మానవులు గ్రామాలు మరియు నివాసాలను సృష్టించుకున్నారు.

**మానవులు గ్రామాలు-నివాసాలు ఎక్కడ ఏర్పరుచుకున్నారు?**

ఎక్కడైతే నీరు సమృద్ధిగా సారవంతమైన భూమి, రవాణా వ్యవస్థ ఉన్న ప్రదేశాలలో, అంటే నదీ తీరప్రాంతాలలో గ్రామాలు మరియు కాలనీలు ఏర్పరచుకున్నారు. ప్రపంచంలోని ప్రాచీన నాగరికతలు టైగ్రిస్-యూఫ్రటీస్ (మెసొపొటేమియా), నైలు (ఈజిప్ట్), హోయాంగ్‌హో (చైనా), సింధు (హరప్పా) నదుల దగ్గర అభివృద్ధి చెందాయి.

## 3.1 కాలఖండం

మనం వేల సంవత్సరాల పూర్వంలోకి ప్రవేశిస్తున్నామని ఊహించండి. హరప్పా సంస్కృతి చరిత్ర కేవలం ఒక కాలఖండానికి చెందినది కాకుండా ఒక మానవ సంస్కృతి చరిత్ర యొక్క ప్రస్థానం. ఆ కాలఖండంలో వివిధ పరిణామాలు జరిగాయి, సామాజిక మరియు సాంస్కృతిక మార్పులు జరుగుతూ పోయాయి. ఈ సంస్కృతి అంచలంచెలుగా సంపన్నం అవుతూ పోయింది. కాని తరువాత వివిధ విపత్తులను ఎదుర్కోవలసి రావడం వలన ఈ సంస్కృతి నశిస్తూ పోయింది. అనగా ఈ సంస్కృతి కాలఖండంలో ఏవో కొన్ని వివిధ పరిణామాలు సంభవించాయి. అందువలన హరప్పా సంస్కృతి అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకొని చివరకు క్షీణించిపోయింది.

మనం హరప్పా సంస్కృతి యొక్క మూడు ముఖ్యమైన అంచెలను కనుగొందాం! హరప్పా సంస్కృతి కాలం సాధారణంగా కింది విధంగా విభజింప బడింది:




**హరప్పా సంస్కృతి గ్రామ నివాసాలు :** ప్రారంభ కాలం అనేది హరప్పా సంస్కృతికి పూర్వ కాలం (క్రీ.పూ. సుమారు 3300 నుండి 2600) గా గుర్తింపబడును. ఈకాలంలో మెల్లమెల్లగా గ్రామం నుండి పట్టణంగా అభివృద్ధి చెందుతూ పోయింది మరియు 'పట్టణీకరణ' ప్రక్రియ ప్రారంభమైనది.

**పరిణతి చెందిన హరప్పా సంస్కృతి యొక్క సంపన్న కాలం:** పరిణతి చెందిన హరప్పా సంస్కృతి యొక్క సంపన్న కాలం (క్రీ.పూ. 2600 నుండి 1900) ఈ కాలం సింధు సంస్కృతి యొక్క స్వర్ణయుగంగా భావింపబడింది. పట్టణాల నిర్మాణం, నిర్వహణ, వ్యాపారం, హస్తకళలు అభివృద్ధి చెందాయి. మొహెంజొదారో, హరప్పా, ధోలావీరా, లోథల్ సంస్కృతుల వంటి ప్రముఖ కేంద్రాలు ఈ కాలంలో అభివృద్ధి చెందాయి.

**హరప్పా సంస్కృతి యొక్క క్షీణ కాలం:** హరప్పా సంస్కృతి తరువాతి కాలం (క్రీ.పూ. సుమారు 1900 నుండి 1300), ఈ కాలంలో మెల్లమెల్లగా హరప్పా సంస్కృతి క్షీణించడం మొదలయింది. అక్కడి ప్రముఖ కేంద్రాలు నాశనమైనవి. కొన్ని చోట్ల సంస్కృతి యొక్క అవశేషాలు దొరికాయి. దానినిబట్టి సంస్కృతి యొక్క మారుతున్న స్వరూపం గురించిన వివరాలు తెలుస్తాయి.



**వెదకండి చూద్దాం.**

'హరప్పా సంస్కృతి' మానచిత్రపటంలో ప్రాచీన భారతదేశంలో హరప్పా సంస్కృతి యొక్క విస్తరణ ఎక్కడ జరిగిందో చూపండి. హరప్పా, మొహెంజొదారో, లోథల్, కాలీబంగన్, ధోలావీరా, రాఖీగఢీ అను పట్టణాలు ఏ ప్రాంతంలో ఉన్నాయి? ఈ స్థలాలు ప్రస్తుతం ఏ ప్రాంతంలో ఉన్నాయో నమోదు చేయండి.

## 3.2 స్థానం మరియు విస్తరణ

హరప్పా సంస్కృతి యొక్క ముఖ్య నివాస స్థానాలు సింధు మరియు దాని ఉపనదుల తీరాలలో ఉండెను. నదీ తీరాలలోని సారవంతమైన భూమి వలన వ్యవసాయానికి ప్రోత్సాహం లభించింది. నదీతీరాలలోని గ్రామాలలో నివాసస్థానాలు స్థాపింపబడ్డాయి. హరప్పా సంస్కృతిలో




హరప్పా, మొహెంజొదారో, కాలీబంగన్, లోథల్, ధోలావీరా, రాఖీగఢీ, బనావలీ మరియు చన్హుదడో మొదలగు ముఖ్యమైన స్థలాలు. ఈ సంస్కృతి యొక్క భౌగోళిక విస్తరణ సుమారు 15 లక్షల చదరపు కిలోమీటర్లు ఉండెను. హరప్పా సంస్కృతి విస్తరణ ఉత్తర దిక్కున జమ్మూ కాశ్మీర్‌లోని మండా నుండి భారతదేశ పశ్చిమ తీరంలోని గుజరాత్లోని ధోలావీరా మరియు లోథల్, అలాగే మహారాష్ట్రలో అహిల్యానగర్ సమీపంలోని దాయమాబాద్ వరకు వ్యాపించింది. పశ్చిమాన బలూచిస్తాన్ వరకు (నేటి పాకిస్తాన్) హరప్పా సంస్కృతి వ్యాపించింది. తూర్పున హరప్పా సంస్కృతి విస్తరణ ఉత్తర ప్రదేశ్‌లోని ఆలంగీర్‌పూర్ వరకు ఉండెను. సుదూరంగా ఉండే ప్రాంతాలతో వ్యాపారం చేయడమే హరప్పా సంస్కృతి విస్తరణకు ముఖ్య కారణం అయింది.

## 3.3 జనజీవనం

హరప్పా సంస్కృతికి సంబంధించిన స్థలాల త్రవ్వకాల్లో లభించిన ఆధారాల వల్ల అక్కడి ప్రజల జీవనం గురించిన సమాచారం లభిస్తుంది. మనకు లభించిన భౌతిక ఆధారాల వలన వారి జీవన పద్ధతి క్రమశిక్షణతో కూడిందని తెలుస్తుంది. పట్టణ నిర్మాణం, సువ్యవస్థితమైన బాటలు, ఇండ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల ఉత్తమ వ్యవస్థ, వ్రాతలతో కూడిన ముద్రలు, ఉత్తమ నాణ్యత కలిగిన మట్టి పాత్రలు, వివిధ రకాల ఆటవస్తువులు హరప్పా సంస్కృతి విశిష్టతలు.

## జీవనశైలి మరియు ఇండ్ల నిర్మాణం

హరప్పా సంస్కృతి ప్రజల ఇండ్లు కాల్చిన ఇటుకలతో నిర్మించబడి ఉండేవి.



### మీకు తెలుసా?

హరప్పా సంస్కృతిలోని ప్రజలు వారి ఇండ్ల నిర్మాణం కోసం ఉపయోగించిన పద్ధతిని 'ఇంగ్లిష్ బాండ్' పద్ధతి అని కూడా అంటారు. ఈ పద్ధతిలో అడ్డు మరియు నిలువు ఇటుకలతో కూడిన విశిష్ట మైన పద్ధతిలో నిర్మాణం జరిగేది. అందువలన గోడ అధిక బలంగా మరియు మన్నికగా తయారవుతుంది. ఇటుకలు ప్రామాణికమైన ఆకారంలో ఉన్నాయి. ఒక ఇటుక సాధారణంగా 1:2:4 నిష్పత్తిలో ఉండేవి. హరప్పా సంస్కృతి ప్రజలు వారి ఇండ్లను వరదలు, భూకంపాలు మరియు కాలక్రమేణా జరిగే క్షీణత నుండి రక్షణకై ఈ పద్ధతిని ఉపయోగించడానికి కారణమని భావింపబడుతుంది.

ఇండ్ల మధ్యలో ముంగిలి, దానిచుట్టు గదులు, ప్రవేశద్వారం దగ్గర బావి మరియు మరుగు దొడ్డి ఉండేవి. నీటి సరఫరా మరియు మురుగు నీరు కాలువల వ్యవస్థ చాలా ఉత్తమంగా ఉండేది. ప్రతి ఇంటినుండి మురుగు నీటిని బయటకు పంపడానికి కాల్చిన మట్టి ద్రోణులు ఉపయోగింపబడేవి. బాటకిరుప్రక్కల మురుగు కాల్వలు ఇటుకలతో నిర్మింపబడి అవి పైనుండి మూసి ఉంచబడం ఒక విశేషం అని చెప్పవచ్చు. దీనిని బట్టి సార్వజనిక ఆరోగ్యం గురించి వారు ఎత జాగ్రత్త తీసుకొనేవారో తెలుస్తుంది.

### మీ అభిప్రాయం ఏమిటి?

హరప్పా సంస్కృతి నుండి 'స్వచ్ఛ భారత్ అభియాన్' వరకు ఆలోచించినట్లయితే స్వచ్ఛత ప్రాథమిక అవసరం అని స్పష్టమవుతుంది.



### చెప్పుకోండి చూద్దాం!

మీ గ్రామంలో లేక పట్టణంలో స్వచ్ఛత ఎలా నిర్వహించబడుతుందో వివరించండి.

హరప్పా కాలంనాటి పట్టణాల బాటలు సమాంతరంగా మరియు ఒకదానికొకటి లంబకోణంతో ఖండించుకొనునట్లు ఉన్నాయి. అందువలన తయారయ్యే చతురస్రాకార ఖాళీ స్థలంలో ఇండ్లు నిర్మింపబడేవి.

పట్టణాలు రెండు లేక అధిక విభాగాలుగా విభజించబడేవి. అందులోని ప్రతి విభాగానికి ఒక ప్రత్యేకగోడ ఉండేది ఎత్తున నిర్మించిన విభాగాన్ని 'అంతరదుర్గం' అనేవారు. అంతరదుర్గంలో అధికారుల నివాసాలు ఉండేవి. అంతరదుర్గం బయట సామాన్య ప్రజలు నివసించేవారు.



### చేసి చూడండి.

అంతరదుర్గం అనగా ఒక కోటలోని అత్యంత లోపలి మరియు సురక్షిత భాగం. అది ఆ కోట యొక్క హృదయంగా భావింపబడుతుంది. అది సాధారణంగా కోటయొక్క అతి ఎత్తైన చోట నిర్మింప బడుతుంది. అందువలన సమీప పరిసరాలపై శ్రద్ధ పెట్టడం సులభమవుతుంది. శత్రువుల దాడి సమయంలో ఇది చివరి రక్షణ బిందువుగా ఉంటుంది. అంతరదుర్గంలో రాజభవనం, దర్బారు, ఆయుధాగారం, ధాన్యాగారం మరియు దేవాలయం వంటి ముఖ్యమైన భవనాలు ఉంటాయి. రాయగడ్, రాజగడ్ కోటలలో అంతరదుర్గం చాలా ముఖ్యమైన స్థానం. అందులో ఒక అంతరదుర్గం యొక్క చిత్రం నల్లబల్లపై లేక మీ నోటుపుస్తకంలో గీసి చూడండి.

మొహెంజొదారో వద్ద మహాస్నానగృహం (మహాస్నానవాటిక) అనేది ఆ కాలంలోని వాస్తుకళకు ఒక నిదర్శనం. మహాస్నాన గృహం మరియు సమీప పరిసరాలలోని భాగంలో కొన్ని ధార్మిక కర్మలు నిర్వహింపబడేవని కొంత మంది విద్వాంసుల అభిప్రాయం. మహాస్నానగృహం యొక్క ఒక మహాజల కుండం ఉన్నది. దాని పొడవు 12 మీటర్లు, వెడల్పు 7 మీటర్లు, లోతు 2.5



మొహెంజొదారో వద్ద మహాస్నానగృహం

మీటర్లు. అది కాల్చిన ఇటుకలతో నిర్మింపబడింది. అందులో నీరు నింపుటకు మరియు నీరు బయటకు పంపుటకు ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగింపబడినది. దాని చుట్టుపట్ల చిన్న చిన్న గదులు ఉండెను.

### ఆహార పద్ధతి

గోధుమలు, యవలు (బార్లీ), బఠానీలు, నువ్వులు, రాగులు, ఎర్రకందులు మరియు వివిధ రకాల పప్పులు ప్రజల ముఖ్యమైన ఆహారపదార్థాలు. పాలు, మాంసం, చేపలు కూడా కొన్ని చోట్ల ఆహారంగా భుజించి యుండవచ్చుననే ఋజువులు లభిస్తాయి. ఆహారాన్ని ఉడికించడానికి వారు మట్టి పాత్రలు ఉపయోగించేవారు. కొన్ని పాత్రలపై అందమైన రంగులు మరియు నగిషీలు కూడా ఉండేవి. ఈ నగిషీలు ఎరుపు రంగు పాత్రలపై నల్లరంగుతో గీయబడి ఉండేవి. నగిషీ నమూనాలలో చేపల పొలుసులు, ఒకదానిలో ఒకటి కలిసియున్న వృత్తాలు, రావి ఆకులు మొదలగు చిహ్నాలు ఉన్నాయి.



పాత్రలు



**చర్చించండి.**

గోధుమలు, సెనగలు, బియ్యం, యవలు, ఎర్రకందులు, మినుములు, సజ్జలు మొదలగు వానిలో ఏ ధాన్యాలు హరప్పా కాలంలో ఉండేవో ఏ ధాన్యాలు లేవో తరగతిలో చర్చించండి.

### వస్త్రాలు మరియు ఆభరణాలు

హరప్పా సంస్కృతినాటి ప్రజల వస్త్రాలు మరియు ఆభరణాలు ఆ కాలంలోని సాంకేతిక విజ్ఞానం, సౌందర్య దృక్పథం మరియు జీవనశైలి గురించిన వివరాలను అందిస్తాయి. హరప్పా కాలంలోని ప్రజలు నూలు మరియు పట్టు వస్త్రాలు ఉపయోగించేవారు.



హరప్పా సంస్కృతి ఆభరణాలు

పురావస్తు త్రవ్వకాలలో దొరికిన ముద్రలు మరియు శిల్పాల వంటి అవశేషాల ఆధారంగా వేషధారణ గురించి అంచన వేయవచ్చును. పురుషులు మరియు మహిళలు ఇరువురికి మోకాళ్ల వరకు దుస్తులు మరియు కండువాలు ఉండేవి. హరప్పా సంస్కృతిలోని ప్రజలు ఆభరణాలు తయారు చేయుటలో చాలా నిపుణులు. వారు మట్టి మరియు రంగురంగుల గులకరాళ్లు, శంఖాలు, రాగి, వెండి మరియు బంగారంతో పూసలు తయారు చేసేవారు. వాటికి విదేశాలలో ముఖ్యంగా మెసొపొటేమియాలో చాలా గిరాకీ ఉండేది. హరప్పా సంస్కృతి ప్రజలు దండలు, కర్ణాభరణాలు, భుజకీర్తులు (దండకడియాలు), గాజులు, ఉంగరాలు, ఒడ్డాణాలు వంటి ఆభరణాలు ఉపయోగించేవారు.

### వృత్తి మరియు వ్యాపారం

హరప్పా సంస్కృతి ప్రజలు వ్యవసాయం చేసి వివిధ పంటలను పండించేవారు. అందులో గోధుమలు, యవలు ముఖ్యమైన పంటలు. హరప్పా సంస్కృతి ప్రజలకు ప్రత్తి పంట తెలియును. హరప్పా సంస్కృతిలోని కార్మికులు ఇనుము, కంచు, మట్టి, బంగారం నుండి వస్తువులను తయారుచేయుట వస్త్రాలను నేయుట మొదలగు వృత్తులు చేసేవారు. మట్టితో నాణ్యమైన పాత్రలు చేసేవారు. పడవ ప్రయాణం వారికి తెలియును. అందువల్ల వారు సుదూర ప్రాంతాలకు వెళ్ళి వ్యాపారం చేయడం సాధ్యమైనది.



### మీకు తెలుసా?

కాలీబంగన్ వద్ద ప్రపంచంలోనే అత్యంత పురాతన దున్నబడిన వ్యవసాయ భూమి కనుగొన బడింది. అది నేటి రాజస్థాన్ రాష్ట్రంలో హనుమాన్ గఢ్ జిల్లాలో ఘగ్గర్ నదీతీరాన ఉన్నది.

దానినిబట్టి కాలీబంగన్ లోని ప్రజలు వ్యవసాయంలో అభివృద్ధి సాధించారని తెలుస్తుంది. వారు గోధుమలు, యవలు, సెనగలు, వంటి అనేక ధాన్యాలను సాగు చేసేవారు. నేటికి కాలీబంగన్ పరిసరాలలో వ్యవసాయపనులకు ఒంటెలను ఉపయోగిస్తారు. అవి దున్నిన గుర్తులు మరియు హరప్పా కాలంనాడు దున్నిన గుర్తులలో సాదృశ్యత కనిపించడం విశేషం.

కాలీబంగన్ యొక్క మరొక విశిష్టత అనగా అక్కడ అగ్ని (హోమ) గుండాలు కనిపించాయి. వాటిని ధార్మిక



విధుల కొరకు ఉపయోగించి యుండవచ్చును. హరప్పా సంస్కృతి యొక్క ఇతర పట్టణాల మాదిరిగా ఇక్కడ కూడా ప్రణాళికాబద్ధమైన మురుగునీటి కాలువల వ్యవస్థ, ఇటుకలతో నిర్మించిన ఇండ్లు మరియు ముద్రల నమూనాలు దొరికాయి.

హరప్పా సంస్కృతి యొక్క ప్రజలు కేవలం గ్రామంలో లేక పొరుగు పట్టణాలలోనే గాక సుదూర దేశాలతో కూడా వ్యాపారం నెలకొల్పారు. వారు నేటి 'ఇరాక్' (మెసొపొటేమియా), ఇరాన్, ఈజిప్టు ప్రాంతాలతో వస్తు వినిమయం చేశారు. వారు పూసలు, ఆభరణాలు, మట్టి పాత్రలు మరియు ప్రత్తి అమ్మేవారు. వాటికి బదులుగా లోహాలు, విలువైన రాళ్లు మరియు ఇతర వస్తువులు తెచ్చేవారు. అందులో ఫాయన్స్ మరియు కార్నేలియన్ పొడవైన పూసలది ప్రముఖమైన భాగస్వామ్యం ఉండేది. ఫాయన్స్ అనునది గాజు మాదిరిగా ఉండి ముఖ్యంగా నీలి, ఆకుపచ్చ మరియు చింతామణి రంగుల్లోతయారు చేయబడేది. హరప్పాలో తయారైన ఫాయన్స్ గాజులు, పూసలు మరియు ఆభరణాలు దక్షిణ మెసొపొటేమియాలోని సుమేర్‌లో వ్యాపార మార్గాల ద్వారా అధిక ప్రమాణంలో చేరేవి. అం తే కాకుండా కార్నేలియన్ అకిక్ అనునది ఎరుపు రంగు రత్నం, దానినుండి పొడవైన మరియు గుండ్రని పూసలు తయారు చేయబడేవి. ఈ పూసలు మెసొపొటేమియా వద్ద అమ్మబడుతుండేవి. అక్కడ అవి ఆభరణాలలో మరియు మతసంబంధ వస్తువులలో ఉపయోగింపబడుతుండేవి. ఈ వ్యాపారం నుండి హరప్పా సంస్కృతికి ఆర్థిక సమృద్ధి లభించింది.



### మీకు తెలుసా?

ఇనన్నా దేవి సుమేర్ సంస్కృతిలో ఒక ముఖ్య దేవత. మెసొపొటేమియాలోని మహాకావ్యంలో ఇవ్వబడిన పౌరాణిక కథలనుబట్టి మనకు హరప్పా కాలంనాటి



వ్యాపారం గురించి ముఖ్యమైన వివరాలు లభిస్తాయి. ఇనన్నా దేవి తమ వైభవానికి ప్రతీకగా లాపిస్ లాఝులీ

ఉపయోగించేది. లాపిస్‌లాఝులి అనునది ఒక నీలి రంగు గల విలువైన రాయి. ప్రాచీన కాలంలో లాపిస్‌లాఝులి చాలా దర్లభ మైనది మరియు విలువైనదిగా భావించబడేది. వాటి గనులు ఆఫ్ఘనిస్తాన్లో ఉండేవి. హరప్పా కాలం నాటి వ్యాపారులు వాటి వ్యాపారం చేస్తుండేవారు. మెసొపొటేమియాలో వాటికి గిరాకీ చాలా ఉండేది. ఇనన్నా కథను బట్టి పౌరాణిక కథలు ఈ చరిత్రకు ముఖ్యమైన ఆధారాలుగా భావింపడుతున్నాయి. ఎందుకంటే అందులో ఆ కాలంనాటి సమాజం, సంస్కృతి, మతం మరియు రాజకీయ పరిస్థితులకు అద్దం పడతాయి.

ఆ కాలంలోని లోథల్ పట్టణం ఒక ముఖ్యమైన ఓడరేవు. అక్కడ చాలా పెద్ద ఆకారంలోగల రేవు దొరికింది. హరప్పా సంస్కృతియొక్క వ్యాపారం అరేబియా సముద్ర తీరం నుండి ఇరాన్ అఖాతం వరకు కొనసాగేది. హరప్పా ప్రజల ముద్రలు ముఖ్యంగా వ్యాపారం కొరకు ఉపయోగపడి యుండవచ్చును. ముద్రలపై ఎద్దు, ఏనుగు, గేదె, ఖడ్గమృగం, పులి వంటి జంతువుల అలాగే కొన్ని సార్లు మనుషుల ఆకృతులు కూడా కనిపించాయి.



**చెప్పుకోండి చూద్దాం!**

చిత్రంలోని హరప్పా కాలంనాటి ముద్రలు చూడండి. వాటిపై ఒక కొమ్ము గల కల్పిత జంతువు యొక్క చిత్రం కనిపిస్తుంది. మీరు ఏ వస్తువులపై లేక కట్టడాలపై ఇటువంటి కాల్పనిక జంతువును చూశారా?



### కళలు మరియు మనోరంజనం

హరప్పా సంస్కృతిలోని ప్రజలు నైపుణ్యం గల కార్మికులు. వారు మట్టి, లోహం మరియు విలువైన రాళ్లను ఉపయోగించి అనేక అందమైన వస్తువులు తయారు చేశారు.

హరప్పా సంస్కృతిలోని ఒక కాంస్య విగ్రహం దొరికింది. అది 'నర్తకి' గా గుర్తింపబడుతుంది. అంతే కాకుండా హరప్పా ప్రజలు జంతువుల ఆకారాలు, ఆటవస్తువులు మరియు ముద్రలు తయారు చేశారు. హరప్పా సంస్కృతిలోని ఒక చాలా సుప్రసిద్ధమైన మరియు ముఖ్యమైన వస్తువు అనగా అక్కడ లభించిన



హరప్పా కాలంనాటి కళ యొక్క నమూనా

ఒక విశిష్టమైన విగ్రహం.ఈ విగ్రహం మొహెంజొదారోలోని త్రవ్వకాలలో దొరికింది. అది ప్రస్తుతం క్రొత్త ఢిల్లీ వద్ద జాతీయ వస్తుప్రదర్శన శాలలో ఉంచబడింది. అది 'రాజా-ధర్మగురువు' గా గుర్తించబడుతుంది.



హరప్పా కాలంనాటి మట్టితో చేసిన ఆట వస్తువులు

పురావస్తుత్రవ్వకాలలో దొరికిన వస్తువులలో ఆట వస్తువులు కూడా లభించాయి. ఈ ఆటవస్తువులు మట్టితో చేయబడేవి. అందులో ఎద్దు, కుక్క, ఏనుగు వంటి జంతువుల నమూనాలు అలాగే చక్రాల బండి, బొంగరం, ఈల ఉన్నాయి.

### 3.4 హరప్పా సంస్కృతి క్షీణతకు కారణాలు

హరప్పా సంస్కృతి భారతదేశంలోని చాల అభివృద్ధి చెందిన సుసంపన్న సంస్కృతి. కాని కొంత కాలం తరువాత ఈ సంస్కృతి క్షీణించసాగింది. ఈ క్షీణత వెనుక ఏకారణాలు ఉన్నాయో వాటి గురించి పరిశోధన జరిగింది. నదీ ప్రవాహంలో మార్పు జరగడమే ముఖ్యమైన ప్రధాన కారణం అయిఉండవచ్చును. నదీ ప్రవాహం మారడం వలన నీటి కొరత ఏర్పడింది. అందువల్ల వ్యవసాయం మరియు జీవనం పై పరిణామం జరిగింది. రెండవ కారణం అనగా అధిక వరదలు, అనావృష్టి లేక భూకంపం వంటి ప్రకృతి వైపరీత్యాల వలన పట్టణాలు ధ్వంసమై యుండవచ్చును. మరొక ముఖ్యమైన కారణం సుమారు క్రీ. పూ. 2300 కాలంలో సుమేరియన్ వ్యాపారంతో బాటు హరప్పా వ్యాపారం మందగించ సాగింది అందువల్ల హరప్పా సంస్కృతి క్షీణత ప్రారంభమైనది.



**మీకు తెలుసా?**

సార్గన్ అను అక్కడ్ సామ్రాజ్యం యొక్క ఒక సమర్థవంతమైన రాజు ఉండేవాడు. అతని కాలంలో మెసొపొటేమియా మరియు హరప్పా సంస్కృతుల మధ్య సముద్ర వ్యాపారం జరిగేదని రుజువులు దొరికాయి. ఈ వ్యాపారం నుండి లాపిస్‌లాఝులీ, బంగారం, వెండి, పూసలు మొదలగు విలువైన వస్తువినిమయం జరుగుతుండేది. కాని సార్గన్ కాలం తరువాత మెసొపొటేమియాలో రాజకీయ అస్థిరత్వం నెలకొన్నది. దాని పరిణామం హరప్పా సంస్కృతి యొక్క వ్యాపారంపై పడింది. అందువలన సార్గన్ కాలంలోని వ్యాపారం మెల్లమెల్లగా ఆగిపోయింది. పరిణామంగా హరప్పా సంస్కృతి యొక్క పట్టణాల ఆర్థిక వ్యవస్థ దిగజారిపోసాగింది. పరిశ్రమలు తగ్గిపోయాయి మరియు ప్రజలు పట్టణాలను విడిచి చిన్న గ్రామాలకు వలస పోయారు.

ఆ తరువాత కూడా హరప్పా సంస్కృతి ప్రభావం దీర్ఘకాలం నిలిచింది. హరప్పా సంస్కృతి పట్టణాలు నేడు అదృశ్యమైనప్పటికి వాటి అవశేషాలనుబట్టి మనకు చరిత్ర, సంప్రదాయాలు మరియు ఆ కాలంనాటి జీవనశైలి గురించి సమాచారం లభిస్తుంది. అందువలన హరప్పా సంస్కృతి ఒక సుసంపన్నమైన సంస్కృతి. దానివలన మన సాంస్కృతిక వారసత్వపునాది నిర్మించబడింది.



**చేసి చూడండి.**

కింది పంక్తులలో హరప్పా సంస్కృతిలోని పట్టణాల పేర్లు ఏమిటి? ఆ పట్టణాలు ఎలా ఉండేవి? ఏ కళాకృతులు దొరికాయి? ఏ వస్తువుల వ్యాపారం జరిగేది? మొదలగు వివరాలు రాయండి.



## స్వీయ అధ్యయనం

ప్ర.1 అ) ఇవ్వబడిన పర్యాయాల నుండి సరైన పర్యాయాన్ని ఎన్నుకోండి.

1. హరప్పా సంస్కృతి ..................... నది తీరాన కనుగొనబడింది.

   అ) గంగా　　　బ) యమున

   క) సింధు　　　డ) గోదావరి

2. హరప్పా సంస్కృతిలోని మహాస్నానగృహం ............ వద్ద కనుగొనబడింది.

   అ)ధోలావీరా　　　బ) లోథల్

   క) కాలీబంగన్　　　డ) మొహెంజొదారో

3. హరప్పా సంస్కృతిలోని ............. పట్టణం వద్ద రేవు కనుగొనబడింది.

   అ) లోథల్　　　బ) రాఖీగడ్

   క) బనావలీ　　　డ) ధోలావీరా

బ) తప్పా ఒప్పా రాయండి.

1. సుదూర ప్రాంతాలతో జరిపే వ్యాపారం హరప్పా సంస్కృతి విస్తరణకు ముఖ్య కారణం ☐

2. హరప్పా సంస్కృతిలోని ప్రజలు సార్వజనిక ఆరోగ్యం గురించి జాగరూకులు కారు. ☐

3. హరప్పా సంస్కృతి క్షీణతకు వ్యాపారం మందగించుట ఒక కారణం. ☐

ప్ర 2. అ)




ప్ర.2 బ) పద ప్రహేళిక ద్వారా పురావస్తు త్రవ్వకాలలో లభించిన పట్టణాల పేర్లు పూరించండి.




ప్ర. 3 అ) టిప్పణిలు రాయండి.

1. మొహెంజోదారో వద్ద మహాస్నానగృహం
2. హరప్పాకాలంనాటి వస్త్రాలు మరియు ఆభరణాలు
3. హరప్పాకాలంనాటి కళలు మరియు మనోరంజనం

ప్ర. 4) పాఠంలోని మానచిత్రపటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రంలోగల హరప్పా సంస్కృతి యొక్క ఏదేని ఒక స్థలం పేరు రాయండి.
2. భారతదేశ అంతర్జాతీయ సరిహద్దురేఖ బయటి హరప్పా సంస్కృతి యొక్క ఏదేని ఒక స్థలం పేరు రాయండి.
3. మండా అను హరప్పా సంస్కృతి యొక్క స్థలం ఏ నదీ తీరాన ఉంది?
4. దాయమాబాద్ అను హరప్పా సంస్కృతి యొక్క స్థలం ప్రస్తుత భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఉన్నది?

**ప్ర. 5 కింది ప్రశ్నలకు జవాబులు సవిస్తారంగా రాయండి.**

1. హరప్పా సంస్కృతిలోని ప్రణాళికాబద్ధమైన పట్టణ నిర్మాణం నేటి పట్టణాల ప్రణాళిక కొరకు ఏవిధంగా ఆదర్శం అవుతుందో స్పష్టం చేయండి.
2. హరప్పా సంస్కృతి పట్టణ ఆర్థిక వ్యవస్థ ఎందుకు దిగజారిపోయింది?

**కృత్యం-**

- హరప్పా సంస్కృతిలోని ఏదేని త్రవ్వకాల స్థలం యొక్క నమూనా తయారు చేయండి.
- మీ స్థానిక పరిసరాలలోని బాటల నిర్మాణం మరియు హరప్పాకాలం నాటి బాటల నిర్మాణం గురించి తరగతిలో చర్చించండి.

**ఉపక్రమం**

1. హరప్పా కాలంలోని ప్రణాళికాబద్ధమైన పట్టణాలు, ఇండ్లు, బాటలు, జలనిర్వహణ, మురుగు నీటి వ్యవస్థల నమూనాలను తయారు చేయండి.
2. మహారాష్ట్ర ప్రభుత్వ *https://water.maharashtra.gov.in/en/scheme/sant-gadgebaba-gram-swachhta-abhiyan/* అను సంకేత స్థలం (వెబ్‌సైట్) నుండి సంత్ గాడ్గేబాబా గ్రామ స్వచ్ఛత అభియాన్ గురించి వివరాలు సేకరించి తరగతిలో సమర్పించండి.

***

# 4 వైదిక (వేద) సంస్కృతి



4.1 వైదిక వాఙ్మయం

4.2 వైదిక కాలంలోని జనజీవనం

**మీరు ఎప్పుడైనా సుడోకు ఆట ఆడారా?**

సుడోకు ఆట అనగా తర్కశక్తి మరియు సంఖ్యాజ్ఞానముల సంగమం. ఈ ఆటను ఇటీవల ఆధునిక కాలంలో తయారు చేయబడింది.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | | 3 | | 7 | | 2 | 4 | |
| 1 | | | | 2 | 5 | | 7 | 8 |
| | | 5 | 6 | | | 9 | | |
| 2 | | | 9 | | | | 6 | |
| | 9 | 8 | | | | 5 | 3 | |
| | 3 | | | | 8 | | | 7 |
| | | 1 | | | 2 | 4 | | |
| 9 | 5 | | 7 | 4 | | | | 1 |
| | 8 | 6 | | 3 | | 7 | | 9 |

ఇప్పుడు ఆలోచించండి వేల సంవత్సరాల పూర్వం కంప్యూటర్ లేదు, క్యాల్క్యులేటర్ లేదు. అప్పుడు భారతదేశంలో 'గణిత సంప్రదాయం' ప్రాచీన కాలం నుండి కొనసాగుతూ వచ్చింది. శంకరాచార్య శ్రీ. భారతీ కృష్ణ తీర్థ రాసిన 'వైదిక గణితం' నుండి ఈ పుస్తకంలో కొన్ని సూత్రాలు పొందు పరచబడినవి. అందులో పెద్ద పెద్ద సంఖ్యల ఉదాహరణలు క్షణాల్లో సాధించబడును.

మనం 98 × 99 అను ఉదాహరణ సాధించవలసి ఉంది.

వైదిక గణితంలో ఒక సూత్రం ఉంది 'నిఖిలం నవతశ్చరమ్ దశత:' దాని ప్రకారం–

మెట్టు 1

98 – 100 (ఆధారం) = –02

99 – 100 (ఆధారం) = –01

మెటు 2

98 ↘↗ –02

99 ↗↘ –01

--------------------

లబ్ధం 9702

(ఏటవాలుగా తీసివేత చేయండి. మీకు ఒకే మాదిరి జవాబు లభిస్తుంది. జవాబు 97 ను ఎడమ వైపు రాయండి. – 02 × – 01 = 02. ఈ జవాబును కుడివైపు రాయండి.)

**జవాబు** – 98 × 99 = 9702

ఏ కాలంలో విద్యుత్తు, కంప్యూటర్ (సంగణకం) మరియు మొబైల్ లేకుండెనో ఆ కాలంలో జ్ఞానం, విజ్ఞాన శాస్త్రంలో అభివృద్ధి చెందిన సంస్కృతి మన దేశంలో ఉన్నది. వైదిక సంస్కృతి మన భారతదేశపు పురాతన మరియు సమృద్ధ సంస్కృతి. 'వేద' గ్రంథాలలో ఆ కాలంలోని ప్రజలు ఎలా జీవించాలో, ఏం నేర్చుకోవాలో, వారి జీవన శైలి ఎలా ఉందో అందంగా వర్ణించబడింది.

**వైదిక సంస్కృతి ప్రజలకు జ్ఞానం ఎలా ప్రాప్తించి ఉండవచ్చును?**

**వేదం అనగా నేమి?**

**ఆ కాలంలో సమాజ నిర్మాణం ఎలా ఉండేది?**

**వైదిక సంప్రదాయం ఇంకను అస్తిత్వంలో ఉందా?**

**గణితం, విజ్ఞానశాస్త్రం, యోగా, ఆయుర్వేదం ఇలా అనేక విషయాల పరిజ్ఞానం వారికి లభించినదా? మనం తెలుసుకుందాం పదా- ఈ జ్ఞానం ఎక్కడినుండి వచ్చింది. అది మనకు ఏం చెప్పి పోయింది?**

## 4.1 వైదిక వాఙ్మయం

'విద్' అనగా తెలుసుకోవటం. దానినుండి 'వేదం' అను నామవాచకం తయారైంది. దాని అర్థం 'జ్ఞానం'. వైదిక సాహిత్యం భారతదేశ ప్రాచీన కాలంలోని అత్యంత ముఖ్యమైన గ్రంథంగా భావింపబడుతున్నది . ఈ సాహిత్యం ముఖ్యంగా వేదాలలో సంగ్రహించబడింది. వేదాలు ప్రాచీన కాలంలో జ్ఞానం, మతం, తత్త్వజ్ఞానం మరియు జీవనశైలి యొక్క ప్రముఖ వనరులుగా ఉన్నాయి. వేదాలలోని ఋక్కులు (మంత్రాలు) ఋషులకు స్ఫురించాయి. వేదాలలోని కొన్ని సూక్తులు స్త్రీలు కూడా రచించారు.

**ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వవేదం అను నాలుగు వేదాలు ఉన్నాయి.** వేదాలు సంస్కృత భాషలో రచింపబడ్డాయి. అవి ముఖ్యంగా మంత్రాలు, స్తుతులు, యజ్ఞకర్మలు, తత్త్వజ్ఞానం మరియు సమాజజీవనానికి సంబంధించి ఉన్నాయి. ఋగ్వేదం అతి పురాతన వేదం.

ఈ నాలుగు వేదాలు 'సంహితల' రూపంలో ఉన్నాయి. సంహితాలు రచించిన తరువాత ప్రతి వేదాన్ని వివరించడం కోసం బ్రాహ్మణగ్రంథాలు, అరణ్యకాలు మరియు ఉపనిషత్తులు రచించడం జరిగింది. వేదవాఙ్మయంలో వీటిని కూడా చేర్చడం జరిగింది.

**బ్రాహ్మణ గ్రంథాలు:** బ్రాహ్మణగ్రంథాలు వేదాల యొక్క ఒక ముఖ్యమైన భాగం. ఈ గ్రంథాలు ముఖ్యంగా యజ్ఞం, పూజలు మరియు ధార్మికవిధుల (మతకర్మలు)కు సంబంధించినవి. యజ్ఞం ఎలా చేయాలి, ఏ మంత్రాలు ఉపయోగించాలి మరియు దాని వెనుక దాగి ఉన్న అర్థం ఏమిటి అను విషయం గురించి వీనిలో సవిస్తరంగా వర్ణించబడింది.

**కింద ఇవ్వబడిన పట్టికను తరగతిలో అందరూ కలిసి చదవండి. ఈ నాలుగు వేదాల ముఖ్య విషయాలు, వాటి విశిష్టతలు మరియు ప్రాముఖ్యత మీకు సులభంగా అర్థమవుతుంది.**

| ఋగ్వేదం | యజుర్వేదం | సామవేదం | అథర్వవేదం |
|---|---|---|---|
| ముఖ్య విషయం- మంత్రాలు, దేవతల స్తుతులు (స్తుతిగానం) | ముఖ్య విషయం- యజ్ఞం, హోమం, ధార్మిక విధులు | ముఖ్య విషయం- మంత్రపఠనం | ముఖ్యవిషయం-జీవన శైలి, వ్యవసాయం, ఔషధ చికిత్స |
| విశిష్టతలు-అగ్ని, ఇంద్రుడు, వరణుడు వంటి దేవతల స్తోత్రాలు. | విశిష్టతలు-యజ్ఞకర్మలు, హోమంచేయు పద్ధతులు | విశిష్టతలు-మంత్రాల లయబద్ధ గానం | విశిష్టతలు - ఔషధచికిత్స, గృహ హోమం పద్ధతులు |
| ప్రాముఖ్యత-ప్రాచీన వేదం,దేవతల స్తోత్రాలు మరియు యజ్ఞం యొక్క ప్రాముఖ్యత నేర్పించును. | ప్రాముఖ్యత-ధార్మిక విధులు ధార్మిక ఆచార-విచారాలు నేర్పించును. | ప్రాముఖ్యత-సంగీతం, మంత్రాల అభ్యాసం | ప్రాముఖ్యత- ఆరోగ్యం, గృహజీవనం, జీవనోప యోగ జ్ఞానం వంటి విషయాల గురించి మార్గదర్శనం చేయును. |

**అరణ్యకాలు:** 'అరణ్యకాలు' అను పదం 'అరణ్య' అనగా అడవి అను పదం నుండి తయారైనది. ఎందుకంటే ఈ గ్రంథాలు అరణ్యంలో నివసించే సాధకులకోసం రచింపబడినవి. ఈ గ్రంథాలలో యజ్ఞాల అర్థం, ధ్యానం, సాధన మరియు ఆత్మజ్ఞానానికి సంబంధించిన ఆలోచనలు ప్రతిపాదింపబడినవి.

**ఉపనిషత్తులు:** 'ఉపనిషత్' అను పదం యొక్క అర్థం గురువు దగ్గర కూర్చొని జ్ఞానాన్ని సంపాదించడం. ఈ గ్రంథాలలో ఆత్మ, పరమాత్మ, బ్రహ్మ మరియు విశ్వం గురించిన తత్త్వజ్ఞానం చెప్పబడింది. ఉపనిషత్తుల్లో దైనందిన జీవితానికి అతీతంగా వ్యవహారిక జ్ఞానానికి ప్రాధాన్యత ఇవ్వబడింది.



**చెప్పుకోండి చూద్దాం!**

1. ఈ వేదంలో ముఖ్యంగా దేవతల స్తుతులు ఉన్నాయి. అందులో ప్రకృతి దేవతల వర్ణన ఉన్నది.

జవాబు : ---------------------------------

2. ఈ వేదంలో యజ్ఞం చేసే విధులు మరియు పద్ధతులు ఇవ్వబడినవి.

జవాబు: ---------------------------------

3. ఈ వేదంలో స్తవనాలు (స్తోత్రాలు) స్వరబద్ధం చేయబడేవి. అందులోని శ్లోకాలు సంగీతంతో పఠించబడతాయి.

జవాబు: ---------------------------------

4. ఈ వేదం 'సామాన్య ప్రజల జీవనంతో ముడిపడి ఉండే వేదం' గా భావింపబడుతుంది. ఎందుకంటే అందులో ఆరోగ్యం, గృహసంబంధ చిట్కాలు ఉన్నాయి.

జవాబు: ---------------------------------

## 4.2 వైదిక కాలంలోని జనజీవనం

వైదికకాలం రెండు భాగాలుగా విభజింపబడుతుంది.- వైదిక కాలం (దీనినే ఋగ్వేద కాలం అనికూడా అంటారు) వైదికోత్తర కాలం.

వైదిక కాలం సాధారణంగా క్రీ.పూ. 1500 నుండి క్రీ.పూ. 1000 గా భావింపబడుతుంది. ఈ కాలం సమాచారం మనకు ముఖ్యంగా ఋగ్వేదంనుండి లభిస్తుంది. ఈ కాలంలోని జనజీవనం పశుపాలనపై ఆధారపడి ఉండేది. మెల్లమెల్లగా వ్యవసాయం ప్రారంభమైంది. ఆ కాలంలో ఆవులు ప్రముఖ సంపదగా భావింపబడేది.

వైదికోత్తర కాలం క్రీ.పూ. 1000 నుండి క్రీ.పూ. 600 గా భావింపబడుతుంది. ఈ కాలంలో వైదిక ప్రజలు గంగానది లోయకు వలస వచ్చి స్థానికులు అయ్యారు. వ్యవసాయం, వ్యాపారం మరియు హస్తకళలు చాలా అభివృద్ధి చెందాయి. ఈ కాలంలోనే పట్టణాలు ఉదయించసాగాయి.

**వైదిక కాలం**

**తొలి వైదిక కాలం**
సుమారు క్రీ.పూ. 1500 నుండి. క్రీ.పూ. 1000

**వైదికోత్తర కాలం**
సుమారు క్రీ.పూ. 1000 నుండి. క్రీ.పూ. 600

### కుటుంబం మరియు సమాజ నిర్మాణం.

వైదిక కాలంలో కుటుంబం సమాజం యొక్క అత్యల్ప భాగం. ప్రతి కుటుంబంలో తండ్రి, తల్లి, పిల్లలు, బామ్మ-తాతయ్య మరియు ఇతర బంధువులు ఇలా అందరు కలిసి జీవించేవారు. ఇప్పటి మాదిరిగానే ఆ కాలంలో సమాజం పితృస్వామ్యంగా ఉండేది. అనగా కుటుంబంలో అన్ని నిర్ణయాలు తీసుకునే అధికారం కుటుంబ ప్రముఖునికే ఉండేది. కుటుంబ ప్రముఖున్ని 'గృహపతి' అని పిలిచేవారు. కుటుంబంలోని ఇతర సభ్యులు కుటుంబ ప్రముఖుని ఆజ్ఞలను పాటించేవారు. **అనేక కుటుంబాలు కలిసి గ్రామంగా ఏర్పడేది. అనేక గ్రామాలు కలిసి 'జన్' లేక 'రాజ్యం' గా ఏర్పడేది.** గ్రామ ప్రముఖున్ని **'గ్రామణి'** మరియు రాజ్య ప్రముఖున్ని **'రాజు'** అనేవారు. సమాజంలోని అందరు ధర్మం, సత్యం మరియు న్యాయాలను తప్పకుండా పాటించవలెనని భావింపబడేది. ప్రజలు పరస్పరం సహకారంతో, ప్రేమభావంతో మెలిగేవారు. ప్రతి వ్యక్తికి సమాజంలో విశిష్టమైన బాధ్యతలు మరియు స్థానం ఉండేది. వైదిక సమాజంలో బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు మరియు శూద్రులు అనే నాలుగు వర్ణాలు ఉండేవి.

### విద్య మరియు సంస్కారం

వైదిక కాలంలో విద్య సమాజంలో అత్యంత ముఖ్యమైనదిగా భావింపబడేది. విద్యార్థులకు గురుకుల పద్ధతిలో విద్య అందించబడేది. అనగా వారు గురువుల ఆశ్రమంలో ఉండి శిక్షణ పొందేవారు. గురువు ఎదురుగా



గురుకులం

కూర్చొని అధ్యయనం చేసేవారు. విద్యార్థులు జ్ఞానం, నైతికత మరియు కర్తవ్యనిష్ఠలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో పనిచేయడం కోసం గురుకులంలో క్రమశిక్షణాబద్ధంగా జీవితం గడపవలసి వచ్చేది. గురువు ఆదర్శ జీవనం గడపడానికి మార్గదర్శకుడుగా ఉండేవాడు. విద్యార్థులు వేదాలు, గణితం, ఖగోళశాస్త్రం, ఆయుర్వేదం, సంగీతం, నీతిశాస్త్రం మరియు యుద్ధకళలు అభ్యసించేవారు. విద్య యొక్క ఉద్దేశం కేవలం జ్ఞానం పొందడమే కాకుండా నమ్రత, క్రమశిక్షణ, ధర్మం మరియు ఆత్మనియంత్రణ అను విలువలను ఒంటబట్టించుకోవడంగా ఉండేది.



**ఆలోచించండి.**

మీరు ఒకవేళ గురుకులంలో విద్యను అభ్యసిస్తున్నట్లయితే మీ దినచర్య ఎలా ఉంటుంది? అను విషయంపై ఒక వ్యాసం రాయండి.



**చేసి చూడండి.**

ప్రాచీన భారతీయ సాహిత్యంలోని కథలు, చరిత్ర మరియు సంస్కృతుల యొక్క కొన్ని కోణాలపై వెలుగు సారించుటకు ఉపయోగపడతాయి. అందునుండి సమాజ నిర్మాణం మరియు ఆ కాలంనాటి జీవనావశ్యక విలువలు తెలుసుకొనుటకు దోహదపడతాయి. కొన్ని కథలు మీరు కూడా వెదకండి. తరగతిలో వాటిని నాటకరూపంలో ప్రదర్శించండి.

### ఆశ్రమ వ్యవస్థ

ప్రాచీన భారతదేశంలో వైదిక సంస్కృతిలో ఆశ్రమ వ్యవస్థ అస్తిత్వంలో ఉన్నది. ఈ వ్యవస్థలో వ్యక్తి జీవితకాలాన్ని నాలుగు దశలుగా అభివర్ణింపబడింది. ప్రతి ఆశ్రమంలో విశిష్టమైన కర్తవ్యాలు మరియు ఉద్దేశ్యాలు ఇవ్వబడేవి.

### నాలుగు ఆశ్రమాలు

**బ్రహ్మచర్యాశ్రమం-** బ్రహ్మచర్యాశ్రమం జీవితంలోని మొదటి దశగా భావింపబడింది. ఈ దశలో పిల్లలు గురువు పర్యవేక్షణలో విద్య పొందడం అవసరం. ఆ కాలంలో విద్యార్థులు మనసుపెట్టి అధ్యయనం చేసేవారు.

**గృహస్థాశ్రమం-** విద్య పూర్తి అయిన తరువాత వ్యక్తి గృహస్థాశ్రమంలోకి ప్రవేశించేవారు. ఇందులో వివాహం, కుటుంబ మరియు సామాజిక బాధ్యతలు నెరవేర్చడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఉండేది.

**వానప్రస్థాశ్రమం-** గృహస్థాశ్రమంలో జీవనం గడిపి బాధ్యతలను నెరవేర్చుకొన్న తరువాత వ్యక్తి కుటుంబానికి దూరంగా ఉండి ధ్యానం, తపస్సు, తాత్త్విక చింతన చేయడం ఆశించబడినది.

**సన్యాసాశ్రమం-** సన్యాసాశ్రమం జీవితంలో చివరి దశగా భావింపబడింది. ఈ దశలో మానవుడు అన్ని బంధాలను త్యజించి మానవజన్మ అర్థం చేసుకొనుటకు జీవించాలి. అధిక కాలం ఒకచోటనే ఉండకూడదని దీని సంకేతం.



**చేసి చూడండి.**

'ఆశ్రమ వ్యవస్థపై ఆధారపడిన జీవన పద్ధతిలోని నాలుగు దశలు' దీనిపై గోడపత్రాలు తయారు చేయండి. ప్రతి దశ యొక్క చిత్రం, దాని బాధ్యతలు, ప్రాముఖ్యత వంటి వివరాలు రాసి తరగతిలో ప్రదర్శించండి.

వైదిక కాలంలోని ప్రజల జీవనం సాధారణంగా ఉన్నప్పటికి క్రమశిక్షణయుక్తంగా ఉండేది. వారికి సత్యం, సంయమనం, ఉదారత వంటి విలువల ప్రాముఖ్యతను మరియు వాటిని పాటించాలనే విషయాన్ని బోధించేవారు. సమాజంలో ఐక్యత, సహకారం మరియు ఒకరి పట్ల ఒకరికి ఆదరభావం వంటి విషయాలకు ప్రాధాన్యం ఇవ్వబడేది. ప్రజలు ఋతువుల ననుసరించి వచ్చే ఉత్సవాలు, యజ్ఞాలు, పాటలు-సంగీతం మరియు నృత్యం వీటి మాధ్యమం ద్వారా జీవితం ఆనందంగా గడిపేవారు. ఆహార ధాన్యాలను వృధా చేయకుండుట, పేదలకు సాయం చేయుట, క్రమశిక్షణతో జీవనం గడుపుట వంటి అంశాలు నైతిక విలువలలో భాగంగా ఉండేవి. ఈ నైతిక విలువల మాధ్యమం ద్వారా సమాజంలో సానుకూల సంస్కారం స్థాపింపబడుతుండేది. వాటి ఆధారంగా వ్యక్తిత్వవికాసం జరుగుతుండేది. వైదిక జీవనశైలి ప్రకృతితో అనుసంధానమై, శ్రమప్రధానమై ఉన్నది.

**మీ అభిప్రాయం ఏమిటి?**

ఆశ్రమ వ్యవస్థవలన వ్యక్తి యొక్క జీవితంలో ప్రణాళిక, పరిశుభ్రత, సంయమనం మరియు బాధ్యతల అవగాహనకు దోహదపడుతుండేది.

## దైనందిన జీవనం

వైదిక కాలంలో ప్రజల ఆహారం సాధారణ మరియు పౌష్టిక ఆహారంగా ఉండేది. ఆ కాలంలో ప్రజలు వ్యవసాయం మరియు పశుపాలనపై ఆధారపడ్డారు. అందువలన వారి ఆహారంలో ధాన్యం, పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పండ్లు మరియు కూరగాయలు ఉండేవి. యవలు (బార్లీ), గోధుమలు, బియ్యం, సజ్జలు మొదలగు ధాన్యాలను ఆహారంలో ఉపయోగించేవారు. వృక్షసంబంధిత ఆహారం సేవించేవారు. వారు ఋతువులను బట్టి పండ్లను తినేవారు. వారికి శుద్ధమైన మరియు సాత్వికాహారాన్ని సరైన వేళకు ఆహారం భుజించాలనే నియమం ఉండేది. వారి ఆహార పద్ధతి ఆరోగ్యం మరియు క్రమబద్ధతపై ఆధారపడి ఉండేది.



**కొంచెం ఆలోచించండి.**

మీ దినచర్యలో మేలుకొనే సమయం, ఆహారం, వ్యాయామం, అభ్యాసం, విశ్రాంతి వీటిమధ్య క్రమబద్ధత ఉండాలనే విషయంపై మీ అభిప్రాయం ఏమిటి?

వైదిక ప్రజల జీవనంలో ఆరోగ్యానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడేది. ప్రాచీన భారతీయ వైద్య శాస్త్రంలో రోగనిరోధక శక్తి పెంపొందించుకొనుటకు సంతులిత ఆహారం, యోగా మరియు శారీరక మరియు మానసిక ఆరోగ్యాలపై శ్రద్ధ చూపబడింది. అందువలన ప్రజలు దీర్ఘాయువు కలిగి మరియు ఆరోగ్యకరమైన జీవనం గడిపేవారు.



**చేసి చూడండి.**

కుటుంబంలో ఒకరోజు భోజనం స్వయంగా ఏర్పాటు చేయండి. అందులో ఏ పదార్థాలు అధిక ఆరోగ్యకరమైనవి మరియు ఎందుకు? ఈ విషయంపై కుటుంబ సభ్యులతో చర్చించండి.

మనోరంజన దృష్ట్యా వైదిక ప్రజలు సంగీతం, నృత్యం, గానం, వాయిద్యాల వాదనం, కథలు చెప్పడం, తాత్విక చర్చ వంటి విషయాలలో లీనమైపోయేవారు. ధనుర్విద్య, రథశాస్త్రం, మల్లయుద్ధం, అష్టాచమ్మా, పచ్చీసి వంటి పాచికల ఆటలు ఆడేవారు. ఉత్సవాలు మరియు ధార్మిక సమ్మేళనాలు సామాజిక ఐక్యత కాపాడుటకు మరియు మనోరంజనం యొక్క ప్రముఖ సాధనాలుగా ఉండేవి.

వైదిక కాలంలో సంగీతానికి చాలా ముఖ్యమైన స్థానం ఉండేది. సంగీతం కేవలం మనోరంజన సాధనం మాత్రమే కాదు. వేద పఠనంలో స్వరాలకు అత్యంత ప్రాముఖ్యత ఉండేది. సంగీతం ధార్మిక, ఆధ్యాత్మిక మరియు ప్రజాజీవనం యొక్క అవిభాజ్య భాగంగా భావింపబడేది. మంత్రోచ్చారణ కొరకు స్వరాల పరిజ్ఞానం అవసరంగా ఉండేది. ఈవిషయం సామవేదంలో చర్చించబడింది. ఆ కాలంలో వీణ, మృదంగం, శంఖం మరియు వేణువు వంటి వాయిద్యాలు ఉపయోగించబడేవి. ఈ వాయిద్యాలు యజ్ఞం, నృత్యం మరియు ధార్మిక విధులకొరకు ఉపయోగింపబడేవి. పురుషులు, స్త్రీలు కూడా గానం మరియు నృత్యంలో భాగస్వాములయ్యేవారు. వైదిక కాలంలోని సంగీతం భక్తి, ఆనందం మరియు ఆధ్యాత్మికతలకు ప్రతీకగా ఉండేది. దానివల్లనే తరువాత కాలంలో భారతీయ శాస్త్రీయ సంగీత సంప్రదాయం అభివృద్ధి చెందింది.

**స్త్రీల స్థానం:** వైదిక కాలానికి పూర్వం స్త్రీలకు సమాజంలో సమాన స్థానం ఉండెను. వారు విద్యను పొందడానికి పూర్తి అధికారం కలిగి యుండిరి. వారికి పురుషుల మాదిరిగా వేదాధ్యయనం చేయుటకు సమాన అవకాశం ఉండెను. అనేక స్త్రీలు విదుషీమణులుగా పేరు గాంచారు. లోపాముద్ర, ఘోష, గార్గి, మైత్రేయి, అపల వీరు ఆ కాలంలోని పండితురాండ్రకు ఉదాహరణలు. స్త్రీలు ధార్మిక విధులు, యజ్ఞయాగాదులలో క్రియాశీలంగా పాల్గొనేవారు. వైదికోత్తర కాలంలో మాత్రం సమాజం పితృ స్వామ్యంగా తాయారైనది. స్త్రీల విద్యపై నిబంధనలు వచ్చాయి. వారి స్వాతంత్ర్యం తగ్గిపోయింది. మెల్ల మెల్లగా వారిపై నిబంధనలు అధికమైనవి. వారికి కుటుంబంలో మరియు సమాజంలో స్థానం తగ్గుతూ పోయింది.

**ఆర్థిక జీవనం: ఈ కాలంలోని ప్రజల ఆర్థిక జీవనం ముఖ్యంగా వ్యవసాయం మరియు పశుపాలన పై ఆధారపడి ఉన్నది.** వారు గోధుమలు, యవలు, బియ్యం మరియు ఇతర ధాన్యాలు పండించేవారు. వైదిక కాలంలో పశువులకు చాలా ముఖ్యమైన స్థానం ఉండేది.

ఆవులు, ఎద్దులు, గుఱ్ఱాలు, గొర్రెలు, మేకలు ముఖ్యమైన జంతువులు. ఆవు వినిమయ సాధనంగా ఉండేది. గుఱ్ఱాల ఉపయోగం యుద్ధంలో మరియు యజ్ఞకర్మలలో జరిగేది. ఎద్దుల ఉపయోగం పొలాలు దున్నుటకు మరియు రవాణా కొరకు జరిగేది.

**వ్యవసాయం కాకుండా ఇతర అనేక వృత్తులు చలామణిలో ఉండేవి. పశుపాలన, లోహపు పని, కుమ్మరి పని, నేతపని, కంసాలిపని మరియు రథనిర్మాణ పనులు ముఖ్యమైన పరిశ్రమలుగా ఉండెను.** వ్యాపారం మెల్లమెల్లగా అభివృద్ధి చెందసాగింది. వస్తు వినిమయం పద్ధతిలో వ్యవహారం జరిగేది. కొన్ని చోట్ల చిన్న చిన్న అంగడి బజారులు వెలిసాయి. నౌకాయానం మరియు నదీమార్గం ద్వారా వ్యాపారం చేసినట్లుగా ప్రస్తావించబడిన సంఘటనలు లభించాయి. వృత్తులు మరియు కార్మికులు సమాజ వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలు. వారి స్వతంత్ర సంఘాన్ని 'శ్రేణి' అను పేరుతో పిలువబడేది. దాని ప్రముఖుణ్ణి 'శ్రేష్ఠి' అనేవారు.

**మతజీవనం:** వైదిక కాలంలోని ప్రజల మతం ప్రకృతి పూజపై ఆధారపడి ఉండేది. వైదిక ప్రజలు ప్రకృతిలోని అంశాలకు దేవతల స్థానం కల్పించారు. ఉదాహరణకు అగ్ని, వరుణుడు, మారుతము (వాయువు), సూర్యుడు, ఉష(వేకువ), పృథ్వి, సోముడు (చంద్రుడు). ఇంద్రుడు అందరిలోకెల్ల చాలా బలమైన దేవునిగా భావింపబడేవాడు. యజ్ఞంలో అర్పించిన హవి (ఆహుతి) అగ్ని మాధ్యమం ద్వారా దేవుని వరకు చేరుతుందని భావించేవారు. యజ్ఞంలో ఆహారం, నెయ్యి మరియు ధాన్యాలు ఆహుతిగా అర్పించేవారు. వైదిక మంత్రాల పఠనం చేసి దేవతలను ప్రసన్నం చేసుకొనేవారు. ధర్మం యొక్క కాళ్ళు సత్యం, న్యాయం, 'ఋత్' అనగా ప్రకృతిచక్రం నిరాటంకంగా కొనసాగడంపై ఆధారపడి ఉండేది.



**మీకు తెలుసా?**

భారతీయ నౌకాదళములో గుర్తింపు చిహ్నంపై నినాదవాక్యం 'శం నో వరుణ' అనేది ఉపనిషత్తులోని శ్లోకం పై ఆధారపడిన వాక్యం. ఈ వాక్యం అర్థం ఈ విధంగా ఉన్నది. వరుణదేవుడు మనల్ని రక్షిస్తాడు. నౌకాదళం ఈ వాక్యం ద్వారా జలాన్ని నియంత్రించే మరియు సాగర మార్గదర్శకుడయిన వరుణ దేవుని సన్మానించింది. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తరువాత నౌకాదళ ప్రముఖుల గుర్తింపు చిహ్నం నిర్ధారిస్తున్నపుడు ఆనాటి గవర్నరు జనరల్ సి. గోపాలాచారి నినాద వాక్యం సూచించాడు. భారతీయ నౌకాదళం యొక్క కొత్త చిహ్నం ఛత్రపతి శివాజీ మహారాజు యొక్క రాజముద్రను ప్రేరణగా తీసుకొనబడియున్నది.




**రాజకీయ వ్యవస్థ:** వైదిక కాలంలోని సమాజంలో రాజు యొక్క స్థానం చాలా ముఖ్యమైనది. రాజు కేవలం రాజ్యాధిపతియే కాకుండా ధర్మ మరియు న్యాయపాలన చేసేవాడుగా ఉండాలనే ఆదర్శ సంకల్పన ఉండెను. రాజు నిర్ణయాలలో అతనికి సలహా ఇవ్వడానికి రెండు సంస్థలు పని చేసేవి. వాటిని 'సభ' మరియు 'సమితి' అను పేర్లతో పిలిచేవారు. సభ అనగా జ్యేష్ఠ వ్యక్తుల మండలి అది ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనుటకు సహాయం చేసేది. సమితి అనగా గ్రామం లేక సమాజంలోని సర్వసామాన్య ప్రజల ముందు చర్చ చేయుటకు తయారు చేసిన సమితి. ఇవి కాకుండా 'విదథ్' మరియు 'జన్' అను సంస్థలు కూడా రాజుకు మార్గదర్శనం చేసేవి. 'సభ' మరియు 'విదథ్' అను సంస్థల కార్యకలాపాలలో స్త్రీలు కూడా పాల్గొనేవారు.



వేదకాలం నాటి రథం

రాజ్యపాలన ఉత్తమ రీతిగా కొనసాగుటకు సహాయార్థం రాజు అధికారులను నియమించేవాడు. **పురోహితుడు, సేనాధిపతి మరియు సభాపతి అను విశేష అధికారులు ఉండేవారు.** పన్ను వసూలు చేయుటకు నియమించిన అధికారిని 'భాగదుఘ్' అని అనేవారు. 'జన్' యొక్క ఆదాయంలో రాజుయొక్క 'భాగం' సమీకరించేవాడు భాగదుఘ్. యుద్ధకాలంలో రాజు స్వయంగా సైన్యానికి నాయకత్వం చేసేవాడు. రాజ్యపరిపాలన ముఖ్యంగా ధర్మం, న్యాయం, సంరక్షణ మరియు సమాజంలోని సువ్యవస్థ అను సూత్రాలపై ఆధారపడి ఉంది.

వైదిక కాలంలో రాజు రాజ్యానికి ప్రముఖుడైనప్పటికిని అతనికి సర్వాధికారాలు లేవు. అతడు సభ మరియు సమితి యొక్క సలహాలతో రాజ్యపాలన చేయవలసి వచ్చేది.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) ఒకే పదంలో జవాబు రాయండి.**

1. 'విద్' అనగా ..........................
2. గురువు దగ్గర కూర్చొని జ్ఞానం పొందడం అనగా ....................
3. జ్యేష్ఠ వ్యక్తుల మండలి అనగా ..........................

**ఆ) జతపరచండి.**

| 'అ' సమూహం | 'ఆ' సమూహం |
|---|---|
| 1) ఋగ్వేదం | అ) యజ్ఞంలో మంత్రాల గానం |
| 2) యజుర్వేదం | ఆ) ఆరోగ్యం మరియు ఔషధ చికిత్స |
| 3) సామవేదం | క) దేవతల స్తుతులు |
| 4) అథర్వవేదం | డ) యజ్ఞ విధుల వర్ణన |

**ప్ర. 2 అ) సంకల్పనా చిత్రం పూర్తి చేయండి.**




**ఆ) టిప్పణులు రాయండి.**

1. వైదిక కాలంనాటి విద్యావ్యవస్థ
2. వైదిక కాలంనాటి ఆర్థిక వ్యవస్థ
3. వైదిక సమాజంలోని స్త్రీల స్థానం

**ప్ర. 3 అ) కింది వాక్యాలను సకారణంగా స్పష్టం చేయండి.**

1. వైదిక సంస్కృతిలో వ్యవసాయానికి ప్రాముఖ్యత ఉండెను.
2. వైదిక కాలంలోని సమాజంలో స్త్రీల స్థానం గౌరవప్రదంగా ఉండెను.

**ఆ) వైదిక కాలంలోని మనోరంజక సాధనాలు మరియు వర్తమానకాలంలోని మనోరంజన సాధనాల మధ్య సామ్యం మరియు భేదాల అంశాలను రాయండి.**

**ప్ర. 4 వైదిక కాలంలోని రాజకీయ వ్యవస్థకు సంబంధించిన పట్టికను పూర్తి చేయండి.**

| పదవి / సంస్థ | పనులు |
|---|---|
| సభ | ---------------------------------- |
| సమితి | ---------------------------------- |
| భాగదుఘ్ | ---------------------------------- |

**ప్ర. 5 యోగసాధన చేసిన తరువాత మన జీవనశైలిలో ఏ మార్పులు రావచ్చును?**

**ఉపక్రమం**

- విద్యను స్వయంగా నేర్చుకొన్న శిష్యుడు ఏకలవ్యుని కథను నాట్యీకరణతో ప్రదర్శించండి.
- అంతర్జాలం సహాయంతో వేదాలలోని శ్లోకాలను సంగ్రహించండి.
- భారతీయ వాయుసేన, భూసేనల గుర్తింపు చిహ్నాలు మరియు నినాదవాక్యాలు సేకరించి ఉపక్రమ పుస్తకంలో రాయండి.

***

# 5 వివిధ మతాల బోధనలు




5.1 వైదిక మతం
5.2 జైన మతం
5.3 బౌద్ధ మతం
5.4 యూదు (జ్యూ) మతం
5.5 క్రైస్తవ మతం
5.6 ఇస్లామ్ మతం
5.7 పార్సీ మతం


భారతదేశం మతవైవిధ్యం గల దేశం. ప్రాచీన కాలం నుండి భారతదేశంలో వివిధ మతాల జననం మరియు విస్తరణ జరిగింది. వైదిక, జైన, బౌద్ధ, యూదు, క్రైస్తవ, ఇస్లామ్ మరియు పార్సీ మతాలు ఈ మతాలన్నిటికి భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన స్థానం ఉంది. తరువాత మధ్యయుగ కాలంలో సిక్కు మత స్థాపన జరిగింది. ప్రతి మతం యొక్క బోధనల్లో ప్రాథమిక జీవన విలువలు, సహిష్ణుత, న్యాయం, మరియు నైతికతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఈ మతవైవిధ్యం భారతీయ సమాజ సంస్కృతికి ఒక ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది. సర్వమత సమ్మేళనం భారతీయ సంస్కృతిలో అంతర్భూతమైన గుణం. ఈగుణం వలన మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం నేటికి నిలిచి ఉన్నది.

**ప్రాచీన భారతదేశంలో ఏ మతాల ప్రచారం జరిగింది?**

**వివిధ మతాల తత్త్వజ్ఞానం మనకు ఏం బోధిస్తుంది?**

ఈ ప్రశ్నలకు జవాబులు వెదకుటకు ఈ అధ్యాయంలో మనం ప్రాచీన భారతదేశంలోని వివిధ మతాల తత్త్వజ్ఞానం, బోధనలు మరియు ఆ మతాల పద్ధతులను పరిచయం చేసుకోనున్నాం.

ప్రాచీన భారతదేశంలో మతం అనేది వ్యక్తిగత నమ్మకానికి మించిన విశాలదృక్పథానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వబడేదిగా ఉండేది. అందులో జీవనం యొక్క అంతిమ లక్ష్యాలను సాధించడం, సత్యాన్ని అనుసరించడం మరియు సహనశీలతకు అధిక ప్రాముఖ్యత ఉండేది. ప్రాచీన భారత దేశంలో అనేక మతాల ప్రచారం జరిగింది. వైదిక మతం శ్రుతి అనగా వేదం, స్మృతి అనగా వేదాల పై ఆధారపడిన వైదిక సాహిత్యం మరియు పురాణాల ప్రకారం ఆచరణపై ఆధారపడి యుండేది. జైన మరియు బౌద్ధ మతాలు ప్రాచీన మతాలు. క్రీ.శ. మొదటి శతాబ్దంలో యూదులు మరియు క్రైస్తవ మతాలు భారతదేశంలోకి ప్రవేశించాయి. ఇస్లామ్ మరియు పార్సీ మతాల అనుచరులు క్రీ. శ. ఏడవ-ఎనిమిదవ శతాబ్దం మధ్య భారతదేశానికి వచ్చారు.



**ఆలోచించండి.**

మీ తాతయ్య, నానమ్మల నుండి లేదా తల్లిదండ్రుల నుండి మీ కుటుంబంలోని మతపరమైన పండుగలు, ఆచారాలు, సంప్రదాయాల గురించి తెలుసుకోండి. ఈ పండుగల ఉత్సవాలు జరుపుకోవడం ఆచారాలు, సంప్రదాయాలను పాటించడం వెనుక ఉన్న తార్కిక కారణాల గురించి వారితో చర్చించండి.

## 5.1 వైదిక మతం

వైదిక మతం భారతదేశంలో అత్యంత పురాతన మంతంగా పరిగణింపబడుతుంది. వేద వాఙ్మయం ఈ మతానికి మూలాధారం. వైదిక ప్రజలు యజ్ఞాలు, ప్రకృతి పూజలు మరియు అందుకోం వేదమంత్రాల ద్వారా నైవేద్యాలు సమర్పించేవారు. ప్రాచీన భారతదేశంలోని సాధారణ ప్రజల జీవనం నిరాడంబరంగా ఉండేది.

మతం మరియు నైతిక విలువలపై ఆధారపడి ఉండేది. ఉదాహరణకు, నిజం మాట్లాడటం, కుటుంబంలోని పెద్దలను గౌరవించడం, సంబంధాలను గౌరవించడం మరియు ఇతరులకు హాని కలిగించే విధంగా ప్రవర్తించక పోవడం వంటి వాటికి ప్రాధాన్యత ఉండేది. కాలక్రమేణా ఈ ఆచారాలు మరింత సంక్లిష్టంగా మారాయి.

వైదిక మతంలోని ప్రధాన గ్రంథాలలో వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు మరియు ధర్మశాస్త్రాలు ఉన్నాయి. వేదాలలో యజ్ఞాలు, మంత్రాలు మరియు దేవతల గురించిన సమాచారం ఇవ్వబడింది. ఉపనిషత్తులలోని తత్త్వజ్ఞానంలో ఆత్మ, బ్రహ్మ, జీవన పరమార్థం మరియు మోక్షం గురించి చర్చించబడింది. దానినిబట్టి మానవజీవితం, ప్రకృతి మరియు విశ్వం అన్నీ 'పరబ్రహ్మ' సృష్టించినవే. దానినే 'తత్' అని అంటారు. ఈ భావన రెండు ప్రసిద్ధమైన వాక్యాలలో వ్యక్తపరచబడింది.

**ఆ రెండు వాక్యాలు ఇలా ఉన్నాయి.**
అహం బ్రహ్మాస్మి– నేను బ్రహ్మను.
తత్ త్వం అసి– అది నీవే

హిందూ మతం అనేది వేదమతం యొక్క విస్తృత రూపం. హిందూమతం వేదజ్ఞానాన్ని రక్షించడమే కాకుండా భక్తి, తత్త్వజ్ఞానం మరియు మోక్షం అనే భావనలను కూడా ప్రాచుర్యంలోకి తెచ్చింది. ప్రతి వ్యక్తి కర్మపై అతని భవిష్యత్తు ఆధారపడుతుందని హిందూమతంలో భావింపబడుతుంది. మతం అనగా కేవలం మతపరమైన ఆచారాలు మాత్రమే కాదు సత్యం, నైతికత, కర్తవ్యపాలన మరియు సామాజికసేవ వంటి విలువలను అనుసరించడమే ఒక వ్యక్తి యొక్క సహజ సిద్ధమైన గుణం. ఈ విలువల ప్రకారం ప్రవర్తించడమే మతాన్ని పాటించడం. యజ్ఞం–హోమాలు, పూజలు–ప్రార్థనలు, పండుగలు మరియు వేడుకలు జరుపుకోవడం అన్నీ హిందూమత జీవనశైలిలోని భాగమే. హిందూ జీవన శైలిలో మతాచరణ మరియు దైనందిన జీవనంలోని వ్యవహారాలు ఉత్తమంగా సమ్మిళితం చేయబడ్డాయి. ప్రాచీన భారతదేశ సమాజంలో అభివృద్ధి చెందిన సంస్కృతి, కళలు, సాహిత్యం మరియు విజ్ఞానశాస్త్రంలో కూడా మతపరమైన జీవనం మరియు వ్యవహారికతలను సమ్మేళన పరచినట్లు కనిపిస్తుంది.

'భగవద్గీత' హిందువుల పవిత్ర గ్రంథం. ఎలాంటి ఫలితాన్ని ఆశించకుండా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని ఈ గ్రంథంలో చెప్పబడింది. క్రీ.శ. ఎనిమిదవ శతాబ్దంలో ఆది శంకరాచార్యులు జ్ఞానం, వైరాగ్యం అను అంశాలకు అధిక ప్రాధాన్యత నిచ్చారు. 'ఉపనిషత్తులు', 'బ్రహ్మసూత్రాలు' మరియు 'భగవద్గీత' గ్రంథాలపై వ్యాఖ్యానాలు రాసి వాటి అర్థాన్ని వివరించారు. ఆయన భారతదేశ నలుమూలలా మఠాలను స్థాపించారు.


ఆది శంకరాచార్యులు

సర్వే భవంతు సుఖిన– అందరు సుఖంగా ఉండాలి.
సర్వే సంతు నిరామయ: అందరు ఆరోగ్యంగా ఉండాలి.
సర్వే భద్రాణి పశ్యంతు– అందరికి సంక్షేమ పనుల గురించి ప్రయత్నించాలి.
మా కశ్చిత్ దు:ఖభాగ్వవేత్– ఎవ్వరూ దు:ఖంగా ఉండకూడదు.
ఈ సంస్కృత శ్లోకంలోని పంక్తులలో అన్ని జంతువుల సంక్షేమాన్ని ఆశించే ఆలోచన మరియు వాటి పట్ల కరుణను వ్యక్తపరచడం జరిగింది.



**చేసి చూడండి.**

"ఏడు రోజులలో మీరు చేసిన మంచి పనులు" మీ దినచర్య పుస్తకంలో రాసుకోండి. ఉదాహరణకు, స్నేహితునికి సాయం చేయడం, ఇల్లు పరిశుభ్రం చేయడం, చెట్టుకు నీళ్లు పోయడం మొదలగునవి. వారాంతంలో తరగతిలో ఆ కృత్యం చేస్తున్నపుడు నేను ఏమి నేర్చుకున్నాను? అనేది చెప్పండి.



**మీకు తెలుసా?**

భారతీయ తత్వశాస్త్ర సంప్రదాయంలోని వివిధ ఆలోచనా విధానాల నుండి ఆరు ప్రధాన ఆలోచనా విధానాలు తయారయ్యాయి. వాటిని 'షడ్దర్శన్' అని అంటారు. భారతీయ తత్వజ్ఞానంలో ఈ ఆరు దర్శనాలకు అత్యంత ప్రాధాన్యత ఉంది. 'దర్శన్' అను పదానికి తత్వజ్ఞానం అనే అర్థం ఉంది.

షడ్దర్శనాలలో సాంఖ్య, యోగా, న్యాయం, వైశేషిక, పూర్వ మీమాంస మరియు వేదాంతాలు ఉన్నాయి. ఈ దర్శనాలలో విశ్వంలోని తత్వజ్ఞానం, సృష్టి, ఆత్మ మరియు మోక్షం వంటి ప్రాథమిక ప్రశ్నలకు జవాబులను అన్వేశించడం జరుగుతుంది.

1. **సాంఖ్య దర్శనం:** ఈ దర్శనం విశ్వం ఎలా ఉద్భవించిందో స్పష్టం చేయబడింది.
2. **యోగ దర్శనం:** ఈ దర్శనంలో ఆరోగ్యకరమైన శరీరం కోసం సాధన మరియు ధ్యానం ద్వారా ఆత్మ జ్ఞానాన్ని పొందడం గురించి నొక్కి చెబుతుంది.
3. **న్యాయ దర్శనం:** ఈ దర్శనం తర్కశాస్త్రం మరియు జ్ఞానం వీటిపై ఆధారపడి ఉంటుంది.
4. **వైశేషిక దర్శనం:** విశ్వం అణువుల నుంచి తయారయినది అనునది ఈ దర్శనం యొక్క ఒక ముఖ్యమైన సిద్ధాంతం.
5. **పూర్వమీమాంస దర్శనం:** ఈ దర్శనం వేదాలలోని కర్మకాండలను విశ్లేషిస్తుంది.
6. **వేదాంత దర్శనం:** ఈ దర్శనం ఉపనిషత్తుల తత్వజ్ఞానంపై ఆధారపడి ఉంటుంది.

## 5.2 జైన మతం

జైనమతం భారతదేశంలోని ప్రాచీన మతాలలోని ఒక మతం. ఈ మతంలో 'అహింసా' అను తత్వానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడింది. మతజ్ఞానాన్ని బోధించేవారిని జైనమతంలో 'తీర్థంకరుడు' అని అంటారు. జైన సంప్రదాయంలో చెప్పినట్లుగా మొత్తం 24 మంది తీర్థంకరులు ఉండేవారు. వర్ధమాన మహావీరుడు జైన మత సంప్రదాయంలోని ఇరువది నాలుగవ తీర్థంకరుడు.

### వర్ధమాన మహావీరుడు (క్రీ.పూ. 599 నుండి క్రీ.పూ. 527)

నేడు మనం బీహార్ అని పిలుచుకొనే రాష్ట్రంలో ప్రాచీన కాలంలో వృజ్జీ అనే ఒక మహాజనపదం ఉండేది. దాని రాజధాని వైశాలి. వైశాలి నగరంలోని ఒక భాగమైన కుంద గ్రామంలో వర్ధమాన మహావీరుడు జన్మించాడు. అతని తండ్రి పేరు సిద్ధార్థుడు మరియు తల్లిపేరు త్రిశాల.

వర్ధమాన మహావీరుడు జ్ఞానోదయం కోసం ఇంటిల్లిపాదిని వదిలిపెట్టాడు. పన్నెండున్నర సంవత్సరాల తపస్సు తరువాత అతడు జ్ఞానోదయం పొందాడు. ఈ జ్ఞానం 'కేవల్' అనగా 'విశుద్ధ' స్వరూప మైనదని అతనిని 'కేవలీ' అని పిలిచేవారు. శరీరానికి సుఖమయం అనిపించే విషయాలతో కలిగే ఆనందం మరియు కష్టదాయక విషయాలతో కలిగే బాధ వలన తనపై ఏ పరిణామం కలుగనీయకుండుట అనగా కోరికలపై విజయం సాధించడం. అటువంటి విజయం అతడు సాధించాడు. అందువలన అతడు 'జిన్' అనగా 'విజయుడు' అని పిలువబడుచుండెను. 'జిన్' అను పదం నుండి జైన్ అను పదం తయారవుతుంది. కోరికలపై విజం సాధించిన మహావీరుడు కావున వర్ధమానుడిని 'మహావీర్' అంటారు. జ్ఞానోదయం తరువాత ప్రజలకు మత బోధనలు చేయుటకై అతడు సుమారు ముప్పది సంవత్సరాలు ఉపదేశం చేశాడు. ప్రజలకు మతం సులభంగా అర్థం



వర్ధమాన మహావీరుడు

కావాలని వర్ధమాన మహావీరుడు 'అర్ధమాగధి' అను ప్రజల భాషలో ప్రజలతో సంభాషించేవాడు. అతడు బోధించిన మతం శుద్ధ ఆచరణపై అధిక ప్రాధాన్యత కలిగినది. శుద్ధమైన ఆచరణకోసం అతడు చెప్పిన మార్గం

యొక్క సారం పంచమహావ్రతాలు మరియు త్రిరత్నాలలో ఉన్నాయి. ప్రజలకు ఉపదేశం చేయుటకు తీర్థంకరుల సభ ఉండేది. అర్ధమాగధి భాషలో వారిని 'సమవసరణ్' అని పిలిచేవారు. ఈ సమవసరణులు సమానత్వంపై ఆధారపడి ఉండేవారు. ఈ సమవసరణుల మధ్య అన్ని వర్ణాలలోని ప్రజలకు ప్రవేశం ఉండేది.

**పంచమహావ్రతాలు:** పంచమహావ్రతాలు అనగా అత్యంత కఠినముగా పాటించే ఐదు నియమాలు.

**1. అహింస:** ఏ జీవికైనా బాధ కలుగునట్లు లేక హింసించునట్లు ప్రవర్తించకూడదు.

**2. సత్యం:** ప్రతి మాట మరియు కృత్యం నిజమైనదిగా ఉండాలి.

**3. అస్తేయ:** "స్తేయ" అనగా దొంగతనం. ఇతరులకు సంబంధించిన లేక హక్కు కలిగిన వాటిని యజమాని సమ్మతిలేనిదే తీసుకోవడం అనగా దొంగతనం. దొంగతనం చేయకుండుట అనగా అస్తేయ.

**4. అపరిగ్రహం:** మనసులో దురాశ కలిగి ఆస్తులను సంపాదించాలని మనిషికి అపేక్ష ఉంటుంది. అలా ప్రోగుచేయక పోవడం అనగా అపరిగ్రహం.

**5. బ్రహ్మచర్యం:** శరీరానికి సుఖాన్ని కలిగించే విషయాలను త్యజించి వ్రతాలను పాటించడమే బ్రహ్మచర్యం.

**త్రిరత్నాలు:** త్రిరత్నాలు అనగా 1. 'సమ్యక్ దర్శన్' 2. 'సమ్యక్ జ్ఞాన్' మరియు 3. 'సమ్యక్ చరిత్ర' అనునవి మూడు సూత్రాలు. సమ్యక్ అనగా 'సమతుల్యమైన' అని అర్థం.

**1. సమ్యక్ దర్శన్:** తీర్థంకరుల ఉపదేశాలలో సత్యం తెలుసుకొని వాటిపై విశ్వాసం కలిగి యుండటం.

**2. సమ్యక్ జ్ఞాన్ :** తీర్థంకరుల బోధనలు మరియు తత్వశాస్త్రమును ప్రతిరోజు అభ్యాసము చేసి దానిని లోతుగా అర్థం చేసుకోవడం.

**3. సమ్యక్ చరిత్ర:** పంచమహా వ్రతాలను కఠినంగా ఆచరించడం.

**బోధనల సారం:** మహావీరుని ప్రవచనంలోని 'అనేకాంతవాదం' అనబడే సిద్ధాంతం సత్యాన్వేషణకు చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. అనేకాంత అను పదంలోని 'అంత' అనేపదానికి 'దృష్టికోణం' అని అర్థం. సత్యాన్ని అన్వేషిస్తున్నపుడు ఒక విషయం యొక్క కేవలం ఒకటి రెండు అంశాలపై దృష్టి సారించి నిర్ధారణకు రావడం సత్యాన్ని పూర్తి అర్థం చేసుకోలేము. అందువల్ల ఆ విషయం యొక్క అనేక అంశాలపై దృష్టి పెట్టడం అవసరమని ఈ సిద్ధాంతంలో అభిప్రాయపడడం జరిగింది. ఈ సిద్ధాంతం వల్ల సమాజంలో సొంత అభిప్రాయాల పట్ల మొండిపట్టు పట్టే ధోరణి ఉండదు. ఇతరుల అభిప్రాయాల పట్ల సహనం ఏర్పడుతుంది.

మానవుని గొప్పతనం అతని కులం ఆధారంగా కాకుండా అతని ఉత్తమ ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని వర్ధమాన మహావీరుడు బోధించాడు. స్త్రీలకు జ్ఞానం పొందే మార్గం వైదిక సంప్రదాయం వల్ల మెల్లమెల్లగా మూసివేయబడింది. కాని వర్ధమాన మహావీరుడు స్త్రీలకు సన్యాసం స్వీకరించే హక్కును కూడా కల్పించాడు. సకల ప్రాణులను ప్రేమించాలని, ఇతరుల పట్ల మనసులో దయ, కరుణ ఉండాలని, బ్రతుకు మరియు బ్రతకనివ్వు అని అతడు బోధించాడు.



**ఆలోచించండి.**

'సత్యం మాట్లాడుట' అనే సూత్రాన్ని ఆచరణలో పెట్టడం నేటి కాలంలో ఎలా ఉపయోగపడుతుంది? 'ప్రేమ మరియు దయ' ఈ సూత్రాలు ఆధునిక సమాజంలో ఎలా ఉపయోగపడతాయి?

'అహింస' అనే సూత్రానికి ప్రస్తుత కాలంలో ప్రాముఖ్యత ఏమిటి?

మనం నాగరికులుగా ఈ సూత్రాలను ఆచరణలోకి ఎలా తేగలుగుతాము?

## 5.3 బౌద్ధ మతం

బౌద్ధమతం భారతదేశంలో మరియు భారతదేశం బయట అనేక దేశాలలో వ్యాపించింది. గౌతమ బుద్ధుడు బౌద్ధమత స్థాపకుడు.

### గౌతమ బుద్ధుడు (క్రీ.పూ. 563 నుండి క్రీ.పూ. 483)

గౌతమ బుద్ధుడు నేపాల్లోని లుంబిని వనంలో జన్మించాడు. అతని తండ్రిపేరు శుద్ధోధనుడు మరియు తల్లిపేరు మహామాయ (మాయాదేవి). గౌతమ బుద్ధుని



గౌతమ బుద్ధుడు

అసలు పేరు సిద్ధార్థుడు. అతడు మానవ జీవితం గురించి సంపూర్ణ జ్ఞానాన్ని పొందాడు. అందుకే అతన్ని 'బుద్ధుడు' అని పిలిచారు.

మానవజీవితంలో దు:ఖం ఎందుకు ఉందనే ప్రశ్న అతనికి కలిగింది. ఆ ప్రశ్నకు సమాధానం తెలుసు కోవడానికి అతడు తన ఇంటిల్లిపాదిని విడిచిపెట్టాడు. వైశాఖ పౌర్ణమి రోజున బిహార్‌లోని గయ పట్టణం దగ్గరలోనున్న ఉరువేల అను చోట ఒక రావిచెట్టు కింద అతడు ధ్యానంలో ఉండేవాడు. ఆ సమయంలో అతనికి 'జ్ఞానోదయం' కలిగింది. ఆ రావి చెట్టును ఇప్పుడు 'బోధివృక్షం' అని పిలుస్తారు. అదేవిధంగా, 'ఉరువేల' ప్రాంతాన్ని 'బోధగయ' అని అంటారు. అతడు తన మొదటి ప్రవచనం వారణాసికి సమీపంలో ఉన్న సారనాథ్‌లో ఇచ్చాడు. ఈ ప్రవచనంలో ఆయన బోధించిన విషయాన్ని 'ధమ్మ' అని అంటారు. ఈ ప్రవచనాల ద్వారా అతడు ధర్మచక్రానికి చలనం అందించాడు కాబట్టి ఈ సంఘటనను పాలి భాషలో



బోధివృక్షం

'ధమ్మచక్కపవత్తన' అని అంటారు. సంస్కృతంలో దీనిని ధర్మచక్రప్రవర్తన్ అంటారు. తరువాత కాలంలో అతడు ధర్మాన్ని బోధించడానికి సుమారు నలభైఐదు సంవత్సరాలు చారిక నిర్వహించాడు. చారిక అంటే కాలినడక అని అర్థం. అతడు తన బోధనలను వాడుక భాష అయిన పాలి భాష లో చేశాడు. బౌద్ధ ధమ్మంలో బుద్ధుడు, ధమ్మం మరియు సంఘాలకు శరణుచొచ్చుట అనే భావన ముఖ్యమైనదిగా ఉండెను. ఈ భావనను 'త్రిశరణ' అని అంటారు. అతడు చెప్పిన ధమ్మ సారాంశం కింది విధంగా ఉన్నది.

**ఆర్య సత్యాలు:** మానవ జీవనంలోని వ్యవహారాలన్నింటికి ప్రాథమికంగా నాలుగు సత్యాలు ఉన్నాయి. వాటిని ఆర్య సత్యాలు అని అంటారు.

**1. దుఃఖం:** మానవ జీవితంలో దుఃఖం ఉంటుంది.

**2. దుఃఖానికి కారణం:** దుఃఖానికి ఒక కారణం ఉంటుంది.

**3. దుఃఖ నివారణ:** దుఃఖాన్ని దూరం చేయవచ్చును

**4. ప్రతిపద:** ప్రతిపద అనగా మార్గం. ఇది దుఃఖాన్ని అంతం చేసే మార్గం. ఈ మార్గం స్వచ్ఛమైన ఆచరణకు సంబంధించినది. ఈ మార్గాన్ని 'అష్టాంగ మార్గం' అని అంటారు.

**పంచశీల:** గౌతమబుద్ధుడు ఐదు నియమాలను పాటించమని చెప్పాడు. ఆ నియమాలను 'పంచశీల' అని అంటారు.

1. జంతువులను చంపకుండుట
2. దొంగతనం చేయకుండుట
3. అనైతిక ప్రవర్తనకు దూరంగా ఉండుట
4. అబద్ధాలు చెప్పకుండుట
5. మత్తు పదార్థాలను సేవించకుండుట

**బౌద్ధ సంఘం:** అతడు తన ధర్మాన్ని బోధించడానికి ఒక సన్యాసుల సంఘాన్ని స్థాపించాడు. గృహస్థ జీవితాన్ని త్యజించి సంఘంలో చేరిన అతని అనుచరులను 'భిక్షువులు' అని పిలుస్తారు. బుద్ధుని వలె భిక్షువులు కూడా పాదయాత్ర చేస్తూ ప్రజలకు ధర్మాన్ని ఉపదేశించేవారు. స్త్రీలకు ప్రత్యేక సంఘం ఉండేది. వారిని 'భిక్షుణిలు' అని అంటారు. బౌద్ధ మతంలో అన్ని వర్ణాల, జాతుల ప్రజలకు ప్రవేశం ఉండేది.

### మీకు తెలుసా?

**అష్టాంగ మార్గాలు**

**1. సమ్యక్ దృష్టి:** ఇది నాలుగు ఆర్య సత్యాల జ్ఞానం.

**2. సమ్యక్ సంకల్పం:** ఇది హింస మరియు అలాంటి ఇతర తత్వాలను త్యజించడం.

**3. సమ్యక్ వాచ:** అసత్యం, పుకార్లు, కఠినత్వం మరియు వ్యర్థ కబుర్లు చేయకపోవడం.

**4. సమ్యక్ కర్మ:** జంతువులను సంహరించడం, దొంగతనం చేయడం మరియు ఇష్టానుసారం ప్రవర్తించడం వంటి వాటికి దూరంగా ఉండడం.

**5. సమ్యక్ ఆజీవ్:** తప్పు దారిలో కాకుండా సరైన మార్గంలో జీవనోపాధి పొందడం.

**6. సమ్యక్ వ్యాయామం:** వ్యాయామం అనగా ప్రయత్నించడం. చెడు పనులు తలెత్తకూడదు, ఒకవేళ అవి తలెత్తితే వాటిని విడిచి పెట్టాలి. మంచి పనులు తలపెట్టాలి. మంచి పనులను తలపెడితే అవి ఆగిపోకుండా సతతం ప్రయత్నం చేయాలి.

**7. సమ్యక్ స్మృతి:** మనస్సును ఏకాగ్రంగాచేసుకొని లోభం వంటి దుర్గుణాలను తొలగించుట మరియు మన మనస్సును సరైన విధంగా అర్థం చేసుకొనుట.

**8. సమ్యక్ సమాధి:** మనస్సును ఏకాగ్రంగా చేసుకొని ధ్యానాన్ని అనుభవించడం.

**బోధన సారాంశం:** గౌతమ బుద్ధుడు మానవ మేధస్సుకు స్వేచ్ఛను ప్రకటించాడు. కుల మతాలు మొదలైన వాటి ఆధారంగా పాటించే అసమానతలను తిరస్కరించాడు. పుట్టుకతో ఎవరు గొప్పవారు లేదా తక్కువ వారు కాదు. కాని గొప్పతనం లేదా తక్కువ తనం అనేది ప్రవర్తనను బట్టి నిర్ణయింపబడుతుం ది. 'ఒక చిన్న పిచ్చుక కూడా తన గూటిలో స్వేచ్ఛగా కిలకిలారావం చేస్తుంది' అనే అతని మాట చాలా ప్రసిద్ధమైనది. స్వేచ్ఛ మరియు సమానత్వం అనే విలువల గురించి అతని ఆలోచన ప్రతిబింబింపజేస్తుంది. పురుషుల మాదిరిగా స్త్రీలకు కూడా సొంతంగా ఎదిగే హక్కు ఉన్నదని అతడు బోధించాడు. యజ్ఞాలవంటి కర్మకాండలను వ్యతిరేకించాడు. అతడు బోధించిన జ్ఞానం, నైతికత, కరుణ మొదలగు విలువలు మానవ కళ్యాణం సాధించేవి. సకల జీవులపట్ల 'కరుణ' అనేది ఆయన వ్యక్తిత్వంలోని అసాధారణ లక్షణం.

### చెప్పుకోండి చూద్దాం!

గౌతమ బుద్ధుడు ఉపదేశించిన సహనం కేవలం భారతదేశ సమాజానికి మాత్రమే కాకుండా సమస్త మానవాళికి నేటికీ మార్గదర్శకంగా ఎందుకు నిలుస్తుంది?

### చేసి చూడండి.

జాతక కథల వలన బౌద్ధమత మౌలిక బోధనలు సులభంగా అర్థమవుతాయి. అవి మనకు నైతిక విలువలను మరియు జీవిత పాఠాలను బోధిస్తాయి. మీగ్రంథాలయంలో లభించే పుస్తకాల నుండి లేక అంతర్జాలం సహాయంతో ఒక జాతక కథను ఎన్నుకొని దానిని తరగతిలో ప్రదర్శించండి.

## 5.4 యూదు మతం

యూదు ప్రజలు బహుశ క్రీ.శ. మొదటి మరియు మూడవ శతాబ్దాల మధ్య కేరళలోని కొచ్చికి చేరుకున్నారు. జూడాయిజంను 'జూడాయిజం' మతం అని కూడా పిలుస్తారు. దేవుడు ఒక్కడే అని యూదులునమ్ముతారు.



సినగాగ్

'తోరాహ' అనేది యూదు మత ప్రధాన గ్రంథం. జూడాయిజం బోధనలు న్యాయం, సత్యం, శాంతి, ప్రేమ, కరుణ, వినయం, దానగుణం, మంచి మాట మరియు ఆత్మగౌరవం వంటి సద్గుణాలకు ప్రాధాన్యతనిస్తాయి. వారి ప్రార్థనా స్థలాన్ని 'సినగాగ్' అని అంటారు.

సుమారు క్రీ.పూ. 1000 సంవత్సరంలో మధ్యధరా సముద్రం చుట్టూ ఉన్న ప్రాంతంలో సాలోమన్ రాజుయొక్క రాజ్యం ఉండెను. అతని కాలంలో వ్యాపారులు భారతదేశానికి వర్తకం కోసం వచ్చి యుండవ చ్చునని గోచరిస్తుంది. ఆకాలంలో భారతదేశ నైఋతి తీరం అనగా మలబారు తీరం నుండి సుగంధ ద్రవ్యాలు, ఏనుగు దంతాలు మరియు విలువైన రత్నాల వ్యాపారం అధిక మొత్తంలో

జరిగేది. తరువాత యూదులు కొన్ని కారణాలవల్ల వారి అసలు నివాసస్థానం నుండి వలసవచ్చి భారతదేశంలో ఆశ్రయం పొందారు. భారతదేశానికి వచ్చిన తరువాత వారు కొచ్చి మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలో స్థిరపడ్డారు. కొందరు యూదులు మహారాష్ట్రలోని కొంకణ తీరంలో స్థిరపడ్డారు. భారతదేశంలో యూదులు తమ సొంత సంస్కృతిని కాపాడుకొంటూ భారతీయ సమాజంతో సామరస్యంగా జీవించారు.

## 5.5 క్రైస్తవ మతం

యేసు క్రీస్తు క్రైస్తవ మత స్థాపకుడు. క్రైస్తవ మతం భారతదేశానికి క్రీ.శ. మొదటి శతాబ్దంలో వచ్చింది. యేసుక్రీస్తు శిష్యుడైన సేయింట్ థామస్ క్రీ.శ. మొదటి శతాబ్దంలో కేరళంలోని మలబారు తీరానికి వచ్చాడని విశ్వసిస్తారు. అక్కడ అతడు క్రైస్తవ మతాన్ని ప్రచారం చేశాడు. అతడు స్థానిక ప్రజలకు ప్రేమ కరుణ మరియు క్షమ అనే సూత్రాలను బోధించాడు. ఏడు ప్రార్థనా స్థలాలను (చర్చీలను స్థాపించాడు. అవి నేటికీ 'సేయింట్ థామస్ చర్చెస్' గా ప్రసిద్ధి గాంచినవి.

'బైబిలు' క్రైస్తవ మత పవిత్ర గ్రంథం. వారి ప్రార్థనా స్థలాలను 'చర్చి' అని పిలుస్తారు. క్రైస్తవ మతతత్వం ప్రేమ, కరుణ, క్షమ మరియు శాంతి అనే సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. ఈ మతంలో దేవుడు ఒక్కడే అని భావిస్తారు. అతడు సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు మరియు కరుణామయుడు అని నమ్ముతారు.

యేసుక్రీస్తు బోధనల్లో 'ప్రేమ' అనే తత్వం చాలా ప్రధానమైనది. 'మీ శత్రువును కూడా ప్రేమించండి' మరియు 'క్షమించండి' ఎందుకంటే క్షమ అనేది నిజమైన దైవభక్తి అని అతడు బోధించాడు. అతని అభిప్రాయం ప్రకారం మానవుడు సత్యం, నిజాయితీ మరియు సేవ అనే సూత్రాలపై జీవించాలి. పేదలు, రోగులు మరియు దు:ఖిత ప్రజలకు సేవ చేయడం నిజమైన ధార్మిక కార్యం.



చర్చి



**చేసి చూడండి.**

ఒక కాగితంపై అన్ని మతాలకు చెందిన సానుకూల సందేశాలను రాసి ఒకరికొకరు ఇచ్చుకోండి . అందరు కలిసి ఆ సానుకూల సందేశాలతో ఒక గొలుసును తయారు చేయండి. దానిని తరగతిలో పఠించండి.

## 5.6 ఇస్లాం మతం

ఇస్లాం అనేది ఏకేశ్వరోపాసనను విశ్వసించే మతం. అల్లా ఒక్కడే మరియు ముహమ్మద్ ప్రవక్త (ముహమ్మద్ పైగంబర్) అతని సందేశవాహకుడు. దేవుని సందేశం ప్రవక్తల ద్వారా పవిత్ర 'ఖురాన్' అను మతగ్రంథం నుండి వెలువడింది. 'ఇస్లాం' అనే పదానికి 'శాంతి' అని అర్థం. ఈ పదం యొక్క అర్థం'అల్లాకు శరణాగతి' అని కూడా అర్థం. అన్ని వేళలా అన్నిచోట్లా కేవలం అల్లాయే ఉన్నాడు. ఆయన సర్వ శక్తిమంతుడు మరియు అత్యంత దయామయుడు అని ఇస్లాంలో చెప్పబడింది. మానవ మనుగడ కొరకు అల్లాను ఆరాధించాలని విశ్వసిస్తారు. మానవుడు జీవితంలో ఎలా ప్రవర్తించాలో పవిత్ర గ్రంథమైన ఖురాన్‌లో మార్గనిర్దేశం చేయబడింది. ప్రాచీన కాలం నుండి భారతదేశం మరియు అరేబియా దేశాల మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నాయి. అరేబియా నుండి వ్యాపారులు కేరళ తీరంలోని ఓడరేవులను సందర్శించేవారు. క్రీ.శ. ఏడవ శతాబ్దంలో అరేబియాలో ఇస్లాం మతం వ్యాపించింది. అదే శతాబ్దంలో అరబ్బు వ్యాపారుల ద్వారా ఇస్లాం మతం భారతదేశానికి వచ్చింది. ఇస్లాం ప్రార్థనాస్థలాన్ని 'మసీదు' అంటారు.



మసీదు

## 5.7 పార్సీ మతం

పార్సీ ప్రజలు మరియు వైదిక సంస్కృతి ప్రజల మధ్య ప్రాచీన కాలం నుండి సంబంధాలు ఉన్నాయి. పార్సీల పవిత్ర గ్రంథాన్ని 'అవెస్తా' అంటారు. 'ఋగ్వేదం' మరియు అవెస్తాలోని భాషలో సారూప్యం ఉన్నది. పార్సీలు

ఇరాన్‌లోని 'పార్స్' లేదా 'ఫార్స్' అనే ప్రాంతం నుండి భారతదేశానికి వచ్చారు. అందుకే వారిని 'పార్సీలు' అని అంటారు. వారు మొదట గుజరాతు వచ్చారు. వారు క్రీ.శ. ఎనిమిదవ శతా బ్దంలో వచ్చియుండవచ్చుని కొందరి విశ్వాసం. ఝురాతుష్ట్రుడు పార్సీ మత స్థాపకుడు. వారి దేవుడిని 'అహుర మజ్దా'గా పేర్కొన్నారు. పార్సీ మతంలో అగ్ని మరియు నీరు ఈ రెండు అంశాలకు చాలా ప్రాధాన్యత ఉంది. వారి దేవాలయాలలో పవిత్ర అగ్ని ప్రజ్వలింపబడుతుంది. ఆ దేవాలయాలను అగ్యారీ' అని అంటారు. ఉత్తమ ఆలోచన, ఉత్తమ వాక్కు మరియు ఉత్తమ క్రియ అను మూడు ప్రధాన ప్రవర్తనా సూత్రాలు పార్సీ ఆలోచనాసరళికి మూలాధారం.



అగ్యారీ

**పార్సీ మత తత్వజ్ఞానం చెబుతుంది:**
"ప్రపంచంలో మంచి చెడుల పోరాటం నిరంతరం జరుగుతూనే ఉంటుంది. మానవుడు ఎల్లప్పుడు మంచి మార్గాన్నే ఎన్నుకోవాలి".



**చేసి చూడండి.**

వివిధ మతాల తత్వాలను చేర్చి 'మత ఐక్యత మరియు సామరస్యత' అనే అంశంపై ఒక పోస్టర్ లేదా చార్టు తయారు చేయండి. దానిని తరగతి గదిలో ప్రదర్శించండి.

భారతదేశంలో ప్రాచీన కాలంనుండి మత సహనం ఉంది. భారతీయ సంస్కృతిలో 'ఏక్ సత్ విప్ర బహుధా వదంతి' అనే సూత్రం పాతుకుపోయింది. దాని అర్థం అంతిమ సత్యం ఒకటే. దానికి అనేక పేర్లు ఇవ్వబడ్డాయి. అందువల్ల భారతీయ సమాజం ఎల్లప్పుడు అందరిని తమలో కలుపుకొన్నది. భారతదేశ సాంస్కృతిక మరియు సంప్రదాయాలపై అన్ని మతాలు చాలా ప్రభావం చూపాయి. ఈ మతాల అనుచరులు సాంస్కృతిక సంపన్నత, సామాజిక సామరస్యత మరియు మత సహనం వంటి భావాలను ప్రోత్సహించింది. మత వైవిధ్యం కలిగిన భారతదేశం నేటికి అన్ని మతాల సమన్వయం కలిగి సుసంపన్నమైనది. ఇతర మతాలతో సహనంతో జీవించడం భారతదేశ విశిష్టత.



**మీకు తెలుసా?**

'ప్రత్యేక మత సూత్రాలు జీవనం యొక్క నైతికత, శాంతి మరియు సమాజంలోని న్యాయంపై ఆధారపడి ఉంటాయి.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) ఒకే పదంలో జవాబులు రాయండి.**

1. భారతీయ సంస్కృతి యొక్క సహజ లక్షణాలు ...................
2. జైన మతంలో మతపరమైన జ్ఞానాన్ని వెల్లడించేవారు. ....................
3. గౌతమ బుద్ధుడు మొదటి ప్రవచనం వారణాసి దగ్గరి .................... లో ఇచ్చాడు.
4. యూదు మతస్థుల ప్రధాన గ్రంథం ....................
5. ఇస్లామ్ మతస్థుల ప్రార్థనా స్థలం ....................

**ప్ర.2 అ) పట్టికను పూరించండి.**

| మతం | మత గ్రంథం | ప్రార్థనా స్థలం |
|---|---|---|
| ----------- | ----------- | సినెగాగ్ |
| ----------- | బైబిల్ | ----------- |
| ----------- | ----------- | మసీదు |
| ----------- | అవెస్తా | ----------- |

బ)

| దర్శనం | స్పష్టీకరణ |
| --- | --- |
| ----------- | విశ్వం ఎలా ఉద్భవించిందో వివరణ |
| యోగదర్శనం | ----------- |
| ----------- | తర్కశాస్త్రం మరియు జ్ఞానం ఆధారంగా |
| వైశేషిక దర్శనం | ----------- |
| ----------- | వేదాలలో ఆచారాల విశ్లేషణ |
| వేదాంత దర్శనం | ----------- |

**క) సంఘటనలను కాలక్రమానుసారం సరైన క్రమంలో అమర్చండి.**

1. గౌతమ బుద్ధుడు దేశదేశాలు పర్యటించి ప్రజలకు బోధించాడు.
2. గౌతమ బుద్ధుడు లుంబిని వనంలో జన్మించాడు.
3. అతడు బోధగయలోని బోధి వృక్షం కింద ధ్యానం చేస్తుండగా జ్ఞానోదయం పొందాడు.

**ప్ర. 3 అ) టిప్పణులు రాయండి.**

1. ఆర్యసత్యాలు  2. భగవద్గీత
3. పంచశీల సూత్రాలు  4. త్రిరత్నాలు

**ప్ర. 4 కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. వివిధ మతాలలో అహింస, కరుణ మరియు సత్యం వంటి విలువలు సమాజంపై ఏమి పరిణామం చూపాయి?
2. ఏవేని రెండు భిన్న మతాల బోధనల్లో ఉండే సారూప్యతలను ఉదాహరణలతో చెప్పండి.

**ప్ర. 5 ప్రార్థన/ధ్యాన-ధారణ, విపశ్యనల వలన మానవ సమూహానికి ఏయే లాభాలు కలుగుతాయి?**

కృత్యం :

- వివిధ మతాల పండుగల గురించి వివరాలు సేకరించండి.
- 'సర్వధర్మ సమభావన' అనే అంశంపై సమూహంలో చర్చించండి.
- .పటంలో, పాఠంలో వచ్చిన ముఖ్యమైన ప్రదేశాలను చూపండి. ఉదాహరణకు, మతపరమైన ప్రదేశాలు, స్తూపాలు, జన్మస్థలాలు మొదలైనవి.

## ఉపక్రమం

1. కింది ఖాళీ స్థలంలో మీకు నచ్చిన పండుగ మరియు ప్రకృతి వాటి సంబంధాన్ని చూపే చిత్రం గీయండి.

***

# 6 జనపదాలు మరియు మహా జనపదాలు



6.1 జనపదాలు
6.2 మహాజనపదాలు
6.3 గణరాజ్యాలు
6.4 మగధ సామ్రాజ్య అవతరణ

**వివరాలు తెలుసుకోండి.**

గ్రామం లేక పట్టణ పరిపాలన ఎవరి ద్వారా మరియు ఎలా జరుగుతుందో వివరాల తెలసకోండి.

ప్రాచీన భారతదేశంలో అనేక చిన్న చిన్న గ్రామాలు ఉండేవి. అక్కడ ప్రజలు వ్యవసాయం చేస్తూ, వ్యాపారం చేస్తూ కలిసి జీవించేవారు. మెల్లమెల్లగా గ్రామాల పరిపాలన కోసం గ్రామాల సమూహాలు ఏర్పడ్డవి. అటువంటి సమూహానికి 'జనపదం' అనే పేరు వచ్చింది.

కాలక్రమేణా కొన్ని జనపదాలు బలోపేతం అవుతూ వచ్చాయి. వాటికి సైన్యం, సారవంతమైన భూములు, మంచి పరిపాలన మరియు సమృద్ధమైన వ్యాపారం ఉండేది. తరువాత జనపదాలు విస్తరించి మహాజనపదాలుగా రూపాంతరం చెందాయి.

**చర్చించండి.**

**అంతటి పెద్ద రాజ్యాలలో అత్యంత శక్తిమంతుడెవరై యుండవచ్చు?**

**జనపదాల, మహాజనపదాల మరియు రాష్ట్రాల మధ్య భేద మేమిటి?**

**కొన్ని జనపదాలు విస్తరించాయి. అది ఎలా జరిగి యుండవచ్చును?**

ఇప్పుడు మనం ఆ కాలంలోని సామాజిక జీవనం మరియు పరిపాలన స్వరూపాన్ని తెలుసుకుందాం.

## 6.1 జనపదాలు

క్రీ. పూ. 1000 నుండి 600 వరకు ఉన్న కాలాన్ని సాధారణంగా వేదానంతర కాలంగా పరిగణిస్తారు. ఈకాలంలో ప్రజలు క్రమంగా స్థిరపడ్డారు. కొన్ని చోట్ల వారు స్థిర నివాసాలు ఏర్పాటు చెసుకొన్నారు. ఈ నివాసాల తరువాత 'జనపదాలుగా' ప్రసిద్ధి చెందాయి. 'జనపదం' అనగా ఒక విశిష్ట ప్రాంతంలో కలిసి జీవిస్తూ వ్యవసాయం, పశుపోషణ మరియు చిన్న తరహా వ్యాపారం చేసే ప్రజల సమూహం. ఈ ప్రజలందరూ ఒక తెగకు చెందినవారు కాబట్టి వారి తెగకు జనపదం పేరు వచ్చియుండవచ్చును. జనపదానికి ఒక ప్రముఖుడు ఉన్నప్పటికిని అన్ని ముఖ్యమైన నిర్ణయాల సమాజంలోని పెద్దల సలహాతో తీసుకోబడేవి. జనపదంలోని ప్రజల జీవన విధానం పరస్పర సహకారంపై ఆధారపడి ఉండేది. జనపదం ప్రాచీన భారతదేశ రాజకీయ వ్యవస్థ యొక్క మొదటి మెట్టుగా పరిగణింపబడింది. ఇక్కడ ప్రజల భాగస్వామ్యం సామూహిక నిర్ణయం మరియు సామాజిక సంఘటనల వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

## 6.2 మహాజనపదాలు

క్రీ. పూ. సుమారు 6వ శతాబ్దంలో కొన్ని జనపదాలు ఆర్థిక, సైనిక మరియు పరిపాలనా వ్యవస్థల పరంగా మరింత శక్తిమంతమయ్యాయి. అటువంటి పెద్ద రాజ్యాలను 'మహాజనపదాలు' గా ప్రసిద్ధి చెందాయి. మహాజనపదంలో అనేక గ్రామాలు, పట్టణాలు, వాణిజ్య మార్గాలు సాయుధ సైన్య బలగాలు ఉండేవి.




మహాజనపదాలలో ఒక రాజు లేదా సలహాదారుల మండలి నాయకత్వం వహించేది. ఇక్కడి పరిపాలనా వ్యవస్థ సువ్యవస్థితంగా ఉండేది. మహాజనపదాలలో వ్యవసాయం, వ్యాపారం, బజారుల (మార్కెట్లు), మరియు కళలు అభివృద్ధి చెందాయి. కొన్ని మహాజనపదాలు తమ సైనిక శక్తి ఆధారంగా రాజ్య విస్తరణ గావించి పొరుగు రాజ్యాలపై నియంత్రణ సాధించాయి. క్రీ.పూ. 6వ శతాబ్దం వరకు మహాజనపదాలలో పదహారు మహాజనపదాలకు ప్రత్యేక గుర్తింపు లభించింది. వాటి పేర్లు కింది విధంగా ఉన్నాయి.

**మహాజనపదాలు మరియు వాటి రాజధానులు**

1. కాశీ–వారణాసి
2. కోసల–శ్రావస్తి
3. అంగ–చంపా
4. మగధ–గిరివ్రజ/రాజగృహ
5. వృజ్జి/వజ్జి–వైశాలి
6. మల్ల/మాలవ–కుశినార్/కుశీనగర్

7. చేది–శుక్తిమతి/సోత్తివతి

8. వంశ్/వత్స–కౌశంబి

9. కురు–ఇంద్రప్రస్థ/ఇంద్రపట్టణం

10. ఉత్తర పాంచాల–అహిచ్ఛత్ర, దక్షిణపాంచాల–కాంపిల్య

11. మత్స్య–విరాటనగర్

12. శూరసేన్–మథుర

13. అశ్మక/అస్సక/–పోటలీ/పోతన్/పోదన్

14. అవంతి–ఉజ్జయిని మరియు మహిష్మతి

15. గాంధార–తక్షశిల

16. కాంబోజ్–రాజపూర్

ప్రాచీన భారతదేశంలో రాజ్యాలు ఆవిర్భవించడానికి పూర్వపు దశలో మహాజనపదాలు అభివృద్ధి చెందాయి. పదహారు మహాజనపదాలలో మగధ, కోసల, వత్స, అవంతి ఈ నాలగు మహాజనపదాలు చాలా శక్తివంతంగా తయారవుతూపోయాయి. జనపదాలతో పోలిస్తే మహాజనపదాలు జనాభా, భూవిస్తీర్ణం మరియు వనరుల పరంగా పెద్దవిగా ఉండేవి.

## 6.3 గణరాజ్యాల

కొన్ని మహాజనపదాలలో పరిపాలనా వ్యవస్థలో జనపదాలలోని సామాన్య ప్రజల భాగస్వామ్యం ఉండేది దానినే 'గణరాజ్యం' అని అటారు. గణరాజ్యాలలో అన్ని నిర్ణయాలు ఒక వ్యక్తి చేతిలో కేంద్రీకృతం కాకుండా ప్రజాప్రతినిధులు లేదా సలహాదారుల మండలి సహాయంతో తీసుకోబడేవి. ఈ మండలిలో వృద్ధులు, యోధులు లేక ఎన్నిక కాబడిన ప్రజలు ఉడేవారు. జనపదాలలోని పెద్దలతో కూడిన 'గణపరిషత్' ఉండేది. గణపరిషత్ సభ్యులు కలిసి చర్చించి రాజ్యపాలనకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొనేవారు. దానికి సంబంధించిన చర్చలు జరిగే సభామందిరాన్ని 'సంథాగార్' అని పిలిచేవారు. ఉదాహరణకు, వృజ్జి సంఘం ఒక గణరాజ్యం. ఇక్కడ నిర్ణయ ప్రక్రియలో సామాన్యప్రజల భాగస్వామ్యం ఉండేది. అదే విధంగా మల్ల గణరాజ్యంలో కూడా సామూహిక నాయకత్వ వ్యవస్థ ఉండేది.

ఈ గణరాజ్యాల వలన ప్రాచీన భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రారంభమైనదని చెప్పవచ్చును. ఈ గణరాజ్యాలు మహాజనపదాల యొక్క వివిధ రూపాలకు ఒక ముఖ్య ఉదాహరణ. ఎందుకంటే ప్రాచీన భారతదేశంలో రాచరికం మరియు ప్రజల భాగస్వామ్యం రెండు పద్ధతులు అమలలో ఉండేవని చూపుతుంది. ఈ వ్యవస్థ వలన రాజ్యవ్యవస్థలో స్థిరత్వం మరియు ప్రజల భూమిక నిలిచిపోయింది.



**మీకు తెలుసా?**

**గణపరిషత్‌లోని ఎన్నికల పద్ధతి–సభాగృహంలో శాసనాలు సభ్యుల బహుమతం (మెజారిటీ)తో ఆమోదం పొందేవి.** ఎన్నికల విధానం బహిరంగ మతదానం (ఓటింగ్), మూజువాణి మతదానం, లేక రహస్య పద్ధతి మతదానం ఇలా వేరువేరు రకాలుగా ఉండేది. సభ్యుని ఓటును 'ఛంద్' అని అంటారు. వివిధ రంగుల 'దండిక' మతదాన పత్రిక (బ్యాలట్ పేపర్)గా ఉపయోగించబడేది. దానిని 'శలాక'అని అంటారు. ఎన్నికల అధికారిని 'శలాక గ్రాహకుడు' అని పిలిచేవారు. హాజరు కాని సభ్యులకు కూడా ఓటు హక్కు ఇవ్వబడేది. కాని సాధ్యమైనంతవరకు హాజరైన వారు వేసిన ఓట్లతోనే నిర్ణయాల తీసుకోబడేవి.



**ఆలోచించండి.**

గణరాజ్యంలోని ఎన్నికల పద్ధతి మరియు ప్రస్తుత ఎన్నికల పద్ధతులను పోల్చండి.

## 6.4 క్రీ.పూ. మగధ రాజ్యం యొక్క ఆవిర్భావం

సుమారు క్రీ.పూ. 6వ శతాబ్దంలో మహాజనపదాలలో మగధ రాజ్యం అతి శక్తివంతమైన మరియు ప్రభావవంతమైన మహాజనపదంగా వెలసింది. ప్రాచీన భారతదేశంలోని రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక దృక్కోణం నుండి ప్రాముఖ్యతను సంతరించుకుంది. మగధ రాజ్యం ఆవిర్భవించుటకు గల కొన్ని ముఖ్య కారణాలు. –

| | |
|---|---|
| భౌగోళిక స్థానం యొక్క చట్టం | • గంగా నది తీరంపై సారవంతమైన నేల<br>• జల మార్గం ద్వారా వాణిజ్యం |
| ఖనిజ సంపద | • ముఖ్యంగా ఇనుము యొక్క పెద్ద సహజ నిల్వలు.<br>• వ్యవసాయం కొరకు అభివృద్ధి చెందిన సాంకేతికత తెలిసింది. అభివృద్ధి పరచబడిన ఆయుధాలు ఉపయోగించబడసాగాయి. |
| బలమైన నాయకత్వం | • బింబిసారుడు, అజాత శత్రువు వంటి రాజులు రాజ్యాన్ని విస్తరించారు.<br>• పాటలీపుత్రం చాలా ముఖ్యమైన సైనిక, రాజకీయ మరియు ఆర్థిక కేంద్రం కావడంతో దానిని రాజధానిగా స్థాపించారు.<br>• పరిపాలనా సంస్కరణలు రాజ్యాన్ని మరింత సంఘటిత పరిచాయి. |
| బలమైన ఆర్థిక వ్యవస | • వాణిజ్యం మరియు బాజారులు అభివృద్ధి చెందాయి.<br>• ఇది ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రం. ఇక్కడి నుండి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, లోహాలు మరియు ఇతర వస్తువులు విదేశాలకు అమ్మబడేవి |
| రాజకీయ పొత్తులు | • ఇతర మహాజనపదాలు చేర్చబడ్డాయి.<br>• రాజ్య విస్తరణకోసం వివాహ సంబధాల కలపుకోబడ్డాయి. |

జనపదాలు మరియు మహాజనపదాలు రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధి ఫలితంగా మగధ రాజ్యం శక్తివంతమైన సామ్రాజ్యంగా ఎదిగిందని గోచరిస్తుంది. ఇది ప్రాచీన భారతదేశంలోని సామ్రాజ్య స్థాపనకు ప్రథమ ఉదాహరణగా పరిగణింపబడుతుంది.

బింబిసార మహారాజు మగధ సామ్రాజ్యానికి పునాది వేశాడు. అతని కాలంలో మగధ సామ్రాజ్య వాణిజ్యం వృద్ధి చెందింది. వ్యవసాయ వ్యవస్థ మెరుగుపడంతో ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడింది. అతడు మగధ రాజధానిని రాజగృహంలో స్థాపించాడు. బింబిసారుని తరవాత అతని పుత్రుడు అజాతశత్రువు అధికారంలోకి వచ్చాడు. అతడు కూడా మగధను విస్తరించాలనే విధానాన్ని అనుసరించాడు. అజాత శత్రువు వజ్జి గణరాజ్యంపై మరియు కోసల రాజ్యంపై విజయం సాధించాడు.



**మీకు తెలుసా?**

అజాతశత్రువు యుద్ధకౌశల్యం ఆధారంగా మగధ సామ్రాజ్యాన్ని మరింత బలోపేతం చేయుటకోసం కొన్ని





నూతన ఆయుధాలు తయారు చేశాడని చెప్పబడుతుంది. అతడు 'మహాశిలకంటక్' అనే పేరుతో పెద్ద రాళ్ళను విసిరే యంత్రాన్ని తయారు చేశాడు. అందువల్ల శత్రువుల కోట గోడలు సులభంగా కూలిపోయేవి. అదేవిధంగా 'రథముసల్' పేరు గల ముండ్ల ఇనుప కడ్డీలతో కూడిన ప్రత్యేక రథాన్ని తయారు చేశాడు. అది శత్రువుల కాల్బలంలో చొరబడి తీవ్ర నష్టాన్ని కలిగించేది. ఈ నూతన ఆయుధాలు వృజ్జి వంటి శక్తివంతమైన గణరాజ్యాలతో జరిగిన యుద్ధాలలో నిర్ణయాత్మక విజయాలను సాధిచడంలో అజాతశత్రువుకు సహాయపడ్డాయి. ఇలా మగధ సామ్రాజ్యం మరింత శక్తివంతంగా మారింది.

అజాతశత్రువు బిహార్‌లోని పాటలీపుత్రం (ప్రస్తుత పాట్నా నగరం)లో నూతన రాజధానిని స్థాపించాడు.

### చెప్పుకోండి చూద్దాం!

రాజధాని ప్రాముఖ్యత ఏమిటి? రాజధాని ఎక్కడ ఉండాలనే దానికి ప్రమాణాల ఏమిటి? ఉపాధ్యాయుని సహాయంతో తరగతిలో దీనిపై చర్చించండి.

అజాతశత్రువు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. ఆయన గౌతమ బుద్ధుని శిష్యుడయ్యాడు. గౌతమ బుద్ధుని మహాపరినిర్వాణం తరువాత అజాతశత్రువు పరిపాలనలో రాజగృహం వద్ద బౌద్ధ మత మొట్టమొదటి పరిషత్తు (సంగీతి) జరిగింది.

అజాతశత్రువు తరువాత మగధ రాజులలో శిశునాగుడు ముఖ్యమైన పరిపాలకుడు. అతడు అవంతి, వత్స మరియు కోసల రాజ్యాలపై విజయం సాధించాడు. అందువలన మగధ మరింత శక్తి వంతమైనది.

శిశునాగుని తరువాత నంద వంశం ఆవిర్భవించింది. మహాపద్మనందుడు నంద వంశ రాజులలో అత్యంత ప్రసిద్ధి చెందిన రాజు. అతడు మగధ సామ్రాజ్యాన్ని అపారంగా విస్తరించాడు. ఉత్తర భారతంలోని అనేక చిన్న రాజ్యాలను అతడు తన పాలనలోకి తీసుకువచ్చాడు. నంద రాజు తన విశాల సైనికదళం, సంపద మరియు పన్నుల విధానానికి ప్రసిద్ధి చెందాడు. అతని కాలంలో మగధ భారతదేశంలో అత్యంత శక్తివంతమైన రాజ్యంగా అవతరించిది. కాని చివరి రాజు ధననందుడు చాలా అహంకారి అతడు అనేక అణచివేత పన్నులను విధించాడు. దీని వలన ప్రజలలో అసంతృప్తి పెరిగింది. పరిపాలనలోని అవినీతి కారణంగా అతని కాలంలో మగధ సామ్రాజ్యం బలహీనపడటం ప్రారంభమైనది. చివరకు, ఆచార్య చాణక్యుడు మరియు చంద్రగుప్త మౌర్యుడు నంద వంశాన్ని అంతం చేసి మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించారు.

జనపదాల నుండి సామ్రాజ్యాల వరకు జరిగిన ప్రస్థానం ప్రాచీన భారతదేశ రాజకీయ అభివృద్ధికి ఒక ముఖ్యమైన దశ. అవి గ్రామ నివాసాల నుండి ప్రారంభమై పెద్ద రాజ్యాల వరకు రూపాంతరం ఎలా చెందాయో, గణరాజ్యాలు ఎలా అభివృద్ధి చెందాయో మనం ఇందులో చూడవచ్చును.



అజాతశత్రువు-శిల్పం



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) సరైన పర్యాయం ఎదురుగా ☑ గుర్తు పెట్టండి.**

1. గ్రామాల పరిపాలన కొరకు గ్రామాల సమూహం తయారైనది. ఆ సమూహాన్ని ఏమంటారు?
   - అ) జనపదం ☐
   - బ) మహాజనపదం ☐
   - క) రాజ్యం ☐
2. మగధ సామ్రాజ్యానికి పునాది వేసింది ఎవరు?
   - అ) శిశునాగుడు ☐
   - బ) అజాతశత్రువు ☐
   - క) బింబిసారుడు ☐
3. చంద్రగుప్త మౌర్యుడు ఏ రాజవంశాన్ని అంతం చేశాడు?
   - అ) మగధ సామ్రాజ్యం ☐
   - బ) నంద సామ్రాజ్యం ☐
   - క) మౌర్య సామ్రాజ్యం ☐

**బ) జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1. ఎన్నికల అధికారి | అ) బౌద్ధ మత స్వీకరణ |
| 2. వృజ్జి | బ) శలాకా గ్రాహకుడు |
| 3. అజాతశత్రువు | క) మహాజనపదం |
| | డ) జనపదం |

**ప్ర. 2 ఒకే వాక్యంలో జవాబుల రాయండి.**

1. నంద వంశపు చివరి రాజు-
2. పెద్ద రాళ్ళను విసిరే యంత్రం-
3. పాటలీపుత్రంలో రాజధానిని స్థాపించినది-

**ప్ర.3 అ) సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. జనపదం అనగా నేమి?
2. జనపదాలు ఎందువలన ఏర్పడ్డాయి?
3. మహాజనపదాల అభివృద్ధికి కారణాలు చెప్పండి.

**బ) మీ మాటలలో రాయండి.**

1. మగధ సామ్రాజ్యం అధిక శక్తివంతం చేయడానికి అజాతశత్రువు ఏ సంస్కరణలు చేశాడు?
2. గణపరిషత్‌లోని ఎన్నికల పద్ధతి మరియు నేటి ఎన్నికల పద్ధతుల మధ్య కొన్ని సారూప్యతల మరియు వ్యత్యాసాలను పేర్కొనండి.

**ప్ర.4 పాఠంలోని మానచిత్రపటం పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబుల రాయండి.**

1. భారతదేశ ప్రస్తుత అంతర్జాతీయ సరిహద్దురేఖ బయట ఉన్న మహాజనపదాల పేర్లు రాయండి.
2. 'అశ్మక్' అను మహాజనపదం ప్రస్తుతం ఏ రాష్ట్రంలో ఉంది?
3. మహాజనపదాలు అధిక సంఖ్యలో ఏ నదీ పరివాహక ప్రాంతంలో నెలకొని ఉన్నాయి.

**ఉపక్రమం**

పాఠంలో వచ్చిన మహాజనపదాలు ప్రస్తుతం భారతదేశంలోని ఏ రాష్ట్రాలలో వస్తాయి? అంతర్జాలం సహాయంతో వాటి వెదికి మహాజనపదాలు మరియు రాజ్యాల వారిగా జాబితా తయారు చేయండి.

ఉదా: అవంతి-గుజరాత్

***

# 7 మౌర్యకాలంనాటి భారతదేశం



7.1 మౌర్య సామ్రాజ్య స్థాపన
7.2 అశోక చక్రవరి
7.3 మౌర్య సామ్రాజ్యంలోని రాజ్య వ్యవస
7.4 కళలు, కట్టడాలు మరియు జనజీవనం

'యుగ పరివర్తన' అనగా కాలం మారుట, ఆలోచనలు మరియు విలువల క్రొత్త ప్రవాహం సమాజంలో ఏర్పడుట. ఒక వ్యక్తి పనుల వల్లనో లేక ఆలోచనల వల్లనో సమాజానికి కొత్త దిశా నిర్దేశం లభించుటను 'యుగ పరివర్తన' అని అంటారు.

అటువంటి ఒక యుగ పరివర్తన కాలం క్రీ.పూ. నాలగవ శతాబ్దంలో జరిగిన మౌర్య సామ్రాజ్య స్థాపనతో ప్రారంభమైనది. ఆ కాలంలో భారతదేశం అనేక చిన్నచిన్న రాజ్యాలుగా విభజింపబడి ఉన్నది. విదేశీ ఆక్రమణలు పెరిగిపోయినవి. ఆ కాలంలో మగధ సామ్రాజ్యం బలహీనమైనది. ఈ పరిస్థితులలో ఒక గురువు తన జ్ఞానం, రాజకీయ దూరదృష్టి మరియు విధానాలతో తన యువ శిష్యుడిని తీర్చిదిద్దాడు. ఆ గురువు పేరు ఆచార్య చాణక్యుడు మరియు శిష్యుని పేరు చంద్రగుప్త మౌర్యుడు. ఈ ఇద్దరి సమిష్టి కృషి వలన భారతదేశంలో మొట్టమొదటి ఏకీకృత మరియు బలమైన సామ్రాజ్యం ఏర్పడింది. అశోక చక్రవర్తి మౌర్య సామ్రాజ్యపు మరొక యుగపురుషుడైన రాజు అయ్యాడు. అశోక చక్రవర్తి గౌతమ బుద్ధుని శాంతి సందేశాన్ని భారతదేశం బయటి ప్రపంచానికి చేర్చాడు.



**ఆలోచించండి.**

- భారతదేశంలోని మొదటి పెద్ద మరియు సంఘటిత సామ్రాజ్యం ఎలా ఏర్పడింది?
- అశోక చక్రవర్తి అతని సామ్రాజ్యంలో అక్కడక్కడ స్తంభశాసనాల ఎందుకు ఏర్పాటు చేశాడు?

పదండి, మనం ఈ ప్రశ్నలన్నిటికి జవాబుల కనుగొనే ప్రయత్నం చేద్దాం.

## 7.1 మౌర్య సామ్రాజ్య స్థాపన

మనం కిందటి పాఠంలో మగధ సామ్రాజ్యాన్ని నందవంశ రాజు ధననందుడు పరిపాలించాడని తెలుసుకున్నాం. అతడు అత్యంత ధనవంతుడైనప్పటికి ప్రజల మనస్సులో అతని పట్ల అసంతృప్తి ఉండేది. చాణక్యుడు మరియు చంద్రగుప్తుడు కలిసి ధననందుని ఓడించి మగధను గెలుచుకున్నారు. ఏకీకృత సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. సుమారు క్రీ.పూ. 321 లో చంద్రగుప్తుడు మగధను గెలుచుకొని మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అతడు అవంతి మరియు సౌరాష్ట్రలను జయించి తన సామ్రాజ్యాన్ని విస్తరించడం ప్రారంభించాడు.



**మీకు తెలుసా?**

ఆచార్య చాణక్యుడిని 'కౌటిల్యుడు లేదా విష్ణుగుప్తుడు' అని పిలుస్తారు. అతడు గొప్ప రాజనీతిజ్ఞుడు మరియు పండితుడు. చాణక్యుడు 'అర్థశాస్త్రం' అను గ్రంథాన్ని రచించాడు. ఈ పుస్తకం పరిపాలన, పన్నుల విధింపు, రక్షణ, గూఢచర్యం మరియు రాజకీయాలకు సంబంధించిన ముఖ్యమైన సూత్రాలను వివరిస్తుంది.

చంద్రగుప్తుడు చిన్నతనంలో తన స్నేహితులతో ఆడుకునేవాడు. వారి ఆటలలో, చంద్రగుప్తుడు రాజు పాత్రను పోషించేవాడు. అతడు మరియు అతని స్నేహితులు ఒక చెట్టు కింద లేదా బహిరంగ ప్రదేశంలో 'సభ' నిర్వహించేవారు.



ఒక రోజు ఆచార్య చాణక్యుడు అటుగా వెళ్తున్నప్పుడు చంద్రగుప్తుడు ఈ ఆటను ఆడుతుండగా చూశాడు.

చంద్రగుప్తుని సహజ నాయకత్వ లక్షణాలను, న్యాయం చేసే పద్ధతి చూసి చాణక్యుడు అతనిలోని సామర్థ్యాన్ని గుర్తించాడు. ఈ బాలుడు నంద సామ్రాజ్యాన్ని నాశనం చేసి ఒక విశాలమైన, యోగ్యమైన సామ్రాజ్యాన్ని స్థాపించగలడని నమ్మాడు.

ఆ తరువాత చాణక్యుడు చంద్రగుప్తుడిని తనతో తీసుకెళ్ళి అతనికి విద్య నేర్పించి యుద్ధ మరియు పరిపాలనా విద్యలో నిపుణుడిని చేశాడు. పిదప అతడు మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. అతడు భారతదేశంలో ఏకీకృత రాజ్యాన్ని సృష్టించాడు. విశాఖదత్తుడు రాసిన 'ముద్రారాక్షసం' అను నాటకంలో నంద వంశపు చివరి రాజు ధననందుని స్థానంలో చంద్రగుప్త మౌర్యుడు ఎలా అధికారాన్ని స్థాపించాడో వివరించాడు. ఈ కథాంశంలో చాణక్యుడి కృషి గురించి ప్రత్యేకంగా వివరింపబడింది.



**చేసి చూడండి.**

గ్రంథాలయంలోని పుస్తకాలలో లేక అంతర్జాలంపై విద్యకు సంబంధించిన వెబ్‌సైట్ల నుండి చంద్రగుప్త మౌర్యుని జీవనంపై ఆధారపడిన కథలను కనుగొనండి. ఆ కథలను ఒక నాటక రూపంలో ప్రదర్శించండి.

సికందర్‌గా పిలవబడే గ్రీకు చక్రవర్తి అలెగ్జాండర్ క్రీ.పూ.326లో భారతదేశంలోని వాయువ్య ప్రాంతంపై దండెత్తాడు. భారతదేశంలోని పంజాబ్ ప్రాంతం వరకు చేరుకున్నాడు. అతడు తన స్వదేశానికి తిరిగి వెళ్ళాలని నిర్ణయించుకున్నాడు. కాని సికందర్ తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలోనే మరణించాడు. భారతదేశంలో జయించిన భూభాగాలను నిర్వహించుటకు అతడు అధికారులను నియమించాడు. వారిని 'సాత్రపులు' అని పిలిచేవారు. అతని మరణానంతరం సాత్రపుల మధ్య అధికార పోరాటాలు ప్రారంభమయ్యాయి. ఈ సమయంలోనే గ్రీకు సేనాధిపతి సెల్యూకస్ నికేటర్ మళ్ళీ భారతదేశంపై దండెత్తడానికి ప్రయత్నిస్తున్నాడు. అయితే అతడిని చంద్రగుప్త మౌర్యుడు ఓడించాడు. దీని కారణంగా మౌర్య సామ్రాజ్యం మరింత శక్తి పుంజుకున్నది. భారతదేశంలో గ్రీకు అధికారం యొక్క ప్రభావం పెరగలేదు. ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబూల్, కాందహార్, హెరాత్ ప్రాంతాలు చంద్రగుప్త మౌర్యుడి సామ్రాజ్యంలో చేరాయి. సెల్యూకస్ నికేటర్ రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో బస చేశాడు. అతడు రాసిన 'ఇండికా' అను గ్రంథంలోని వర్ణన మౌర్యకాలంనాటి భారతదేశ అధ్యయనానికి ఒక ముఖ్యమైన సాధనం.



**మీకు తెలుసా?**

చంద్రగుప్త మౌర్యుని కాలంలో ప్రస్తుత గుజరాత్ రాష్ట్రంలోని జునాగడ్‌లో 'సుదర్శన్' అనే సరస్సు నిర్మించబడింది. వ్యవసాయం, నీటిపారుదల మరియు త్రాగునీటి సరఫరా కోసం ఆ చెరువు ఉపయోగపడేది. జలనిర్వహణ చూసుకొనుటకు పరిపాలన విభాగంలో ప్రత్యేక అధికారులు నియమితులయ్యేవారు. చాణక్యుడు రాసిన అర్థశాస్త్రం, జలాశయాన్ని పాడుచేసిన వ్యక్తికి విధించే శిక్ష గురించి విస్తారంగా తెలియజేస్తుంది. సువ్యవస్థితమైన పన్నుల విధానం మరియు జలాశయాల నిర్వహణ కారణంగా మౌర్య యుగంలో సమర్థవంతమైన నీటి నిర్వహణ ఏర్పడింది. ఆ తర్వాత చాలా మంది రాజుల ఈ సరస్సు నిర్వహణ మరియు మరమ్మత్తులపై శ్రద్ధ చూపారు. సుదర్శన్ సరస్సును అశోక చక్రవర్తి,శకరాజు రుద్రదామన్ మరియు తర్వాతి రాజులు మరమ్మత్తుల చేయించారు. ఈ విషయం జునాగఢ్ శాసనంలో కనిపిస్తుంది.

సుదర్శన్ సరస్సు ప్రాచీన భారతీయ నీటి నిర్వహణ మరియు ఇంజనీరింగ్ (అభియాంత్రికి) నైపుణ్యాలకు ప్రతీకగా పరిగణింపబడుతుంది.

**మీ అభిప్రాయం ఏమిటి?**

ప్రాచీన కాలంలో నీటి నిర్వహణ పరిజ్ఞానం ఆధునిక కాలంలో ఉపయోగపడుతుందా?

చంద్రగుప్తుడు తన పరిపాలన చివరలో సింహాసనాన్ని త్యజించి జైన మతాన్ని స్వీకరించాడు. అతడు కర్ణాటకలో శ్రావణబెళగొళలో నివసించాడు. చంద్రగుప్తుని తరువాత అతని కుమారుడు బిందుసారుడు అధికారంలోకి వచ్చాడు. బిందుసారుడు సామ్రాజ్యాన్ని విస్తరించుటను కొనసాగించాడు. అతడు ఇండో-గ్రీకు సాత్రపులతో స్నేహపూర్వక సంబంధాలను నెలకొల్పాడు. అతని పరిపాలనలో మౌర్య సామ్రాజ్యానికి రాజకీయంగా మరియు ఆర్థికంగా బలమైన పునాదుల పడ్డాయి. బిందుసారుని మరణానంతరం అతని కుమారుడు అశోకుడు అధికారంలోకి వచ్చాడు.


మౌర్యులకాలం నాటి భారతదేశం
ఉ.
అశోకుని శిలాశాసనం
అశోకుని స్తంభ శాసనం
అశోకుని సామ్రాజ్యం
భారతదేశ ప్రస్తుత అంతర్జాతీయ సరిహద్దు
ఆధునిక పట్టణం
హిందూకుష్ పర్వతాలు
షాహ్‌బాజ్ గడి
మనసేరా
కాబూల్ నది
తక్షశిల
సింధు నది
తోప్రా
కాలసీ
మీరట్
ఢిల్లీ
(ఇంద్రప్రస్థం)
యమునా నది
బైరాట్
మథుర
గంగా నది
శ్రావస్తి
నిగలీవా
కపిలవస్తు
రుమ్మిందేయి
లలిత్ పాటన్
రామ్‌పూర్వా
లౌరియా నందన్‌గడ్
లౌరియా అరాజ్
పాటలీపుత్రం
చంబల్ నది
ప్రయాగ
కాశీ
సహస్రామ్
మగధ
చంపా
కచ్
ఉజ్జయిని
రూపనాథ్
సాంచీ
సౌరాష్ట్ర
గిర్నార్
నర్మదా నది
తామ్రలిప్తి
తాపీ నది
మహానది
తోశాలి
జౌగడ్
సోపారా
గోదావరి నది
కళింగ
సన్నతి
ఆంధ్ర
కృష్ణా నది
మస్కీ
కూపగల్
సిద్ధాపూర్
సువర్ణగిరి
బ్రహ్మగిరి
అరేబియా సముద్రం
బంగాళాఖాతం
నెల్లూరు
కావేరి నది
చోళ
పాండ్య
శ్రీలంక
0
500 కిలోమీటర్లు
అండమాన్ నికోబార్ దీవులు
(భారతదేశం)
(భారతదేశం)
హిందూ మహాసముద్రం

## 7.2 అశోక చక్రవర్తి



అశోక చక్రవర్తి

బిందుసారుడు తన పాలనలో అశోకుడిని ఉజ్జయిని మరియు తక్షశిల రాజ్యపాలుని(గవర్నర్)గా నియమించాడు. అక్కడ అతడు పరిపాలన అనుభవం సంపాదించాడు. అతడు తన శౌర్యం, ధైర్యం మరియు తెలివితేటల వంటి గుణాల వల్ల అధికారంలోకి వచ్చాడు. వాయువ్యంలో ఆఫ్ఘనిస్తాన్, ఉత్తరాన నేపాల్ నుండి దక్షిణాన కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ వరకు అదేవిధంగా తూర్పున బెంగాల్ నుండి పశ్చిమాన సౌరాష్ట్రవరకు అశోక చక్రవర్తి సామ్రాజ్యం విస్తరించింది.

### కళింగపై అశోక చక్రవర్తి దండయాత్ర

చక్రవర్తి అశోకుని చరిత్రలోని అతి ముఖ్యమైన ఘట్టం అనగా అతడు చేసిన కళింగ యుద్ధం. ప్రాచీన కళింగ రాజ్యం ప్రస్తుత ఒడిశా రాష్ట్రంలో భాగంగా ఉండేది. ఆ రాజ్యం మౌర్య సామ్రాజ్యంలో లేకుండెను. అందువలన అశోకుడు కళింగపై దండయాత్ర చేసి విజయం సాధించాడు. ఈ యుద్ధంలో లక్షలాది సైనికుల మరణించారు. వారిలో చాలా మంది యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. ఇంతటి భారీ నష్టానికి అశోకుడు తీవ్రంగా దు:ఖించాడు. ఈ విషాదం అశోక చక్రవర్తి జీవితాన్ని పూర్తిగా మార్చివేసింది.

**ఆలోచించండి.**

మీరు ఒక పాత్రికేయుడు. మీరు రాసే వార్తాపత్రిక కోసం కళింగ యుద్ధంపై ఒక నివేదికను రాయాలి. ఈ నివేదికను మీ నోట్‌పుస్తకంలో రాసి దానికి తగిన, ఆకట్టుకునే శీర్షికను ఇవ్వండి.

### అశోక చక్రవర్తి మతప్రచార కార్యకలాపాలు

అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు. దైనందిన జీవితంలో అహింసను పాటించడం, తల్లిదండ్రులకు సేవ చేయడం, గురువుల మరియు పెద్దల పట్ల గౌరవం వంటి సూత్రాలకు ప్రాధాన్యత నిచ్చాడు. అతడు దానధర్మాలు, ఇతరులకు హాని చేయకపోవడం, కోపం, కఠినత్వం, అహంకారం, అసూయ వంటి దుర్గుణాలకు దూరంగా ఉండటం వంటి సదాచార సూత్రాలను ప్రోత్సహించాడు.

అశోక చక్రవర్తి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వివిధ ప్రదేశాలలో శిలాశాసనాలను మరియు స్తంభశాసనాలను చెక్కించాడు. ఈ శాసనాలు బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి. ఈ శాసనాలలో అతడు తనను తాను 'దేవానాం పియో పియదసి' అనగా 'దేవునికి ప్రియమైన వాడు' అని పేర్కొన్నాడు. ఈ శాసనాలు అశోకుని కాలపు చరిత్రకు విలువైన ఆధారాలు. ఈ శాసనాలలో అహింస, ఇతరుల పట్ల దయ, పరోపకారం, మత సహనం, మంచి నడవడిక మొదలైన సద్గుణాలతో ప్రవర్తించాలని అతడు తన ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. అందుకోసం అతడు సామ్రాజ్యం అంతటా **ధర్మ అధికారులను** నియమించాడు. వారిని **ధమ్మ మహామత్**' అని అంటారు. ఈ అధికారులు ప్రజలలో నైతికత సందేశాన్ని చేరవేసేవారు. ఈ సూత్రాలను వ్యాప్తి చేయడానికి అశోకుడు సుదూరప్రాంతాలకు మతప్రచారకులను పంపాడు. మతాన్ని వ్యాప్తి చేయడానికి అతడు తన కుమారుడైన మహేంద్రను, కుమార్తె సంఘమిత్రను శ్రీలంకకు పంపినట్లు పేర్కొనబడింది. అంతే కాకుండా పశ్చిమ వైపు సిరియా, ఈజిప్టు, గ్రీసు తూర్పు వైపు మ్యాన్మార్ మొదలగు అనేక దేశాలకు మతప్రచారకులను పంపాడు. అశోకుడు పాటలీపుత్రలో బౌద్ధమత పరిషత్తును నిర్వహించాడు.

### అశోక చక్రవర్తి ప్రజా సంక్షేమ కార్యక్రమాల

అశోకుడు తన ప్రజలకోసం అనేక సంక్షేమ పనులు చేశాడు. అతడు ఆసుపత్రులు, ఔషధశాలలు మరియు ధర్మశాలలు నిర్మించాడు. నగరాలలో మరియు రహదారులకు ఇరువైపులా చెట్లను నాటాడు. బావులు మరియు జలాశయాలను ఏర్పాటు చేశాడు. అతడు జంతువుల కోసం ఆసుపత్రులు కూడా నిర్మించాడు. అశోకుని శిలాశాసనాలు ప్రజల పట్ల అతనికి ఉన్న బాధ్యత, ప్రేమ మరియు సేవానిరతిని స్పష్టంగా తెలియజేస్తాయి.



**ఆలోచించండి.**

ప్రజా సంక్షేమ పరిపాలకునికి ఎలాంటి గుణాల ఉండాలి మరియు అతడు ఏ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి అనే విషయంపై తరగతిలో చర్చించండి.

## 7.3 మౌర్య సామ్రాజ్యంలోని పరిపాలనా వ్యవస్థ

మౌర్య కాలంనాటి పరిపాలనా వ్యవస్థలో రాజు చేతిలో సర్వోన్నత అధికారం ఉండేది.

రాజుకు సహాయం చేయడానికి మంత్రుల మండలి ఉండేది. ఇందులో వివిధ శాఖల అధిపతులు సభ్యులుగా ఉండేవారు శాఖల అధిపతులు ఉండేవారు. వీరిని 'అధ్యక్షులు' అని పిలిచేవారు. వీరిలో కొందరు 'పన్యాధ్యక్షులు' (వాణిజ్య ముఖ్యాధికారి) మరియు 'సీతాధ్యక్షులు' (వ్యవసాయ ముఖ్యాధికారి) గా ఉండేవారు.

మౌర్య యుగంలో గూఢాచార చాలా పటిష్టంగా ఉండేది. కౌటిల్యుని అర్థశాస్త్రం ఈ గూఢాచార వ్యవస్థను సవివరంగా వివరిస్తుంది. ఆర్థిక వ్యవస్థ స్వరూపం. పన్నుల విధానంకూడా నిశ్చయింపబడ్డాయి. ప్రజాసంక్షేమం, రక్షణ, మతపరమైన కార్యకలాపాల కోసం ఖజానా నుండి ఖర్చులు చేసేవారు.

పరిపాలనా సౌలభ్యం కోసం రాజ్యాన్ని నాలుగు ప్రాంతాలుగా విభజించారు.

| విభాగం | రాజధాని |
|---|---|
| తూర్పు | తోశాలి |
| పశ్చిమం | ఉజ్జయిని |
| ఉత్తరం | తక్షశిల |
| దక్షిణం | సువర్ణగిరి |

**పరిపాలన మూడు ప్రధాన స్థాయిలుగా విభజించబడింది -**

**కేంద్ర పాలన** - రాజధాని పాటలీపుత్రం నుండి సామ్రాజ్యానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు తీసుకోబడేవి. రాజు, మంత్రిపరిషత్తు మరియు శాఖా అధికారుల సహాయంతో మొత్తం సామ్రాజ్యం ప్రభావవంతంగా పరిపాలించబడేది.

**ప్రాంత్రీయ పరిపాలన** - సామ్రాజ్యం వివిధ ప్రాంతాలగా విభజింపబడింది. ప్రతి ప్రాంతాన్ని-కుమారుల (రాజపుత్రుల) మరియు మహామాత్యుల (పరిపాలనా అధికారుల) సహాయంతో నియంత్రిచేవారు.

**స్థానిక పరిపాలన** - గ్రామ, పట్టణ స్థాయిల్లో గ్రామణి, పట్టణ మరియు స్థానిక సమితుల ద్వారా దైనందిన పరిపాలన, పన్నుల వసూలు, న్యాయం మరియు శాంతిభద్రతలను నిర్వహించేవారు.

**మీకు తెలుసా?**





సత్యమేవ జయతే

మీరు భారత జాతీయ పతాకంపై రాజముద్ర మరియు అశోక చక్రాన్ని చూశారా? ఈ చిహ్నాల గురించి మీకు ఏమి తెలుసు? వాటి గురించి మరింత తెలుసుకోండి మరియు చర్చించండి.

## 6.4 కళలు, వాస్తుకళ మరియు జనజీవనం

మౌర్య కాలంలో శిల్పకళ చాలా అభివృద్ధి చెందింది. అశోక చక్రవర్తి ఆజ్ఞ మేరకు నిర్మించిన స్తంభాలు మరియు స్తూపాలు దీనికి ఉత్తమ ఉదాహరణలు. మౌర్యకాలపు శిల్పాలలో సింహాలు, ఏనుగులు, ఎద్దుల వంటి జంతువులు కనిపించేవి.



అశోక స్తంభం

అనేక మంది విదేశీ యాత్రికుల రాసిన వృత్తాంతాలలో రాజధాని పాటలీపుత్రంలోని అద్భుతమైన రాజభవనాల గురించిన వర్ణనలు కనిపిస్తాయి. మతపరమైన కట్టడాలలో స్తూపాలు మరియు విహారాలకు ప్రాధాన్యత ఉండేది. ఈ కాలంలో బీహార్‌లో తొలిచిన బారాబర్ గుహలు అత్యంత ప్రాచీనమైనవి. సాంచీలోని స్తూపాలు, సారనాథ్ స్తూపాలు ఆ కాలంనాటి వాస్తుశిల్పకళకు అద్భుతమైన నమూనాలు. మౌర్యుల కాలంలో రాళ్ళను ప్రత్యేక పద్ధతిలో నునుపుగా, మెరిసేలా సానపట్టేవారు. దానివలన అవి అద్దంలా ప్రతిబింబించేవి. అశోకుని స్తంభాలపైన, గుహలపైన, కొన్ని శిల్పాలపైన కనిపించే ఈ పద్ధతి ప్రాచీన భారతీయ శిల్పకళయొక్క అత్యున్నత నైపుణ్యానికి ఉదాహరణగా పరిగణించబడుతుంది.



బారాబర్ గుహ

అనేక రకాల వినోద రూపాలు మరియు సాధనాలు సృష్టించబడ్డాయి. నృత్యం, నాటకం మరియు గానం వంటి కార్యక్రమాలు నిర్వహించబడేవి. రథ మరియు గుర్రపు పందాలు కుస్తీ మరియు నృత్య సంగీత పోటీలు ప్రసిద్ధ వినోద రూపాలుగా ఉండేవి. పాచికల ఆటలు, చదరంగం వంటి ఆటలను ఎంతో ఇష్టంగా ఆడేవారు.

**చేసి చూడండి.**

మౌర్యుల కాలంనాటి స్తంభాలు, శిలాశాసనాలు, శిల్పాలు చిత్రాలను సేకరించి పుస్తకంలో అతికించండి.

మౌర్యుల కాలంలో ప్రజలు సుసంపన్నమైన, సంతోషకరమైన జీవితాన్ని గడిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాముఖ్యత ఉండేది. పాలు, పెరుగు, నెయ్యి,

వివిధ రకాల పండ్లు, బియ్యం, యవలు మొదలైనవి ఆహారంలో భాగంగా ఉండేవి.



### మీకు తెలుసా?

మెగస్తనీస్ రచించిన 'ఇండికా' గ్రంథం మౌర్య కాలంనాటి ప్రజల జీవన విధానం గురించి చాలా సమాచారాన్ని అందిస్తుంది. మెగస్తనీస్ ఇలా అంటాడు, 'ఇక్కడి ప్రజలు కష్టజీవులు మరియు పొదుపరులు. వారు అనేక కళలలో నైపుణ్యం కలవారు. రైతులు సంవత్సరానికి రెండు పంటలు పండిస్తారు. యుద్ధం వచ్చినప్పుడు కూడా రైతులను ఎవరు ఇబ్బంది పెట్టరు. శత్రువులు కూడా పంటలను నాశనం చేయరు. ప్రజలు సంతోషంగా, నిజాయితీగా ఉంటారు. దొంగతనాలు అరుదుగా జరుగుతాయి. ప్రజలు న్యాయస్థానానికి వెళ్ళడం కూడా అరుదు. ఎవరూ ఎవరికి బానిసగా ఉండలేరు. భారతీయులు సంప్రదాయం చాలా గొప్పది.

మౌర్య సామ్రాజ్య స్థాపనతో ప్రాచీన భారతదేశ అభివృద్ధి ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది. అయితే అశోక చక్రవర్తి మరణం తరువాత మౌర్య సామ్రాజ్య శక్తి క్రమంగా క్షీణించింది. స్థానిక పాలకులు స్వతంత్రులుగా మారడం ప్రారంభించారు. అందువల్ల సామ్రాజ్యం ముక్కలైది. మౌర్య సామ్రాజ్యపు చివరి రాజు బృహద్రథుని అంతమొందించి పుష్యమిత్ర శుంగుడు శుంగ వంశ రాజ్యాన్ని స్థాపించాడు.



## స్వీయ అధ్యయనం

**ప్ర.1 అ) సరైన పర్యాయముల ఎదురుగా ☑ గుర్తు ఉంచండి.**

1. 'ముద్రారాక్షసం' అను నాటకం యొక్క కథాంశం–
   - అ) గూఢాచార వ్యవస్థ యొక్క వివరణ ☐
   - బ) నంద వంశం అంతం మరియు చంద్రగుప్తుని పనులు ☐
   - క) మౌర్య కాలంనాటి ప్రజల జీవనం ☐
2. ఆచార్య చాణక్యుడు రాసిన అర్థశాస్త్ర గ్రంథంలో కింది అంశాలు ఉన్నాయి.
   - అ) దుర్గుణాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన సూత్రాలను గౌరవించడం ☐
   - బ) కళింగ యుద్ధం యొక్క వర్ణన ☐
   - క) పరిపాలన, పన్నుల విధానం, రక్షణ, గూఢచారులు మరియు రాజకీయాల. ☐
3. అశోక చక్రవర్తి శిలాశాసనాల ద్వారా కింది విషయాలు వర్ణించబడ్డాయి.
   - అ) జలాశయాన్ని పాడుచేసిన వ్యక్తికి ఎలాంటి శిక్ష విధించాలనే దానిపై మార్గదర్శనం ☐
   - బ) ప్రజలు అహింస, భూతదయ, పరోపకారం, మతసహనం, మంచి నడవడిక మొదలైన సద్గుణాలు పాటించాలి. ☐
   - క) ఇక్కడి ప్రజలు కష్టపడి పనిచేసేవారు మరియు పొదుపరులు. వారు అనేక కళలలో నైపుణ్యం కలవారు. భారతీయుల సంప్రదాయం గొప్పది. ☐

**బ) పేర్లు రాయండి.**

1. నంద వంశపు చివరి రాజు ..................
2. మౌర్య సామ్రాజ్య స్థాపకుడు .....................
3. 'దేవానాం పియో పియదసి' ........................
4. మెగస్తనీస్ రచించిన పుస్తకం ......................

**ప్ర. 2. అ) సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**



**బ) సంఘటనలను కాలక్రమానుసారం అమర్చండి.**

1. అశోక చక్రవర్తి బౌద్ధమతాన్ని స్వీకరించాడు.
2. కళింగ యుద్ధంలో చక్రవర్తి అశోకుడు విజయం సాధించాడు.
3. అశోకుడు ఉజ్జయిని మరియ తక్షశిల పాలకుడిగా నియమింపబడ్డాడు.
4. రాకుమారుడు మహేంద్ర మరియు రాకుమార్తె సంఘమిత్ర మత వ్యాప్తి కొరకు శ్రీలంకకు పంపబడ్డారు.

**ప్ర. 3 అ) సంక్షిప్తంగా సమాచారాన్ని రాయండి.**

1. అశోక చక్రవర్తి యొక్క మత ప్రచార పనులు.
2. మౌర్య కాలంనాటి శిల్పకళ

**బ) కింది సంఘటనలు ఎందుకు సంభవించాయి? కారణాలు కనుగొనండి.**

1. మౌర్యుల కాలంలో సమర్థవంతమైన నీటి నిర్వహణ ఆవిర్భవించింది.
2. అశోక చక్రవర్తి హింసా మార్గాన్ని విడిచిపెట్టి బౌద్ధమతాన్ని స్వీకరించాడు.
3. చంద్రగుప్త మౌర్యుడు ధననందుని ఓడించాడు.
4. కళింగ యుద్ధం అశోక చక్రవర్తి మనసును మార్చివేసింది.

**ప్ర. 4 కింది ప్రశ్నలకు సవిస్తరంగా జవాబుల రాయండి.**

1. అశోక చక్రవర్తి తన శిలాశాసనాలలో ప్రజల కొరకు ఏ సూచనల చేశాడు?
2. సుదర్శన్ సరస్సును ప్రాచీన భారతీయ జల నిర్వహణ మరియు అభియాంత్రిక కౌశలానికి ప్రతీకగా ఎందుకు పరిగణిస్తారు?
3. బౌద్ధమతాన్ని స్వీకరించిన తర్వాత అశోక చక్రవర్తి తనలో తాను ఏ మార్పును తెచ్చుకున్నాడు?

**ఉపక్రమం**

1. ''నేను చాణక్యుడిని మాట్లాడుతున్నాను ....'' ఈ ఏకపాత్రాభినయం ద్వారా మౌర్య సామ్రాజ్యం గురించిన సమాచారాన్ని పరిపాఠ్‌లో ప్రదర్శించండి.
2. మీ పరిసరాలలోని నీటి నిర్వహణ, రేన్ వాటర్ హార్వెస్టింగ్, 'ఇంటింటికి నీటి సరఫరా' గురించి సమాచారం సేకరించి దానిపై చర్చను నిర్వహించండి.

***

# 8 ప్రాచీన భారతదేశంలోని మరియు మహారాష్ట్రలోని రాజ్యాలు మరియు రాజవంశాలు



| | |
|---|---|
| 8.1 శుంగ రాజవంశం | 8.5 శాతవాహన రాజవంశం |
| 8.2 కణ్వ రాజవంశం | 8.6 కుషాణ పాలకులు |
| 8.3 ఇండో-గ్రీకు (యవన)పాలకులు | 8.7 గుప్త రాజవంశం |
| 8.4 శక పాలకులు | 8.8 వర్ధన రాజవంశం |

**'ఒకవేళ భారతదేశ మానచిత్రపటం మాట్లాడ గలిగితే?'**
భారతదేశ మానచిత్ర పటం మీతో మాట్లాడుతున్నట్లు ఊహించుకోండి!
మానచిత్రపటం ఇలా చెబుతుంది:
''ప్రాచీన కాలంలో నా అంతర్గత సరిహద్దులలో ఏన్నో సామ్రాజ్యాలు ఉత్థాన పతనాలను చూశాయి. కొందరు పాలకులు ఏడు సముద్రాల ఆవలినుండి వచ్చారు. మరి కొందరు ఇక్కడి స్థానికులు.

అశోక చక్రవర్తి తరువాత మౌర్య సామ్రాజ్యం క్షీణించడం మొదలయింది. చివరికి అంతరించి పోయింది. ఆ తరువాత భారతదేశంలో అనేక చిన్న పెద్ద రాజ్యాలు ఆవిర్భవించాయి. మౌర్యుల తరువాత శుంగులు మరియు కణ్వులు తమ రాజ్యాలను స్థాపించారు. సుమారుగా ఇదే సమయంలో గ్రీకులు (యవనుల), శకులు, కుషాణులు వంటి విదేశీయులు మన దేశంపై దండెత్తారు. కొంతకాలం పాటు వారి రాజ్యాలు ఇక్కడ స్థాపించబడ్డాయి. ఈ కాలంలో దక్షిణాన శాతవాహన రాజవంశం ఆవిర్భవించింది. ఆ తరువాత వాకాటకులు మరియు ఉత్తరాన గుప్త వంశాల రాజ్యాలు స్థాపించబడినాయి. గుప్తుల రాజ్యం నశించిన తరువాత వర్ధన వంశం ప్రభావవంతంగా మారింది.

**మానచిత్రపటం మిమ్మల్ని అడుగుతుంది:**

- **"శుంగ సామ్రాజ్యం యొక్క సరిహద్దులు ఎలా విస్తరించాయి?**
- **మౌర్యుల తరువాత శాతవాహన వంశ విస్తరణ అత్యంత అధికం అని నేను అనుకుంటున్నాను. మీరు దీనితో ఏకీభవిస్తారా?**
- **గుప్త సామ్రాజ్యం ఒక విశాలమైన, ముఖ్యమైన సామ్రాజ్యం. మహారాష్ట్ర ఈ సామ్రాజ్యంలో ఒక భాగంగా ఉండేదా చెప్పండి?"**

విద్యార్థులారా, భాతదేశ మానచిత్రపటంతో బాటు కొన్ని ప్రాచీన సామ్రాజ్యాల చరిత్రను తెలుసుకునే అద్భుతమైన ప్రయాణానికి వెళ్ళడం మీకు ఇష్టమేనా? అయితే పదండి....

## 8.1. శుంగ రాజవంశం

అశోక చక్రవర్తి తరువాత మౌర్య సామ్రాజ్యంలో రాజకీయ అస్థిరత పెరిగి సామ్రాజ్యం క్షీణించసాగింది. ఫలితంగా మౌర్య సామ్రాజ్యంలో భాగంగా ఉన్న చిన్న చిన్న పాలకులు స్వతంత్రులుగా మారడం మొదలుపెట్టారు. అటువంటి అస్థిరమైన పరిస్థితులలో మౌర్య సైన్యాధిపతి పుష్యమిత్రశుంగుడు అధికారాన్ని చేపట్టాడు. పుష్యమిత్రుడు వైదిక మత సమర్థకుడు. అతడు వేద సంప్రదాయాలను పునరుద్ధరించడానికి అశ్వమేదయాగం చేశాడు. అందువల్ల అతని రాజకీయ అధికారం స్థాపితమైంది. అతని రాజ్యం పంజాబ్‌లోని జలంధర్ మరియు సియాల్‌కోట్ (శాకల్) వరకు విస్తరించిందని గోచరిస్తుంది.

## 8.2 కణ్వ రాజవంశం

దేవభూతి శుంగ వంశానికి చివరి రాజు. అతని తర్వాత శుంగ వంశం పతనమై కణ్వ వంశ రాజ్యం స్థాపించబడింది. కణ్వ వంశ స్థాపకుడు వాసుదేవ కణ్వుడు. కణ్వ వంశం ఎక్కువ కాలం కొనసాగలేదు. అయినప్పటికీ వారి పాలన ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో ప్రభావవంతంగా ఉండేది. కణ్వ వంశ పరిపాలనా కాలంలో పాలకులు మతం మరియు సామాజిక జీవితానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. వారు కళలు, సంస్కృతి మరియు విద్యను ప్రోత్సహించారు.

## 8.3. ఇండో-గ్రీకు (యవన) పాలకులు

అలెగ్జాండర్ భారతదేశంపై దండయాత్ర చేసిన తరువాత అతని సైన్యంలో అనేక గ్రీకు సైన్యాధికారులు మరియు పాలకులు భారతదేశంలోని వాయువ్య భాగంలో స్థిరపడ్డారు. తరువాత వారు 'ఇండో గ్రీకు' లేక 'యవన' రాజ్యాలుగా పిలువబడే స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు



**మీకు తెలుసా?**

ప్రాచీన భారతదేశంలో గ్రీకులను 'యవనులు' అని పిలిచేవారు. ఈ పదం యొక్క వ్యుత్పత్తి 'అయోనియన్' అను అసలైన గ్రీకు పదం నుచి వచ్చింది. గ్రీకు ప్రాంతమైన అయోనియన్‌లో నివసించే ప్రజలను భారతదేశంలో యవనలు అని పిలిచేవారు. సికందర్ (అల్గ్జాండర్) దండయాత్ర తరువాత భారతదేశానికి వచ్చి వాయువ్య ప్రాంతలో రాజ్యాన్ని స్థాపించిన ఇండో-గ్రీకులను భారతీయ సాహిత్యం, మరియు శిలాశాసనాలు 'యవన్' అని పేర్కొన్నాయి. ఆ తర్వాత విదేశాల నుండి వచ్చిన వారందరినీ 'యవన్' అని పిలువసాగారు.

అఫ్ఘనిస్తాన్, పంజాబ్ మరియు గాంధార్ ప్రాంతంలో ఇండో-గ్రీకులు తమ అధికారానికి బలమైన పునాది వేశారు. వారి రాజులలో అత్యంత ప్రసిద్ధుడు మరియు ప్రజాదరణ పొందినవాడు మెనాండర్, ఇతనిని మిలింద్ అని కూడా పిలుస్తారు. మెనాండర్ మరియు బౌద్ధ సన్యాసి నాగసేనుడి మధ్య జరిగిన ప్రశ్నోత్తర రూప సంభాషణ ప్రసిద్ధ గ్రంథమైన 'మిలిందపన్హా' లో చూడవచ్చు. అందులో బౌద్ధమత తత్వజ్ఞాన వివరాలు ఇవ్వబడ్డాయి.

ఇండో-గ్రీకు రాజుల నాణేలపై గ్రీకు మరియు ఖరోష్ఠి అను రెండు లిపులలో రాసిన శాసనాలు లభిస్తాయి. నాణేలపై ఒకవైపు రాజు ముఖం, అతని శిరస్త్రాణం మరోవైపు దేవతా చిత్రం గీయబడి ఉండేది. ఇది నాణేలపై గ్రీకు శైలి ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తుంది. వారి పరిపాలనలో వాణిజ్యం ముఖ్యంగా పశ్చిమ ఆసియాతో సముద్ర మరియు భూమార్గ వాణిజ్యం గణనీయంగా పెరిగింది.



ఇండో-గ్రీకు నాణేలు : ముందవైపు మరియు వెనుకవైపు



**మీకు తెలుసా?**

గాంధార శైలి భారతదేశంలోని ఉత్తమ కళా శైలులలో ఒకటిగా పరిగణింబడుతుంది. ఈ శైలి గ్రీకు శైలిచే ప్రభావితమైనది. ఈ కళాశైలి ముఖ్యంగా కుషాణుల కాలంలో అభివృద్ధి చెందినది. ఆధునిక పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ మరియు వాయువ్య భారతదేశ ప్రాంతాలు



ఈ కళా శైలికి ప్రధానకేంద్రాలుగా ఉండేవి. గాంధార శైలిలో మానవ రూపాలు చాలా సజీవంగా మరియు రేఖీయంగా కనిపిస్తాయి.

## 8.4 శక పరిపాలకులు

మౌర్యుల కాలం తరువాత భారతదేశ వాయువ్య సరిహద్దుల్లోని ఖైబర్‌ఖిండి నుండి చాలా మంది విదేశీయులు భారతదేశంలోనికి ప్రవేశించారు. వారిలో ఒకరు శకులు. వీరిని 'స్కిథియనుల' అనికూడా పిలిచేవారు. ప్రాచీన కాలంలో శాకస్తాన్ లేక శిస్తాన్ శకుల ప్రధాన ప్రాంతంగా ఉండేది. ఈ ప్రాంతం నుండి వచ్చే ప్రజలను గ్రీకు మరియు రోమన్ సంప్రదాయంలో 'స్కిథియనులు' అని పిలిచేవారు. శాకస్తాన్ ప్రస్తుత ఇరాన్, అఫ్ఘనిస్తాన్ మరియు వాయువ్య భారత ప్రాంతాలలో విస్తరించి ఉండేది. మధ్య ఆసియానుండి వలస వచ్చి వారు పశ్చిమ భారతదేశంలోని గుజరాత్, మహారాష్ట్ర మరియు మాళ్వాలో

తమ అధికారాన్ని స్థాపించారు. మొదట రుద్రదామన్ భారతీయ శక పాలకులలో అత్యంత ప్రసిద్ధి చెందిన మరియు శక్తిమంతుడైన పరిపాలకుడు. అతని కాలంలో వాణిజ్యం వృద్ధి చెందింది.



జునాగఢ్‌లోని శిలాశాసనం

జునాగఢ్‌లోని రుద్రదామన్ శిలాశాసనం ప్రసిద్ధి చెందింది. మీరు ఈ శిలాశాసనం గురించి గత పాఠంలో తెలుసుకొన్నారు. ఈ శిలాశాసనంలో అతని పరిపాలనా వ్యవస్థ, ప్రజాసంక్షేమ పనులు మరియు యుద్ధంలో కనబరచిన పరాక్రమం గురించి సవిస్తరంగా సమాచారం లభిస్తుంది.

శకుల కాలంలో సముద్ర వాణిజ్యం చాలా విస్తృతం అయింది. శకులు ఓడ రేవులను అభివృద్ధి చేశారు, వ్యాపారులకు రక్షణ కల్పించారు. శకుల నాణేలు ముఖ్యంగా వెండితో తయారుచేయబడి వానిపై బ్రాహ్మీ లిపిలో వ్రాతల కనిపించేవి. అందువల్ల భారతీయ నాణేల శాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్నప్పుడు శకుల నాణేలు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగినవిగా పరిగణించబడేవి. ఈ నాణేలపై శక సంవత్సరం గురించి ప్రస్తావించబడింది. ఈ నాణేల ప్రాచీన భారతదేశం యొక్క చరిత్రకు ఒక ముఖ్యమైన ఆధారం.



### మీకు తెలుసా?

శక సంవత్సరం అనేది భారతీయ కాలగణనలో ఒక ముఖ్యమైన పద్ధతి. దీనిని మన పంచాంగంలో ఇప్పటికీ ఉపయోగించబడుతుంది. ఏడాదిని 'సంవత్సరం' అని పిలుస్తారు. మరియు ప్రతి సంవత్సరానికి ప్రత్యేకమైన పేరు ఉంటుంది. శక సంవత్సరం క్రీ. శ. 78 లో ప్రారంభమైంది.

శక కాలగణన ప్రకారం ప్రస్తుత సంవత్సరం ఎన్నో సంవత్సరమో తెలుసుకోవాలంటే ఈ ప్రక్క లెక్కను చేయండి.

క్రీ.శ. నడుస్తున్న సంవత్సరం నుండి 78 తీసివేసినచో శక సంవత్సం ఏదో తెలుస్తుంది. ఉదాహరణకు క్రీ. శ. 2026-78= ప్రస్తుత శక సంవత్సరం 1948.

మీ పాఠ్యపుస్తకం మొదట్లో కూడా మీకు అలాంటి సంవత్సరం కనిపిస్తుంది. చూడండి!



### చేసి చూడండి.

పై ఉదాహరణ ఆధారంగా మీ కుటుంబ సభ్యులు లేక మీ స్నేహితులు పుట్టిన సంవత్సరం యొక్క శక సంవత్సరాన్ని కనుగొనండి.

## 8.5 శాతవాహన రాజవంశం

మహారాష్ట్ర చరిత్రలో శాతవాహన రాజవంశం మొదటి శక్తివంతమైన సామ్రాజ్యంగా ప్రసిద్ధి చెందింది. మౌర్యుల తరువాతి కాలంలో దేశంలోని అనేక ప్రాంతాలలో రాజకీయ అస్థిరత నెలకొని వాణిజ్యం మందగించింది. విదేశీ దండయాత్రలు హెచ్చాయి. అటువంటి పరిస్థితులలో సిముక్ అనే రాజు శాతవాహన రాజవంశాన్ని స్థాపించాడు. శాతవాహనులు మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్‌లలో తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు. శాతవాహనులలో అత్యంత ప్రసిద్ధుడు మరియు శక్తిమంతుడైన రాజు గౌతమీ పుత్రశాతకర్ణి. అతడు శకుల మరియు యవనుల వంటి విదేశీ శక్తులను ఓడించి భారతదేశంలోని మధ్యప్రదేశ్ నుండి మహారాష్ట్ర వరకు ఒక స్థిరమైన మరియు ఏకీకృత సామ్రాజ్యాన్ని స్థాపించాడు. నాసిక్‌లోని త్రిరశ్మి గుహలో అతని తల్లి గౌతమి బాలశ్రీ చెక్కించిన శిలాశాసనంలో అతని పరాక్రమం వర్ణింపబడింది. అందులో అతని 'త్రిసముద్రతోయపీతవాహనుడు' అని సంబోధించారు. అంటే అతని గుర్రాల మూడు సముద్రాల నీటిని త్రాగాయి అని అర్థం. ఆ మూడు సముద్రాల అరేబియా సముద్రం, బంగాళాఖాతం మరియు హిందూమహాసముద్రం. అతని కాలంలో శాతవాహన సామ్రాజ్యం ఉత్తరాన నర్మదా నది నుండి దక్షిణాన తుంగభద్ర నది వరకు విస్తరించింది.

శాతవాహన కాలంలో వాణిజ్యం విస్తరించింది. పట్టు మార్గం మరియు సముద్ర వాణిజ్య మార్గాలు వారి రాజ్యంగుండా వెళ్ళాయి. దీనివల్ల భారతీయ వ్యాపారులు రోమ్ మరియు గ్రీస్ వంటి సుదూర దేశాలతో వ్యాపారం చేయడానికి వీలు కలిగింది.

**మీకు తెలుసా?**

క్రీ.పూ ఒకటవ శతాబ్దపు కాలంనాటి పులమావి రాజుకు చెందిన నాణెంపై ఉన్న ఓడ చిత్రం. శాతవాహన కాలంలోని సముద్ర వాణిజ్యానికి సూచికగా ఉంది.



వారి నాణేలపై బ్రాహ్మీ లిపి మరియు ప్రాకృత భాషలలో శాసనాలు కనిపిస్తాయి. సాంస్కృతిక దృక్కోణం నుండి శాతవాహన కాలాన్ని చాలా సుసంపన్నమైనదిగా పరిగణిస్తారు. ఈ కాలంలో బౌద్ధమత ప్రాముఖ్యత పెరిగింది మరియు అనేక బౌద్ధ గుహలు నిర్మించబడ్డాయి. నాశిక్, కార్లా, కన్హేరీ, భాజే, పితల్‌ఖోరా అనునవి ప్రసిద్ధి చెందిన గుహలు శాతవాహనుల కాలం నాటివి..




## 8.6 కుషాణ పాలకుల

వాస్తవానికి మధ్య ఆసియాకు చెందిన కుషాణ రాజవంశీకులు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ ఆ తరువాత ఉత్తర భారతదేశంలోకి ప్రవేశించి భారత ఉపఖండంలో తమ అధికారాన్ని స్థాపించారు. వారిలో అత్యంత గొప్పవాడు మరియు అత్యంత ప్రభావశీలియైన చక్రవర్తి కనిష్కుడు. అతని పాలనలో కుషాణ సామ్రాజ్యం చాలా విస్తరించింది. మధుర ప్రాంతం నుండి పంజాబ్, ఆఫ్ఘనిస్తాన్ మరియు కాశ్మీర్ వరకు అతని రాజ్యం ఉండేది.

కనిష్కుడు తన రాజధానిని పురుషపూర్ (నేటి పెషావర్) లో స్థాపించాడు. అతడు బౌద్ధమత వ్యాప్తికి గొప్ప ప్రోత్సాహాన్ని అందించాడు. అతని కాలంలో బౌద్ధ పరిషత్తుల (సభలు) జరిగాయి. ఈ బౌద్ధ పరిషత్తులను 'సంగీతి' అని అంటారు.

కుషాణుల పాలనలో వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ చాలా అభివృద్ధి చెందాయి. భారతదేశం, చైనా, రోమ్ మరియు మధ్య ఆసియాలను కలిపే ప్రసిద్ధ పట్టుమార్గం వారి నియంత్రణలో ఉండేది. ఈ మార్గం ద్వారా సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, లోహాలు, పట్టు మరియు ఆభరణాల వ్యాపారం అధిక ప్రమాణంలో జరిగేది. కుషాణులు బంగారం మరియు వెండి యొక్క ఉత్తమమైన నాణేలు తయారు చేశారు.

ఈ నాణేలపై వివిధ దేవుళ్ళు మరియు దేవతల చిత్రాల కనిపిస్తాయి. ఉదాహరణకు, హెరక్లీస్ (గ్రీకు దేవుడు), అర్డోక్షో (ఇరాణీ దేవుడు), శివ (భారతీయ దేవుడు). దీనిని బట్టి కుషాణులపై వివిధ సాంస్కృతిక స్రవంతుల ప్రభావం పడినట్లు కనిపిస్తుంది.

**మీకు తెలుసా?**

కనిష్కుని పాలనా కాలంలో నాల్గవ బౌద్ధ పరిషత్తు కుండలవనం (కాశ్మీర్)లో జరిగింది. ఈ పరిషత్తులో బౌద్ధ బోధనలను పునర్వ్యవస్థీకరించి బౌద్ధ తత్వాన్ని అధిక విస్తృత రూపంలో ప్రతిపాదించారు. ఈ పరిషత్తులో 'హీనయాన' మరియు 'మహాయాన'అను రెండు సంప్రదాయాలను స్థాపించారు. 'మహాయాన' సంప్రదాయం విగ్రహారాధనను స్వీకరించింది. అదువల్ల ఈ కాలంలో గౌతమ బుద్ధుని చిత్రాలను మధుర మరియు గాంధార కళా శైలులలో సృష్టించడం జరిగింది.

**ఆలోచించండి.**

నాణేల శాస్త్రవేత్తలు నాణేలను నిశితంగా అధ్యయనం చేసి దాని ఆధారంగా ఆ కాలపు చరిత్రను ప్రతిపాదిస్తారు. మీరు దీన్ని ప్రయత్నించి చూడండి. చిత్రంలో చూపిన కనిష్కుని నాణేన్ని జాగ్రత్తగా పరిశీలించండి. నాణేనికి

ఇరువైపులా చూచి మీరు గమనించిన విషయాలను నమోదు పుస్తకంలో రాయండి.





సముద్రగుప్తుని కాలంనాటి నాణెములు

## 8.7 గుప్త రాజవంశం

గుప్త సామ్రాజ్య కాలాన్ని ప్రాచీన భారతదేశపు 'స్వర్ణయుగం'గా పరిగణిస్తారు. **శ్రీగుప్తుడు గుప్త వంశ స్థాపకుడు**. గుప్త సామ్రాజ్య విస్తరణ మొదటి చంద్రగుప్తుని పాలనలో ప్రారంభమైంది. అతని తర్వాత అధికారంలోకి వచ్చిన సముద్రగుప్తుని పరాక్రమాలు, అతని ఆస్థాన కవి హరిసేణుడు రచించిన ప్రశస్తిలో నమోదు చేయబడినవి. ఈ ప్రశస్తి ప్రయాగ్‌రాజ్‌లోని అశోక స్తంభంపై అశోక చక్రవర్తి శాసనం కింద చెక్కబడింది. భారతదేశంలో కాశ్మీరు నుండి నర్మదా వరకు మరియు ఒడిశా వైపున దక్షిణంలో కాంచీపురం వరకు సముద్రగుప్తుడు తన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. తరువాత రెండవ చంద్రగుప్తుడు అలియాస్ విక్రమాదిత్యుని పాలనలో గుప్త సామ్రాజ్యం అభివృద్ధి చెందింది. అతడు శకులపై సాధించిన విజయం అతని పరిపాలనాకాలంలో అత్యంత ముఖ్యమైన సంఘటనగా పరిగణించబడుతుంది. అతని కాలంలో ఫాహియాన్ అనే ఒక చైనా యాత్రికుడు భారతదేశాన్ని సందర్శించాడు. అతడు గుప్త సామ్రాజ్యం యొక్క శాంతి మరియు శ్రేయస్సును ప్రశంసించినట్లు గోచరిస్తుంది. అతని ఆస్థానంలో కాళిదాసు, ధన్వంతరి, వరాహమిహిరుడు వంటి గొప్ప పండితులు ఉండేవారు. వీరందరి కృషి వలన గుప్త యుగం ప్రాచీన భారతదేశంలో అత్యంత సంపన్నమైన, స్థిరమైన మరియు సాంస్కృతికంగా విలక్షణమైన కాలంగా అవతరించింది.

గుప్త రాజవంశం కాలంలో కళలు, సాహిత్యం, గణితం, ఖగోళశాస్త్రం, విద్య మరియు మతం అభివృద్ధి చెందాయి. **స్కందగుప్తుడు గుప్త రాజవంశానికి చెందిన చివరి శక్తివంతమైన రాజు.**

**మీ అభిప్రాయం ఏమిటి?**

గుప్త యుగాన్ని 'స్వర్ణయుగం' అని ఎందుకు అంటారు?

## 8.8 వర్ధన రాజవంశం

గుప్త సామ్రాజ్యం క్షీణించిన తరువాత ఉత్తర భారతదేశంలో మళ్ళీ రాజకీయ అస్థిరత తలెత్తింది. వివిధ ప్రాంతీయ రాజులు అధికారం కోసం ఒకరితో ఒకరు పోరాడుకున్నారు. అటువంటి అస్థిర పరిస్థితులలో వర్ధన రాజవంశం ఉదయించింది. ఢిల్లీ సమీపంలోని థానేసర్‌లో ప్రభాకరవర్ధనుడు అనే రాజు పరిపాలించేవాడు. అతని కాలంలో వర్ధన రాజవంశం ప్రభావవంతంగా మారింది. అయితే ఈ వంశంలో జన్మించిన చక్రవర్తి హర్షవర్ధనుడి వలన ఈ వంశానికి చారిత్రక ప్రాముఖ్యత లభించింది.

అతడు ఉత్తర భారతదేశమంతటిని ఏకీకృతం చేసి ఒక బలోపేతమైన సామ్రాజ్యాన్ని నిర్మించాడు. హర్షవర్ధనుడు కనౌజ్‌లో అతని రాజధానిని స్థాపించాడు. అతని సామ్రాజ్యం పంజాబ్, హరియానా, ఉత్తర ప్రదేశ్, బిహార్ మరియు బెంగాల్ వరకు వ్యాపించింది.

హర్షవర్ధనుడు భక్తిపరుడు, దయగలవాడు, ప్రజాహితుడు మరియు దానగుణం గల రాజుగా ప్రసిద్ధి చెందాడు. అతడు మతపరమైన ఉత్సవాలను ప్రోత్సహించాడు. పేదలు మరియు అవసరమైన వారికి దానధర్మాలు ఇచ్చే ఏర్పాటు చేశాడు.



క్రీ.శ. నాలుగవ శతాబ్దం నుంచి ఆరవ శతాబ్దం వరకు గల భారతదేశం
భారతదేశ ప్రస్తుత అంతర్జాతీయ సరిహద్దు
0
500 కిలోమీటర్లు
ఉ.
గుప్తుల సామ్రాజ్యం
ఆధునిక పట్టణాలు
హిందూకుష్ పర్వతాలు
పురుష పూర్
సింధు నది
ఢిల్లీ
(ఇంద్రప్రస్థ)
కనౌజ్
వైశాలి
పాటలీపుత్రం
చంపా
ప్రయాగ
కాశీ
బోధగయా
చంబల్ నది
మాళవా
ఉజ్జయిని
బుందేల్‌ఖండ్
సాంచీ
కచ్
సౌరాష్ట్ర
వలభీ
భరోచ్
నర్మదా నది
తామ్రలిప్తి
వాకాటక
సోపారా
మహానది
గోదావరి నది
కృష్ణా నది
తుంగభద్రా నది
అరేబియా సముద్రం
బంగాళాఖాతం
పల్లవ
కాంచీ
చోళ
పాండ్య
శ్రీలంక
హిందూ మహాసముద్రం



### మీకు తెలుసా?

ఒకసారి హర్షవర్ధనుడు తన రాజధానిలో ఒక పేద కుటుంబం తిండి నీళ్ళు లేక తీవ్ర దుస్థితిలో ఉండటాన్ని చూశాడు. ఇది గ్రహించిన ఆ రాజు స్వయంగా రాజభవనం నుండి బయటకు వచ్చి ఆ కుటుంబానికి దానం చేశాడు. కేవలం ఆహారం ఇస్తే సరిపోదని ప్రజలకు విద్య, ఆరోగ్య సౌకర్యాలు కూడా కల్పించాలని అతడు భావించాడు. ప్రతి గ్రామంలో పాఠశాలలు స్థాపించాలని, ఆసుపత్రులు నిర్మించాలని, సన్యాసులకు ఆహారం, ఆశ్రయం కల్పించాలని అతడు ఆదేశించాడు. హర్షవర్ధనుని దానగుణం వలన రాజ్యంలోని ప్రజలందరికి అతని పట్ల ఆదరభావం మరియు ప్రేమభావం కలిగియుండేది.

ఒకసారి హర్షవర్ధనుడు తన ఆస్థానంలో ఒక సభను ఏర్పాటు చేసి ఆ సభలో 'ఒక రాజ్యానికి నిజమైన సమృద్ధి ప్రజల సంతోషం మరియు సంక్షేమంలోనే ఉంది. దానం చేసేవాడే నిజమైన శక్తివంతమైన రాజు' అని అన్నాడు. చైనా యాత్రికుడు యువాన్‌శ్వాంగ్ కూడా తన యాత్రా వర్ణనలో హర్షవర్ధనుడి దానగుణం గురించి రాశాడు. చక్రవర్తి హర్షవర్ధనుడు ప్రతి ఐదేళ్ళకు ఒకసారి ప్రయాగ్‌రాజ్‌లో ఒక గొప్ప దానోత్సవాన్ని నిర్వహించేవాడని అతడు పేర్కొన్నాడు. ఈ ఉత్సవం జరిగిన ప్రతిసారీ ఆయన తన ఆస్తిపాస్తులన్నింటిని దానం చేసేవాడు అని అన్నాడు.

హర్షవర్ధనుడి దానం ఎంతగా ప్రసిద్ధి చెందిందంటే, నేటికీ అతన్ని 'దానశూర' చక్రవర్తి అని అంటారు.

దక్షిణ భారతదేశంలోని చాళుక్య సామ్రాజ్యంతో హర్షవర్ధనుడికి సంఘర్షణ జరిగింది. చాళుక్య రాజు రెండవ పులకేశి దక్షిణ భారతదేశంలో అతని ప్రవేశాన్ని అడ్డుకున్నాడు. అందువల్ల హర్షవర్ధనుని సామ్రాజ్యం గంగాలోయ వరకు పరిమితమైంది. అతని మరణానంతరం వర్ధన సామ్రాజ్యం క్షీణించింది.



### చేసి చూడండి.

ఒక మానచిత్రపటం పుస్తకం తయారు చేయుము. ప్రతి వంశాన్ని చూపించుటకు స్టెన్సిల్ ఆధారంతో భారతదేశ పటం గీయండి. ప్రతి వంశం యొక్క ప్రాంతానికి ప్రత్యేక రంగు ఇవ్వండి. వారి రాజధాని, పేర్కొనదగిన స్థలాలు, వ్యాపార మార్గాలు వంటి కొన్ని చిహ్నాలను ఉపయోగించండి.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) ఒకే పదంలో జవాబు రాయండి.**

1. మౌర్యుల సైన్యానికి సేనాధిపతి.
2. కణ్వ రాజవంశ స్థాపకుడు.
3. బౌద్ధ సన్యాసి నాగసేనుడు మరియు మెనాండర్‌ల మధ్య జరిగిన సంభాషణపై గల గ్రంథం.
4. భారతీయ కాలగణనలోని ఒక ముఖ్యమైన పద్ధతి.

**బ) ఎవరో రాయండి.**

1. 'త్రిసముద్రతోయపీతవాహన' అని అతనిని పిలుస్తారు.
2. అతని పాలనలో నాల్గవ బౌద్ధ పరిషత్తు జరిగింది.
3. అతన్ని గుప్త రాజవంశ స్థాపకుడిగా పరిగణిస్తారు.
4. అతడు ప్రతి ఐదేండ్లకు ఒకసారి తన సంపదనంతా దానం చేసేవాడు.
5. అతడు హర్షవర్ధనుడిని ఓడించి వర్ధన సామ్రాజ్యం యొక్క దక్షిణ విస్తరణను నిలిపివేశాడు.

ప్ర. 2 అ) సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి. .




**ఆ) కింది సంఘటనలను కాలక్రమానుసారం రాయండి.**

1. అశోక చక్రవర్తి తర్వాత మౌర్య సామ్రాజ్యంలో అస్థిరత పెరగసాగింది.
2. వసుదేవ కణ్వుడు కణ్వ వంశ స్థాపకుడు.
3. మౌర్య సైన్యాధిపతి అయిన పుష్యమిత్ర శుంగుడు అధికారాన్ని చేపట్టాడు.
4. దేవభూతి శుంగ వంశానికి చెందిన చివరి రాజు.

**ప్ర. 3 అ) సంక్షిప్తంగా సమాచారం రాయండి.**

1. ఇండో-గ్రీకు రాజుల నాణేలు
2. కుషాణ పాలకులపై వివిధ సాంస్కృతిక ప్రవాహాల ప్రభావం.

**ఆ) కారణం రాయండి.**

1. ప్రాచీన కాలంలో భారతదేశాన్ని సందర్శించిన విదేశీ యాత్రికులు రాసిన గ్రంథాలు చారిత్రక ఆధారాలుగా ముఖ్యమైనవి.
2. గుప్త యుగాన్ని ప్రాచీన భారతదేశపు 'స్వర్ణయుగం'గా పరిగణిస్తారు.

**కృత్యం**

మీరు మీ తల్లిదండ్రులతో కలిసి విహారయాత్రకు వెళ్ళిన తరువాత దానికి సంబంధించిన అంశాలు నమోదులను చేయండి.

ఉదా:

- ఏ వాహనంలో అక్కడికి వెళ్ళారు?
- అక్కడ మీరు ఏం చూశారు?
- అక్కడ భౌగోళిక విశిష్టతలు.
- ఆ ప్రదేశపు కళలు, భాష, ఆహారం

**ఉపక్రమం**

- మాన చిత్రపటంలో శాతవాహన కాలంనాటి చారిత్రక ప్రదేశాలను చూపండి.

***

# 9 ప్రాచీన భారతదేశ సాంస్కృతిక వారసత్వం



9.1 ప్రాచీన భాతదేశంలోని సాంస్కృతిక జీవనం

9.2 ప్రాచీన భారతదేశంలోని వాణిజ్యం, వృత్తుల మరియు ఆర్థిక జీవనం

9.3 ప్రాచీన భారతదేశంలోని వైద్య శాస్త్రం

9.4 మహారాష్ట్ర మిశ్రమ సంస్కృతి

9.5 ప్రాచీన భారతదేశంలోని విద్యావిధానం

విద్యార్థులారా, మనదగ్గర పరంపరాగతంగా సంక్రమించిన ఒక నిధి ఉందని ఊహించుకోండి. అందులో బంగారం, కెంపులు, నాణేల మొదలైనవి ఏమీ లేవు. అయినప్పటికీ అది చాలా విలువైనది! ఈ రోజు మనం ఈఅమూల్యమైన నిధిలోని రహస్యాన్ని ఛేదించబోతున్నాం. ఈనిధియే 'భారతదేశ సాంస్కృతిక వారసత్వం!'

పదండి మరి, ఈ పెట్టెలోని నిధిని నెమ్మదిగా తెరిచి మన దేశం భద్రపరచిన కళలు, సంప్రదాయం, నృత్యం, సంగీతం మరియు ప్రాచీన కట్టడాల విశిష్ట ప్రపంచాన్ని కనుగొందాం.



**ఆలోచించండి.**

- మనదేశంలో వైవిధ్యం ఉందని మరియు వైవిధ్యంలోనే ఏకత్వం ఉందని ఎందుకు అంటారు?
- భారతదేంలో విభిన్న భాషలు, నృత్యాలు, వస్త్రధారణ, ఆచారాలు మరియు సంప్రదాయాలు ఎందుకు ఉన్నాయి?
- అజంతా గుహలలో అందమైన చిత్రాలను పరిశీలిస్తున్నప్పుడు మీకు ఏమనిపిస్తుంది?
- నలంద విశ్వవిద్యాలయంలో వేలాది మంది విద్యార్థులు చదువుచుండేవారని మీకు తెలుసా?
- మహారాష్ట్ర నేల మీద మిశ్రమ సంస్కృతి పాతుకుపోయింది. దీనికి కారణాలు ఏమని మీరు అనుకుంటున్నారు?

దీని గురించి మరింత తెలుసుకోవడానికి సిద్ధం కండి!

## 9.1 ప్రాచీన భారతదేశంలోని సాంస్కృతిక జీవనం

ప్రాజీన భారతదేశ సాంస్కృతిక జీవనం చాలా గొప్పది మరియు వైవిధ్యభరితమైనది. ఆ సంస్కృతిలో అనేక అంశాలు ఉండేవి. ఈ అంశాల ఆధారంగానే భారతదేశంలో మతం, తత్వశాస్త్రం, కళల, సాహిత్యం, పండుగలు-ఉత్సవాలు, సామాజిక జీవనం మరియు దైనందిన వ్యవహారాలు మనకు కనిపిస్తాయి. వివిధ భౌగోళిక ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా భాష, వస్త్రధారణ, ఆహార సంస్కృతి మరియు వాస్తుకళ యొక్క వివిధ విభిన్న అంశాలు రూపుదిద్దుకున్నాయి. ఇంతటి వైవిధ్యం ఉన్నప్పటికీ 'వసుధైవ కుటుంబకం' మరియు 'సర్వే భవంతు సుఖిన:' అనే విలువలు మన సంస్కృతిలో ఎంతగానో పాతుకుపోయాయి. అందువల్ల భారతదేశంలో భిన్నత్వలో ఏకత్వం కనిపిస్తుంది.

### ■ వాఙ్మయం మరియు సాహిత్యం

ఒక తరం నుండి మరొక తరానికి మౌఖిక సంప్రదాయం ద్వారా అందించబడే జ్ఞానాన్ని 'వాఙ్మయం' మరియు లిఖిత రూపంలో మనకు చేరిన దానిని 'సాహిత్యం' అని అంటారు. అందులో వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు, రామాయణ, మహాభారత మహాకావ్యాలు, బౌద్ధ గ్రంథాలు, జైన గ్రంథాలు, కావ్యాలు, నాటకాలు, నీతిశాస్త్రాలు, తత్వశాస్త్రాలు మరియు శాస్త్రీయ గ్రంథాలు ఇవన్నీ ఉంటాయి.




సాహిత్యం అనేది జ్ఞానం, తత్వజ్ఞానం, నైతిక విలువలు, మత మరియు సామాజిక విలువలు బోధించడానికి ఒక మాధ్యమంగా ఉండేది. వ్యాకరణవేత్త అయిన పాణిని 'అష్టాధ్యాయి' అనే వ్యాకరణ గ్రంథాన్ని రచించాడు. దానిపై వ్యాఖ్యానం చేస్తూ 'మహాభాష్యం' అనే గ్రంథాన్ని పతంజలి రాశాడు. మహాభారతం, రామాయణం వంటి మహాకావ్యాలు సామాజిక ఆదర్శాలు, రాజకీయాలు, యుద్ధం మరియు నైతిక విలువలను బోధించడానికి ఉపయోగించబడతాయి.



**మీకు తెలుసా?**

పంచతంత్రం అనేది ప్రాచీన భారతదేశానికి చెందిన నైతిక విలువలపై ఆధారపడిన ప్రసిద్ధ కథల సంకలనం. దీనిని విష్ణుశర్మ రచించాడని విశ్వసిస్తారు. పంచతంత్ర కథలలోని పాత్రలు సింహం, పులి, హంస, తాబేలు, కుందేలు వంటి జంతువుల రూపంలో ఉంటాయి. కాని ఆ కథల ముఖ్య ఉద్దేశ్యం ఒక వ్యక్తి నైతికంగా ఎలా ప్రవర్తించాలో మార్గనిర్దేశం చేయడమే.

ఈ సంకలనంలోని కథలను చెప్పబడిన సందర్భం గురించి ఒక కథ ఉంది–

అమరశక్తి అనే పేరు గల ఒక రాజు ఉండేవాడు. అతనికి ముగ్గురు కుమారులు ఉండేవారు. కాని వారిలో ఎవరికి చదువుపై ఏ మాత్రం ఆసక్తి ఉండేది కాదు. వారి భవిష్యత్తు గురించి రాజు ఆందోళన చెందాడు. అందుకు అతడు విద్వాంసుడైన శిక్షకుడు విష్ణుశర్మను పిలిపించి తన రాజకుమారులకు తెలివితేటలు, వ్యవహార జ్ఞానం మరియు జీవన పాఠాలు నేర్పమని వేడుకున్నాడు. పిల్లలను తెలివైనవారిగా, వివేక వంతులుగా తీర్చిదిద్దడానికి విష్ణుశర్మ అంగీకరించాడు. అతడు ఒక విభిన్నమైన బోధనా పద్ధతిని ఉపయోగించాడు. విద్య గ్రంథాల ద్వారా కాదు కథల ద్వారా! అని అతడు ప్రత్యేక తంత్రాన్ని ఉపయోగించాడు. అతడు జంతువుల ఆధారంగా చిన్న కథలను సృష్టించాడు. ఈ కథలలో చాతుర్యం, స్నేహం, ధైర్యం, నీతి కష్టాలనుండి బయట పడడం, నమ్మకం మరియు వ్యవహారజ్ఞానం వంటి పాఠాలు దాగి ఉండేవి. ఆ రాజకుమారులు ఈ కథలలో ఎంతగానో లీనమయ్యారంటే ఆడుతూపాడుతూ వారికి జీవితం యొక్క ముఖ్యమైన పాఠాలు సులభ పద్ధతిలో లభిస్తూ పోయాయి మరియు కొన్ని నెలలోనే వారు వివేక వంతులై, గ్రహణశక్తి గలవారై పరిపాలనా కొరకు అర్హులయ్యారు.

ఈ కథలన్నింటి సంకలనాన్ని 'పంచతంత్రం' అని పిలవడం మొదలైంది. దీని అర్థం 'ఐదు తంత్రాలు లేదా ఐదు జ్ఞానశాస్త్రాలు'. ఎన్నో శతాబ్దాలుగా, ఎన్నో ప్రదేశాలలో, ఈ కథలను తరతరాలుగా ఎంతో ఆసక్తితో చదువుతూ, చెబుతూ

వచ్చారు. అటువంటి గ్రంథాలలో పంచతంత్రంకూడా చేర్చబడింది. యాభైకి పైగా భాషల్లోకి అనువదించబడింది. దీనిని బట్టి దాని ప్రాచుర్యం ఎంతటిదో తెలుస్తుంది. అదేవిధంగా జాతక కథలు జంతువుల మరియు మానవుల పాత్రల ద్వారా మంచి చెడుల భావాన్ని సరళమైన భాషలో తెలియజేస్తాయి.



**చేసి చూడండి.**

మీకు పంచతంత్రంలోని ఏవేని కథలు లేక జాతక కథలు తెలుసా? తెలియకపోతే గ్రంథాలయంలోని పుస్తకాల నుండి వాటిని తప్పకుండా చదివి తరగతిలో వివరించండి.

| ప్రాచీన భారతదేశంలో నాటకం | ప్రాచీన భారతదేశంలో సంగీతం | ప్రాచీన భారతదేశంలో నృత్యం |
|---|---|---|
| * ప్రాచీన భారతదేశంలో నాటక కళ చాలా అభివృద్ధి చెందింది. భరతముని 'నాట్యశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించాడు. ఈ పుస్తకంలో నృత్యం, నాటకం, అభినయం, సంగీతం, వేదిక హావభావాల, భోవోద్వేగాల, వస్త్రధారణ, అలంకరణల మరియు ప్రేక్షకులతో సంభాషణ వంటి నాటకానికి సంబంధించిన అన్ని అంశాల గురించి చాలా విస్తారంగా చర్చించబడింది. నేటికీ నాటకం, నృత్యం మరియు అభినయం నేర్చుకుంటున్నప్పుడు ఈ పుస్తకాలను అధ్యయనం చేస్తారు.<br>* ఈ కాలంలోని కొన్ని ప్రసిద్ధ నాటకాలు:<br>– మౌర్య కాలంలో భాసుడు పదమూడు నాటకాల రచించాడు. అందులో 'స్వప్నవాసవదత్త' చాలా ప్రసిద్ధమైనది.<br>–కుశాణుల కాలం తరువాత అశ్వఘోషుడు 'సారిపుత్త ప్రకరణ' అనే నాటకాన్ని రచించాడు.<br>–గుప్తకాలంనాటి సాహిత్యంలో కాళిదాసు గొప్పకవి, నాటక కర్త. అతడు 'శకుంతల', 'మాల వికాగ్నిమిత్ర' మరియు 'విక్రమోర్వశీయ' అనే మూడు నాటకాలను రచించాడు.<br>– అదేకాలానికి చెందిన మరో ఇద్దరు నాటక కర్తలు అనగా శూద్రకుడు మరియు విశాఖ దత్తుడు. శూద్రకుడు 'మృచ్ఛకటికం' అను నాటకం, విశాఖదత్తుడు 'ముద్రారాక్షసం' అనునాటకం రచించారు. మృచ్ఛకటికం పది అంకములు గలిగిన సంస్కృత నాటకం. ఈ నాటకంపేరు నాటకంలోని ఒక సంఘటనకు సంబంధంకలిగి ఉన్నది. 'మృచ్ఛ కటికం' అనగా మట్టిబండి. ఈ బండి ఈ నాటకంలో ఒక పాత్రగా కనిపిస్తూ కథాంశ అభివృద్ధికి దోహదపడుతుంది.<br>–హర్షవర్ధనుడు 'రత్నావళి', 'ప్రియదర్శిక' మరియు 'నాగానంద' అను మూడు నాటకాలు స్వయంగా రచించాడని విశ్వసిస్తారు. | * భారతీయ సంగీత సంప్రదాయానికి మూలాలు సామవేదంలో ఉన్నాయి.<br>* ఆయుర్వేదం, ధనుర్వేదం, గాంధర్వ వేదం మరియు అర్థశాస్త్రాలను నాలుగు ఉపవేదాలుగా పరిగణిస్తారు. వీటిలో గాంధర్వవేదాన్ని భారతీయ సంగీతం,నృత్యం మరియు వాద్య పరికరాలకు మూలంగా భావిస్తారు.<br>'సంగీత రత్నాకరం' అనేది సంగీతంపై ఒక ప్రసిద్ధ గ్రంథం. దీనిని శారంగదేవ్ అనే సంగీత విద్వాంసుడు రచించాడు. | * వేద సాహిత్యం నుండి మొదలకొని భారతీయ సాహిత్యంలో నృత్యానికి సంబంధించిన సందర్భాలు కనిపిస్తాయి.<br>* భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వివిధ నృత్యరూపాలు స్వతంత్రంగా అభివృద్ధి చెందాయి.<br>* భారతీయ నృత్య కళలలో కథక్, కథాకళి, భరతనాట్యం, మణిపురి ఒడిస్సీ, కూచిపూడి మరియు మోహినీఅట్టం ఇలా మొత్తం ఏడు శాస్త్రీయ నృత్య సంప్రదాయాలు ఉన్నాయని విశ్వసిస్తారు.<br>* అదేవిధంగా ప్రాచీన భారతదేశంలో జానపద నృత్యాలు ప్రదర్శింపబడేవి. పండుగలు, ఉత్సవాలు వంటి సందర్భాలలో ఆనందాన్ని వ్యక్తపరచడానికి వాటిని ప్రదర్శించేవారు. జానపద నృత్యాలు సహజసిద్ధమైనవి |

## ■ కళలు మరియు కట్టడాలు

ప్రాచీన భారతదేశంలోని శిల్పకళ, చిత్రకళ ఈ కళల్లో కళాకారుల నిపుణత అదేవిధంగా వారి సృజనాత్మకత స్పష్టంగా కనిపిస్తాయి. అజంతా గుహల్లోని కుడ్య చిత్రాలు ప్రపంచ ప్రసిద్ధిగాంచినవి. ఆ చిత్రాల కొరకు వివిధ మొక్కలు, మట్టి, రాళ్లతో తయారు చేసిన సహజ రంగులను ఉపయోగించారు. చిత్రంలోని వ్యక్తుల ఆభరణాలు, దుస్తులు మరియు అలంకరణ చాలా సూక్ష్మమైన మరియు అందమైన వివరాలతో చూపబడ్డాయి. దీనినుండి ఆ కాలంలోని జీవనశైలి, నృత్య-వాద్యాల, మొక్కలు-పక్షుల చిత్రాలనుకూడా చిత్రించినట్లు కనిపిస్తుంది. వేరుళ్ గుహలలో హిందు, బౌద్ధ మరియు జైన గుహలను చూడవచ్చును. వేరుల్‌లోని కైలాస గుహ ప్రపంచంలోనే అద్భుతమైన దేవాలయాలలో ఒకటి. 'ముందు శిఖరం, తర్వాత పునాది' బహుశా దీనినుండే వాడుకలోకి వచ్చి ఉండవచ్చును. ఒక విశాలమైన శిలాఖండం నుంచి చెక్కబడిన ఈ గుహ కలశం నుండి ప్రారంభమై అడుగు భాగం వరకు చెక్కబడింది. దీని కారణంగా సందర్శకులను ఈ దేవాలయం ఆశ్చర్యచకితులను చేస్తుంది. ఈ దేవాలంలో అందమైన శిల్పాలు, ఎత్తైన స్తంభాలు, నంది మండపాలు వంటి అద్భుతమైన కళానైపుణ్యాన్ని చూడవచ్చును. అదేవిధంగా ఈ శిల్పాలలో వివిధ దేవీదేవతలు మరియు పౌరాణిక కథలలోని దృశ్యాలు చెక్కబడినవి.



వేరుల్ - కైలాస దేవాలయం

బౌద్ధ గుహలలోని స్తంభాలు, స్తూపాలు, చైత్యగృహాలు మరియు విహారాలు ఆ కాలంనాటి వాస్తుకళ యొక్క ప్రధాన అంశాలు. స్వతంత్రంగా నిర్మించిన భారతీయ వాస్తుకళ యొక్క మరొక విశిష్టత. అశోక చక్రవర్తి కాలంలో సాంచిలో ఒక స్తూపాన్ని నిర్మించారు. అశోకుని కాలంనాటి సాంచి స్తూపం శుంగుల కాలంలో మరింత విస్తరింపబడింది. శాతవాహనుల కాలం నాటి సాంచీ స్తూపం చుట్టూ నాలుగు అద్భుతమైన తోరణాలు (ద్వారాలు) నిర్మించబడినవి. వాటిపై సింహాలు, ఏనుగులు మొదలైన వాటి ఆకృతులతో బాటు గౌతమ బుద్ధుని చరిత్రలోని ఘట్టాలు కూడా



సాంచీ స్తూపం

చెక్కబడినవి. ఇతర ప్రాచీన స్తూపాలు పైకూడా ఇలాంటి ఆకృతులు కనిపిస్తాయి. కొన్ని స్తూపాల చుట్టూ బౌద్ధ సన్యాసులు మతపరమైన చర్చలు జరపడానికి లేక పూజలు చేయడానికి సభామందిరాలు నిర్మించబడి ఉన్నాయి. వాటిని చైత్యగృహాలు అని అంటారు. కార్లేలోని గుహలలో చైత్యగృహం ఈ వాస్తుకళకు ఉత్తమ ఉదాహరణ.

చైత్య గృహం దగ్గర బౌద్ధ సన్యాసులు నివసించుటకు గుహలు తొలచబడిఉండేవి. వాటిని విహారాల అని అంటారు. మహారాష్ట్రలోని భాజేలో విహారాల అన్నింటిలోకెల్ల పురాతనమైనవిగా పరిగణించబడుచున్నవి. నాశిక్, బేడ్సే, అజంతా మొదలగు ప్రాంతాలలోని విహారాలు కూడా ప్రఖ్యాతి పొందినవి. ఒడిశాలోని ఖండగిరి మరియు ఉదయగిరిలోని జైన గుహల కూడా ప్రసిద్ధి చెందినవి.



### మీకు తెలుసా?

ఢిల్లీలోని మెహరౌలిలో ఉన్న ఇనుప స్తంభం భారతదేశ ప్రాచీన లోహశాస్త్ర పరిజ్ఞానాభివృద్ధికి ఒక విశిష్టమైన ఉదాహరణ. ఈ స్తంభాన్ని గుప్త చక్రవర్తి రెండవ చంద్రగుప్తుని (విక్రమాదిత్యుడు) పరిపాలనా కాలంలో నిలపబడింది. ఈ స్తంభం గురించిన అత్యంత విశేషమైన విషయం ఏమిటంటే 1600 సంవత్సరాలకు పైగా నిలబడి ఉన్నప్పటికీ ఇది ఎక్కడా తుప్పుపట్ట లేదు. నేటి శాస్త్రవేత్తలు దీని రహస్యాన్ని ఛేదించలేక పోయారు.



ఇనుప స్తంభం

## 9.2 ప్రాచీన భారతదేశంలో వాణిజ్యం, వృత్తులు మరియు ఆర్థిక జీవనం

ఈ కాలంలో వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉండేది. ప్రజలకు ఆహారధాన్యాలు, వస్త్రాలు మరియు నిత్యావసరాలను తీర్చుట కొరకు వ్యవసాయం ప్రధానంగా ఉండేది. గంగా, యమునా, గోదావరి, కృష్ణా వంటి నదులు వ్యవసాయానికి అనుకూలంగా ఉండేవి. దేశీయ, అంతర్జాతీయ వాణిజ్యం సముద్ర మార్గం మరియు భూమార్గాల ద్వారా అభివృద్ధి చెందింది. ప్రాచీన భారతదేశంలో ఆహార ధాన్యాలతోపాటు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, లోహాలు, ఆభరణాలు, ఏనుగు దంతాల, విలువైన రత్నాల వంటి వస్తువుల వాణిజ్యం కూడా భారీస్థాలో జరిగేది. ముఖ్యంగా మహారాష్ట్రలోని శాతవాహన కాలంలో, రోమన్ సామ్రాజ్యంతో వాణిజ్య సంంధాలు ఉండేవి. సుగంధ ద్రవ్యాలు, పట్టువస్త్రాలు, పూసలు, ఆభరణాలవంటి వస్తువుల దిగుమతి, ఎగుమతులు భారీ స్థాయిలో జరిగేవి. కొత్త బాజారులు సృష్టించబడ్డాయి మరియు ద్రవ్యవ్యవస్థ రూపొందించబడింది. అదేవిధంగా సరైన పన్నుల వ్యవస్థను అమలు చేశారు. అందువల్ల రాజ్యం యొక్క ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా, స్థిరంగా నిలబడింది. వ్యవసాయంతో పాటు వస్త్ర పరిశ్రమ, ఇనుము, రాగి వంటి లోహ ఉత్పత్తుల వంటి పరిశ్రమల కూడా ఆర్థిక జీవనంలో ముఖ్యమైనవి. వాణిజ్య మార్గాలలో ఓడ రేవులు, బాజారులు మరియు నగరాలు అభివృద్ధి చెందుతూ ఉండేవి. ఈ అంశాల వల్ల ప్రాచీన భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండేది. దీని ప్రభావం సామాజిక, సాంస్కృతిక మరియు రాజకీయ జీవితంపై కూడా స్పష్టంగా కనిపించేది.



### మీకు తెలుసా?

శాతవాహన కాలంలో దక్షిణాన వాణిజ్యం మరియు పరిశ్రమలు వర్ధిల్లాయి. వ్యవసాయంలో సమృద్ధి, పెరుగుతున్న పరిశ్రమలు మరియు గృహ నిర్మాణాల వలన క్రీ.పూ. ఒకటవ శతాబ్దంలో శాతవాహన పాలనలో దక్షిణాన అనేక నగరాలు వెలిశాయి. ఉదాహరణకు, ప్రతిష్టాన,(పైఠన్) తగర్(తేర్), నాసిక్ (నాశిక్), కరహాటక్ (కర్హాడ్) మొదలగనవి. ఈ నగరాలకు ప్రాకారాలు ఉండేవి. అటువంటి ప్రాకారాలతో కూడిన నగరాలు చాలా ఉండేవి. ఆ నగరాలు తవ్వకాలలో లభించిన రోమన్ నాణేల ద్వారా ఆ కాలంలో అభివృద్ధి చెందిన వాణిజ్యాన్ని కూడా గుర్తించవచ్చు. సోపారా, కళ్యాణ్, భడోచ్ ఆ కాలంలోని ప్రధాన ఓడరేవులు. జున్నర్ మరియు నాశిక్ వంటి ప్రదేశాలలో లభించిన శిలాశాసనాలలో కులరిక్ (కుమ్మరి), తిలపిషక్(నూనె పనివాడు), కోలిక్ (నేత పనివాడు) వంటి వృత్తి నిపుణుల ప్రస్తావనలు కనిపిస్తాయి. ఈ వృత్తి నిపుణులు నగరంలో సంఘటితం అయినట్లు కనిపిస్తుంది.



### ఏం చేస్తావు?

మీరు ఆ కాలంలో వ్యాపారవేత్తగా ఉండి ఉంటే ఏ రకమైన వ్యాపారం చేయాడానికి ఇష్టపడేవారు? ఎందుకు?

## 9.3 ప్రాచీన భారతదేశంలో వైద్యం

భారతీయ వైద్య శాస్త్రం అథర్వణవేదంలో ఒక భాగమైన ఆయుర్వేదం నుండి ఉద్భవించింది. నలందా వంటి విశ్వవిద్యాలయంలో వైద్యశాస్త్రం ప్రధాన అధ్యయన విషయంగా ఉండేది. శారీరక శ్రమ, మానసిక శ్రమ, ఆందోళన, భయం మొదలైన వాటి వల్ల మనుషులు అనారోగ్యానికి గురవుతారు. ఈ వ్యాధులనుండి విముక్తి పొంది ఆరోగ్యకరమైన, దీర్ఘజీవితాన్ని ఎలా గడపాలో ఆయుర్వేదం బోధిస్తుంది. ఈ కాలంలో జీవక, సుశ్రుత, చరక వంటి ముఖ్యమైన వైద్యశాస్త్రజ్ఞులు శరీర నిర్మాణ శాస్త్రం, శస్త్రచికిత్స, ఔషధచికిత్స, వ్యాధినివారణ మరియు ఆహార నియమాల గురించి విలువైన గ్రంథాలను రచించారు.

- జీవకుడు ప్రాచీన భారతదేశానికి చెందిన ఒక ప్రసిద్ధ వైద్యుడు. బౌద్ధ గ్రంథాల ప్రకారం అతడు బుద్ధభగవానుని వైద్యుడని తెలుస్తుంది. అతడు తక్షశిలలో వైద్యశాస్త్రం అభ్యసించాడు. అతడు శస్త్రచికిత్స, ఔషధచికిత్స మరియు రోగనిర్ధారణ రంగాలలో ముఖ్యమైన కృషి చేశాడు.
- సుశ్రుతుడు 'సుశ్రుత సంహిత' అనే గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో వైద్య విద్య, వైద్యం, శస్త్ర చికిత్స, ఆరోగ్యశాస్త్రం మొదలైన వాటిపై శాస్త్రీయ వ్యాఖ్యానం చేశాడు.
- చరకుడు 'చరక సంహిత' అను గ్రంథంలో రోగనిరోధకశక్తి, ఔషధాల సరైన వాడకం, ఆహార విహార నియమాలు మరియు జీవనశైలి నియమాల గురించి వివరంగా పేర్కొన్నాడు. ఈ గ్రంథం అరబ్, టిబెట్, చైనా మొదలైన దేశాలలోకూడా ప్రసిద్ధి చెందింది.

### మీకు తెలుసా?

'శుశ్రుత సంహిత' గ్రంథలో సుశ్రుతుడు అనేక శస్త్రచికిత్సలు మరియు వానికోసం అవసరమైన ఎన్నో పరికరాలను చిత్రాలతో సమాచారం అందించాడు. పొట్టపై శస్త్రచికిత్స చేయుట, కృత్రిమ ముక్కు అమర్చుట, చర్మమును అమర్చుట మొదలగు శస్త్రచికిత్సలను కూడా సుశ్రుత సంహితలో చెప్పాడు. అలాగే మొత్తం 1120 రోగాల లక్షణాలతో కూడిన జాబితా ఇచ్చాడు. సుశ్రుతుడిని శస్త్రచికిత్సల 'పితామహుడు' గా పరిగణిస్తారు. ముక్కుయొక్క శస్త్రచికిత్సకొరకు అతడు కనుగొనిన పద్ధతి వినూత్నమైనది. ముక్కు విరగటం వల్ల వచ్చిన వైకల్యం పోగొట్టుటకు ముక్కు యొక్క శస్త్రచికిత్సలో సుశ్రుతుడు ప్రారంభంలో చెంప చర్మాన్ని ఉపయోగించాడు. సుశ్రుతుడు అభివృద్ధిపరచిన సాంతిక పరిజ్ఞానాన్ని తరువాత 18వ శతాబ్దంలో ఐరోపావాసులు అధ్యయనం చేశారు. ఈ శస్త్రచికిత్సలో ఉపయోగించబడే చర్మ భాగాన్ని 'ఇండియన్ ఫ్లాప్' అనే పేరుతో ఇప్పటికీ పిలుస్తున్నారు. ఇది సుశ్రుతుడి యొక్క గొప్పతనాన్ని నొక్కిచెబుతుంది.





సుశ్రుతుని యొక్క గ్రంథంలో ఇవ్వబడిన శల్యచికిత్స పరికరాలు.

## 9.4 మహారాష్ట్ర మిశ్రమ సంస్కృతి

భారతదేశంలోని సాంస్కృతిక వైవిధ్యానికి మహారాష్ట్ర ఒక ఉత్తమ ఉదాహరణ. ప్రాచీన కాలం నుండి శాతవాహన, వాకాటక రాజవంశాలు మహారాష్ట్రను పరిపాలించాయి. అందువలన ఇక్కడ మతం, కళలు, భాష, విద్య మరియు సంప్రదాయాల సంగమం అద్వితీయంగా జరిగింది. మహారాష్ట్ర ప్రాంతం ఆంగ్లంలో ప్రాచీన భారతదేశంలోని 'మెల్టింగ్ పాట్' గా గుర్తించబడింది. ఈ ప్రాంతం యొక్క భౌగోళిక స్థానం అనగా సహ్యాద్రి పర్వతశ్రేణులు, గోదావరి మరియు కృష్ణా నదుల పరివాహక ప్రాంతం మరియు అరేబియా సముద్ర తీరం వీటన్నిటి వలన ఈ ప్రాంతంలో వాణిజ్యం, బాహ్యసంబంధాలు మరియు వివిధ సంస్కృతుల వినిమయం సులభతరం అయింది. శాతవాహన కాలంలో రోమన్ సామ్రాజ్యంతో సుగంధ ద్రవ్యాలు, పట్టు వస్త్రాలు, లోహాలు, మరియు పూసల వాణిజ్యం జరిగింది.

అజంతా, వేరుల్ మరియు కన్హేరి గుహలలో బౌద్ధ మరియు జైన కళలు కనిపిస్తాయి. అయితే వాస్తుకళ, శిల్పకళ మరియు శిలాశాసనాల వలన చరిత్ర మరియు ఆ కాలంనాటి సమాజాన్ని అన్వేషించవచ్చును. ప్రాచీన కాలంనుండి మహారాష్ట్రలో హిందు, జైన, బౌద్ధ మతాల ప్రభావం కనిపిస్తుంది. భాష మరియు సాహిత్యంలో కూడా వైవిధ్యం కనిపిస్తుంది. మహారాష్ట్ర ప్రాచీన మరియు మధ్యయుగ సాహిత్యంలో మరాఠీ, ప్రాకృత, సంస్కృత భాషల సమ్మేళనం కనిపిస్తుంది. అలాగే కళలు, సంగీతం, నాటకం, శిల్పకళ మరియు వాస్తుకళలు కూడా అభివృద్ధి చెందాయి.

### మీకు తెలుసా?



విద్యార్థులారా, ఇవ్వబడిన చిత్రాలను జాగ్రత్తగా పరిశీలించండి.

ఈ చిత్రాలు దేనికి సంబంధించినవో మీకు తెలుసా?

ఈ శిల్పాలు వేల సంవత్సరాల క్రితం రాతి కొండలపై చెక్కబడినవి. సూర్యుడు, జంతువులు, నృత్యం చేస్తున్న ప్రజలు, వేటగాళ్ళు, వివిధ చిహ్నాలతో కూడిన చిత్రాలు ఉన్నాయి. వాటిని రాతిశిల్పాలు అని అంటారు. మహారాష్ట్రలోని కొంకణ ప్రాంతంలో ముఖ్యంగా రత్నగిరి, రాజాపూర్‌లో అనేక చోట్ల ఈ రహస్యమయమైన శిల్పాలు నేటికీ అస్తిత్వంలో ఉన్నాయి.

ఈ రాతిశిల్పాలు మహారాష్ట్ర యొక్క విశిష్టమైన, ప్రాచీన సాంస్కృతిక వారసత్వం.

## 9.5 ప్రాచీన భారతదేశంలో విద్యావిధానం.

గురుకుల పద్ధతిలో విద్యార్థులకు బోధన జరిగేది. విద్య గృహ విద్యతో ప్రారంభమయ్యేది. తరువాత విద్యార్థులకు ఆసక్తి మరియు సామర్థ్యాలకు అనుగుణంగా విద్య బోధించబడేది. ఆ తరువాత పెద్ద విశ్వవిద్యాలయాలైన నలందా, తక్షశిల, విక్రమశిల వంటి ప్రధాన విద్యాకేంద్రాలలో ప్రత్యేకవిషయాలు అభ్యసించటం జరిగేది. విద్యార్థులకు విజ్ఞానశాస్త్రం, గణితం, జ్యోతిష్యం, తత్వశాస్త్రం, భాష, సంగీతం, శిల్పకళ, అస్త్రవిద్య, వాస్తుకళ వంటి విషయాలలో లోతైన విద్యను అందించబడేది. గురుకుల వ్యవస్థలో విద్యార్థులకు ఆచారాలు, సంస్కారం, నైతిక విలువలు మరియు జీవనశైలి నియమాలు బోధింపబడేవి. ప్రాచీన భారతదేశంలో మహిళలకు కూడా విద్యాహక్కు ఉండేది. లోపముద్ర, గార్గి, మైత్రేయి వంటి మహిళా శిష్యుల ప్రస్తావన కొన్ని గ్రంథాలలో కనిపిస్తుంది.

### ■ తక్షశిల విశ్వవిద్యాలయం

తక్షశిల ప్రాచీన భారతదేశంలోని అత్యంత పురాతన మరియు ప్రతిష్ఠాత్మక విద్యాకేంద్రాలలో ఒకటి. ఇది ప్రస్తుత పాకిస్తాన్‌లోని రావల్పిండికి సమీపంలో ఉండేది. తక్షశిల విశ్వవిద్యాలయం రాజనీతి, అర్థశాస్త్రం, అస్త్రవిద్య, ఆయుర్వేదం, తత్వశాస్త్రం, గణితం, జ్యోతిష్యం, భాష మరియు మతం వంటి వివిధ విషయాలలో లోతైన విద్యను అందించేది. ఈ విశ్వవిద్యాలయానికి నలమూలల నుండి విద్యార్థులు వచ్చేవారు. మౌర్య సామ్రాజ్య స్థాపకుడైన చంద్రగుప్త మౌర్యుడు తక్షశిల విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించాడు. వ్యాకరణవేత్త పాణిని, వైద్యులైన చరకుడు, జీవకుడు కూడా ఈ విశ్వవిద్యాలయంలోని విద్యార్థులే.

### ■ నలందా విశ్వవిద్యాలయం

నలందా ప్రాచీన భారతదేశంలోని ఒక ముఖ్యమైన విశ్వవిద్యాలయం. దీని అవశేషాలు బీహార్ లోని రాజగీర్ సమీపంలో ఇప్పటికీ చూడవచ్చును. నలందా విశ్వవిద్యాలయం అవశేషాలు గల స్థలాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా ప్రకటించింది. నలందాను క్రీ.శ. 5వ శతాబ్దంలో గుప్త రాజవంశం కాలంలో స్థాపించబడింది. నలందా విశ్వవిద్యాలయంలో బౌద్ధ తత్వజ్ఞానం, వేదాలు, గణితం, జ్యోతిష్యం, సాహిత్యం, సంగీతం మరియు కళలు బోధించబడేది. అక్కడ 10000 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు వసతి ఉండేది. ఇక్కడకు వివిధ ప్రాంతాల నుండి అధ్యాపకులు వచ్చేవారు. నలందా విశ్వవిద్యాలయంలో ఒక భారీ గ్రంథాలయం ఉండేది. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు వివిధ శాస్త్రాలను అధ్యయనం చేసేవారు. నలందా విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందడానికి చాలా కఠినమైన ప్రవేశ పరీక్ష రాయవలసి వచ్చేది. అందులో ఉత్తీర్ణత సాధించడం కష్టంగా ఉండేది.

### ■ విక్రమ శిల విశ్వవిద్యాలయం

క్రీ.శ. 8వ శతాబ్దంలో విక్రమశిల విశ్వవిద్యాలయం స్థాపించబడింది. ఈ విశ్వవిద్యాలయం ప్రస్తుత బీహార్‌లోని భాగల్పూర్ సమీపంలో ఉంది. ఈ విశ్వవిద్యాలయంలో విద్వాంసుల ద్వారా ప్రవేశ పరీక్ష తీసుకోబడేది. అక్కడ ముఖ్యంగా బౌద్ధ తత్వజ్ఞానం, ధర్మశాస్త్రాలు, సాంకేతిక



నలందా విశ్వవిద్యాలయం

జ్ఞానం, ఆయుర్వేదం మరియు సాహిత్యం వంటి విషయాలు అధ్యయనం చేయబడేవి.

### ■ ఇతర ముఖ్యమైన విద్యా కేంద్రాలు

ప్రాచీన భారతదేశంలో నలందా, తక్షశిల మరియు విక్రమశిల ఈ విశ్వవిద్యాలయాలతో పాటు వారణాసి, వలభీ మరియు కౌశంబిలు కూడా ముఖ్యమైన విద్యాకేంద్రాలుగా ఉండేవి. అక్కడ కళలు, వాస్తుకళ మరియు సాహిత్యం వంటి విషయాలు లోతుగా అధ్యయనం చేయబడేవి. మహారాష్ట్రలో ప్రతిష్ఠాన్ అనగా నేటి పైఠన్ శాతవాహన కాలంలోని ముఖ్యమైన విద్యా కేంద్రం.

ఈ విద్యాకేంద్రాల వలన భారతీయ జ్ఞానం మరియు సంస్కృతి యొక్క వ్యాప్తి సుదూర ప్రాంతాలకు చేరుకుంది.

మీరు భారతదేశపు ప్రాచీన సాంస్కృతిక వారసత్వం ఎంత అద్భుతంగా ఉందో చూశారా! ప్రాచీన భారతదేశం

కళల, వాస్తుకళ, విద్యావ్యవస్థ, వైద్యశాస్త్రం, వాణిజ్యం వంటి అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది. నిజంగా ఇది వెల కట్టలేని సాంస్కృతిక సంపద!

ఇప్పుడు మీరు సాంస్కృతిక అంశాలకు సంబంధించిన చిత్రాలను కనుగొనండి లేదా అంతర్జాలం/పుస్తకాల నుండి పొందండి. ఆ చిత్రాల రంగుల చార్టులు, కుడ్యచిత్రాలు తయారు చేయండి. మీ తరగతి/పాఠశాలలో ఒక ప్రదర్శన ఏర్పాటు చేసి అందరికి భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని గురించి చెప్పండి.



**చేసి చూడండి.**

ప్రాచీన సాంస్కృతిక అంశాలకు సంబంధించిన చిత్రాలను కనుగొనండి. ఆ చిత్రాలతో రంగుల చార్టులను తయారుచేయండి. మీ పాఠశాలలో ఒక ప్రదర్శన ఏర్పాటు చేయండి.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) ఖాళీలలో సరైన పదాన్ని రాయండి.**

1. పతంజలి రాసిన .................. అనునది ప్రాచీన కాలంనాటి వ్యాకరణ గ్రంథం.
2. భరతముని '....................' అనే గ్రంథాన్ని రచించాడు.

**ఆ) ఒకే వాక్యంలో జవాబుల రాయండి.**

1. నైతిక విలువలపై ఆధారంగా విష్ణుశర్మ ఏ కథల సంకలనాన్ని రచించాడు?
2. గౌతమ బుద్ధుని జీవిత చరిత్రకు సంబంధించిన కథలను ఏమంటారు?
3. కాశ్మీర్ చరిత్రను వివరించే కవి కల్హణుడి కావ్య సంకలనం పేరు రాయండి.
4. శాతవాహన కాలంలోని ప్రధాన విద్యాకేంద్రం ఏది?

**ప్ర. 2 అ) జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1) శారంగదేవ్ | అ) శాకుంతలం |
| 2) భాసుడు | ఆ) సంగీత రత్నాకరం |
| 3) కాళిదాసు | క) ముద్రారాక్షసం |
| 4) విశాఖదత్తుడు | డ) స్వప్నవాసవదత్త |

**ఆ) పట్టికను పూర్తి చేయండి.**

| ప్రాచీన విశ్వవిద్యాలయం | ప్రస్తుత స్థానం |
|---|---|
| ........................... | పేషావర్ |
| నలందా | ........................... |
| ........................... | భాగల్పూర్ |

**ప్ర. 3 అ) టిప్పణులు రాయండి.**

1. నలందా విశ్వవిద్యాలయం
2. సుశ్రుత సంహిత

**ఆ) సంక్షిప్తంగా జవాబులు రాయండి.**

1. భారతదేశంలోని ఏడు శాస్త్రీయ నృత్య రూపాలు ప్రధానంగా కనిపించే రాష్ట్రాల పేర్లు రాయండి.
2. ఢిల్లీలోని మెహరౌలిలో ఉన్న ఇనుప స్తంభం గురించి సమాచారం రాయండి.

**ప్ర. 4 సవిస్తారంగా జవాబుల రాయండి.**

1. అశోక చక్రవర్తి సాంచీలోని స్తూప చిత్రాన్ని చూసి వర్ణించండి.
2. ప్రాచీన వైద్యశాస్త్రం మరియు ప్రస్తుత వైద్య శాస్త్రాల మధ్య భేదాలను రాయండి.
3. మహారాష్ట్ర మిశ్రమ సంస్కృతి గురించి క్లుప్తంగా రాయండి.

ప్ర.5 ప్రాచీన కాలంలోని విద్య మరియు ఆధునిక కాలంలోని విద్యలను పోల్చండి.

ప్ర.6 ప్రహేళికను పూర్తి చేయండి.

1)




నిలువు పదాలు

1) ఒక ప్రాచీన మహాకావ్యం

2) ఒక ప్రాచీన విశ్వవిద్యాలయం

అడ్డు పదాలు

3) ఒక ప్రాచీన విశ్వవిద్యాలయం

**ఉపక్రమం**

- మీ ప్రాంతంలోని ఆయుర్వేద వైద్యుడిని సందర్శించి అయుర్వేద చికిత్సా పద్ధతులను గురించిన సమాచారాన్ని రాయండి.
- అంతర్జాలం సహాయంతో కొండశిల్పాల చిత్రాలను కనుగొనండి.
- పంచతంత్రం మరియు జాతక కథలను సేకరించి చదవండి. అందులోని ఒక కథను నాటక రూపంలో పరిపాఠ్‌లో ప్రదర్శించండి.

***

# 10 ప్రాచీన భారతదేశం మరియు ప్రపంచం



10.1 పర్షియన్ సంస్కృతితో సంబంధాలు

10.2 గ్రీకు-రోమన్ సంస్కృతి యొక్క భారతదేశంపై పరిణామం

10.3 భారదేశం మరియు పొరుగు దేశాలు

## ఆలోచించండి.



ఇది భారతదేశంలో దొరికిన ఒక రోమన్ నాణెం. ఈ నాణెం భారతదేశంలోకి ఎలా వచ్చి యుండవచ్చును?





ఎడమవైపు చిత్రంలో ఇరాన్ సామ్రాజ్యం రాజధాని పర్సిపోలిస్‌లో స్తంభం కనిపిస్తుంది. కుడివైపు చిత్రంలో ఒక అశోక స్తంభం కనిపిస్తుంది. రెండింటి మధ్య ఏదైనా సారూప్యత కనిపిస్తుందా?



ఈ చిత్రం మీరు ఎనిమిదవ పాఠంలో చూసారు. గౌతమ బుద్ధుని ఈ విగ్రహం పై గ్రీకు కళ యొక్క ప్రభావం కనిపిస్తుంది. అలా ఎందుకు జరిగి యుండవచ్చు?





ఈ రెండు చిత్రాలలో ఒక చిత్రం శ్రీలంకలోనిది మరొక చిత్రం భారతదేశంలోనిది. ఈ రెండు చిత్రాల మధ్య మీకు ఏదైనా సారూప్యత కనిపిస్తుందా?




ఈ మానచిత్ర పటం భారతదేశం మరియు ఆసియాల మధ్య వాణిజ్య మార్గానికి సంబంధించినది. ఈ మార్గంలో ఏ వస్తువుల వాణిజ్యం జరిగి యుండవచ్చును?

ఈ చిత్రాలన్నిటి ద్వారా ప్రాచీన భారతదేశం బయటి దేశాలతో సంబంధాల కలిగి ఉండేదని మీ దృష్టికి వచ్చియుండవచ్చును. ఆ సంబంధాలతో సాంస్కృతిక వినిమయం జరుగుచుండేది. ప్రాచీనకాలంలో భారతదేశం అనేక దేశాలతో సాంస్కృతిక, మత మరియు వాణిజ్య సంబంధాలతో కలపబడిన ఒక ముఖ్యకేంద్రగా ఉండేది. హిమాలయాలకు బయట గల చైనా మరియు టిబెట్, దక్షిణంవైపు ఇరాన్(పర్షియా) మరియు మధ్య ఆసియాలోని ప్రాంతాలతో భారతదేశపు సంబంధాలు గరిష్ఠంగా ఉండేవి. ఈ దేశాలతో జరిగిన నిరంతర ఇచ్చిపుచ్చుకోవడాల నుంచి భారతదేశంలోని మతాలు వ్యాప్తి చెందాయి. వాణిజ్య మార్గాలు పెరిగాయి. భిన్న కళాశైలుల మిశ్రమం జరిగి అందు నుండి భారతదేశం యొక్క సమ్మిళిత సంస్కృతి ఏర్పడుతూ వచ్చింది.



**చేసి చూడండి.**

మీ కుటుంబంలోని సభ్యులు, మీ పొరుగువారు లేక చుట్టాలలో ఎవరైనా బయటి దేశాలను సందర్శించారా? వారితో ఒక చిన్న ముఖాముఖి తీసుకోండి. అక్కడి వారి అనుభవాలను తెలుసుకోండి. భారతదేశం మరియు ఆ దేశం యొక్క సారూప్యతలు ఏమేమి కనిపించాయో తప్పకుండా తెలుసుకోండి.

## 10.1. పర్షియన్ సంస్కృతితో సంబంధాలు

ప్రాచీన భారతదేశం మరియు పర్షియా యొక్క సంస్కృతి విస్తరించింది. వాణిజ్య మరియు రాజకీయ సంబంధాలు ఉండేవి. ప్రాచీన మరియు నాగరికత ప్రపంచంలోని అత్యంత అభివృద్ధి చెందిన వాటిలో ఒకటి. పర్షియన్ సామ్రాజ్యం రోమ్ వరకు విస్తరించి వుంది. పరిపాలన సువ్యవస్థితంగా ఉండేది. ప్రాచీన పర్షియా యొక్క శిల్పకళా సంప్రదాయం అభివృద్ధి చెందింది. పర్షియన్ శిల్పకళ భారతీయ శిల్పకళను కూడా ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది. భారత ఉపఖండంలోని వాయువ్య ప్రాంతం (గాంధార, సింధ్) పర్షియన్ సామ్రాజ్యంలో భాగంగా ఉండేది. పర్షియన్ సామ్రాజ్యాన్ని 'అకెమెనిడ్ సామ్రాజ్యం' అనిపిలిచేవారు. పర్షియన్ సామ్రాజ్యం ప్రావిన్సులుగా

విభజింపబడింది. ఈ విభజనకు అనుగుణంగా పన్నుల విధానం, గుఢాచార వ్యవస్థ మరియు అధికారుల శ్రేణిని రూపొందించారు. ఈ అంశాలు మౌర్య సామ్రాజ్యం యొక్క జీవన విధానాన్ని ప్రభావితం చేసినట్లు తెలుస్తోంది.

అశోక చక్రవర్తి శాసనాలలో కనిపించే లిపులలో రాసిన శాసనాలు కుడి నుండి ఎడమకు చెక్కబడినట్లు కనిపిస్తాయి.

భారతదేశం పర్షియాకు వస్త్రాలు, ముత్యాలు, ఏనుగులు, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి చేస్తుండేది. అయితే పర్షియా నుండి విలువైన లోహాలు దిగుమతి అయ్యేవి.

మౌర్య సామ్రాజ్యపు శిల్పకళ మరియు వాస్తుకళపై పర్షియా కళల మరియు వాస్తుకళ ప్రభావం కనిపిస్తుంది. ఆశోకస్తంభంపై సింహాలు, గుర్రాలు మరియు ఎద్దుల శిల్పాలు చెక్కబడి ఉన్నాయి. వాటిపై పర్షియన్ శైలి కనిపిస్తాయి.

## 10.2. భారతదేశంపై గ్రీకు-రోమన్ సంస్కృతి ప్రభావం



రాజు సికందర్

క్రీ.పూ. 326లో మాసిడోనియా రాజు సికందర్ (అలెగ్జాండర్) పర్షియాను జయించి భారతదేశంలోని వాయువ్య ప్రాంతంపై దండెత్తాడు. సికందర్ భారదేశ దండయాత్ర వలన భారత ఉపఖండంలోని ప్రజలకు గ్రీకు సంస్కృతి పరిచయమైంది. అతడు సింధు ప్రాంతంలోని అనేక చిన్న రాజ్యాలను తన అధికారం కిందికి తెచ్చుకున్నాడు. సికందర్ మరణానంతరం అతని సామ్రాజ్యం ముక్కలైంది. యవనుల లేక ఇండో-గ్రీకు రాజవంశం ఆవిర్భవించింది. అతని కాలంలో సాంస్కృతిక వినిమయం పెరిగింది.ఇది కళలు, శిల్పకళ, ద్రవ్యం మరియు పరిపాలనా వ్యవస్థలో గణనీయమైన మార్పులకు దారితీసింది. మౌర్య చక్రవర్తులు చంద్రగుప్తుడు, బిందుసారుడు మరియు అశోకుడు గ్రీకు రాజులతో రాజకీయ సంబంధాలను ఏర్పరచుకున్నారు. సెల్యూకస్ న్యాయవాదులైన మెగస్థనీస్ మరియు డిమాకస్‌లు చంద్రగుప్తుని ఆస్థానంలో ఉండేవారు. మెగస్థనీస్ రచించిన 'ఇండికా' గ్రంథం మౌర్య కాలంలోని సామాజిక నిర్మాణం, పరిపాలన, వ్యవసాయం, వాణిజ్యం మొదలైన వాటి గురించి వివరాలను అందిస్తుంది. గ్రీకు శిల్పకళ ప్రభావం వల్ల కుషానుల కాలంలో భారతదేశంలో ఒక కొత్త కళాశైలి ఆవిర్భవించింది. దీనిని 'గాంధార కళ' అని అంటారు. గాంధార కళా శైలి ప్రధానంగా గౌతమ బుద్ధుని విగ్రహాలను రూపొందించింది. ఈ విగ్రహాలు అఫ్ఘనిస్తాన్‌లోని గాంధార ప్రాంతంలో అధిక సంఖ్యలో లభించాయి. అందువలన ఈ శైలిని 'గాంధారశైలి' అని అంటారు. ఈ శైలిలోని విగ్రహాల ముఖవర్చస్సు గ్రీకు విగ్రహాల ముఖవర్చస్సును పోలి ఉంటుంది. బక్ట్రియాలోని గ్రీకు రాజుల నాణేలు ఈ కళకు ఉత్తమ ఉదాహరణల. ఆ నాణేలను ఇండో-గ్రీకు నాణేల అని అంటారు. ఆ నాణేలపై గ్రీకు ప్రభావం కనిపిస్తుంది.

**చెప్పుకోండి చూద్దాం!**

నేను చక్రవర్తిని కాను, సైనికుడిని కాను,
కానీ రాజసభలో నాకు ఒక స్థానం ఉంది.
నేను భారతదేశాన్ని విదేశీ కళ్ళతో చూశాను.
నేను చూసిన దాన్ని చెప్పడానికి 'ఇండికా' అనే
గ్రంథాన్ని రాశాను. నేనెవరు?

క్రీ.శ మొదటి, రెండవ శతాబ్దాలలో భారతదేశం రోమ్‌ల మధ్య వాణిజ్యం అభివృద్ధి చెందింది. ఈ వాణిజ్యంలో దక్షిణ భారతదేశంలోని ఓడరేవులు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో

జరిగిన తవ్వకాల్లో కొన్ని కంచు వస్తువులు లభించాయి. అవి రోమన్ల కాలంలో తయారైనవి. తమిళనాడులోని అరికమేడులో జరిపిన తవ్వకాల్లో కూడా రోమన్లు తయారు చేసిన అనేక వస్తువులు లభించాయి.

### మీకు తెలుసా?

మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలో శాతవాహనుల కాలంలో తేర్ ఒక ముఖ్యమైన వాణిజ్య కేంద్రం. ఇక్కడ జరిపిన తవ్వకాలలో రోమన్ నాణేలు, అంఫోరా పాత్రలు, గాజు పూసలు మరియు ఏనుగు దంతాలతో తయారు చేసిన సున్నితమైన శిల్పాలు లభించాయి. తేర్ యొక్క వస్త్రాలు, ముత్యాలు, ఆభరణాలు మరియు చేతివస్తువులు రోమన్ బజారులో చాలా ప్రాచుర్యం పొందాయి. వాటిలో 12 సెం.మీ. ఎత్తు ఉన్న ఏనుగు దంతంతో చెక్కిన ఒక స్త్రీ విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. క్రీ. శ. 79లో అగ్నిపర్వతం వల్ల నాశనమైన ఇటలీలోని పోంపే నగర తవ్వకాలలో కూడా ఇలాంటి ఏనుగు దంతపు స్త్రీ విగ్రహాలు కనుగొనబడ్డాయి. ఇది తేర్ ఒక వాణిజ్య కేంద్రంగా ఉండేదని మరియు రోమ్ నగరంతో వాణిజ్య సంబంధాలు కలిగి ఉండేవని రుజువు చేస్తుంది.

ఆ కాలంనాటి సాహిత్యంలో ఇటువంటి అనేక వాణిజ్య కేంద్రాల ప్రస్తావన ఉంది. ఈ వాణిజ్యంలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియా ఓడరేవు ముఖ్యమైనది. అరబ్ వ్యాపారులు భారతీయ వస్తువులను అలెగ్జాండ్రియాకు తీసుకువెళ్ళేవారు. అక్కడి నుండి వాటిని ఐరోపా దేశాలకు పంపేవారు. రోమన్ వ్యాపారులు దక్షిణ భారతదేశంలోని ఓడరేవుల నుండి నేరుగా భారతదేశానికి వచ్చి వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, విలువైన రత్నాలు మరియు ఔషధ మొక్కలను పెద్ద పరిమాణంలో కొనుగోలు చేసేవారు. భారతదేశంలోని సముద్రతీర ప్రాంతాలలో వేలాది రోమన్ నాణేలు ఇప్పటికీ లభిస్తున్నాయి. ఇది ఈ వాణిజ్యం యొక్క స్థాయిని మరియు సంపదను తెలియజేస్తుంది.

### మీకు తెలుసా?

ప్రాచీన కాలంలో, భారతదేశంనుండి ఎగుమతి అయ్యే నల్ల మిరియాలు ఐరోపాలో చాలా విలువైన సరుకుగా పరిగణించబడేది. రోమ్‌లో అవి ఎంత ఖరీదైనవంటే వాటిని 'నల్ల బంగారం' అని పిలిచేవారు. రోమన్ల ఆహారంలో సుగంధ ద్రవ్యాలు తక్కువగా ఉండేవి. రుచి మరియు ఆరోగ్యం రెండింటి పరంగా వారికి మిరియాలు చాలా ముఖ్యమైనవి. దక్షిణ భారతదేశంలోని ఓడరేవులనుండి మిరియాలు అధిక ప్రమాణంలో రోమన్ సామ్రాజ్యానికి ఎగుమతి చేయబడేవి. రోమన్ వ్యాపారులు భారతీయ వ్యాపారులకు బంగారు నాణేల ఇచ్చి మిరియాలు ఖరీదు చేసేవారు. రోమన్ రచయిత ప్లిని తన గ్రంథంలో "రోమ్‌లో భారతదేశం నుండి సుగంధ ద్రవ్యాలు తీసుకరావడానికి ప్రతి సంవత్సరం భారీ మొత్తంలో బంగారం రోమ్ నుండి బయటకు వెళ్ళేది.



బోరోబుదూర్ స్తూపం

## 10.3. భారతదేశం మరియు పొరుగు దేశాల

ప్రాచీన భారతదేశానికి దాని పొరుగు దేశాలతో ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలతో చాలా సన్నిహిత మరియు ప్రభావవంతమైన సంబంధాల ఉండేవి. సముద్ర వాణిజ్యం, బౌద్ధ, హిందూ మతాల వ్యాప్తి, భాషలు మరియు కళల వినిమయం ద్వారా భారతదేశ ప్రభావం శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్, కంబోడియా, వియత్నాం, ఇండోనేషియా మరియు మలేషియా దేశాలకు విస్తరించింది. భారతీయ వ్యాపారులు సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, విలవైన రత్నాలు మరియు లోహాలను తీసుకుని ఆ దేశాలకు సముద్రమార్గం ద్వారా వెళ్ళారు. వారిలో కొందరు అక్కడే స్థిరపడ్డారు అందులో కొంతమంది ఆ ప్రాంతంలో రాజ్యాలను స్థాపించారు. బౌద్ధ సన్యాసులు బౌద్ధ తత్వాన్ని ప్రచారం చేశారు. ఆ దేశాల నుండి ప్రజల విద్య కోసం వచ్చి ఇక్కడి సంస్కృతిని పరిచయం చేసుకొన్నారు. ఆగ్నేయ ఆసియాలోని దేవాలయాలు, నృత్యకళ, కళలు, వాస్తుకళ మరియు రాజకీయ సంప్రదాయం వంటి వాటిలో భారతీయ సంస్కృతి యొక్క ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. అంకోర్‌వట్ వంటి అద్భుత దేవాలయం, బోరోబుదూర్ స్థూపం, రామాయణ మహాభారత కావ్యం నుండి ప్రేరణ పొందిన శిల్పకళకు ముఖ్యమైన ఉదాహరణలు. ప్రాచీన భారతదేశం మరియు ఆగ్నేయ ఆసియాల మధ్య సంబంధాల కేవలం వాణిజ్యానికే పరిమితం కాలేదు. అవి సాంస్కృతిక, ఆధ్యాత్మిక వినిమయానికి ప్రతీకగా నిలిచాయి.



సిగిరియా గుహలలోని కుడ్య చిత్రం

### ■ శ్రీలంక

బౌద్ధ మత ప్రచారం చేయడానికి అశోక చక్రవర్తి తన కుమారుడు మహేంద్ర వరియు కుమార్తె సంఘమిత్రలను శ్రీలంకకు పంపాడు. వారిద్దరి పేర్లు 'మహావంశం' అనే శ్రీలంకలోని బౌద్ధ గ్రంథంలో పేర్కొనబడ్డాయి. సంఘమిత్ర తనతోబాటు బోధివృక్షపు కొమ్మను తీసుకువెళ్ళింది. శ్రీలంకలోని అనురాధపూర్‌లో ఉన్న బోధివృక్షం ఈ కొమ్మనుండే పెరిగిందని అక్కడి సంప్రదాయం ప్రకారం పరిగణించబడుతుంది.

శ్రీలంకలోని ముత్యాలు మరియు ఇతర విలువైన వస్తువులకు భారతదేశంలో గొప్ప గిరాకి ఉండేది. అక్కడి సిగిరియా అనే చోట క్రీ.శ. ఐదవ శతాబ్దంలో కశ్యప అనే రాజు గుహలను తొలిపించాడు. ఆ గుహలలోని కుడ్యచిత్రాల శైలి అజంతా చిత్రశైలిని పోలి ఉన్నాయి. పాలిభాషలో రాయబడిన శ్రీలంకలోని 'మహావంశం' మరియు 'దీపవంశం' అనే గ్రంథాలు భారతదేశం మరియు శ్రీలంకల మధ్య పరస్పర సంబంధాల గురించి వివరిస్తాయి.

### ■ చైనా

ప్రాచీన కాలం నుండి భారతదేశం మరియు చైనాల మధ్య వాణిజ్య మరియు సాంస్కృతిక సంబంధాలు స్థాపించబడియుండెను. చక్రవర్తి హర్షవర్ధనుడు చైనా ఆస్థానానికి రాయబారిని పంపించాడు. చైనాలో తాయారైన పట్టు వస్త్రాలను భారతదేశంలో 'చీనాంబరాలు' అనే పేరుతో పిలిచేవారు. చీనాంబరాలకు భారతదేశంలో చాలా గిరాక్ ఉండేది. ప్రాచీన భారతదేశంలో వ్యాపారులు చీనాంబరాలను పాశ్చాత్య దేశాలకు పంపేవారు. ఈ వ్యాపారం భూమార్గం ద్వారా జరిగేది. భారతదేశం, అఫ్ఘనిస్తాన్ మరియు మధ్య ఆసియా గుండా వెళ్ళే మార్గాన్ని

'పట్టు మార్గం' అని అంటారు. భారతదేశంలో కొన్ని ప్రాచీన ప్రదేశాలు ఈ పట్టు మార్గంతో అనుసంధానించబడి ఉన్నాయి. మహారాష్ట్రలోని ముంబయి సమీపంలో ఉన్న పాల్ఘర్ జిల్లాలోని నాలాసోపారా అందులో ఒకటి. భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసులు ఫాహియాన్ మరియు యువాన్‌శ్వాంగ్‌లు కూడా పట్టు మార్గం గుండానే వచ్చారు. యువాన్‌శ్వాంగ్‌ను హ్యూయెన్‌త్సాంగ్ అని కూడా అంటారు.

క్రీ.శ. మొదటి శతాబ్దంలోని చైనా చక్రవర్తి 'మింగ్' ఆహ్వానం మేరకు బౌద్ధ సన్యాసులైన ధర్మరక్షకుడు మరియు కశ్యప మాతంగ్ చైనాకు వెళ్ళారు. వారు అనేక భారతీయ బౌద్ధ గ్రంథాలను చైనా భాషలోకి అనువదించారు. తరువాత చైనాలో బౌద్ధ మత వ్యాప్తి ఊపు అందుకుంది. బౌద్ధ మతం జపాన్, కొరియా, వియత్నాం వంటి దేశాలకు కూడా చేరుకుంది..



### మీకు తెలుసా?

క్రీ.శ. ఏడవ శతాబ్దంలో చైనా విద్వాంసుడైన భిక్షువు యువాన్ శ్వాంగ్ భారతదేశానికి బౌద్ధ మత శిక్షణ తీసుకోవడానికి వచ్చాడు. నలందా విశ్వవిద్యాలయంలో అతడు అనేక సంవత్సరాలు జ్ఞాన సాధన చేశాడు. అక్కడి విద్వాంసులైన భిక్షువులు అతనికి బౌద్ధ తత్వజ్ఞానం, వ్యాకరణం, వైద్యశాస్త్రం, ధ్యానవిద్య వంటి అనేక విషయాలపై ఉన్న విలువైన గ్రంథాలు ఇచ్చారు. భారతదేశం నుండి తిరిగి వెళ్తున్నప్పుడు తన వెంట తీసుకువెళ్ళుటకు 600 కంటే ఎక్కువ వ్రాతప్రతులను, గ్రంథాలను సేకరించాడు. ఈ గ్రంథాలు చైనాకు తీసుకువెళ్ళి అక్కడి ప్రజలకు బౌద్ధ మత సమాచారం అందిచాలనేది అతని దృఢమైన నిశ్చయం. యువాన్‌శ్వాంగ్ భారతదేశం నుండి మధ్య ఆసియా వెళ్ళే ఎడారి మార్గాన్ని ఎంచుకున్నాడు. దినమంతా ప్రచండమైన ఎండలో నడవటం మరియు రాత్రి గజగజవణికించే చలి అటువంటి కఠిన పరిస్థితులు ఉండేవి. ఎడారి అతని ధైర్యానికి పరీక్ష పెడుతుండేది. అయినప్పటికీ అతడు ఆగిపోలేదు. ఎందుకంటే అతని వద్ద ఉన్న గ్రంథాలు జ్ఞాన భాండాగారం. ఒకరోజు తాక్లమకాన్ ఎడారినుండి వెళుతుండగా అకస్మాత్తుగా ఆకాశం నల్లగా మారిపోయింది. క్షణాల్లో అతని చుట్టూ ఒక పెద్ద ఇసుక తుఫాను చెలరేగింది. అతను తన ఒంటిపై నియంత్రణ కోల్పోవడం జరిగింది మరియు గ్రంథాలు పాడైపోతాయేమోనని భయపడసాగాడు. యువాన్‌శ్వాంగ్ తన ప్రాణాల కోసం పోరాడుతూ ఆ తుఫాను నుండి గ్రంథాలను కాపాడాడు. మెల్లమెల్లగా తుఫాను శాంతించసాగింది. ఆకాశంలో మళ్ళీ వెలుతురు కనిపించసాగింది. అలసిపోయి, దుమ్ముతో నిండిన యువాన్ శ్వాంగ్ లేచి అన్నిటికంటే ముందుగా గ్రంథాల సంచిని తెరిచాడు. అదృష్టవశాత్తు గ్రంథాలన్ని సురక్షితంగా ఉన్నాయి.



నెలల తరబడి ప్రయాణం తర్వాత అతడు చివరకు చైనా చేరుకున్నాడు. అక్కడ అతనికి ఘన స్వాగతం లభించింది. కొందరు అక్కడి విద్వాంసులు అతడు తెచ్చిన గ్రంథాలను అధ్యయనం చేసి అనువదించసాగారు. అందువల్ల తూర్పు ఆసియాలో బౌద్ధ మతం యొక్క సమాచారం భారీగా వ్యాపించింది. చైనా చక్రవర్తి కూడా అతన్ని స్వాగతించాడు. అతడు సంగ్రహించిన గ్రంథాలను అనువదించడానికి ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. యువాన్ శ్వాంగ్ తరువాత కొన్ని సంవత్సరాలలో 75 కు పైగా బౌద్ధ గ్రంథాలను చైనా భాషలోకి అనువదించాడు



అంకోర్‌వట్‌లోని దేవాలయం

## ఆగ్నేయ ఆసియా

కంబోడియా దేశంలో 'ఫునాన్' అనే ప్రాచీన రాజ్యం క్రీ.శ. మొదటి శతాబ్దంలో స్థాపించబడింది. చైనా సంప్రదాయం ఆధారంగా కౌండిన్య అనే ఒక భారతీయుడు దీనిని స్థాపించాడని తెలుస్తుంది. ఫునాన్ ప్రజలకు సంస్కృతభాషా పరిజ్ఞానం ఉండేది. ఆ కాలానికి చెందిన ఒక శిలాశాసనం అందుబాటులో ఉంది. అది సంస్కృతంలో ఉంది.



### మీకు తెలుసా?

చైనా యాత్రికులు వ్రాతప్రతుల ప్రకారం ఇండోనేషియాలోని 'శ్రీ విజయ' సామ్రాజ్యం బౌద్ధ గ్రంథాల అధ్యయనానికి మరియు సంస్కృతం నేర్చుకోవడానికి ఒక ముఖ్యమైన ప్రదేశం. ఈ విషయానికి సంబంధించిన పేర్కొనదగిన వ్రాతప్రతి ఉంది. అది ఏమిటంటే క్రీ.శ. 671లో ఇత్సింగ్ అను చైనా బౌద్ధ యాత్రికుడు చైనా నుండి తిరిగి వస్తున్న ఒక ఇరానియన్ వ్యాపార నౌకలో ఇండోనేషియాకు చేరుకున్నాడు. ఆ సమయంలో శ్రీవిజయుని రాజ్యంలో అతడు ఆరు మాసాలు సంస్కృత భాషను నేర్చుకోవడానికి ఉన్నాడు. ఆ తరువాత అతడు సముద్ర మార్గం ద్వారా భారతదేశంలోకి ప్రవేశించాడు. శ్రీవిజయుని రాజ్యంలో ఒకటి రెండు సంవత్సరాలు సంస్కృతం నేర్చుకోవడం కోసం ఉండి తరువాత భారతదేశంలోకి వెళ్ళాలని ఇత్సింగ్ అతని వ్రాతల ద్వారా చైనా భిక్షువులకు సలహా ఇచ్చాడు. అతని వ్రాతల ప్రకారం ఆకాలంలో శ్రీవిజయుని రాజ్యంలోని విహారాలలో వెయ్యి మంది భిక్షువులు నివసించేవారు. దీనికి అనుగుణంగా చైనా నుండి భారతదేశానికి వచ్చే బౌద్ధ భిక్షువుల సంస్కృతం నేర్చుకోవడానికి కొన్ని నెలలపాటు ఇండోనేషియాలో ఉండి ఆ తరువాతే భారతదేశానికి వచ్చేవారు. ప్రాచీన కాలం నుండి భారతీయ సంస్కృతి మరియు సంస్కృత భాష ప్రభావం ఇండోనేషియాలో ఎంత భారీగా పడిందో తెలియవస్తుంది.

ఆగ్నేయ ఆసియాలోని ఇతర దేశాలలో కూడా భారతదేశం నుండి వలస వెళ్ళిన వారిలో కొందరు రాజ్యాలను స్థాపించారు. అందులో కొన్ని రాజ్యాలు సామ్రాజ్యాలుగా మారాయి. ఈ రాజ్యాల కారణంగా ఆగ్నేయ ఆసియాలో భారతీయ సంస్కృతి వ్యాప్తి చెందుతూనే ఉంది. ఆగ్నేయ ఆసియాలోని కళలు మరియు సాంస్కృతిక జీవనాలపై భారతీయ సంస్కృతి యొక్క ముద్ర పడినట్లు కనిపిస్తుంది. నేటికీ ఇండోనేషియాలో రామాయణ, మహాభారత కథల ఆధారంగా రూపొందించిన నృత్యాలు, నాటకాలు ప్రాచుర్యం పొందాయి. ఆగ్నేయ ఆసియాలోని రాజ్యాలలో

భారతీయ సంస్కృతి యొక్క ప్రభావం క్రమక్రమంగా పెరుగుతూపోయింది. ప్రాచీన కాలంలో బౌద్ధ మతం మయన్మార్, థాయిలాండ్, ఇండోనేషియా మొదలైన దేశాలకు చేరుకుంది. తరువాతి కాలంలో శివుని మరియు విష్ణువు దేవాలయాలు కూడా నిర్మించబడ్డాయి.



**కనుక్కోండి చూద్దాం**

కంబోడియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్ మరియు మయన్మార్ వంటి దేశాలలో భారతీయ సాంస్కృతిక ప్రభావాలున్న కొన్ని కట్టడాలకు యునెస్కో తరపున ప్రపంచ వారసత్వదర్జా లభించింది. వాటి సమాచారాన్ని తెలుసుకొని వాటి జాబితాను తయారు చేయండి.

ఈ పాఠంలో ప్రాచీన భారతదేశానికి మరియు ప్రపంచానికి మధ్య ఉన్న పరస్పర సంబంధాన్ని మనం అర్థం చేసుకున్నాము. ఈ క్రమంలో ప్రాచీన చరిత్రను అధ్యయనం చేయడం వివిధ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను ఎలా బలపరుస్తుందో కూడా మనం తెలుసుకున్నాం.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 అ) సరైన పర్యాయం ఎదురుగా ☑ గుర్తు పెట్టండి.**

1. గాంధార శైలిలో ఉన్న ఏ విగ్రహాలు అధిక సంఖ్యలో లభించాయి?
   - అ) శివుడు ☐
   - బ) విష్ణువు ☐
   - క) గౌతమబుద్ధుడు ☐
2. చైనా విద్వాంసుడైన భిక్షువు యువాన్‌శ్వాంగ్ భారతదేశంలోని ఏ విశ్వవిద్యాలయంలో చాలా సంవత్సరాలు జ్ఞానసాధన చేశాడు?
   - అ) తక్షశిల ☐
   - బ) విక్రమశిల ☐
   - క) నలందా ☐
3. రామాయణం మరియు మహాభారత కథల ఆధారంగా రూపొందించిన నృత్య నాటకాలు ఏ దేశంలో ప్రసిద్ధి చెందాయి?
   - అ) ఇండోనేషియా ☐
   - బ) థాయ్‌లాండ్ ☐
   - క) కంబోడియా ☐
4. 'పట్టుమార్గం' కింది దేశాలలో దేని గుండా వెళుతుంది?
   - అ) భారతదేశం–శ్రీలంక–కంబోడియా ☐
   - బ) భారతదేశం–అఫ్ఘనిస్తాన్–మధ్య ఆసియా ☐
   - క) భారతదేశం–ఇండోనేషియా–చైనా ☐

**ప్ర. 2 అ) కింది ప్రశ్నలకు సంక్షిప్త సమాధానాలు రాయండి.**

1. మౌర్య సామ్రాజ్యం యొక్క శిల్పకళ మరియు వాస్తుకళలపై పర్షియన్ కళ ప్రభావం ఎలా కనిపిస్తుంది?
2. భారతీయ సంస్కృతి భారతదేశం బయట విస్తృతంగా ఎలా వ్యాపించిందో ఉదాహరణలతో రాయండి.
3. భారతదేశానికి ఆగ్నేయ ఆసియా దేశాలతో చాలా సన్నిహితమైన ప్రభావవంతమైన సంబంధాల ఉండేవి. దీనికి ఆధారాలు రాయండి.

**బ) టిప్పణుల రాయండి.**

1. పట్టు మార్గం
2. ఇతర దేశాలపై ప్రాచీన భారతీయ సంస్కృతి యొక్క ప్రభావం
3. గాంధార శిల్పం

ప్ర. 3 సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




## కృత్యం

- ప్రపంచ పటంలో భారతీయ సంస్కృతి ప్రభావం చేరిన ప్రదేశాలను చూపండి. ఉదాహరణకు శ్రీలంక, ఇండోనేషియా, కంబోడియా.
- అంతర్జాలం ఉపయోగించి శ్రీలంకలోని అనురాధపురంలో ఉన్న బోధివృక్షం చిత్రాన్ని సేకరించండి. సమాచారాన్ని రాయండి.

## ఉపక్రమం

- భారతదేశం మరియు ఇతర దేశాల మధ్య వినిమయం అయ్యే వస్తువుల రకాలను చూపే పట్టికను తయారు చేయండి.

ఉదాహరణకు,

| దేశం | భారతదేశం నుండి ఏమి తీసుకెళ్ళబడినవి | భారతదేశంపై ఏమి ప్రభావం పడింది. |
|---|---|---|
| రోమ్ | నల్ల మిరియాలు | వాణిజ్యం వలన బంగారం భారతదేశానికి వచ్చింది. |
| ........ ........ | ............. ............. | ..................... ..................... |

- యువాన్‌త్సాంగ్ అనేక భారతీయ గ్రంథాలను మాతృదేశానికి తీసుకెళ్లి ఎందుకు అనువాదం చేశాడో తరగతిలో చర్చించండి.



శిల్ప ఫలకం: గాంధార శైలి

***

# పౌర శాస్త్రము

| క్ర. సం. | పాఠ్యప్రణాళిక సామర్థ్యాలు | అధ్యయన ఫలితాలు | పుట సంఖ్య |
|---|---|---|---|
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-5 కుటుంబంలో ప్రబలంగా ఉన్న అంశాలు మొదలుకొని సమాజ/ ప్రాంతీయ/జాతీయ స్థాయి వరకు సమాజంలో ఉండే వివిధ రకాల అసమానతలను ముందుగా అర్థం చేసుకొని ఆ సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రావటం. | | | |
| 1 | **మన సామాజిక జీవనం**<br>C-5.2: సామాజిక సాంస్కృతిక, ఆర్థిక మరియు రాజకీయ సంస్థలు చేసిన ప్రయత్నాలను గుర్తించును, స్పష్టం చేయును మరియు దాని ఆధారంగా సామాజిక న్యాయాన్ని నిర్ధారించడానికి వ్యక్తులు ఏమి చేయగలరో అధ్యయనం చేయును. | 1. సమాజం అనే భావనను వివరించును.<br>2. కుటుంబ ప్రాముఖ్యతను తెలుపును.<br>అ) సంబంధాల ప్రాముఖ్యతను తెలుపును.<br>సమానత్వం, సమ్మిళితత్వం మరియు<br>బ) సామాజిక ఆచారాలనువి వరించును. | 87,93<br>88, 93<br>88<br>90,91 |
| | | 3. మానవ జీవనంలోని సామాజిక సంస్థల సేవలను వివరించును.<br>4. సామాజిక సంస్థల పనులను తెలుపును.<br>5. పాఠశాల ఒక సామాజిక సంస్థ అని తెలుపును. | 89, 93<br>89<br>89 |
| | | 6. సామాజిక వైవిధ్యం గురించిన సమాచారాన్ని తెలియజేయును.<br>అ) మత వైవిధ్యం గురించి సమా చారాన్ని తెలియజేయును.<br>బ) భాషా వైవిధ్యం గురించిన సమాచారాన్ని తెలియజేయును. | 90, 92, 93<br>90, 92<br>90, 92, 93 |
| | | 7. సాంస్కృతిక వివిధతను తెలియజేయును. | 91, 92 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG- 8 భారత రాజ్యాంగం యొక్క అభివృద్ధి ప్రక్రియను అర్థం చేసుకోవడం మరియు భారతదేశ సమాజంలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం | | | |
| 2 | **భారత రాజ్యాంగం (సంవిధానం)**<br>C-8.1 గత కొన్ని దశాబ్దాలుగా ఏ దేశానికైనా ముఖ్యంగా భారతదేశానికి రాజ్యాంగం ఎందుకు అవసరమైనదో మరియు రాజ్యాంగం యొక్క లోతైన లక్ష్యాలు ఏమిటో తెలుసుకొనుట. | 1. రాజ్యాంగం యొక్క అర్థాన్ని తెలుపును.<br>2. రాజ్యాంగ రకాలను తెలుపును.<br>3. భారత రాజ్యాంగం యొక్క అవసరాన్ని మరియు ప్రాముఖ్యతను స్పష్టం చేయును. | 95, 99<br>95<br>95, 99 |
| | | 1. భారత రాజ్యాంగ నిర్మాణ నేపథ్యం గురించి వివరించును. | 95,96, 99 |
| | | 1. రాజ్యాంగ సభ గురించి సమా చారాన్ని తెలియజేయును.<br>2. ముసాయిదా సమితి గురించి వివారులు తెలుపును. | 96,97,98, 99<br>97,98, 99 |
| 3 | C-8.1 భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రి యను స్పష్టం చేయును. అందులో పొందుపరచబడిన భారత జాతీయ ఉద్యమ ఆదర్శాలు, భారతీయ వారసత్వం, పరంపర నుండి వచ్చిన సభ్యతను అర్థం చేసుకొనును. | 1. భారత రాజ్యాంగ పీఠిక ప్రాముఖ్యత స్పష్టంగా తెలుపును.<br>అ) భారత రాజ్యాంగ ఉద్దేశ్యాలను తెలుపును.<br>2. భారత రాజ్యాంగ విశిష్టతలను తెలుపును. | 100, 102<br>101,102, 103<br>101, 103 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-8 భారత రాజ్యాంగం యొక్క అభివృద్ధి ప్రక్రియను అర్థం చేసుకోవడం మరియు భారతదేశ సమాజంలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం. | | | |
| 4 | గ్రామీణ స్థానిక పరిపాలన సంస్థలు C-8.3 స్థానిక స్వపరిపాలనా సంస్థల మూడు అంచెల పనులను వివరిస్తుంది మరియు క్షేత్ర స్థాయి లో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో వాటి ప్రాముఖ్యను ప్రశంసించి ప్రోత్సహిస్తుంది. | 1. స్థానిక స్వపరిపాలన సంస్థల మూడు అంచెల నిర్మాణాన్ని తెలుపును.<br>1. గ్రామ పంచాయతీ సమాచారాన్ని తెలుపును.<br>అ) గ్రామ పంచాయతీ స్వరూపాన్ని తెలుపును.<br>బ) గ్రామ పంచాయతీ పనులను తెలుపును.<br>క) గ్రామ పంచాయతీ పరిపాలన గురించిన వివరాలను తెలుపును.<br>డ) గ్రామ సభ గురించిన సమాచారాన్ని తెలుపును. | 104, 111<br>104,105<br>104,105, 111<br>105, 111<br>106, 110, 111<br>106,107 |

| | | | |
|---|---|---|---|
| | | 1. పంచాయతీ సమితి నిర్మాణాన్ని స్పష్టం చేయును.<br>2. పంచాయతీ సమితి పనులను స్పష్టం చేయును.<br>3. పంచాయతీ సమితి పరిపాలన గురించి సమాచారాన్ని తెలుపును. | 108<br>108<br>108, 110, 111 |
| | | 1. జిల్లా పరిషత్ నిర్మాణాన్ని స్పష్టం చేయును.<br>అ) జిల్లా పరిషత్ పనులను తెలుపును.<br>బ) జిల్లా పరిషత్ పరిపాలన గురించి వివరించును. | 109<br>109<br>109, 110, 111 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-8 భారత రాజ్యాంగం యొక్క అభివృద్ధి ప్రక్రియను అర్థం చేసుకోవడం మరియు భారతదేశ సమాజంలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం. | | | |
| 5 | పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థలు CG-8.3 స్థానిక స్వపరిపాలన సంస్థల మూడంచెల పనుల గురించి స్పష్టం చేయును మరియు క్షేత్ర స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో వాటి ప్రాముఖ్యతను ప్రశంసించును మరియు ప్రోత్సహించును. | 1. నగర పంచాయతీ నిర్మాణాన్ని తెలుపును<br>2. నగర పంచాయతీ యొక్క ఆరోగ్య విద్యా సంబంధిత పనులను తెలుపును. | 112, 119, 120<br>113 |
| | | 1. నగర పరిషత్ (పురపాలక సంఘం) నిర్మాణాన్ని తెలుపును.<br>అ) నగరాధ్యక్షుని (మేయర్) ఎన్నిక ప్రక్రియను తెలుపును.<br>2. నగర పరిషత్ పనులను తెలు<br>అ) నగర పరిషత్ యొక్క అవస రమైన పనులను తెలుపును.<br>బ) నగరపరిషత్ యొక్క ఐచ్ఛిక పనుల గురించి తెలుపును.<br>3. నగర పరిషత్ ఆదాయ వనరుల గురించి తెలుపును. | 112, 113,114, 119<br>114<br>113, 114, 119<br>113, 114<br>114<br>115 |
| | | 1. మహానగరపాలిక (నగరపాలిక సంస్థ) నిర్మాణాన్ని తెలుపును.<br>అ) మహానగరపాలిక పనులను తెలుపును.<br>బ) మహానగరపాలిక వివిధ విషయ సమితుల గురించి తెలుపును.<br>క) మహానగరపాలిక పరిపాలన వ్యవస్థ గురించి తెలుపును.<br>డ) మహానగరపాలిక ఆదాయ వనరులను తెలుపును. | 115, 116, 119<br>116, 119, 120<br>116, 117<br>116, 120<br>117 |
| | | 1. కంటోన్మెంట్ బోర్డు (కటక్ మండలి) యొక్క అర్థం తెలుపును.<br>అ) కంటోన్మెంట్ బోర్డు నిర్మాణం గురించి తెలుపును.<br>బ) కంటోన్మెంట్ బోర్డు విశిష్టతలను తెలుపును.<br>క) కంటోన్మెంట్ బోర్డు పనులను తెలుపును. | 117<br>118<br>118<br>118,119 |
| పాఠ్యప్రణాళిక ధ్యేయాలు: CG-8 భారత రాజ్యాంగం యొక్క అభివృద్ధి ప్రక్రియను అర్థం చేసుకోవ డం మరియు భారతదేశ సమాజంలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించడంలో రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం. | | | |
| 6 | **జిల్లా పరిపాలన**<br>CG-8.3 స్థానిక స్వపరిపాలన సంస్థల మూడంచెల పనుల గురించి స్పష్టం చేయును మరియు క్షేత్ర స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో వాటి ప్రాముఖ్యత ను ప్రశంసించును మరియు ప్రోత్సహించును. | 1. జిల్లా పరిపాలనలోని వివిధ శాఖల పేర్లను తెలుపును. | 121 |
| | | 2. జిల్లా రెవెన్యూ పరిపాలన నిర్మాణాన్ని స్పష్టం చేయును.<br>అ) జిల్లా రెవెన్యూ పరిపాలన పనుల గురించి వర్ణించును.<br>బ) జిల్లా రెవెన్యూ పరిపాలన అధికారు గురించి సమాచారం తెలుపును. | 121,122<br>122,126, 127<br>121,122,123,126 |
| | | 3. జిల్లా పోలీసు పరిపాలన నిర్మాణంరించి తెలుపును.<br>అ) జిల్లా పోలీసు పరిపాలన పనుల గురించి వర్ణించును. | 124<br>124,127 |
| | | 4. జిల్లా న్యాయ పరిపాలన నిర్మాణాన్ని స్పష్టం చేయును.<br>అ) జిల్లా న్యాయ పరిపాలన పనులను తెలుపును. | 125,126<br>125,126,127 |

గమనిక : పాఠ్యపుస్తకంలో ఉపయోగించిన మానచిత్రపటాలు విద్యాప్రయోజనాల కోసం తయారు చేయబడ్డాయి. వాటిని రాజకీయ లేదా భౌగోళిక ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదు. మానచిత్రపటాలు సాధ్యమైనంత ఖచ్చితంగా ఉండేలా ప్రతిప్రయత్నం జరిగింది. అయినప్పటికి, ఏమైనా పొరపాట్లు, సాంకేతిక పరిమితుల వల్ల సంభవించవచ్చు.

# విషయ సూచిక


| క్ర.సం | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1 | మన సామాజిక జీవనం | 87 |
| 2 | భారత రాజ్యాంగం | 94 |
| 3 | భారత రాజ్యాంగ పీఠిక మరియు విశిష్టతలు | 100 |
| 4 | స్థానిక ప్రభుత్వ సంస్థలు (గ్రామీణ ప్రాంతం) | 104 |
| 5 | స్థానిక ప్రభుత్వ సంస్థలు (పట్టణ ప్రాంతం) | 112 |
| 6 | జిల్లా పరిపాలన | 121 |

# 1 మన సామాజిక జీవనం



1.1 మానవునికి సమాజం ఎందుకు అవసరమైనది?
1.2 సామాజిక సంస్థలు మరియు పనులు
1.3 సామాజిక వైవిధ్యం
1.4 సాంస్కృతిక వైవిధ్యం

మానవుని పరిణామక్రమం ఎలా జరిగిందో మీరు ఇంతకు పూర్వం నేర్చుకున్నారు. నేడు మన సామాజిక జీవనం వేల సంవత్సరాల పరిణామం ద్వారా రూపుదిద్దుకుంది. మానవుడు సంచార జీవనం నుండి స్థిరమైన సామాజిక జీవనం వైపు నడిచాడు.

## 1. సమాజం: అర్థం మరియు అవసరం

సమాజం అంటే కేవలం ప్రజల సమూహం కాదు. ఒక సమూహంలో నివసించే వ్యక్తుల మధ్య ఉండే సంబంధాల వ్యవస్థ అంటే సమాజం. సమాజంలో వృద్ధులు, ప్రౌఢులు, యువత, చిన్నారి బాల బాలికలతో సహా ప్రతి ఒక్కరు ఉంటారు.

## 1.1 మానవునికి సమాజం ఎందుకు అవసరమైనది?

సంచారదశలోని మానవునికి స్థిరత్వం, భద్రత లేకుండెను. వారు తమ శారీరక మరియు మానసిక అవసరాలను తీర్చుకొనుటకు ఏకమయ్యారు. కలిసికట్టుగా ప్రతికూలమైన ప్రకృతి పరిస్థితులను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవడం ప్రారంభించారు. ఆహారం మరియు నివాసం వెతుక్కోవడానికి మానవులు గుంపులుగా చేరి కష్టించసాగారు. సమూహంలోని అందరు కష్టించి పనిచేస్తే అందరి జీవితం సులభతరం అవుతుందని మానవునికు అర్థమైంది. అందునుండే మానవ సమాజం ఆవిర్భావానికి నాంది పలికింది.

### 1.1.2 మానవునిలోని సామాజికత

మానవుడు సమాజంలో భాగంగా ఉంటే ఆనందాన్ని ఆస్వాదించే సామాజికజీవి. మనమందరం ఒకరితో ఒకరు కలిసి ఉండడానికి ఇష్టపడతాం. మానవుడు కేవలం భద్రత కోసమో లేక తన శారీరక, భౌతిక అవసరాలను తీర్చుకోవడం కోసమో సమాజంలో జీవించడు కానీ తన సర్వతోముఖాభివృద్ధి కోసం సమాజంలో నివసిస్తాడు. మనకు ఆనందం కలిగినపుడు ఆ విషయాన్ని ఎవరికైనా చెప్పాలని అనిపిస్తుంది. మనం దుఃఖంతో ఉన్నప్పుడు మనల్ని అర్థంచేసుకునే వారు ఎవరో ఒకరు ఉండాలని కోరుకుంటాము. మనకు కొత్త ఆలోచనలు వచ్చినపుడు వాటిని మన ఆత్మీయులతో పంచుకోవాలనుకుంటాం. అటువంటి భావోద్వేగ మరియు మేధోపరమైన ఇచ్చిపుచ్చుకోవడాలలో సామాజికత ప్రతిబింబిస్తుంది.

**కింది మొదటి మూడు చిత్రాలు చూసి చివరి చిత్రంలో ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు వెతకండి.**




**సామాజికత:** సామాజికత అనగా ఒక వ్యక్తి ఇతరులతో సులభంగా మరియు సహకారంతో ప్రవర్తించ గల సామర్థ్యం.




సాంఘికీకరణ ద్వారా పిల్లల అభివృద్ధి

### 1.1.3 కుటుంబ సంస్థ అభివృద్ధి

సమిష్టి కుటుంబం



చిన్న కుటుంబం



సమిష్టి కుటుంబం: బామ్మ – తాతయ్య → అమ్మ – నాన్న → పిల్లలు; బామ్మ – తాతయ్య → పిన్ని – బాబాయ్ / పెద్దమ్మ – పెద్దనాన్న → పిల్లలు

చిన్న కుటుంబం: అమ్మ – నాన్న → పిల్లలు

మానవుని ప్రారంభదశలో 'కుటుంబం' అనే భావన నేటిలా స్పష్టంగా లేకుండెను. మానవుడు గుంపు లో జీవించేవాడు. ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షించుకోవడానికి ప్రజలు కలిసి జీవించడం వలన వారిలో సురక్షిత భావన ఏర్పడింది.

ఆహార అవసరాలు తీర్చుకోవడానికి మానవుడు వ్యవసాయం చేయడం ప్రారంభించాడు. దాని వల్ల అతని జీవనం స్థిరపడింది. వ్యవసాయం కోసం మానవశక్తి అధికంగా అవసరం కావడంతో కుటుంబ వ్యవస్థ అస్తిత్వంలోకి వచ్చింది.



**చేద్దాం పదా.**

మీ కుటుంబం యొక్క పట్టికను తయారు చేసి ఇంటిలోని పనుల విభజనను చూపించండి. మీరు స్వయంగా చేసే ఇంటి పనుల జాబితాను తయారు చేయండి.




### 1.1.4 సమాజంలోని పనుల విభజన

సమాజంలోని వివిధ వర్గాల వారి నిర్దిష్ట ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం నియమాలు, చట్టాల అమలులో ఉంటాయి. సమూహంలోని ప్రతి ఒక్కరు అన్ని పనులు చేయడం సాధ్యం కాదు. అందువల్ల ఆ సమూహంలో పనుల విభజన మొదలైంది. దాని నుండే సమాజం ఏర్పడింది. ఆ తర్వాత సమాజం సజావుగా పనిచేసేలా చూసేందుకు నియమాలు రూపొందించబడినవి.

**కుటుంబం** : రక్తసంబంధం, వివాహం లేక దత్తత సంబంధం వలన కలిసి సమూహంగా జీవిస్తూ ఒకరి కొకరు తోడుగా ఉండే వ్యక్తుల సమూహాన్ని కుటుంబం అంటారు.

**చిన్న కుటుంబం** : కుటుంబ సభ్యుల సంఖ్య 4 కన్నా తక్కువగా ఉంటుంది. దీనిని చిన్న కుటుంబం అంటారు. (ఉదా: తల్లి, తండ్రి, సోదరుడు, సోదరి)

**సమిష్టి కుటుంబం** : తల్లిదండ్రులు, పిల్లలతోబాటు బామ్మ-తాతయ్యలు, పెద్దమ్మ-పెద్దనాన్న లేదా చిన్నమ్మ-బాబాయ్ మరియు వారి పిల్లలు కలిసి జీవించే కుటుంబాన్ని సమిష్టి (ఉమ్మడి) కుటుంబం అంటారు.

## 1.2 సామాజిక సంస్థలు మరియు పనులు




కుటుంబం, పాఠశాల, కళాశాల, మతసంస్థలు మొదలగు వాటిని సామాజిక సంస్థలు అంటారు. ప్రాథమిక సామాజిక అవసరాలను తీర్చడం వాటి ప్రధానమైన పని. సమాజానికి మంచి విలువలు బోధించడం మరియు భావోద్వేగ మద్దతును అందించడంతో పాటు సమాజంలో క్రమశిక్షణను కాపాడటం కూడా సామాజిక సంస్థల ముఖ్య విధి.

సమాజంలోని ప్రతి వ్యక్తికి స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యం ఉంటుంది. ఈ ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో వారి కుటుంబం, పొరుగువారు, బంధువులు, స్నేహితులు మరియు ఉపాధ్యాయులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. అదే విధంగా రేడియో, వార్తాపత్రికలు, దూరదర్శిని (టీ.వీ.), సినిమాలు, నాటకాలు, అంతర్జాలం, సామాజిక సంస్థలు, మతసంస్థలు మొదలైన మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరి వ్యక్తిత్వం మరియు ఆలోచనలు అభివృద్ధి చెందుతాయి. స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యం వ్యక్తులలో వేరువేరు అభిరుచులు- ఎంపికలు ఏర్పడతాయి. ఒకే గ్రామంలో లేదా నగరంలో ఒకే ప్రాంతంలో నివసించే విద్యార్థులలో వేరువేరు కళాగుణాలు మరియు కౌశల్యాల అభివృద్ధి చెందుతాయి. ఈ కళాగుణాలు మరియు కౌశల్యాల ఆధారంగా ఒకే పాఠశాలలోని విద్యార్థులు భవిష్యత్తులో వేరువేరు రంగాలలో పని చేస్తారు.

### పాఠశాల: ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ

పాఠశాల అనేది సమాజం సృష్టించిన ఒక ప్రాథమిక సామాజిక సంస్థ. మనం పాఠశాల ద్వారా క్రమశిక్షణ, సహకారం, వివిధ అంశాలు మరియు విషయాల పరిచయం, కళాభిరుచులను పెంపొందించడం, సంఘీభావం మొదలైన విషయాలను నేర్చుకుంటాము. వ్యక్తిగత జీవితానికి మరియు సామాజిక అవసరాలకు మధ్య ఒక ముఖ్యమైన వారధి అనగా పాఠశాల.



**చేద్దాం పదా.**

1) మీ స్నేహితులు- స్నేహితురాండ్రలో ఏయే కళలపై అభిరుచి ఉందో తెలిపే ఒక పట్టిక తయారు చేయండి.
2) మీ స్నేహితులు- స్నేహితురాండ్రు పెద్దయ్యాక ఏమి అవ్వాలనుకుంటున్నారో వారితో చర్చించి ఒక పట్టికను తయారు చేయండి.

### 1.2.1 సమాజంలోని పరస్పరావలంబనం.

ఆహారం మరియు నివాసం అనునవి మానవుని ప్రాథమిక అవసరాలు. కుటుంబంలో నివసించే మానవునికి వస్త్రాల అవసరంగా అనిపించాయి. ఆహారం-వస్త్రం-నివాసం అనేవి ప్రాథమిక అవసరాలు. తీర్చడం కోసం ఒక శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేసే బాధ్యత సమాజానికి ఉంటుంది. ఉదాహరణకు,

1) ఆహార అవసరాలను తీర్చడానికి వ్యవసాయం చేయటం.

**సమాజం** : నిర్దిష్ట ప్రాంతంలో నివసిస్తూ, తమదైన ఆచారవ్యవహారాలు కలిగి మరియు జీవనసంబంధ దృక్పథం కలిగిన మానవ సమూహాల సమాహారం అనగా సమాజం.

**సామాజిక సంస్థకలు** : ప్రాథమిక విధులను నెరవేర్చడానికి మానవ ప్రవర్తనల వ్యవస్థీకృత రూపం అనగా సామాజిక సంస్థ. వివాహ సంస్థలు, కుల సంస్థలు, కుటుంబ సంస్థలు, విద్యా సంస్థలు అనునవి కొన్ని సామాజిక సంస్థలకు ఉదాహరణలు.

**సమాజంలోని అంశాలు** : వ్యక్తులు, కుటుంబాలు, సమూహాలు, సంస్కృతి, సామాజిక నియమాలు మరియు విలువలు, సామాజిక సంబంధాలు, సామాజికసంస్థలు అనేవి అన్నీ సమాజంలోని అంశాలు.

2) వ్యవసాయం చేయడానికి పనిముట్లు మరియు పశువులను అందించటం.
3) విత్తులు-విత్తనాలను అందుబాటుకు తేవటం.
4) వ్యవసాయ ఉత్పత్తులను ప్రక్రియ చేసే పరిశ్రమలను నెలకొల్పుట.
5) ఈ అవసరాలన్నింటిని తీర్చడానికి ఆర్థిక సౌకర్యాలను (ఉదా. పరపతి సంఘాలు లేక బ్యాంకు నుండి ఋణాలు) అందించడం.

అటువంటి పరిపూర్ణ వ్యవస్థను స్థాపించాలి. సమాజంలోని వ్యక్తులు మేధస్సు ద్వారా విద్య, ఆరోగ్యం వంటి సేవలు, సౌకర్యాలు సృష్టించబడతాయి. సమాజంలోని వ్యక్తుల కళాత్మక గుణాల నుండి సాంస్కృతిక సమృద్ధి లభిస్తుంది మరియు వినోద సాధనాలు నిర్మించబడతాయి. సమాజంలోని వ్యక్తుల వ్యాపార నైపుణ్యాలు మరియు వ్యవస్థాపకత ద్వారా పారిశ్రామికవేత్తలు ఎదుగుతారు .




శారీరక అవసరాలతో పాటు మానసిక మరియు భావోద్వేగ అవసరాలను తీర్చడానికి సమాజంలోని ప్రజలందరూ ఒకరిపై ఒకరు ఆధారపడి ఉంటారు. దీనినే సమాజంలోని వ్యక్తుల పరస్పరావలంబనం అంటారు.

## 1.3 సామాజిక వైవిధ్యం

భారతీయ సమాజంలో అనేక భాషలు, సంస్కృతులు, వంటకాలు, మతాలు, ఆచారాలు మరియు సాంప్రదాయాలు ఉన్నాయి. భారతదేశ భౌగోళిక వైవిధ్యం కూడా చెప్పుకోదగినది. భౌగోళిక వైవిధ్యం కారణంగా సాంస్కృతిక వైవిధ్యం ఏర్పడుతుంది. ఈవైవిధ్యం భారతదేశపు ప్రధాన లక్షణం మరియు భారతదేశపు నిజమైన బలం.

### 1.3.1 మత వైవిధ్యం

భారతదేశంలో హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, జైనులు, క్రైస్తవులు, సిక్కులు, పార్సీలు ఇటువంటి అనేక మతాల ప్రజలు సామరస్యంగా జీవిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ తమ మతం ప్రకారం పండుగలు, వేడుకలు జరుపుకునే స్వేచ్ఛ ఉంది. ఇది సమాజంలో ఐక్యతను ఏర్పరుస్తుంది.

### 1.3.2 భాషా వైవిధ్యం

సమాజం వలన ప్రతి వ్యక్తిలో ప్రత్యేకమైన గుణాలు మరియు సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి. మనం ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి భాషను నేర్చుకుంటాం. ఆ భాష మనకు పుట్టుకతో రాదు. మనం ఆ భాషను ఇంటిలో, పొరుగువారితో మరియు పాఠశాలలో నేర్చుకుంటాం. పాఠశాలలో వివిధ భాషలు నేర్చుకునే అవకాశం కలుగుతుంది.

మరాఠీ, హిందీ, ఉర్దూ, గుజరాతీ, కన్నడ, తెలుగు తమిళం, బంగ్లా, సింధీ వంటి అనేక భాషలు మాట్లాడే ప్రజలు మన చుట్టూ ఉన్నారు. అలాగే అహిరాణీ, కొంకణి, వర్హాడీ వంటి మాండలికాలు మరియు గోండి, భిల్, సంథాలి వంటి గిరిజన భాషల వలన మన భాషా వారసత్వం సుసంపన్నం అవుతుంది.

**సమాజంలోని పరస్పరావలంబనం:** ఒక సమాజంలోని వ్యక్తులు ఒకరి అవసరాలను మరొకరు తీర్చుకోవడానికి ఒకరిపై మరొకరు ఆధారపడతారు. ఈ పరిస్థితినే పరస్పరావలంబనం అంటారు.

**సామాజిక వైవిధ్యం** : సామాజిక వైవిధ్యం అనగా సమాజంలో కనిపించే భాషలు, మతాలు, కులాలు, సంస్కృతులు, సంప్రదాయాలు, వేషధారణలు, ఆలోచనాసరళి వంటి వాటిలో భిన్నత్వం ఉండటం.

**మత వైవిధ్యం** : ఒక సమాజంలో లేక దేశంలో వివిధ మతాల ప్రజలు కలిసి జీవించడం అనగా మతవైవిధ్యం.

చెప్పుకోండి చూద్దాం.

మీ పరిసర ప్రాంతంలో ఏయే భాషలు మాట్లాడతారు?

## 1.4 సాంస్కృతిక వైవిధ్యం

కళలు, భాషలు, వేషధారణలు, వంటకాలు, సంప్రదాయాలు, ఆటలు మొదలగువాటి అంతర క్రియ ద్వారా మానవుల సమాజిక జీవనం అభివృద్ధి చెందింది. భారతదేశం సాంస్కృతిక వైవిధ్యంతో సుసంపన్నమైన దేశం. ప్రతి ప్రాంతం యొక్క పండుగలు, ఉత్సవాలు, పాటలు మరియు ఆచారాలు విభిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ ఈ వైవిధ్యం వెనుక ఉన్న ప్రేరణ మరియు విశ్వాసం ఒకటే. అందుకే దేశమంతా ఐక్యత అనే సూత్రంతో ముడివడి ఉంది.

వెదకండి చూద్దాం.

మహారాష్ట్రలో జనవరి నెలలో మకర సంక్రాంతి పండుగ జరుపుకొంటారు. అదే విధంగా వివిధ ప్రాంతాలలో జనవరి నెలలో సూర్య సంక్రమణం సందర్భంగా జరుపుకొనే పండుగ పేర్లు ఏమిటి?

### 1.4.1 ఆహార వైవిధ్యం

భౌగోళిక పరిస్థితులను బట్టి వ్యవసాయ ఉత్పత్తులు మారుతూ ఉంటాయి. దానికనుగుణంగా రోజువారీ ఆహారం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటుంది. మహారాష్ట్రలో ఎంతో ఇష్టంగా తినే పిఠ్ల-భాకరి ఇతర ప్రాంతాల్లో అరుదుగా కనిపిస్తుంది.

- **నూనె (తైలం):** దక్షిణ భారతదేశంలో కొబ్బరి నూనె, ఉత్తరాన ఆవనూనె, పశ్చిమాన వేరుశనగ నూనె ఉపయోగించబడును.
- **ప్రధాన ఆహారం:** భారతదేశంలోని దక్షిణ మరియు సముద్రతీర ప్రాంతాల్లో 'బియ్యం' ప్రధాన ఆహారం కాగా ఉత్తర మరియు మధ్య భారతదేశంలో 'గోధుమలు, సజ్జలు, జొన్నలు మరియు మొక్కజొన్నలు' ప్రధాన ఆహారం.
- **ఐక్యత:** ఇడ్లీ-దోస మరియు సమోసా, పరాఠా వంటి పదార్థాలు నేడు దేశమంతటా ప్రజాదరణ పొందాయి. ఇవి 'భిన్నత్వంలో ఏకత్వం' ను చూపిస్తున్నాయి.

వెదకుదాం పదా!

దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజాదరణ పొందిన తీపి వంటకాల జాబితా తయారు చేయండి. (ఉదాహరణకు, మహారాష్ట్ర-పురణ్ పోలీ)



భారతదేశంలోని ఆహార వైవిధ్యం

**భాషా వైవిధ్యం** : భాషా వైవిధ్యం అనగా ఒక దేశంలో, రాష్ట్రంలో లేక సమాజంలో వేరువేరు భాషలు, మాండలికాలు మరియు లిపుల అస్తిత్వంలో ఉండడాన్ని భాషా వైవిధ్యం అంటారు.

**సాంస్కృతిక వైవిధ్యం** : వేరు వేరు భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆచారాలు, పండుగలు-ఉత్సవాలు మరియు జీవన పద్ధతులు ఉండడాన్ని సాంస్కృతిక వైవిధ్యం అంటారు.






**వెదకుదాం పదా!**

| రాష్ట్రం | భాష | నృత్యం రకం | ఆటలు |
|---|---|---|---|
| మహారాష్ట్ర | మరాఠీ | లావణీ | కబడ్డీ |
| గుజరాత్ | | | |
| రాజస్థాన్ | | | |
| పంజాబ్ | | | |
| హర్యాణా | | | |
| ఉత్తరప్రదేశ్ | | | |
| పశ్చిమ బెంగాల్ | | | |
| ఒడిశా | | | |
| అస్సాం | | | |
| కర్ణాటక | | | |
| మధ్యప్రదేశ్ | | | |
| కేరళ | | | |
| తమిళనాడు | | | |
| ఛత్తీస్‌గడ్ | | | |

### 1.4.2 వైవిధ్యమే భారతదేశ గుర్తింపు మరియు బలం

భారతీయ సమాజంలో భాష, సంస్కృతి, ఆహారపదార్థాల పరంగా వైవిధ్యం కనిపిస్తుంది. ఈ వైవిధ్యం భారతదేశ నిజమైన 'బలం' మరియు 'ప్రత్యేకత'. విభిన్న సమాజాలలోని సామరస్యం మరి యు ఒకరి సంప్రదాయాలు మరియు ఆచారాలను మరొకరు గౌరవించుకోవడం వల్ల ఇంత విస్తారమైన భౌగోళిక విస్తీర్ణం మరియు అధిక జనాభా ఉన్నప్పటికీ మనం ప్రతిచోట భారతీయతా భావాన్ని అనుభూతి చెందుతాము. ఒకరి జీవన పద్ధతులను, సంస్కృతులను మరొకరు అర్థం చేసుకోవడం వల్ల అన్ని రకాల జీవనపద్ధతులు మరియు సంస్కృతులు చాలా అభివృద్ధి చెందాయి. పరస్పర సంపర్కం ద్వారా విభిన్న భాషలు మరింత సమృద్ధిని సాధించాయి. ఒకరిపట్ల మరొకరు సహనభావంతో సామాజిక సామరస్యం (ఐక్యత) ఏర్పడుతుంది. సమాజంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఈ సామాజిక సామరస్య భావనతో ఒకరికొకరు సహాయం చేయుటకు చేతులు అందిస్తారు. భారతదేశ వైవిధ్యంను ఆదరించే ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రతి ఒక్కరూ అంగీకరించడమే భారతదేశపు సాంస్కృతిక వైవిధ్యాన్ని తెలియజేస్తుంది.



## స్వీయ అధ్యయనం

**ప్ర.1 గుర్తించి రాయండి.**

1. ఆహార అవసరం తీర్చడానికి మానవుడు ఈ వృత్తిని ప్రారంభించాడు ............
2. రక్తసంబంధం, వివాహం లేక దత్తత సంబంధం వలన వ్యక్తులు కలిసి జీవిస్తారు మరియు ఒకరి పట్ల మరొకరు జాగ్రత్త తీసుకునే సామాజిక సంస్థ ............
3. భారతదేశ దక్షిణ తీర ప్రాంతంలోని ముఖ్యమైన ఆహారం ............

**ప్ర.2 జాబితా తయారు చేయండి.**

మీకు తెలిసిన కనీసం ఐదు భాషల జాబితాను తయారు చేయండి.

**ప్ర.3 కింది భావనలను స్పష్టం చేయండి.**

1. సమాజం
2. కుటుంబ వ్యవస్థ

**ప్ర.4 సమజానికి నీతినియమాలు, చట్టాల అవసరం ఎందుకు ఉంటుందో మీ మాటల్లో రాయండి.**

**ప్ర.5 సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.**




**ప్ర. 6 స్వీయ పరీక్ష చేసుకొని చూద్దాం పదండి.**

మీరు 'ఆదర్శ పౌరులా'?

కింది ప్రశ్నల ప్రక్కన ( ✓ ) లేక ( ✗ ) ఇలా గుర్తులు రాయండి.

1 నేను చెత్తను చెత్త కుండీలోనే వేస్తాను. [ ]

2. నేను వరుసలో నిలబడతాను, ఎవరినీ తోయను. [ ]

3. నేను నీటి వృథా చేయను. [ ]

4. నేను ఇరుగుపొరుగు వారికి మరియు వృద్ధులకు సహాయం చేస్తాను. [ ]

5. నేను సార్వజనిక ఉద్యానవనంలో పువ్వులను కోయను. [ ]

**ఉపక్రమం**

- భారతదేశంలోని రాష్ట్రాల వారిగా ఆహారం, పండుగలు-ఉత్సవాలు మరియు నృత్యాల వైవిధ్యాన్ని చూపే పట్టికను తయారుచేసి తరగతి గదిలో ప్రదర్శించండి.
- భారతదేశ మానచిత్ర పటంలో అన్ని రాష్ట్రాలకు వేర్వేరు రంగులు వేసి అక్కడ ప్రసిద్ధి చెందిన ఒక కథ/విషయం పేరు రాయండి.
- పాఠశాల ప్రతి ఒక్కరికి ఒక ముఖ్యమైన సామాజిక సంస్థ. ఉపాధ్యాయుల సహాయంతో దీనిని వివరిస్తూ ఒక చిత్రాల పట్టికను తయరు చేయండి.

***



# 2 భారత రాజ్యాంగం (సంవిధానం)



| | |
|---|---|
| 2.1 రాజ్యాంగం యొక్క అర్థం, అవసరం మరియు ప్రాముఖ్యత | 2.2 భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ<br>2.3 రాజ్యాంగ సభ కార్యకలాపాలు |

**సమత:** నీకు తెలుసా? స్వాతంత్ర్యదినోత్సవం మరియు గణతంత్రదినోత్సవం ఇవి మన జాతీయ పండుగలు.

**అమన్:** అవును, స్వాతంత్ర్యదినం అనగా ఆగస్టు 15 రోజున మరియు గణతంత్ర దినం అనగా జనవరి 26 రోజున మన పాఠశాలలో జెండావందన కార్యక్రమంతోబాటు వివిధ కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ రెండు రోజుల్లో ఎంత ఉత్సాహం మరియు ఆనందకరమైన వాతావరణం ఉంటుందో కదా!

**మేరీ:** మన దేశానికి 1947 ఆగస్టు 15 రోజున స్వాతంత్ర్యం లభించింది. మనం బ్రిటిష్ పాలన నుండి స్వేచ్ఛ పొందాము. అందువల్ల ప్రతి సంవత్సరం ఆగస్టు 15 రోజున స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాం.

**సమత:** సరే అయితే, గణతంత్రదినోత్సవం అంటే ఏమిటి?

**అమన్:** 1950 జనవరి 26 రోజున మన దేశాన్ని పరిపాలించడానికి తయారు చేసిన రాజ్యాంగం (సంవిధానం) అమలులోకి వచ్చింది. అందువల్ల మనం ప్రతి సంవత్సరం జనవరి 26 రోజున గణతంత్రదినోత్సవాన్ని జరుపుకుంటాము.

**మేరీ:** ఈ రోజును గణతంత్రదినోత్సవం అని ఎందుకు అంటారు? రాజ్యాంగం అంటే ఏమిటి? దానిని ఎవరు రూపొందించారు మరియు రాజ్యాంగం ఎందుకు అవసరం? రాజ్యాంగం 1950 జనవరి 26 రోజున ఎందుకు అమల్లోకి వచ్చింది?

భారతీయ రాజ్యాంగం గురించి మేరీకి ఉన్నటువంటి ప్రశ్నలు, జిజ్ఞాస మనకు కూడా కలిగి ఉండవచ్చును. పదండి మనం ఈ పాఠ్యాంశం ద్వారా దాని గురించి తెలుసుకుందాం.

గత అధ్యాయంలో మనం సమాజం గురించి అధ్యయనం చేశాము. సమాజంలోని వివిధ వర్గాలు సామరస్యంగా కలిసి జీవించడానికి ప్రతి ఒక్కరికీ పురోగతికి సమాన అవకాశాలు లభించడానికి చట్టాలు మరియు నియమాలు అవసరం. దాదాపు అన్ని దేశాలు సమాజ కార్యకలాపాల కోసం తమ సొంత 'రాజ్యాంగాలను' నిర్మించుకుంటాయి. మన భారతదేశ పరిపాలన మన రాజ్యంగం ప్రకారం జరుగుతుంది.



**ఆలోచించండి.**

మైదానంలో ఆడిన క్రికెట్ పోటీకి, వీధిలో ఆడిన క్రికెట్ పోటీకి మధ్య తేడా ఏమిటి? కింది అంశాల ఆధారంగా దీనిని వివరించి నియమాల ప్రాముఖ్యతను తెలియజేయండి.

(1) నియమాలు (2) సరిహద్దు రేఖలు

(3) భద్రత (4) న్యాయనిర్ణేత (అంపైర్)

క్రికెట్ మైదానంలో ఆడిన పోటీలో సాధారణంగా సంఘీభావం, లాంచనప్రాయత, లిఖిత నియమాలు పాటించబడతాయి. కాని వీధిలో ఆడిన క్రికెట్ పోటీలో నియమాలు ఉండవు, సంఘీభావం ఉండదు లేదా వాటిని పాటించరు మరియు న్యాయనిర్ణేతలు కూడా ఉండరు. ఇలాంటి పద్ధతిలో దేశాన్ని సక్రమంగా నడపాలంటే రాజ్యాంగం అవసరం. రాజ్యాంగం లేకుంటే దేశ పరిపాలన సక్రమంగా నడవదు.





## 2.1 రాజ్యాంగం యొక్క అర్థం, అవసరం మరియు ప్రాముఖ్యత

ఏ దేశమైనా సజావుగా నడవడానికి, దాని పౌరుల హక్కులను పరిరక్షించడానికి రాజ్యాంగం అత్యవసరం. దేశ పరిపాలన కోసం తయారు చేసిన ప్రాథమిక చట్టాలు, నియమాలు మరియు నిబంధ నలు సమిష్టిగా 'రాజ్యాంగం' అని అంటారు.

**రాజ్యాంగాన్ని 'సంవిధానం' అని కూడా అంటారు. రాజ్యాంగం ఎందుకు అవసరమో తెలిపే ప్రధాన కారణాలు కింది విధంగా ఉన్నాయి.**

**1. నియమాల చట్రం మరియు క్రమబద్ధత:** రాజ్యాంగం అనేది దేశంలోని చట్టాల యొక్క అత్యున్నత మూలాధారం. సమాజంలో వివిధ కులాలు, మతాలు, భావజాలాలకు చెందిన ప్రజలు కలిసి జీవిస్తారు. వారి మధ్య సామరస్యాన్ని కాపాడడానికి దేశాన్ని పరిపాలించడానికి కొన్ని ప్రాథమిక నియమాలు అవసరం మరియు రాజ్యాంగం ఈనియమాలను అందిస్తుంది.

**2. ప్రభుత్వ అధికారాలపై పరిమితులు:** ఒకవేళ రాజ్యాంగం లేకపోతే ప్రభుత్వ అధికారం దుర్వినియోగం కావచ్చును. రాజ్యాంగం ప్రభుత్వ అధికారాలను స్పష్టం చేస్తుంది మరియు వాటికి పరిమితులు కూడా విధిస్తుంది.

**3. పౌరుల హక్కుల పరిరక్షణ:** రాజ్యాంగం పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించి వాటిని పరిరక్షిస్తుంది. (ఉదా. భావప్రకటనా స్వాతంత్ర్యం, భావప్రసార స్వాతంత్ర్యం)

**4. అధికారాల విభజన:** రాజ్యాంగం పరిపాలనను మూడు ముఖ్యమైన అంశాలుగా విభజిస్తుంది.

- **శాసన సభ:** చట్టాలను తయారు చేసే సంస్థను శాసనసభ అంటారు.
- **కార్యనిర్వాహక మండలి:** చట్టాలను అమలు పరచే యంత్రాంగాన్ని కార్యనిర్వహణ మండలి అంటారు.
- **న్యాయ వ్యవస్థ:** చట్టం యొక్క వ్యాఖ్యానం మరియు తీర్పుల నిచ్చే యంత్రాంగాన్ని న్యాయ వ్యవస్థ అంటారు.

**5. అల్ప సంఖ్యాకుల ప్రయోజనాల పరిరక్షణ:** ప్రజాస్వామ్యంలో సంఖ్యాధిక్యత (మతాధిక్యత) గౌరవింపబడుతుంది. కానీ రాజ్యాంగం కారణంగా అధిక సంఖ్యాకులు అల్ప సంఖ్యాకులపై అన్యాయాలు చేయలేరు. వారి భాష, సంస్కృతి, విద్యా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత రాజ్యాంగానికి ఉంది.

**6. దేశం యొక్క లక్ష్యాలను మరియు విలువలను స్పష్టం చేయడం:** రాజ్యాంగంలోని 'పీఠిక ద్వారా దేశాన్ని ఏదిశలో నడిపించాలో స్పష్టం అవుతుంది. ఉదాహరణకు, భారతదేశం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం అనే లక్ష్యాలను స్వీకరించింది. రాజ్యాంగం దేశానికి 'ఆత్మ' వంటిది. అది భారతదేశం వంటి దేశంలో ప్రజాస్వామ్యాన్ని సజీవంగా ఉంచడానికి కృషి చేస్తుంది.



**చేసి చూడండి.**

మన తరగతిలో శాంతి, క్రమశిక్షణను పాటించడానికి కావలిసిన నియమాలను తయారు చేయండి.

### 2.1.1 రాజ్యాంగాల రకాలు:

సాధారణంగా రాజ్యాంగాలు లిఖిత మరియు అలిఖిత అనే రెండు రకాలు ఉంటాయి.

**లిఖిత రాజ్యాంగం:**ఒక దేశ పరిపాలనకు అవసరమైన అన్ని ప్రాథమిక నియమాలు, చట్టాలు మరియు సూత్రాలను ఒకే లేదా కొన్ని నిర్దిష్ట లిఖిత పత్రాలలో క్రమపద్ధతిలో సంకలనం చేయబడును. దానినే 'లిఖిత రాజ్యాంగం' అంటారు. ఉదాహరణకు, భారతదేశం, అమెరికా.

**అలిఖిత రాజ్యాంగం:** ఒక దేశ పరిపాలనకు అవసరమైన నియమాలు ఏదేని నిర్ధిష్ట సమయంలో కాని ఒక ప్రత్యేక రాజ్యాంగ సమితి సమావేశమై కాని వ్రాయదు. దానినే 'అలిఖిత రాజ్యాంగం' అని అంటారు. ఉదాహరణకు, బ్రిటన్, (యునైటెడ్ కింగ్డమ్)



**కనుగొందాం మరియు చర్చిద్దాం.**

అంతర్జాలం ఉపయోగించి ఏదేశాలకు లిఖిత రాజ్యాంగం ఉందో, ఏ దేశాలకు అలిఖిత రాజ్యాంగం ఉందో తెలుసుకుని తరగతిలో చర్చించండి.

## 2.2 భారత రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియ

భారతదేశపు భౌగోళిక విస్తీర్ణత, అధిక జనాభా మరియు సాంస్కృతిక వైవిధ్యం దృష్ట్యా రాజ్యాంగం లేకుండా దేశ పరిపాలించడం కష్టమైన పని. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను స్థాపించడానికి రాజ్యాంగం అత్యవసరం.

మన దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని నిర్ధారణ జరిగిన తరువాత క్రీ.శ. 1946 లో రాజ్యాంగ ముసాయిదా తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. ఇందుకోసం ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేశారు.

'స్వతంత్ర భారతదేశం బ్రిటిష్ వారు తయారు చేసిన చట్టాలననుసరించి కాకుండా భారతీయులే స్వయంగా తయారు చేసుకొన్న చట్టాల ప్రకారం నడుస్తుంది' అని స్వాతంత్ర్య పోరాటంలోని జాతీయ నాయకుల కోరిక.




### మీకు తెలుసా?

దేశంలోని వివిధ ప్రాంతాలను (ఆ సమయంలో ముంబయి ప్రాంతం, బెంగాల్ ప్రాంతం, మద్రాస్ ప్రాంతం అనే పరిపాలనా విభాగాలు ఉండేవి) పరిపాలించుటకు 1946 లో ప్రజాప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది. ప్రతి ప్రాంతంలోని ప్రజాప్రతినిధులు రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలలో పాల్గొనడానికి తమలో నుండి కొంతమంది ప్రతినిధులను ఎన్నుకున్నారు. అంతే కాకుండా ఆ సమయంలో దేశంలో వివిధ రాచరిక సంస్థానాలు కూడా ఉండేవి. ఈ రాచరిక సంస్థానాలు రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపాలలో పాల్గొనడానికి తమ ప్రతినిధులను పంపాయి. అటువంటి ప్రాంతాల మరియు సంస్థానాల మొత్తం 299 మంది సభ్యులు రాజ్యాంగ సభలో ఉండిరి. అందులో కొందరు మహిళలు కూడా ఉండిరి.

### తెలుసుకుందాం

రాజ్యాంగ సభలోని సభ్యులు రెండు రకాలుగా ఉండిరి.

1. ప్రాంతీయ శాసనసభల నుండి ఎన్నికైన సభ్యుల సంఖ్య – 229
2. సంస్థానాధీశులు ఎంపిక చేసిన సభ్యుల సంఖ్య – 70

### వెదకుదాం పదా!

1928 సంవత్సరంలో ఆమ్స్టర్‌డామ్ ఒలంపిక్ పోటీల్లో హాకీ జట్టు భారతదేశానికి మొట్టమొదటి ఒలంపిక్ స్వర్ణ పతకాన్ని సంపాదించి పెట్టింది. ఈ హాకీ జట్టు నాయకుడు తరువాత భారతదేశ రాజ్యాంగ సభలో సభ్యుడయ్యాడు. అతని పేరును కనుగొనండి.

## 2.3 రాజ్యాంగ సభ కార్యకలాపాలు

స్వతంత్ర భారతదేశ రాజ్యాంగాన్ని తయారుచేయడానికి రాజ్యాంగ సభ స్థాపించబడింది. రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946 డిసెంబర్ 9న జరిగింది. ఆ సభకు డా. సచ్చిదానంద్ సిన్హా తాత్కాలిక అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1946 డిసెంబర్ 11న డా. రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ సభకు శాశ్వత అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు.


డా. సచ్చిదానంద్ సిన్హా


డా. రాజేంద్ర ప్రసాద్

బి.ఎన్ రావ్ రాజ్యాంగ సభకు న్యాయ సలహాదారుగా నియమితులయ్యారు.

రాజ్యాంగసభ కార్యాకలాపాలలో క్రమబద్ధత తీసుకురావడానికి మొత్తం 22 సమితులు తయారు చేయబడినవి.

### రాజ్యాంగ సభ యొక్క ముఖ్యమైన సమితులు

| సమితి పేరు | సమితి ప్రముఖుడు |
|---|---|
| రాజ్యాంగ నియమాల సమితి (స్టీరింగ్ కమిటీ) | డా. రాజేంద్ర ప్రసాద్ |
| ముసాయిదా సమితి | డా. బాబాసాహెబ్ అంబేద్కర్ |
| సమాఖ్య రాష్ట్రాల సమితి | పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ |
| ప్రాథమిక హక్కుల మరియు అల్ప సంఖ్యాకుల సమితి | సర్దార్ వల్లభభాయ్ పటేల్ |

ఈ మరియు ఇతర అన్ని సమితులు సమర్పించిన నివేదికలను పరిగణలోకి తీసుకొని రాజ్యాంగ ముసాయిదాను సిద్ధం చేయడానికి ఒక ముసాయిదా సమితిని ఏర్పాటు చేశారు.

### 2.3.1 ముసాయిదా సమితి

భారత రాజ్యాంగాన్ని తయారు చేసే అత్యంత ముఖ్యమైన సమితి ముసాయిదా సమితి. ఈ సమితి 1947 ఆగస్టు 29 రోజు ఏర్పడింది. ముసాయిదా సమితి వివిధ సమితుల నుండి అందిన నివేదికలను సమీక్షించి రాజ్యాంగానికి తుదిరూపాన్ని ఇచ్చిన ఒక వాస్తవిక ముసాయిదాను తయారు చేసింది. ఈ సమితి తయారు చేసిన తుది ముసాయిదాను రాజ్యాంగ సభ 1949 నవంబర్ 26 రోజున ఆమోదించింది.

**ముసాయిదా సమితి సభ్యులు:**

**ముసాయిదా సమితి అధ్యక్షునితో పాటు మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారు.**

1. డా. బి. ఆర్ అంబేద్కర్ (అధ్యక్షుడు)
2. శ్రీ. ఎన్. గోపాలస్వామి అయ్యంగార్
3. శ్రీ. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
4. డా. కె.ఎం. మున్షి
5. శ్రీ. మొహమ్మద్ సాదుల్లా
6. శ్రీ. బి. ఎల్. మిత్తర్ (అతని రాజీనామా తరువాత కె.ఎన్. మాధవరావు నియమితులయ్యారు)
7. శ్రీ. డి.పి ఖేతాన్ (అతని మరణానంతరం శ్రీ టి.టి.కృష్ణమాచారి నియమితులయ్యారు)

**మీకు తెలుసా?**

1929 డిసెంబర్లో జరిగిన లాహోర్ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ బ్రిటిష్ వారి నుండి 'సంపూర్ణ స్వాతంత్ర్యం' కోరింది. ఈ తీర్మానం ప్రకారం దేశవ్యాప్తంగా మొదటిసారి 26 జనవరి 1930 ని 'స్వాతంత్ర్యదినోత్సవం'గా జరుపుకున్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోని ఈ చారిత్రాత్మక దినం యొక్క ప్రాముఖ్యతను స్మృతిని శాశ్వతంగా నిలవాలని '26 జనవరి 1950' రోజున రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చారు. అందుకే ఈ రోజును 'గణతంత్ర దినోత్సవం' గా జరుపుకుంటారు.

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ముసాయిదా సమితికి తోడ్పాటు.



భారత రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ సభ అధ్యక్షుడు డా. రాజేంద్ర ప్రసాద్‌గారు సమర్పిస్తున్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్.

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యాంగాలను తులనాత్మకంగా అధ్యయనం చేశాడు. అదేవిధంగా రాజ్యాంగ సభలోని అని సమితులు నివేదికలను కూలంకషంగా అధ్యయనం చేసి ముసాయిదాను తయారు చేశాడు మరియు రాజ్యాంగ సభలో సమర్పించాడు.

ఈ ముసాయిదాలోని ప్రతి నిబంధనపై సవివరంగా చర్చ జరిగింది. ఆ చర్చ సందర్భంగా డా. బాబాసాహెబ్

అంబేద్కర్ రాజ్యాంగ సభ సభ్యుల ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలిచ్చే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాడు. అతడు రాజ్యాంగ సభ సూచనల మేరకు రాజ్యాంగ ముసాయిదాను సవరించే ముఖ్యమైన పనిని పూర్తి చేసి, రాజ్యాంగ తుది ముసాయిదాను సిద్ధం చేశాడు. ఈ అసమానమైన కృషి కారణంగా అతనిని 'భారత రాజ్యాంగ శిల్పకారుడు' అని అంటారు.

| | | |
|---|---|---|
|  విజయలక్ష్మీ పండిత్ |  సరోజినీ నాయుడు |  అమ్మూ స్వామినాథన్ |
|  రేణుకా రే |  అనీ మస్కరీన్ |  సుచేత కృపలాని |
|  దాక్షయని వేలాయుధన్ |  హంసా మెహతా |  బేగమ్ ఎజాజ్ రసూల్ |
|  మాలతీ చౌదరి |  లీలా రాయ్ |  రాజకుమారి అమృత్ కౌర్ |
|  దుర్గాబాయి దేశ్‌ముఖ్ |  పూర్ణిమ బెనర్జీ |  కమల చౌదరి |

రాజ్యాంగ సభలోని అందరు మహిళా సభ్యులు



## మీకు తెలుసా?

1) ముసాయిదా కమిటీ తయారు చేసిన రాజ్యాంగం యొక్క మొదటి ముసాయిదా 1948 ఫిబ్రవరిలో ప్రచురించ బడింది మరియు చర్చించబడింది.

2) రాజ్యాంగ సభలో వివిధ విషయాలపై చర్చ జరిగింది. చాలా నిబంధనలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

3) రాజ్యాంగ సభ కార్యకలాపాలు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు కొనసాగాయి. (9 డిసెంబర్ 1946 నుండి 25 నవంబర్ 1949).

4) రాజ్యాంగ సభ పదవీ కాలంలో 53,000 మంది ప్రజలు ప్రేక్షక గృహం (ఆడిటోరియం) లో కూర్చుని రాజ్యాంగ సభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించారు.

5) రాజ్యాంగ సభ సభ్యులు రాజ్యాంగ ప్రతిపై 24 నవంబర్ 1950 రోజున సంతకాలు చేశారు.

6) మూల (అసలు) రాజ్యాంగంలో ఒక పీఠిక, 22 అధ్యాయాలు, 395 ప్రకరణాలు మరియు 8 అనుబంధాలు ఉన్నాయి.

7) 26 నవంబర్ 1949 రోజున రాజ్యాంగ సభ పూర్తి రాజ్యాంగాన్ని ఆమోదించింది. ఈ కారణంగా నవంబర్ 26 రోజును 'రాజ్యాంగ దినోత్సవం'గా జరుపుకుంటాం.

8) రాజ్యాంగం అమలు కోసం 1950 జనవరి 26 రోజును నిర్ణయించడం జరిగింది. అందువలన ఈ రోజును మనం 'గణతంత్ర దినోత్సవం' గా జరుపుకుంటాం.

9) రాజ్యాంగం ఏర్పడిన తరువాత రాజ్యాంగ సభ 1950 జనవరి 26 నుండి 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల వరకు భారతదేశ 'తాత్కాలిక పార్లమెంటు'గా పని చేసింది.



### తెలుసుకుందాం

- రాజ్యాంగం యొక్క ఆంగ్ల మూల హస్తలిఖిత ప్రతిని రచించినది– **ప్రేమ్ బిహారీ నారాయణ్ రాయజాదా.**
- రాజ్యాంగ మూల హిందీ ప్రతిని రాసినది – **వసంత్ కృష్ణ వైద్య**
- రెండు ప్రతులను అలంకరణ చేసినది – **ఆచార్య నంద్‌లాల్ బోస్**



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 చెప్పుకోండి చూద్దాం.**

1. చట్టాలను తయారు చేయు మండలి

 ---------------------------------------

2. రాజ్యాంగ సభ శాశ్వత అధ్యక్షుడు

 ---------------------------------------

3. భారత రాజ్యాంగ శిల్పకారుడు

 ---------------------------------------

**ప్ర. 2 కింది పట్టికను పూర్తి చేయండి.**

| సమితి ప్రముఖుడు | సమితి పేరు |
|---|---|
| ---------------------- | రాజ్యాంగ సభ నియమాల సమితి |
| డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ | ---------------------- |
| ---------------------- | సమాఖ్య రాష్ట్రాల సమితి |
| సర్దార్ వల్లభభాయి పటేల్ | ---------------------- |

**ప్ర. 3 భావనలను స్పష్టం చేయండి.**

1. రాజ్యాంగం
2. ముసాయిదా సమితి

**ప్ర.4 ప్రతి దేశానికి రాజ్యాంగం ఎందుకు అవసరమో మీ అభిప్రాయాన్ని రాయండి.**

**ప్ర. 5 మీరు ఏం చేస్తారు?**

'సాధారణంగా బాలురు చేసే పనులు మరియు బాలికలు చేసే పనుల మధ్య వ్యత్యాసం చూపబడుతుంది'. రాజ్యాంగంలోని సమానత్వం అను విలువను వివరించడానికి మీరు ఏం చేస్తారు?

**మీ కృత్యం**

---------------------------------------------

---------------------------------------------

---------------------------------------------

---------------------------------------------

---------------------------------------------

**ఉపక్రమం**

1. తరగతి నాయకుడు (మానిటర్) ని ఎన్నుకొనుటకు ప్రత్యక్ష ఎన్నికల ప్రక్రియను నిర్వహించండి.
2. మీ నోటు పుస్తకంలో ప్రాథమిక హక్కులు మరియు వాటికి సంబంధించిన మీ విధుల పట్టికను తయారు చేయండి.

***

# 3 భారత రాజ్యాంగ పీఠిక మరియు లక్షణాలు



| | |
|---|---|
| 3.1 పీఠిక | 3.3 భారత రాజ్యాంగం యొక్క లక్ష్యాలు |
| 3.2 భారత రాజ్యాంగం ప్రకారం దేశం యొక్క స్వరూపం. | 3.4 భారత రాజ్యాంగ లక్షణాలు |



రాజ్యాంగ సభలో లక్ష్యాల తీర్మాణాన్ని సమర్పిస్తూ - పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ

1946 డిసెంబర్ 13 న పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ సభ ముందు **'లక్ష్యాల తీర్మాణం'** ప్రవేశపెట్టాడు. తరువాత దాని నుండే భారత రాజ్యాంగ పీఠిక/ప్రస్తావన రూపుదిద్దుకుంది.

## 3.1 పీఠిక

భారత రాజ్యాంగ పీఠికను 'ప్రస్తావిక' లేక 'ఉద్దేశిక' లేక 'సర్నామా' అని కూడా అంటారు. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగం యొక్క విలువలను మరియు లక్ష్యాలను వివరిస్తుంది. అందువల్ల ప్రస్తావికను రాజ్యాంగము యొక్క ఆత్మ అంటారు.



**చేసి చూడండి.**

భారత రాజ్యాంగ పీఠికను మీ చేతివ్రాతతో రాయండి.

భారత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలే తయారు చేసుకొని స్వేచ్ఛగా స్వీకరించారు. రాజ్యాంగ పీఠికలో భారతదేశం 'సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర' రాజ్యంగా ప్రకటించబడింది.

## 3.2 భారత రాజ్యాంగం ప్రకారం దేశం యొక్క స్వరూపం.




**సార్వభౌమత్వం:** ఏ దేశంపై ఎలాంటి బాహ్య శక్తుల నియంత్రణ ఉండదో ఆ దేశం తన సొంత నిర్ణయాలు తీసుకోవడానికి పూర్తిగా స్వతంత్రత కలిగి ఉంటుందో ఆ దేశాన్ని సార్వభౌమ దేశం అంటారు. భారతదేశానికి తన సొంత చట్టాలను తయారు చేసుకొనే మరియు తన విదేశాంగ విధానాన్ని నిర్ణయించుకోవడానికి సర్వోన్నత హక్కు ఉంది.

**సామ్యవాదం:** దేశ సంపద సమాజం ద్వారా సమిష్టిగా సృష్టించబడి ప్రభుత్వ సంస్థల యాజమాన్యంలో ఉంటుంది. దీనిని సామ్యవాద వ్యవస్థ అంటారు. సంపద కేంద్రీకృతం కాకుండా సమాజంలో ఆర్థిక మరియు సామాజిక అసమానతలు తగ్గించడం సామ్యవాదం యొక్క లక్ష్యం.

**లౌకికవాదం:** లౌకికవాదం అంటే దేశానికి దాని స్వంత అధికారిక మతం ఉండదు. అన్ని మతాలు సమానంగా పరిగణింపబడతాయి మరియు ప్రతి పౌరునికి తమ నమ్మకం ప్రకారం మతాన్ని ఆచరించడానికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

**ప్రజాస్వామ్యం:** ప్రజాస్వామ్యం అనగా ప్రజలే అధికారానికి మూలంగా ఉండి వారు స్వయంగా తమ ప్రతినిధులను

ఎన్నుకుంటారు. ప్రజాస్వామ్య వ్యవస్థను 'ప్రజల యొక్క ప్రజల చేత, ప్రజల కొరకు నడిపే ప్రభుత్వం' అని అంటారు.

**గణతంత్రం:** గణతంత్రం అంటే దేశంలోని అన్ని సార్వజనిక పదవులు (ఉదా. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మేయర్, సర్పంచ్ మొదలగునవి) వంశపారంపర్యంగా వచ్చేవి కావు. ఈ పదవులు ప్రజలచే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒక నిర్దిష్ట కాలానికి ఎన్నుకోబడిన ప్రతినిధులు నిర్వహిస్తారు.

## 3.3 భారత రాజ్యాంగం యొక్క లక్ష్యాలు

భారత స్వాతంత్ర్య పోరాటం నుండి ఉద్భవించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం వంటి విలువలపై ఆధారపడిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని రాజ్యాంగం స్వీకరించింది.

**1. న్యాయం :** కులం, మతం, జాతి, లింగం, భాషల ఆధారంగా ఎవ్వరినీ వివక్షకు గురి చేయకుండా అందరి అభివృద్ధికి సమాన అవకాశాలు కల్పించడం అనగా న్యాయం. ఇందులో సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం కూడా చేరి ఉంటుంది.

**2. స్వేచ్ఛ:** పౌరులపై ఎలాంటి అనవసరమైన నిర్బంధాలు లేకపోవడం మరియు వారి వ్యక్తిత్వ అభివృద్ధికి వాతావరణం కల్పించడం అనగా స్వేచ్ఛ. ఇందులో ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, సంభాషణ స్వేచ్ఛ, సంఘ స్వేచ్ఛ, వృత్తి స్వేచ్ఛ, విశ్వాస స్వేచ్ఛ మరియు ఆరాధనా స్వేచ్ఛలు ఉంటాయి.

**3. సమానత్వం:** కులం, మతం, జాతి, లింగ, భాష లేక పుట్టిన ప్రదేశం ఆధారంగా ఎవరినీ శ్రేష్ఠులుగా లేక కనిష్ఠులుగా పరిగణిచకుండా అందరికి సమాన హోదా కల్పిచడమే సమానత్వం.

**4. సౌభ్రాతృత్వం:** దేశంలోని పౌరులందరిలో మనం ఒకే దేశ బిడ్డలం అనే ఆత్మీయ భావనను కలిగించడం అనగా సౌభ్రాతృత్వం. ఈ భావన వ్యక్తి యొక్క గౌరవాన్ని కాపాడుతుంది మరియు దేశ ఐక్యత మరియు సమగ్రతను బలపరుస్తుంది.

## 3.4 భారత రాజ్యాంగ లక్షణాలు

భారత రాజ్యాంగానికి కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. ఈ లక్షణాలు రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత తెలుపుతాయి.

### 1. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం

భారత రాజ్యాంగం చాలా సమగ్రమైనది, లోతైనది మరియు విస్తృతమైనది. ప్రపంచంలోని అన్ని లిఖిత రాజ్యాంగాలలోకెల్ల భారత రాజ్యాంగం చాలా పెద్దది.

### 2. ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను అధ్యయనం

రాజ్యాంగసభ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ రాజ్యాంగాలను అధ్యయనం చేసి వాటి నుండి భారదేశానికి ఏ అంశాలు యోగ్యమైనవో వాటిని రాజ్యాంగంలో చేర్చింది.

### 3. దృఢత్వం మరియు వశ్యతల కలయిక

రాజ్యాంగంలోని నిబంధనలను సులభంగా మార్చవచ్చును. దీనిని వశ్యత లేదా సరళ రాజ్యాంగం అని అంటారు. రాజ్యాంగంలోని నిబంధనలను మార్చడం చాలా కష్టం. దీనిని దృఢ రాజ్యాంగం అంటారు. భారత రాజ్యాంగం దృఢమైన మరియు సరళతల కలయికతో ఏర్పడిన రాజ్యాంగం.

### 4. పౌరుల ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగం భారతదేశ పౌరులందరికి ప్రాథమిక హక్కులను ప్రసాదించింది. వాటిని రక్షించే బాధ్యతను రాజ్యాంగం న్యాయవ్యవస్థకు అప్పగించింది.

### 5. పౌరుల ప్రాథమిక విధులు

భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కులతోపాటు కొన్ని ప్రాథమిక విధులను కూడా ఇచ్చింది. ప్రతి భారతీయుడు ప్రాథమిక విధులను పాటించాలని ఆశించబడుతుంది.

### 6. రాష్ట్ర సంస్థలకు మార్గదర్శక సూత్రాలు

భారత రాజ్యాంగం మార్గదర్శక సూత్రాలను నిర్దేశించింది. ఈ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా పరిపాలన జరగాలని ఆశించబడుతోంది.

### 7. సమాఖ్య పద్ధతి

భారతదేశం సమాఖ్య రాజ్యాల దేశం. రాజ్యాంగం దేశంలోని కేంద్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలను విభజించింది. కేంద్ర స్థాయి విషయాలపై లోకసభ చట్టాలను చేయగలదు. అదేవిధంగా రాష్ట్ర స్థాయి విషయాలపై రాష్ట్ర శాసనసభ చట్టాలను చేయగలదు.

## 8. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఓటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. దేశ ప్రధానమంత్రి ఎన్నికైన ప్రతినిధుల నుండి ఎన్నుకోబడతాడు. ప్రధానమంత్రి తన మంత్రిమండలిని ఎంచుకుంటాడు.

## 9. సార్వత్రిక వయోజన ఓటు హక్కు

18 సంవత్సరాల వయస్సు నిండిన భారత పౌరునికి ఓటు హక్కు ఉంటుంది. దీనిని వయోజన ఓటు హక్కు అంటారు.



### మీకు తెలుసా?

**మహారాష్ట్ర నుండి రాజ్యాంగ సభలోని కొంతమంది ప్రముఖ సభ్యులు**

| | | | | |
|---|---|---|---|---|
|  డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ |  డా. పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ |  శ్రీ కేశవ్‌రావు జేధే |  డా. దుర్గాబాయి దేశ్‌ముఖ్ |  శ్రీ. శంకరరావు దేవ్ |
|  శ్రీ నరహర్ గాడ్గిల్ |  శ్రీ బాళాసాహెబ్ ఖర్డేకర్ |  శ్రీ దాదా ధర్మాధికారి |  శ్రీ బ్రజ్‌లాల్ బియాణి |  శ్రీ మాధవ్ (బాపూజీ) అణె |



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1. గుర్తు తెచ్చుకొని రాయండి.**

1. నేను రాజ్యాంగానికి ఆరంభం. నన్ను రాజ్యాంగ ఆత్మ అంటారు. నేనెవరిని?

   ----------------------------------------

2. నేను ఒక గ్రంథాన్ని. అందులో దేశాన్ని పరిపాలించడానికి కావలసిన నిబంధనలు మరియు చట్టాలు ఉన్నాయి. నేనెవరిని?

   ----------------------------------------

**ప్ర. 2. జతపరచండి.**

| 'అ' సమూహం | 'బ' సమూహం |
|---|---|
| 1. స్వేచ్ఛ | (అ) 'నేను' మరియు 'ఇతరుల మధ్య' వివక్ష చూపకుండుట. |
| 2. సమానత్వం | (బ) భారతీయులందరు ఒక్కటే అనే భావన. |
| 3. సౌభ్రాతృత్వం | (క) స్వీయ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కలిగి ఉండుట. |
| | (డ) ఎటువంటి నిర్బంధం లేకుండా ఏ పనినైనా చేయుట. |

**ప్ర.3 'త్రాసు యొక్క సమతుల్యతను కాపాడండి.'**

**సంకల్పన:** రాజ్యాంగం ఒక పల్లెంలో 'హక్కులను' మరొక పల్లెంలో 'బాధ్యతలను' ఇచ్చింది.

ప్రశ్న: ఈ కింది పరిస్థితిలో మీరు 'సమతుల్యత'ను ఎలా నిర్వహిస్తారు?

1. హక్కు: నాకు 'సార్వజనిక ఉద్యానవనం'లో ఆడుకునే హక్కు ఉంది.

   కాని నా బాధ్యత ఏమిటి?

   ------------------------------------------

   ------------------------------------------

2. హక్కు: నాకు 'సార్వజనికి వస్తువులు (ఉదా. రోడ్డు రవాణా సంస్థ బస్సు) ఉపయోగించే హక్కు' ఉంది.

   కాని నా బాధ్యత ఏమిటి?

   ------------------------------------------

   ------------------------------------------

**ప్ర. 4 భావనలను స్పష్టం చేయండి.**

1. లౌకికవాదం
2. ప్రజాస్వామ్యం

**ప్ర.5 రాబోయే 10 సంవత్సరాల్లో మీరు కలలుగన్న భారతదేశం ఎలా ఉంటుందో? దాని గురించి మీ అభిప్రాయం రాయండి.**

**ఉపక్రమం**

- పాఠశాల గ్రంథాలయం నుండి రాజ్యాంగ ప్రతిని తీసుకుని అందులో పౌరుల ప్రాథమిక విధులను కనుగొని రాయండి.
- 'సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర' అనే పదాలను ఉపయోగించి భారత రాజ్యాంగం నినాదాలను సృష్టించి తరగతి గదిలో అతికించండి.

***

# 4 స్థానిక ప్రభుత్వ సంస్థలు (గ్రామీణ ప్రాంతం)



| | |
|---|---|
| 4.1 గ్రామీణ స్థానిక ప్రభుత్వ సంస్థల రచన | 4.3 పంచాయతి సమితి |
| 4.2 గ్రామ పంచాయతి | 4.4 జిల్లా, పరిషత్ |

**'అసలైన భారతదేశం గ్రామాలలో ఉంది'- మహాత్మా గాంధీ.**




గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక ప్రభుత్వ సంస్థలను 'పంచాయతీరాజ్' అని అంటారు. గ్రామం, తాలూకా మరియు జిల్లా స్థాయిలలోని ప్రభుత్వ సంస్థలు స్థానిక ప్రజల ప్రతినిధుల చేతుల్లో ఉండాలనే ఉద్దేశంతో పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దీని ప్రకారం గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ అనే మూడు అంచెల వ్యవస్థను ఏర్పాటు చేశారు. అందువలన ప్రజాస్వామ్య వికేంద్రీకరణ జరిగింది. స్థానిక ప్రాతిపదికన ప్రజాప్రతినిధులకు గరిష్ట అధికారం ఇవ్వడం జరిగింది.



**మీకు తెలుసా?**

22 డిసెంబర్ 1992 రోజున జరిగిన 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతి రాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధంగా హోదా కల్పించబడింది.

## 4.1 గ్రామీణ స్థానిక ప్రభుత్వ సంస్థల నిర్మాణం.




## 4.2 గ్రామ పంచాయతీ

గ్రామ పరిపాలనను చూసుకుంటూ, గ్రామీణాభివృద్ధి పనులను చేపట్టే స్థానిక ప్రభుత్వ సంస్థ అనగా 'గ్రామ పంచాయతీ'. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ పంచాయతీ ప్రాథమిక సంస్థ.

గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్యను గ్రామ జనాభాను బట్టి నిర్ణయింపబడుతుంది. మహారాష్ట్ర రాష్ట్రంలో జనాభాను బట్టి గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్య కనిష్టంగా 07 మరియు గరిష్టంగా 17 ఉంటుంది. గ్రామపంచాయతీ పదవీకాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. గ్రామ పంచాయతీ సభ్యులందరూ వయోజన ఓటు హక్కు మరియు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడతారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థికి కనీసం 21 సంవత్సరాల వయస్సు ఉండాలి.

గ్రామపంచాయతీ సభ్యులను ఎన్నుకొనుటకు వార్డు (ప్రభాగ్) లు ఏర్పాటు చేయబడతాయి. ప్రతి వార్డు నుండి ప్రతి వార్డు నుండి సభ్యులు ఎన్నుకోబడతారు. షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల వారికి కొన్ని సీట్లు ఆరక్షితము చేయబడి ఉంటాయి. మహారాష్ట్రలో గ్రామ పంచాయతీ లోని 50 శాతం సీట్లు మహిళా ప్రతినిధులకు ఆరక్షితము చేయబడినవి.

**వెదకుదాం పదా!**

మన పొరుగు రాష్ట్రంలోని గ్రామపంచాయతీలో స్త్రీలకు ఎంత శాతం సీట్లు ఆరక్షితం చేయబడి ఉంటాయి?

గ్రామ పంచాయతీకి ఎన్నికైన అభ్యర్థులను 'పంచ్ లేక సభ్యులు' అని కూడా అంటారు. ఎన్నికైన ఈ సభ్యులు వారిలో ఒకరిని సర్పంచ్ మరియు మరొకరిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకొంటారు. ప్రస్తుతం మహారాష్ట్రలో సర్పంచుల ఎన్నిక నేరుగా ప్రజలచేత ఎన్నుకోబడుతున్నారు. సర్పంచ్ గ్రామ పంచాయతీకి ప్రజలు ఎన్నుకోబడిన పదాధికారిగా ఉంటాడు.

**గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్య:**
**జనాభా ఆధారంగా నిర్ధారణ**




### సమూహ గ్రామ పంచాయతీ

ఆరు వందల కంటె తక్కువ జనాభా ఉన్న రెండు లేక అధిక గ్రామాల కొరకు ఒకే గ్రామ పంచాయతీ ఉంటుంది. దానినే సమూహ గ్రామపంచాయతీ అంటారు.

### 4.2.1 గ్రామ పంచాయతీ పనులు

గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయతీ కింది పనులు చేస్తుంది.




- గ్రామం కోసం రోడ్ల నిర్మాణం మరియు మరమ్మత్తులు చేయడం.
- గ్రామంలో విద్యుత్ సరఫరా, త్రాగు నీరు మరియు మురుగునీటి పారుదల సౌకర్యాలను ఏర్పాటు చేయడం.
- జనన-మరణ మరియు వివాహ నమోదులు చేయడం.
- గ్రామంలో పరిశుభ్రత నిలపడం.
- గ్రామంలో ప్రాథమిక విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు కల్పించడం.
- ఇంటి పన్ను మరియు నీటి పన్ను సేకరించడం.
- గ్రామ పౌరులకు ప్రభుత్వ పథకాల గురించి సమాచారం అందించడం.

**తెలుసుకుందాం.**

**మహారాష్ట్రలోని ఆదర్శ గ్రామపంచాయతీ**

హివరే బజార్ అనేది అహిల్యానగర్ జిల్లాలోని చిన్న పల్లెటూరు. ఎల్లప్పుడు కరువు మరియు స్వల్ప వ్యవసాయ ఉత్పత్తులతో హివరే బాజార్ నిత్య సమస్యలతో నిండి ఉంది. ఈ సమస్యలను పరిష్కరించుటకు గ్రామంలో వర్షపు నీటిని నిలువ ఉంచడం మరియు జల పరివాహక ప్రాంత పరిరక్షణ చేపట్టబడింది. గ్రామంలో అనేక చెట్లను నాటడం

వలన నీటిమట్టం గణనీయంగా పెరిగింది. గ్రామస్థుల సహకారంతో కొన్ని సంవత్సరాలలోనే హివరే బాజార్ ఒక పచ్చని మరియు సమృద్ధిగల గ్రామంగా మారింది. హివరే బజార్ గ్రామం ఆదర్శ గ్రామపంచాయతీకి ఉదాహరణగా నిలిచింది. ఈ కృషికి గాను అప్పటి గ్రామ సర్పంచ్ శ్రీ పోపట్‌రావ్ పవార్ గారిని 2020 సంవత్సరంలో భారత ప్రభుత్వం పద్మశ్రీ పౌర పురస్కారంతో సత్కరించింది.

**చర్చించండి.**

కింది చిత్రం చూసి తరగతిలో తులనాత్మక చర్చ చేయండి.

అతన్ని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నియమిస్తాడు.

**మీకు తెలుసా?**

ప్రభుత్వ నిర్ణయం తేది 23 సెప్టెంబరు 2024 ప్రకారం గ్రామసేవక్ పదవి పేరును 'గ్రామపంచాయతీ అధికారి' గా మార్చబడింది.

**వెనుకబడిన మరియు అభివృద్ధి చెందిన గ్రామపంచాయతీలు**




**చర్చించండి.**

- ఆదర్శ గ్రామం అనగా నేమి?
- మహారాష్ట్రలోని ఆదర్శ గ్రామాల పేర్లు వెదకండి.

### 4.2.2 గ్రామసేవక్/ గ్రామ పంచాయతీ అధికారి

గ్రామసేవక్ గ్రామ పంచాయతీకి పరిపాలనా ముఖ్యుడుగా ఉంటాడు. అతడిని గ్రామపంచాయతీ కార్యాలయ కార్యకలాపాలు మరియు దైనందిన వ్యవహారాలు చూసుకోవటం కోసం నియమించబడతాడు. గ్రామసేవక్ గ్రామపంచాయతీకి కార్యదర్శిగా ఉంటాడు. గ్రామపంచాయతీ కొరకు అవసరానుగుణంగా ఒకరు లేక అధిక గ్రామసేవకులను నియమించడం జరుగుతుంది.

### 4.2.3 గ్రామసభ

గ్రామంలోని ఓటర్లందరు కలిసి గ్రామసభ ఏర్పడుతుంది. గ్రామసభకు సర్పంచ్ అధ్యక్షుడుగా ఉంటాడు. సర్పంచ్ అందుబాటులో లేనప్పుడు ఉపసర్పంచ్ గ్రామసభకు అధ్యక్షత వహిస్తాడు. గ్రామసభ 18 సంవత్సరాలు పైబడిన ఓటర్లందరి సభ. ఈ సభ గ్రామ పంచాయతీ పరిపాలనను పర్యవేక్షిస్తూ మరియు గ్రామంలోని అభివృద్ధి పనులకు తుది ఆమోదం తెలుపుతుంది.

గ్రామపంచాయతీ కార్యకలాపాలలో గ్రామసభకు ప్రాముఖ్యత ఉంటుంది. మహారాష్ట్రలో గ్రామసభ సంవత్సరానికి కనీసం నాలుగు సమావేశాలు జరపాలి

చట్టబద్ధమైన నియమం ఉంది. 26 జనవరి, 1 మే. 15 ఆగస్టు మరియు 2 అక్టోబర్ రోజుల్లో గ్రామసభ సమావేశాలు జరుగుతాయి. అంతేకాకుండా ప్రత్యేక సభను ఏర్పాటు చేసే అధికారం సర్పంచుకు ఉంటుంది. సర్పంచ్ గ్రామసభ సమావేశాలను నిర్వహిస్తాడు. గ్రామసభకు ముందు మహిళల సభ నిర్వహించబడుతుంది.



**చేసి చూడండి.**

- గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామసభ గురించి సమాచారం సేకరించండి.
- మీ గ్రామంలోని సర్పంచ్ ముఖాముఖి తీసుకోండి. అతడు గ్రామంలో ఏయే పనులు చేశాడో ఒక జాబితా తయారు చేయండి.




### గ్రామసభ పనులు:

గ్రామపంచాయతీ జమా ఖర్చులు పరిశీలించడం మరియు వాటిని ఆమోదించడం, వార్షిక అంచనా పత్రం (బడ్జెట్) ఆమోదించడం, గత ఆర్థిక సంవత్సర నివేదిక మరియు ప్రస్తుత సంవత్సర కార్యక్రమాల రూపురేఖలను నిర్ణయించడం. ఈ విధమైన పనులపై గ్రామసభలో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకోబడతాయి. గ్రామసభ యొక్క అన్ని కార్యకలాపాల నమోదులు గ్రామపంచాయతీ అధికారి ద్వారా నమోదు చేయబడతాయి.

స్థానిక పన్నులు (ఇంటి పన్ను, నీటి పన్ను) మరియు కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా పరిషత్ నుండి వచ్చే నిధులు గ్రామ పంచాయతీకి ప్రధాన ఆదాయవనరులు. దీనికి అదనంగా మార్కెట్ పన్నులు, వ్యాపార పన్నులు మరియు గ్రామ పంచాయతీ ఆస్తుల నుండి అద్దె ద్వారా కూడా నిధులు సమకూరుతాయి.



**కృత్యం చేయండి.**

పాఠశాలలో నమూనా గ్రామసభ ఏర్పాటు చేయండి.



**ఆలోచించండి.**

మీరు సర్పంచ్ అయితే ఏ పనులు చేయడానికి ఇష్ట పడతారు?

## 4.3 పంచాయతీ సమితి

ఒక తాలూకాలోని అన్ని గ్రామాలకు కలిపి ఒక అభివృద్ధి సమూహం ఉంటుంది. అభివృద్ధి సమూహం కార్యకలాపాలు చూసుకొనే సంస్థ అనగా 'పంచాయతీ సమితి'. గ్రామపంచాయతీ మరియు జిల్లాపరిషత్‌లను కలిపే ముఖ్యమైన వారధిగా పంచాయతీ సమితి పని చేస్తుంది. పంచాయతీ సమితి లో కనిష్టంగా 15 మరియు గరిష్టంగా 45 మంది సభ్యులు ఉంటారు.

**పంచాయతీ సమితి నిర్మాణం**




### 4.3.1 పంచాయతీ సమితి అధ్యక్షులు (సభాపతి)

పంచాయతీ సమితికి ఎన్నుకోబడిన సభ్యులు తమలో ఒకరిని సభాపతిగా మరొకరిని ఉపసభాపతిగా ఎన్నుకుంటారు. పంచాయతీ సమితి సభాపతి మరియు ఉపసభాపతి పదవీకాలం రెండున్నర సంవత్సరాలు ఉంటుంది. పంచాయతీ సమితి సభలు నిర్వహించడం, సభకు అధ్యక్ష స్థానాన్ని స్వీకరించడం, సభను నియంత్రించడం, జిల్లా పరిషత్ నుండి వచ్చిన ఆదేశాలను అమలు చేయడం, పంచాయతీ సమితి కార్యకలాపాలను నియంత్రించడం సభాపతి యొక్క ముఖ్య విధులు. సభాపతి అందు బాటులో లేనప్పుడు ఉపసభాపతి అతని పనులను చూస్తాడు.

### 4.3.2 బ్లాక్ అభివృద్ధి అధికారి

బ్లాక్ అభివృద్ధి అధికారి పంచాయతీ సమితికి పరిపాలనా అధిపతిగా ఉంటాడు. మహారాష్ట్రలో ప్రతి పంచాయతి సమితిలో ఒక బ్లాక్ అభివృద్ధి అధికారిని నియమించడం జరుగుతుంది. మహారాష్ట్ర రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షల ద్వారా అతన్ని ఎంపిక చేస్తారు. అయితే ఈ నియామకాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. తాలూకా అభివృద్ధి ప్రణాళికలు మరియు నిర్ణయాలను అమలు చేసే పని అతడు నిర్వహిస్తాడు. పంచాయతీ సమితి యంత్రాంగం అతని నియంత్రణలో పని చేస్తుంది.

### 4.3.3 పంచాయతీ సమితి పనులు

- పంచాయతీ సమితి ప్రాంతపు పనిని ప్రణాళిక చేయడం.
- జిల్లా పరిషత్ తరపున అధికార పరిధిలో జరుగుతున్న పనులను పర్యవేక్షించడం.
- జిల్లా పరిషత్ మరియు గ్రామపంచాయతీల మధ్య సమన్వయం సాధించడం.
- తాలూకాలో అభివృద్ధి ప్రణాళికల అమలు చేయడం.

పంచాయతీ సమితికి ప్రధాన పనులు ఉంటాయి. పంచాయతీ సమితిలో సాధారణ పరిపాలన సార్వజనిక నిర్మాణాలు, ఆర్థిక, వ్యవసాయ, విద్య, మహిళ మరియు శిశు సంక్షేమం మరియు సాంఘిక సంక్షేమం మొదలగు విభాగాలు ఉన్నాయి. వీటి ద్వారా పనులు ప్రణాళిక చేయబడి, అమలు చేయబడతాయి. జిల్లాపరిషత్ మరియు ప్రభుత్వం యొక్క ఆదేశాల ప్రకారం పంచయతీ సమితి ఈ పనులను నిర్వహిస్తుంది.

పంచాయతీ సమితికి సొంత ఆదాయ వనరులు లేవు. జిల్లా పరిషత్ బడ్జెట్ అంచనా పత్రంలో పంచాయతీ సమితి బడ్జెట్ కూడా కలిసి ఉంటుంది. పంచాయతీ సమితి ప్రాంతంలో పథకాల అమలు కోసం జిల్లా పరిషత్ మరియు ప్రభుత్వం గ్రాంట్లు (అనుదానం) అందిస్తాయి.

**పంచాయితీ సమితిలోని విభాగాల ముఖ్య పనులు**





**వెదకుదాం పదా!**

- పంచాయతీ సమితి సభాపతిని ఎవరు ఎన్నుకుంటారు?
- బ్లాక్ అభివృద్ధి అధికారి అనగా ఎవరు?

## 4.4 జిల్లా పరిషత్

జిల్లా స్థాయిలో పనిచేసే స్థానిక ప్రభుత్వ సంస్థలలో జిల్లా పరిషత్ అత్యున్నతమైన సంస్థ. ప్ర స్తుతం మహారాష్ట్రలో 36 జిల్లాలు ఉన్నాయి. కానీ జిల్లా పరిషత్తుల సంఖ్య 34. దీనికి కారణం రాష్ట్రంలోని రెండు జిల్లాలైన ముంబయి నగరం మరియు ముంబయి ఉపనగరం ప్రాంతాలు జనాభా పరంగా పూర్తిగా పట్టణ ప్రాంతాలు కావడం వల్ల అక్కడ జిల్లా పరిషత్తులు లేవు.

జిల్లా పరిషత్తులు వయోజన ఓటు హక్కు విధానం ద్వారా ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్తులో కనిష్టంగా 50 మరియు గరిష్టంగా 75 మంది సభ్యులు ఉంటారు. అన్ని పంచాయతీ సమితుల సభాపతులు జిల్లా పరిషత్తులో పదవీరీత్యా సభ్యులుగా ఉంటారు. సభ్యుల పదవీ కాలం ఐదు సంవత్సరాలు.

### 4.4.1 జిల్లా పరిషత్ అధ్యక్షుడు

జిల్లా పరిషత్తు ఎన్నికైన సభ్యులు తమలో ఒకరిని అధ్యక్షుడిగా మరొకరిని ఉపాధ్యక్షుడిగా ఎన్నుకుంటారు. పదవీ కాలం రెండున్నర సంవత్సరాలు ఉంటుంది. జిల్లా పరిషత్ అధ్యక్షుడు అందుబాటులో లేనప్పుడు ఉపాధ్యక్షుడు అధ్యక్షుని విధులు నిర్వహిస్తాడు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు స్థాయిసమితితో పదవీరీత్యా అధ్యక్షుడిగా ఉంటాడు.

### 4.4.2 ముఖ్య కార్యనిర్వహణాధికారి

ప్రతి జిల్లా పరిషత్తుకు ఒక ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉంటాడు. అతడు జిల్లా పరిషత్తుకు పరిపాలనా అధిపతిగా పనులు చేస్తాడు. జిల్లాపరిషత్ పరిపాలనను అతడు నియంత్రిస్తాడు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన భారత పరిపాలనా సేవా అధికారి. జిల్లాపరిషత్ పనితీరును పర్యవేక్షించడం మరియు తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడం ముఖ్య కార్య నిర్వహణాధికారి యొక్క ముఖ్యమైన పనులు.

### 4.4.3 జిల్లా పరిషత్ పనులు

జిల్లాపరిషత్తులో స్థాయీసమితి, ఆర్థిక సమితి, నిర్మాణ సమితి, వ్యవసాయ సమితి, సాంఘిక సంక్షేమ సమితి, విద్యా సమితి, ఆరోగ్య సమితి, పశుసంవర్ధక మరియు పాడి సమితి, మహిళా మరియు శిశు సంక్షేమ సమితి మరియు నీటి నిర్వహణ మరియు నీటి సరఫరా సమితులతో సహా మొత్తం 10 సమితులు ఉన్నాయి. వీటిలో స్థాయి సమితి అత్యంత ముఖ్యమైన సమితి. ప్రతి సమితికి ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. నీటి పన్ను, ప్రయాణ పన్ను, మార్కెట్ పన్ను, జిల్లా పరిషత్ యొక్క ఆదాయ వనరులు. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం భూమి శిస్తు ప్రకారం జిల్లా పరిషత్తుకు కొంత అనుదానం ఇస్తుంది.

**జిల్లా పరిషత్ విభాగాలు మరియు ప్రధాన విధులు**

| సమితి | ప్రధాన విధులు |
|---|---|
| స్థాయి | 1. సామాన్య పరిపాలన, ఆర్థిక మరియు సమన్వయం.<br>2. ఇతర సమితులపై నియంత్రణ |
| ఆర్థిక | 1. జిల్లా పరిషత్ యొక్క జమా ఖర్చుల లెక్కలు నమోదు చేయుట.<br>2. లెక్కల తనిఖీ చేయుట. (ఆడిటింగ్ చేయుట) |
| వ్యవసాయం | 1. విత్తనాలు, ఎరువులు మరియు పనిముట్ల పంపిణీ.<br>2. ఆధునిక వ్యవసాయ సాంకేతికపరిజ్ఞాన ప్రశిక్షణ. |
| సాంఘిక సంక్షేమం | 1. వెనుకబడిన తరగతుల వారి కోసం ఆర్థిక సహాయం.<br>2. దివ్యాంగులు మరియు అనాథల కోసం పథకాలు. |
| విద్య | 1. ప్రాథమిక పాఠశాలల నియంత్రణ మరియు నిర్వహణ.<br>2. విద్యార్థులకు ఉపకారవేతనం మరియు బడిబట్టల పంపిణీ. |
| పశుపోషణ అభివృద్ధి | 1. పశు పోషణ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయుడం.<br>2. పశు వైద్యశాలలను నియంత్రించడం. |
| జల నిర్వహణ మరియు అభివృద్ధి | 1. పరిశుభ్రమైన త్రాగు నీటి సౌకర్యం కల్పించడం.<br>2. పరిశుభ్రతా కార్యక్రమాలను నిర్వహించడం. |
| నిర్మాణం | 1. గ్రామాలను కలిపే రహదారులు మరియు చిన్న వంతెనలు నిర్మించడం.<br>2. త్రాగు నీటి సౌకర్యం కల్పించడం. |
| ఆరోగ్యం | 1. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHC) నడిపించడం.<br>2. అంటురోగాల నియంత్రణ మరియు టీకాలు వేయడం. |
| మహిళా మరియు శిశు | 1. మహిళా సక్షమీకరణ అంగణవాడీల పర్యవేక్షణ<br>2. పోషణ ఆహార పథకం. |



**చేసి చూడండి.**

మీ ప్రాంతంలోని జిల్లా పరిషత్ వెబ్సైట్ను (సంకేత స్థలాన్ని) సందర్శించి జిల్లా పరిషత్ పని విధానాన్ని అర్థం చేసుకోండి.

## స్థానిక ప్రభుత్వ సంస్థలు: తులనాత్మక పట్టిక

| అంశం | గ్రామ పంచాయతీ | పంచాయతీ సమితి | జిల్లా పరిషత్ |
|---|---|---|---|
| స్థాయి | గ్రామ స్థాయి | తాలూకా స్థాయి | జిల్లా స్థాయి |
| సభ్యుల సంఖ్య | 7 నుండి 17 | 15 నుండి 45 | 50 నుండి 75 |
| పదాధికారులు | సర్పంచ్, ఉప సర్పంచ్ | సభాపతి, ఉపసభాపతి | అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు |
| సేవాకాలం | 5 సం.→సర్పంచ్<br>5 సం.→సభ్యులు | 2.5 సం. → సభాపతి<br>5 సం. → సభ్యులు | 2.5 సంలు→ అధ్యక్షుడు<br>5 సంలు →సభ్యులు |
| ఎన్నికలు | ప్రతి 5 సంవత్సరములకు | ప్రతి 5 సంవత్సరములకు | ప్రతి 5 సంవత్సరములకు |
| రాజీనామా | సర్పంచ్→సభాపతి (పం.స)<br>సభ్యులు→ సర్పంచ్ | సభాపతి →అధ్యక్షుడు (జి.ప)<br>సభ్యులు→ సభాపతి (పం.స) | అధ్యక్షుడు→ విభాగీయ కమీషనర్<br>సభ్యులు→ అధ్యక్షుడు |
| పరిపాలనా అధికారి | గ్రామసేవక్ /గ్రామ పంచాయతీ అధికారి | బ్లాక్ అభివృద్ధి అధికారి | ముఖ్య కార్య నిర్వహణాధికారి |
| సమావేశాలు | మాససభలు, గ్రామసభలు (4/సంనకు) | నెలకు ఒకసారి | 3 నెలలకు ఒకసారి |



## స్వీయ అధ్యయనం

ప్ర.1 కింది సమస్యలను మరియు వాటిని పరిష్కరించే అధికారులను జతపరచండి.

| బాధ్యత గల అధికారి/వ్యక్తి | సమస్య/పని |
|---|---|
| అ) బ్లాక్ అభివృద్ధి అధికారి (BDO) | 1) గ్రామంలోని జనన-మరణాల నమోదు చేయుట. |
| బ) ముఖ్య కార్యనిర్వహణాధికారి (CEO) | 2) తాలూకా అభివృద్ధి పనులపై పర్యవేక్షించడం. |
| క) గ్రామ పంచాయతీ అధికారి | 3) జిల్లా పరిషత్ తీసుకున్న నిర్ణయాలను అమలు చేయుట. |

ప్ర.2 నేనెవరో గుర్తించండి చూద్దాం.

1. గ్రామ 'ప్రథమ పౌరుడు'.

---------------------------------------------

2. జిల్లా పరిషత్ యొక్క అన్ని పరిపాలనా కార్యకలాపాలను చూస్తాను.

---------------------------------------------

ప్ర. 3 మీరు ఏం చేస్తారు ?

సందర్భం 1 : మీ పాఠశాల దారిలో చాలా గుంతలు పడ్డాయి మరియు వర్షాకాలంలో అక్కడ నీళ్ళు నిలుస్తాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి మీరు ఎవరికి లేఖ రాస్తారు?

అ) పోలీసు స్టేషన్ బ) గ్రామపంచాయతీ/నగరపాలిక

క) బ్యాంకు మేనేజరు డ) ఇతరులు

మీ జవాబు మరియు కారణం:

**సందర్భం 2:** 250 మంది జనాభా ఉన్న పల్లెటూరిలో ‘గ్రామపంచాయతీ’ స్థాపించడం వీలవుతుందా? ఒకవేళ వీలుకానట్లయితే అక్కడ ఏ ప్రభుత్వ సంస్థ పని చేయును?

మీ జవాబు మరియు కారణం:

ప్ర. 4 కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.




ప్ర. 5 కింది పట్టికను పూర్తి చేయండి. (మహారాష్ట్రలో గ్రామీణ స్థానిక ప్రభుత్వ సంస్థలు - మూడు అంచెల నిర్మాణం)

| స్థాయి | ప్రజాప్రతినిధి ప్రముఖుడు | పరిపాలనా ప్రముఖుడు |
|---|---|---|
| గ్రామ పంచాయతి | | |
| పంచాయతీ సమితి | | |
| జిల్లా పరిషత్ | | |

## ఉపక్రమం

1. మీ పరిసరాలలో ఇటీవలి కాలంలో జరిగిన అభివృద్ధి పనుల సమాచారాన్ని సేకరించి దానిపై తరగ తిలో చర్చించండి.
2. పరిసరాలలో అభివృద్ధి పనుల వలన పర్యావరణ సంరక్షణ జరిగిందా లేక నష్టం జరిగిందా. ఈ విషయంపై తరగతిలో రెండు జట్లు తయారు చేసి చర్చను నిర్వహించండి.
3. ఆధునిక గ్రామపంచాయతీని పోలిన ఇతర నిర్మాణాలు ప్రాచీన భారతదేశంలో ఏమి ఉన్నాయో కనుగొని, చర్చించండి.

ఉదా:

- గ్రామాలు
- మహాత్మా బసవేశ్వరుని కాలం నాటి అనుభవమంటపం.
- కౌటిల్యుని అర్థశాస్త్రంలో ప్రభుత్వ నిర్మాణం.

✻✻✻✻

# 5 స్థానిక ప్రభుత్వ సంస్థలు (పట్టణ విభాగం)



| | |
|---|---|
| 5.1 నగర పంచాయతి | 5.3 మహానగరపాలిక (పురపాలక సంస్థ) |
| 5.2 నగరపరిషత్ | 5.4 కంటోన్మెంట్ బోర్డు (కటక్ మండలి) |

గత పాఠంలో మనం గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక ప్రభుత్వ సంస్థల గురించి అధ్యయనం చేశాము. ఈ పాఠంలో మనం పట్టణ స్థాయిలోని ప్రభుత్వ నిర్మాణం మరియు పనుల గురించి అర్థం చేసుకుందాం. పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థలలో నగరపంచాయతీ, నగరపరిషత్, మహానగరపాలిక మరియు కంటోన్మెంట్ బోర్డులు ఉంటాయి.

పట్టణీకరణ కారణంగా మన దేశంలో నగరాల సంఖ్య పెరుగుతోంది. పట్టణంలోని ప్రభుత్వ యంత్రాంగం మరియు పరిపాలన గురించిన వివరాలు తెలుసుకుందాం.



**చర్చించండి.**

పట్టణాలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించండి.

## 5.1 నగర పంచాయతి

గ్రామీణ జనాభా పట్టణీకరణ చెందడం ప్రారంభమైనప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆ జనాభా కోసం ఒక నగరపంచాయతీని ఏర్పాటు చేస్తుంది. నగర పంచాయతి అనేది ఒక పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థ. పదకొండు వేల కంటే ఎక్కువ మరియు ఇరవై ఐదు వేల కంటే తక్కువ జనాభా ఉన్న పట్టణంలో నగర పంచాయతి ఏర్పాటు చేయబడును. నగర పంచాయతి ఏర్పాటుకు ప్రధానమైన షరతు జనాభా.

### 5.1.1 నగర పంచాయతి నిర్మాణం

నగర పంచాయతి సభ్యులు వయోజన మరియు రహస్య ఎన్నికల పద్ధతి ద్వారా ఎన్నుకోబడతారు. నగర పంచాయతి సభ్యుల ఎన్నిక కోసం వార్డులు ఏర్పాటు చేయబడతాయి. ఆ వార్డుల నుండి సభ్యులు ఎన్నుకోబడతారు. అధ్యక్షుడు ప్రజల ద్వారా నేరుగా ఎన్నుకోబడతారు. నగరపంచాయతీలో కనిష్ఠంగా 17 మరియు గరిష్ఠంగా 20 మంది సభ్యులు ఉంటారు. మహిళలు మరియు వెనుకబడిన వర్గాల కోసం కొన్ని స్థానాలు అరక్షితం చేయబడతాయి.



**మీకు తెలుసా?**

మహారాష్ట్రలో మొత్తం 146 నగరపంచాయతీలు ఉన్నాయి. అత్యధిక నగరపంచాయతీలు నాగపూర్ విభాగంలో ఉన్నాయి.

నగరపంచాయతీ ప్రముఖుడిని 'అధ్యక్షుడు'(చైర్మన్) అని అంటారు. అధ్యక్షుడిని ప్రజలు నేరుగా ఎన్నుకొంటారు. అతని పదవీకాలం ఐదు సంవత్సరాలు. నగరపంచాయితికి సంబంధించిన అన్ని కార్యకలాపాలు అతని అధ్యక్షతన జరుగుతాయి.

**పట్టణ ప్రభుత్వ సంస్థలు:**

- మహానగర పాలిక
  - మహాపౌర్ (మేయర్)
  - ఉపమహాపౌర్ (డి. మేయర్)
  - ఆయుక్త (కమీషనర్)
- కంటోన్మెంట్ బోర్డ్
  - అధ్యక్షులు
  - ఉపాధ్యక్షులు
  - కార్యనిర్వాహక అధికారి
- నగర పరిషత్
  - నగరాధ్యక్షుడు (మేయర్)
  - ఉప నగరాధ్యక్షుడు
  - ముఖ్యాధికారి
- నగర పంచాయతి
  - అధ్యక్షుడు
  - ఉపాధ్యక్షుడు
  - కార్యనిర్వాహక అధికారి

## నగర పంచాయతి నిర్మాణం

### నగరపంచాయితీ

11,000 నుండి 25,000 వేల జనాభా ఉన్న పట్టణాలలో స్థాపన.

### ప్రజా ప్రతినిధులు

**అధ్యక్షుడు**
- ప్రజలచేత నేరుగాఎన్నికగును.
- 5 సంవత్సరాల పదవీకాలాం.
- నగరపంచాయతీ సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు.

**ఉపాధ్యక్షుడు**
- ఎన్నికైన సభ్యులలో నుండి ఎన్నుకోబడతాడు.
- 5 సంవత్సరాల పదవీకాలాం.
- నగరపంచాయతీ అధ్యక్షుడు అందుబాటులో లేనప్పుడు బాధ్యతల స్వీకరణ.

**సభ్యులు**
- ఎన్నికైన సభ్యులు ప్రజలచేత వార్డుల ప్రకారం ఎన్నికలు.
- వార్డుల సంఖ్య జనాభాపై ఆధారపడి ఉంటుంది.
- 5 సంవత్సరాల పదవీకాలం.

**స్వీకృత సభ్యులు**
- ప్రత్యేక జ్ఞానం లేదా అనుభవం ఉన్న వ్యక్తి.
- నగరాధ్యక్షుని ద్వారా ఎంపిక.
- పరిమిత సంఖ్య

### పరిపాలన (ప్రభుత్వ విభాగం)

**కార్యనిర్వాహక అధికారి**
- రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పరిపాలనా ప్రముఖుడు.
- నగరపంచాయతీ నిర్ణయాలను అమలు చేయడం.

**ఉద్యోగులు**
- వివిధ విభాగాల ఉద్యోగులు (ఉదా. ఆరోగ్యం, నీటి సరఫరా, దైనందిన కార్యకలాపాలను పర్యవేక్షించడం.)

### చేసి చూడండి.

క్రింది చిత్రంలో నగరపంచాయతీ పనులను చూపబడ్డాయి. వాటి పేర్లను రాయండి.

**నగరపంచాయతీ పనులు**



నగరపంచాయతీ తన అధికార పరిధిలో వివిధ పన్నులను విధిస్తుంది. నగరపంచాయతీకి లభించే పన్నుల నుండే అది తన పనులన్ని పూర్తి చేస్తుంది. అంతే కాకుండా వాటికి కొన్ని ప్రభుత్వ నిధులు లభిస్తాయి.

## 5.2 నగరపరిషత్

25 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాలలో నగరపరిషత్ (పురపాలక సంఘం) స్థాపించబడుతుంది. జనాభా ప్రమాణాల ఆధారంగా పురపాలక సంఘం A, B మరియు C తరగతులుగా వర్గీకరించబడతాయి.




## 5.2.1 నగరపరిషత్ నిర్మాణం

నగరపరిషత్ సభ్యులు రహస్య మరియు వయోజన ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకోబడతారు. వారిని 'నగర సేవకులు' (కౌన్సిలర్) అంటారు. నగరపరిషత్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది.

### మీకు తెలుసా?

మహారాష్ట్రలో మొత్తం 248 నగర పరిషత్తులు ఉన్నాయి. వాటిలో అత్యధికంగా 50 నగర పరిషత్ లు పుణె మరియు 49 నగరపరిషత్తులు ఛత్రపతి సంభాజీ నగర్ విభాగంలో ఉన్నాయి. అమరావతిలో 41, నాశిక్ లో 45, నాగపూర్‌లో 41 మరియు కొంకణ్ విభాగంలో 22 నగరపరిషత్తులు ఉన్నాయి.

సందర్భం: (https://mahadma.maharashtra.gov.in/)

**నగర పంచాయతి మరియు నగరపరిషత్తు పనులు**

| ప్రధాన రకం | పని స్వరూపం | వివరాలు |
|---|---|---|
| 1. అవసరమైన పనులు | ఆరోగ్యం | 1) నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మరియు సార్వజనిక ఆరోగ్య సేవలను అందించడం.<br>2) సార్వజనిక వైద్యశాలలను నిర్మించి ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలను అందించడం.<br>3) అంటువ్యాధులను నియంత్రించడం.<br>4) బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత ఉంచడం మరియు చెత్తచెదారాన్ని నిర్వహించడం.<br>5) పట్టణంలో మురుగునీటి కాలువల వ్యవస్థను నిర్మించడం మరియు త్రాగు నీటిని అందించడం.<br>6) నగరంలో ఆరోగ్య సమస్యల పై ప్రజల్లో అవగాహన కల్పించడం. |
| | విద్య | 1) ప్రాథమిక విద్యను ఏర్పాటు చేయడం.<br>2) సమాజంలోని అణగారిన వర్గాలను విద్యాప్రవాహంలోకి తీసుకురావడం కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించడం.<br>3) అవసరాన్నిబట్టి కొత్త పాఠశాలలను ప్రారంభించి వాటిని నిర్వహించడం.<br>4) పాఠశాల విద్యతో బాటు వివిధ రంగాలలో వృత్తి విద్యను అందించడం. |
| | ఇతర పనులు | 1) రోడ్లు మరియు వీధి దీపాలను ఏర్పాటు చేయడం.<br>2) పట్టణంలోని ప్రజల జనన మరణాల మరియు వివాహాలను నమోదు చేయడం.<br>3) వివిధ రకాల పన్నులను విధించడం.<br>4) పట్టణంలో స్మశాన వాటికలు మరియు ఖనన స్థలాలను ఏర్పాటు చేయడం. |
| 2. ఐచ్ఛిక పనులు | | 1) సార్వజనిక ఉద్యానవనాలు, తోటలను అభివృద్ధి చేయడం మరియు నిర్వహించడం.<br>2) వ్యాయామశాలలు, ధర్మశాలలను నిర్మించడం<br>3) ఆటల మైదానాలను అందించడం.<br>4) పేదలకు ఇండ్లను నిర్మించడం.<br>5) ఉపాధి కల్పించడం. |

### 5.2.2 నగరాధ్యక్షుడు

నగరపరిషత్ (పురపాలకసంఘం) ప్రముఖుడిని నగరాధ్యక్షుడు అని అంటారు. అతన్ని ప్రజలు నేరుగా ఎన్నుకుంటారు. అతని పదవీ కాలం ఐదు సంవత్సరాలు. నగరాధ్యక్షుడు నగరానికి ప్రథమ పౌరుడు. నగరపరిషత్ యొక్క అన్ని సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. నగరపరిషత్ ఆర్థిక పరిపాలనపై నగరాధ్యక్షుడు పర్యవేక్షిస్తాడు. నగరాధ్యక్షుని గైర్హాజరులో ఉపనగరాధ్యక్షుడు అతని విధులను నిర్వహిస్తాడు. ఉపనగరాధ్యక్షుడు నగరపరిషతు ఎన్నికైన సభ్యులలో నుండి ఏన్నుకోబడతాడు.

### 5.2.3 ముఖ్యాధికారి:

నగరపరిషత్ యొక్క పరిపాలన ప్రముఖుడిని ముఖ్యాధికారి అంటారు. అతడు రాష్ట్ర ప్రభుత్వ అధికారి. అతడు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే పరీక్షల ద్వారా ఎంపిక చేయబడతాడు. నగరపరిషత్ యొక్క పరిపాలనా పనులకు అతడు బాధ్యత వహిస్తాడు.

### 5.2.4 నగరపరిషత్ యొక్క ఆదాయ వనరులు

నగరపరిషత్తు్క తన స్వతంత్ర ఆదాయ వనరులు ఉన్నాయి. నగరపరిషత్ తన పరిధిలో వివిధ పన్నులను విధిస్తుంది. నగరపరిషత్ భూములు మరియు భవనాలు, దిగుమతి వస్తువులు, వ్యాపారాలు, గృహాలు, వాణిజ్యం మరియు ఉపాధి, నాట్యగృహాలు (థియేటర్లు) మరియు చలనచిత్ర గృహాలు, నీటి సరఫరా మొదలగు వాటిపై పన్నులు విధిస్తుంది. నగరపరిషత్ యొక్క ఖర్చులు ముఖ్యంగా పన్నుల ద్వారా లభించే ఆదాయంపై నిర్వహించబడును. అంతేకాకుండా నగరపరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం మరియు నిధులు లభిస్తాయి.

### 5.3 మహానగరపాలిక (పురపాలక సంస్థ)

మహానగరపాలిక అనేది ఒక పట్టణ స్థానిక ప్రభుత్వ సంస్థ. మూడు లక్షలకు పైగా జనాభా ఉండి నగర ఆదాయం కనీసం 2 కోట్లు ఉన్న పట్టణాలలో మహానగరపాలిక స్థాపించబడుతుంది. మహానగరపాలికను స్థాపించే అధికారం మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. మహారాష్ట్రలో ముంబయి మొదటి మహానగరపాలిక. ప్రస్తుతం మహారాష్ట్రలో మొత్తం 29 మహానగరపాలికలు ఉన్నాయి.



ముంబయి మహానగరపాలిక

### 5.3.1 మహానగరపాలిక నిర్మాణం

మహానగరపాలిక సభ్యుల సంఖ్య పట్టణం జనాభాను బట్టి నిర్ణయింపబడుతుంది. ప్రతి మహా నగరపాలిక సభ్యుల సంఖ్య రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది. సభ్యుల సంఖ్య నిర్ధారించబడిన తరువాత జనాభా ఆధారంగా పట్టణం వివిధ వార్డులుగా విభజించబడుతుంది. ప్రస్తుతం మహారాష్ట్రలో నలుగురు సభ్యుల వార్డుల వ్యవస్థ ఉంది. కేవలం ముంబయి మహానగరపాలికలో ఒకే సభ్యుడు ఉన్న వార్డులు ఉన్నాయి.

మహానగరపాలికలో కనీస సభ్యుల సంఖ్య 65. ముంబయి మహానగరపాలికలో అత్యధికంగా 227 మంది సభ్యులు ఉన్నారు. వార్డు నుండి ఎన్నికై వచ్చిన సభ్యులను 'నగరసేవకులు (కార్పోరేటర్)' అని అంటారు. నగరసేవకుల ఎన్నిక వయోజన మరియు రహస్య ఓటింగు పద్ధతి ద్వారా జరుగును. నగర సేవకుని పదవీ కాలం ఐదు సంవత్సరాలు.

మహానగరపాలిక పదవీ కాలం ఐదు సంవత్సరాలు ఉంటుంది. పదవీ కాలం ముగియక ముందే మహానగరపాలికను రద్దు చేయవచ్చును. మహానగరపాలిక రద్దు చేయబడిన తరువాత లేక దాని పదవీ కాలం ముగిసిన తరువాత ఆరు నెలలలోపు మహానగరపాలిక ఎన్నికలు నిర్వహించడం తప్పని

### మహానగరపాలిక నిర్మాణం




మహానగరపాలిక అధ్యక్షుడిని 'మహాపౌర్' (మేయర్) అని ఉపాధ్యక్షుడిని 'ఉపమహాపౌర్' (డిప్యూటి మేయర్) అని అంటారు. మహాపౌర్ మరియు ఉపమహాపౌరుల పదవీ కాలం రెండున్నర సంవత్సరాలు ఉంటుంది. వారు తమ పదవీ కాలం ముగియక ముందే పదవులకు రాజీనామా చేయవచ్చును.

### 5.3.2 మహానగర పాలిక కమిషనర్ (ఆయుక్త)

మహానగరపాలిక యొక్క ముఖ్య పరిపాలనా అధికారిగా కమిషనర్ ఉంటాడు. అతని మార్గదర్శనంలో మహానగరపాలిక అన్ని వ్యవహారాలు నిర్వహించబడతాయి. మహానగరపాలిక కమిషనర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. కమిషనర్ పదవిలో ఉండే అధికారి ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (I.A.S.) అధికారి. పట్టణ పాలనకు సంబంధించిన ప్రధాన బాధ్యత మహానగరపాలిక కమిషనర్‌పై ఉంటుంది.

### 5.3.3 మహానగరపాలిక విధులు

**మహానగర విధులు రెండు రకాలు: అవసరమైనవి మరియు ఐచ్ఛికమైనవి.**

| అవసరమైన విధులు | ఐచ్ఛిక విధులు |
|---|---|
| పట్టణ నీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల వ్యవస్థను ఏర్పాటు చేయడం. | పట్టణంలో ఉద్యానవనాలను నెలకొల్పడం |
| విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం మరియు మరమ్మత్తు, పట్టణ పరిశుభ్రత, ఆసుపత్రుల ఏర్పాట్లు. | స్టేడియం, నాట్యగృహాలు, వస్తుప్రదర్శన శాలలను నిర్మించడం. |
| స్మశాన వాటికలు, ఖనన స్థలాలు ఏర్పాటు చేయడం మరియు జనన-మరణాల నమోదులను నిర్వహించడం | పట్టణంలో వినోద సౌకర్యాలు కల్పించడం. |

| | |
|---|---|
| ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్యను అందించడం. | రోడ్డుకు ఇరువైపులా మరియు ఇతర చోట్ల చెట్లు నాటడం. పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దడం. |
| అంటు వ్యాధుల నియంత్రణ | సార్వజనిక వాచనాలయాలు మరియు గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం. |
| పట్టణంలో రవాణా అనగా పరివహణ వ్యవస్థ ఏర్పాటు చేయడం. | యాత్రలు, ప్రదర్శనలు నిర్వహించడం, పట్టణంలోని వీధి జంతువులను నియంత్రించడం. |
| శిథిలావస్థకు చేరుకున్న ప్రమాదకర భవనాల నుండి ప్రజలను రక్షించడం. | ఇతర పనులు |

### 5.3.4 మహానగరపాలిక యొక్క వివిధ సమితులు

మహానగరపాలిక వివిధ సమితులు మాధ్యమం ద్వారా పనులను చేస్తుంది.

- ఉదా. స్థాయి సమితి, విద్యా సమితి, రవాణా సమితి, ప్రజా ఆరోగ్య సమితి, న్యాయ సమితి, సార్వజనిక నిర్మాణ సమితి మరియు మార్కెట్ సమితి మొదలగునవి.

స్థాయి సమితి మహానగరపాలికలో అత్యంత ముఖ్యమైన సమితి.

### 5.3.5 మహానగరపాలిక యొక్క ఆదాయ వనరులు

**మహానగరపాలికకు రెండు ఆదాయ వనరులు ఉన్నాయి.**

1. మహానగరపాలిక ప్రత్యక్ష పన్నులు విధించడం ద్వారా ఆదాయాన్ని పొందుతుంది. ప్రత్యక్ష పన్నుల లో ఆస్తి పన్ను, రవాణా పన్ను, చలన చిత్రాలు మరియు ప్రకటనలపై పన్ను, నీటి పన్ను మొదలగువి ఉంటాయి.

2. పరోక్ష ఆదాయంలో రుసుము సహాయక వసూళ్లు మరియు ప్రభుత్వ నిధులు మరియు ఆర్థిక సహాయం ఉంటాయి. అంతే కాకుండా ప్రజా ప్రయోజన పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వ అనుమతితో ఋణాలు తీసుకునే హక్కు మహానగరపాలికకు ఉంది.

### 5.4 కంటోన్మెంట్ బోర్డు (కటక్ మండలి)

కంటోన్మెంట్ బోర్డు అనేది ఒక రకమైన పట్టణ పరిపాలన. దీనిని 'సైనిక శిబిరాల బోర్డు' అని కూడా అంటారు. కంటోన్మెంట్ బోర్డు 1924 సంవత్సరంలో స్థాపించబడింది. ఎక్కడైతే సైనిక శిబిరం ఉంటుందో ఆ చోట్ల ఇతర పౌరులు కూడా నివాసముంటారు. అటువంటి సైనిక ప్రాంతంలోని పౌరులకు సౌకర్యాలు కల్పించడానికి మరియు వారి పౌర అవసరాలు తీర్చడానికి కంటోన్మెంట్ బోర్డు స్థాపించ బడింది.





**మీకు తెలుసా?**

భారతదేశంలో 72 కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. వీటిలో 7 కంటోన్మెంట్ బోర్డులు మహారాష్ట్రలో ఉన్నాయి. అవి ఈ విధంగా ఉన్నాయి. ఖడ్కి, పుణె క్యాంప్, దేహూ రోడ్ (పుణె), భింగార్ (అహిల్యానగర్), దేవలాలి (నాశిక్), ఛత్రపతి సంభాజీనగర్ మరియు కామఠీ (నాగపూర్).

భారతదేశంలోని అన్ని కంటోన్మెంట్ బోర్డులు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉన్నాయి. వివిధ కంటోన్మెంట్ బోర్డులలో సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది. కంటోన్మెంట్ బోర్డు పరిపాలనా ప్రముఖుడు కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక కార్యనిర్వాహక అధికారి. కంటోన్మెంట్ బోర్డు యొక్క జనాభా ప్రకారం వార్డులు ఏర్పాటు చేయబడతాయి. ఆ వార్డుల నుండి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు కంటోన్మెంట్ బోర్డు సభ్యులుగా ఉంటారు. వారి పదవీ కాలం ఐదు సంవత్సరాలు. ఇది కాకుండా ప్రభుత్వం నియమించిన సమాన సంఖ్యలో సైనిక అధికారులు కూడా ఉం టారు. కంటోన్మెంట్ బోర్డు పరిపాలన వీరందరి ద్వారా నిర్వహించబడుతుంది.

కంటోన్మెంట్ బోర్డు ప్రధాన సైనిక అధికారి కంటోన్మెంట్ బోర్డుకు పదవీరీత్యా అధ్యక్షుడిగా ఉంటాడు. కంటోన్మెంట్ బోర్డు ఉపాధ్యక్షుడు పట్టణ ప్రాంతంలోని సాధారణ ప్రజల ప్రతినిధిగా ఉంటాడు.

### 5.4.1 కంటోన్మెంట్ బోర్డు లక్షణాలు

- కంటోన్మెంట్ బోర్డును భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ ద్వారా ఏర్పాటు చేయబడుతుంది.
- కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏకైక స్థానిక ప్రభుత్వ సంస్థ.
- కంటోన్మెంట్ బోర్డుల ఖర్చులకు అవసరమైన ఆర్థిక సహాయం రక్షణ మంత్రిత్వ శాఖ ద్వారా అందుతుంది.
- శిబిరంలో సైనికులకు మరియు వారితో పాటు నివసిస్తున్న పౌరులకు అవసరమైన సేవలను అందిస్తుంది.
- ఇది సైనిక స్థావరాలు ఉన్న ప్రాంతాలలో పరిపాలనా వ్యవహారాలను నిర్వహిస్తుంది.

### 5.4.2 కంటోన్మెంట్ బోర్డు విధులు

- సైనిక మరియు పౌర నివాస ప్రాంతాలలో స్థానిక పరిపాలనను పర్యవేక్షించడం.
- శిబిర ప్రాంతాలలో విద్య, ఆరోగ్యం, మార్కెట్ వ్యవస్థ, నీటి సరఫరా, రోడ్లు మొదలగు వాటిని ఏర్పాటు చేయుట.
- వీధిదీపాలు, ఉద్యానవనాలు, పరిశుభ్రత మొదలగు ప్రాథమిక సౌకర్యాలు అందించడం.
- శిబిర ప్రాంతాలలో పిల్లలకు విద్యను అందించడానికి పాఠశాలలను నడపడం మరియు విద్యా సౌకర్యాలను కల్పించడం.

**కంటోన్మెంట్ బోర్డు (కటక మండలి): శ్రేణి మరియు సంఖ్య**

| శ్రేణి | జనాభా ప్రమాణాలు | మొత్తం సభ్యులు | సభ్యుల కూర్పు: ఎన్నికైన సభ్యులు | | సభ్యుల కూర్పు: నియమించబడిన సభ్యులు |
|---|---|---|---|---|---|
| ప్రథమ శ్రేణి (I) | 50,000 కంటే ఎక్కువ | 15 | 7 ఎన్నికైన | + | 8 నియమించబడిన/ఎక్స్ అఫీషియో |
| ద్వితీయ శ్రేణి (II) | 10,000 నుండి 50,000 | 15 | 7 ఎన్నికైన | + | 8 నియమించబడిన/ఎక్స్ అఫీషియో |
| తృతీయ శ్రేణి (III) | 2,500 నుండి 10,000 | 9 | 4 ఎన్నికైన | + | 5 నియమించబడిన/ఎక్స్ అఫీషియో |
| చతుర్థ శ్రేణి (IV) | 2,500 కంటే తక్కువ | 3 | 1 ఎన్నికైన | + | 2 నియమించబడిన/ఎక్స్ అఫీషియో |

**ప్రత్యేక గమనిక:** కంటోన్మెంట్ బోర్డులో సైనిక పరిపాలన ఆధిపత్యాన్ని నిలపడానికి ఎన్నికైన సభ్యుల కంటే 8 నియమించబడిన/ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య ఎల్లప్పుడు ఒకటి ఎక్కువగా ఉంటుంది.

- అగ్ని మాపక దళాన్ని ఏర్పాటు చేయడం.
- వైద్యశాలలు, టీకా ప్రచారాలు మొదలైనవి ఏర్పాటు చేయడం.
- రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటి వాటిని సంరక్షించడం.
- స్థానిక పన్నులను వసూలు చేయడం మరియు ఆ పన్నుల ఆదాయం నుండి పౌరులకు సౌకర్యాలు కల్పించడం.

**కంటోన్మెంట్ బోర్డు ఆదాయ వనరులు**

- కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రత్యక్ష పన్నుల నుండి లభించే ఆదాయం.
- కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్రీయ రక్షణ మంత్రిత్వ శాఖ నుండి ఆర్థిక సహాయం.



## స్వీయ అధ్యయనం

ప్ర.1 కింది చిత్రాలను చూచి మీ పరిసరాలలో ఈ సౌకర్యాన్ని కల్పించే స్థానిక ప్రభుత్వ సంస్థ ఏదో రాయండి.



ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంస

........................................



ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంస

........................................



ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంస

........................................




ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్న సంస

........................................

ప్ర. 2 నేను ఎవరో చెప్పండి చూద్దాం?

1. జనాభా తక్కువ కానీ పట్టణీకరణ కొనసాగుతోంది. నేనెవరిని?

..............................................................

2. నేను లేకుండా నగరపరిషత్ అంచనా పత్రం (బడ్జెట్) ఆమోదించబడదు. నేనెవరిని?

..............................................................

3. నేను ఒక పెద్ద పట్టణానికి 'పరిపాలన వెన్నెముక'ను, నన్ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది, నేనెవరిని?

..............................................................

ప్ర. 3 కింది సంకల్పనా చిత్రాన్ని పూర్తి చేయండి.

| ప్రభుత్వ సంస్థలు | ఎన్నికైన ప్రధాన పదాధికారి | పరిపాలనా అధికారి |
|---|---|---|
| నగరపంచాయతి (పురపాలకసంఘం) | అధ్యక్షుడు | .................... |
| .................... | .................... | ముఖ్యాధికారి |
| .................... | మహాపౌర్(మేయర్) | .................... |

ప్ర. 4 పట్టణ స్థానిక స్వపరిపాలన సంస్థ అందించే కనీసం 5 సౌకర్యాలు కలిగిన ఒక 'ఆదర్శ పట్టణం' సంకల్పనా చిత్రాన్ని గీయండి.

(ఉదా. సైకిల్ ట్రాక్లు, సౌరశక్తి దీపాలు, చెత్తచెదారాల వర్గీకరణ కేంద్రాలు, ఉద్యానవనాలు, తాగునీటి సౌకర్యాలు మొదలగునవి)

ప్ర.5 మీ పట్టణాన్ని 'స్మార్ట్ మరియు పరిశుభ్రమైన పట్టణం'గా మార్చడానికి కనీసం 5 నినాదాలను తయారుచేయండి.

ఉదా. "ఈ నగరం మన ఇల్లు, దానిని శుభ్రంగా ఉంచడం మన కర్తవ్యం!'

మీ నినాదాలు:

1. ................................................

2. ................................................

3. ................................................

4. ................................................

**ఉపక్రమం**

1. పరిసరాలలో సార్వజనిక ఉద్యానవనాల ప్రస్తుత పరిస్థితి చూసి అక్కడ ఏ కొత్త సౌకర్యాల అవసరం ఉందో రాయండి.
2. పట్టణంలో సార్వజనిక గోడలపై స్థానిక ప్రభుత్వం పరిశుభ్రత సందేశాన్ని తెలియజేస్తూ చిత్రాలను గీసారా? లేదా అనేది పరిశీలించి ఆ చిత్రాల ద్వారా తెలియజేయబడిన సందేశాలను ఒక నోటుపుస్తకంలో రాయండి.

***

# 6 జిల్లా పరిపాలన




6.1 జిల్లా పరిపాలన పరిచయం
6.2 జిల్లా రెవెన్యూ పరిపాలన: నిర్మాణం, పనులు, అధికారాలు
6.3 జిల్లా పోలీసు వ్యవస్థ: నిర్మాణం, విధులు మరియు అధికారాలు
6.4 జిల్లా న్యాయ పరిపాలన: నిర్మాణం మరియు విధులు




"పిల్లల్లారా, మనం ఒక చాలా పెద్ద ఓడలో ఉన్నామని ఊహించండి. ఈ ఓడలో వేలాది మంది నివసిస్తున్నారు. ఒకరికి ఆకలి వేస్తుంది, ఒకరు ఆసుపత్రికి వెళ్ళాలి, మరొకరికి ఆడుకోవడానికి సురక్షితమైన స్థలం కావాలి. ఇప్పుడు చెప్పండి, ఇంత పెద్ద ఓడలో గందరగోళం జరగకుండా ఉండాలంటే ఎవరిదో ఒకరి అవసరం ఏర్పడుతుందా లేదా?" అందుకే ఓడలలో కెప్టెన్లు ఉంటారు. ఈ కెప్టెన్లు ఓడలకు నాయకులు. ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు వారు తమ సహోద్యోగులు సహాయంతో ఆ సమస్యలను పరిష్కరిస్తారు. ఓడ తన గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడానికి 'కెప్టెన్' పాత్ర చాలా కీలకం.

మన జిల్లా అనగా సరిగ్గా ఈ 'ఓడ' వంటిది మరియు జిల్లా కలెక్టర్ దాని 'కెప్టెన్'!.



సాంగ్లీ జిల్లాధికారి కార్యాలయం

## 6.1 జిల్లా పరిపాలన పరిచయం

భారదేశంలోని రాష్ట్రాలు వివిధ జిల్లాల ద్వారా ఏర్పడ్డాయి.

**జిల్లా పరిపాలన నిర్మాణం**




జిల్లాకు దాని స్వంత పరిపాలనా వ్యవస్థ ఉంది. దీనిని జిల్లా పరిపాలన అంటారు. జిల్లా అనేది పరిపాలనలో ఒక ముఖ్యమైన విభాగంగా పరిగణించబడుతుంది. రాష్ట్ర పరిపాలన మరియు స్థానిక ప్రభుత్వ సంస్థల మధ్య జిల్లా పరిపాలన ఒక ముఖ్యమైన వారధిగా పని చేస్తుంది. జిల్లా పరిపాలన విధులలో రెవెన్యూ వసూలు, సాగు నీటిపారుదల, ప్రజా సంక్షేమ పనులు, అత్యవసర పనులు, చౌక ఆహార ధాన్యాల పంపిణీ, ఎన్నికల నిర్వహణ మరియు స్థానిక ప్రభుత్వ సంస్థల పరిపాలనను పర్యవేక్షించే బాధ్యత మొదలగు పనులు ఉంటాయి.

జిల్లాధికారి (కలెక్టర్) జిల్లా పరిపాలనకు ప్రముఖుడిగా ఉంటాడు. జిల్లాను పరిపాలనా వ్యవస్థలో ప్రధాన విభాగంగా పరిగణిస్తారు. ఇటువంటి ప్రాథమిక పరిపాలనా వ్యవస్థ ద్వారా నిర్వహించబడే అన్ని ప్రజా వ్యవహారాల నిర్వహణయే జిల్లా పరిపాలన. జిల్లా పరిపాలన యొక్క వివిధ విభాగాల సమాచారం కింది విధంగా ఉంటుంది.

## 6.2 జిల్లా రెవెన్యూ పరిపాలన: నిర్మాణం, పనులు, అధికారాలు

జిల్లా రెవెన్యూ వ్యవస్థ అనేది జిల్లా పరిపాలనలో ఒక

ముఖ్యమైన విభాగం, ఇందులో జిల్లాధికారి' ఉపజిల్లాధికారి, ఉప విభాగీయ అధికారి, తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్, మండల అధికారి మరియు గ్రామ రెవెన్యూ అధికారి (తలాఠీ) ఉంటారు. ఈ యంత్రాంగం భూమి, రెవెన్యూ పరిపాలన, శాంతిభద్రతలు, పౌర వ్యవహారాలు, ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ మరియు సహాయక చర్యలు వంటి ముఖ్యమైన బాధ్యతలు నిర్వహిస్తుంది.

**జిల్లా రెవెన్యూ పరిపాలన: నిర్మాణం**

| | |
|---|---|
| 1. జిల్లాధికారి (కలెక్టర్) | జిల్లా ప్రధాన రెవెన్యూ అధికారి. |
| 2. ఉపజిల్లాధికారి (డిప్యూటి కలెక్టర్) | జిల్లాధికారికి సహాయం చేస్తారు. |
| 3. తహసీల్దార్ | తాలూకా ప్రధాన రెవెన్యూ అధికారి. |
| 4. నాయబ్ తహసీల్దార్ | తహసీల్దారులకు సహాయం చేస్తారు. |
| 5. మండల అధికారి/మండల పర్యవేక్షకుడు | అనేక గ్రామ సమూహాలను పర్యవేక్షిస్తారు. |
| 6. తలాఠీ | గ్రామ రెవెన్యూ అధికారి. |
| 7. కోత్వాల్ | తలాఠీలకు సహాయం చేస్తారు. |

### 6.2.1 జిల్లాధికారి (కలెక్టర్)

జిల్లాధికారి భారత పరిపాలనా సేవకు చెందిన అధికారి. అతడు జిల్లా పరిపాలనకు ప్రముఖుడు. అతన్ని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఇతర అన్ని విధులను నిర్వర్తించడంతోబాటు అతడు శాంతి భద్రతలను కాపాడటం మరియు భూమి శిస్తు వసూలు చేయడం వంటి అత్యంత ముఖ్యమైన విధులను కూడా నిర్వర్తించాల్సి ఉంటుంది. దీనితో పాటు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసే అధికారం కూడా జిల్లాధికారికి ఉంటుంది.

**తహసీల్దార్**

జిల్లా అనేది తాలూకాలు అని పిలువబడే వివిధ చిన్న ఉప-విభాగాలతో ఏర్పడి ఉంటుంది. తహసీల్దార్ తాలూకా పరిపాలనకు ప్రముఖుడుగా ఉంటాడు. తాలూకా పరిధిలోని అన్ని గ్రామాలు మరియు కుగ్రామాల పరిపాలనా బాధ్యతలకు అతడు నిర్వహిస్తాడు.



అతడు జిల్లాధికారి నియంత్రణలో పనిచేస్తాడు. అతని విధులు కింది విధంగా ఉన్నాయి:

- భూమి హక్కు పత్రాల నమోదు మరియు విభజన చేయుట.
- భూమి శిస్తు వసూలు చేయడం.
- భూ ఆక్రమణలను తొలగించుట.
- విపత్తు నిర్వహణ మరియు సహాయక పనులలో పాల్గొనుట.
- పౌర సౌకర్యాలకు సంబంధించిన అన్ని ముఖ్యమైన ధృవీకరణ పత్రాలు జారీ చేయుట.



**చేసి చూడండి.**

1. చిత్రాన్ని చూసి మీకు ఏమి అర్థం అయిందో చెప్పండి.
2. బాలికల అభివృద్ధి మరియు విద్య కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి అధిక సమాచారం సేకరించి తరగతి గదిలో సమూహ చర్చ చేయండి.

### తలాఠీ

తలాఠీ గ్రామస్థాయి రెవెన్యూ శాఖలో ఉద్యోగి. గ్రామీణ పౌరపరిపాలనలో అతనికి కింది బాధ్యతలు చేయవలసి ఉంటుంది.

- ఆదాయ వసూలు, పన్నుబకాయిలు వసూలు.
- గ్రామస్థాయి భూసంబంధిత రికార్డులను నిర్వర్తించుట, వాటికి ఉత్తర ప్రత్యుత్తరములనిచ్చుట.
- కరువు సహాయక పనులు చేపట్టడం.
- అప్పగించిన ఎన్నికల విధులను నిర్వహించడం.
- జిల్లాధికారి ఎప్పటికప్పుడు సూచించిన విధంగా రిజిస్ట్రేషన్, పుస్తకాలు, జమ, ఖర్చుల పద్దులు నిర్వహించడం మొదలగునవి.

తలాఠీపై ప్రత్యక్ష నియంత్రణా మండల అధికారి మరియు ఆ తర్వాత తహసీల్దార్ ఉందురు.



**తెలుసుకుందాం**

మహారాష్ట్రకు చెందిన కొంతమంది ప్రభుత్వ అధికారులు పేర్కొనదగిన పనులు:

**డా. రాజేంద్ర భారూడ్ (ప్రభుత్వ అధికారి IAS)**

కోవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడానికి, అప్పటి నందుర్బార్ జిల్లాధికారి డా. రాజేంద్ర భారూడ్ తన వైద్య పరిజ్ఞానాన్ని ఉపయోగించి 'ఆక్సీజన్ ప్లాంట్' తయారు చేశాడు.

ఫలితంగా: నందుర్బార్ జిల్లా ఆక్సీజన్ లభ్యత విషయంలో స్వయం సమృద్ధిని సాధించింది. కొ రోనా సోకిన ఆదివాసులు వేరుగా ఉంచడానికి అతడు పాఠశాలలు, కమ్యూనిటి సెంటర్లు, హాస్టళ్లు మరియు ధర్మశాలలలో ఆక్సీజన్ సౌకర్యాలతో పడకలను సిద్ధం చేశాడు.

**ఈ.జడ్. ఖోబ్రగడే (మాజీ ప్రభుత్వ IAS అధికారి)**

భారత పరిపాలనా సేవలో ఉన్నప్పుడు ఈ.జెడ్. ఖోబ్రగడే రాజ్యాంగంపై అవగాహన కల్పించే లక్ష్యంతో నాగపూర్ జిల్లాలో ప్రతి పాఠశాలలో 'రాజ్యాంగ పీఠిక పఠనం' అనే కార్యక్రమాన్ని అమలు చేశాడు. ఈ కార్యక్రమాన్ని గమనించిన మహారాష్ట్ర ప్రభుత్వం 2008 సం॥ నుండి మహారాష్ట్రలోని ప్రతి పాఠశాలలో రాజ్యాంగ పీఠిక పఠనాన్ని తప్పనిసరి చేసింది.

### 6.2.2 జిల్లా పరిపాలన ద్వారా చేయబడే ముఖ్యమైన పథకాలు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలను అమలు చేసే బాధ్యత జిల్లాధికారిపై ఉంటుంది. జిల్లాధికారి అభివృద్ధి, సంక్షేమ స్వరూపం కలిగిన వివిధ పథకాలను అమలు చేస్తాడు. వాటి వివరాలు కింది విధంగా ఉన్నాయి:

**1. సామాజిక మరియు సంక్షేమ పథకాలు:** సమాజంలోని స్త్రీలు, పిల్లలు, వెనుకబడిన వర్గాలు, సామాజిక మరియు ఆర్థికంగా బలహీన వర్గాలు మొదలైన వారి కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలు. ఉదా. బేటీ బచావో బేటీ పఢావో యోజన, అంత్యోదయ యోజన మొదలగునవి.

**2. గ్రామీణాభివృద్ధి మరియు ఉపాధికల్పన పథకాలు:** గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి మరియు రవాణా మరియు సమాచార వ్యవస్థలకు సంబంధించిన పథకాలు, ఉదా. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన, జాతీయ మరియు మహారాష్ట్ర రాష్ట్ర గ్రామీణ జీవనోన్నతి అభియాన్, ముఖ్యమంత్రి గ్రామ సడక్ యోజన మొదలగునవి.

**3. వ్యవసాయ పథకాలు:** వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, నీటిపారుదల మరియు నిల్వ సౌకర్యాలను మెరుగుపరచడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం, రైతులకు ఋణాలు అందించడం మొదలైన పథకాలను జిల్లా పరిపాలనా యంత్రాంగం అమలు చేస్తుంది. ఉదా. ప్రధాన మంత్రి కృషి యోజన మొదలగునవి.



**చెప్పుకోండి చూద్దాం!**

మీరు జిల్లాధికారి అయితే. మీరు ఏమేమి చేస్తారు?

## 6.3 జిల్లా పోలీసు వ్యవస్థ: నిర్మాణం, విధులు మరియు అధికారాలు

జిల్లా పోలీసు యంత్రాంగం యొక్క ముఖ్యమైన విధులు అనగా ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ మొదలైనవి. పోలీసు యంత్రాంగం అప్రమత్తత వలన ప్రజలకు భద్రత మరియు న్యాయం లభిస్తుంది. పౌరుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించబడుతుంది.

జిల్లా స్థాయి పోలీసు యంత్రాంగానికి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రముఖుడు. జిల్లాలోని అన్ని పోలీసు యంత్రాంగాలు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నియంత్రణలో పని చేస్తాయి. అతడిని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎంపిక చేస్తుంది.



**వెదకుదాం పదా!**

'సద్రక్షణాయ ఖలనిగ్రహాయ" అనేది మహారాష్ట్ర పోలీస్ సేవా దళం యొక్క నినాదం. ఈ వాక్యం యొక్క అర్థాన్ని కనుగొనండి.

| జిల్లా పోలీసు పరిపాలనా యంత్రాంగం నిర్మాణం |
|---|
| 1. పోలీస్ (అధీక్షక్) సూపరింటెండెంట్ (S.P.) |
| 2. అప్పర్ పోలీస్ (అధీక్షక్) సూపరింటెండెంట్ ( Addl. S.P.) |
| 3. పోలీస్ ఉప(అధీక్షక్) సూపరింటెండెంట్ ( Dy.S.P.) |
| 4. పోలీస్ నిరీక్షక్ ( P.I.) |
| 5. సహాయక పోలీస్ నిరీక్షక్ ( A.P.I) |
| 6. ఉప నిరీక్షక్ ( P.S.I) |
| 7. సహాయక్ పోలీస్ ఉప నిరీక్షక్ ( A.S.I.) |
| 8. పోలీస్ హవాల్దార్ (H.C.) |
| 9. పోలీస్ శిపాయి (P.C.) |

### 6.3.2 పోలీస్ సూపరింటెండెంట్ యొక్క విధులు మరియు అధికారాలు

- జిల్లాలో నేరాలను నివారించడం మరియు నియంత్రించడం.
- సాధారణ ప్రజలలో భద్రతా భావాన్ని కల్పించడం.
- రవాణా నిర్వహణ.
- విపత్తు నిర్వహణ మరియు అత్యవసర పరిస్థితిలో సహాయక పాత్ర పోషించడం.

అతి ముఖ్యమైన వ్యక్తుల (వి.ఐ.పి) భద్రతా బాధ్యత జిల్లా పోలీస్ పరిపాలనపై ఉంటుంది. కనుగొనండి చూద్దాం.



**మీకు తెలుసా?**

**సైబర్ నేరాలు**

సంగణక్ (కంప్యూటర్) మరియు అంతర్జాలం (ఇంటర్నెట్) మాధ్యమాల ద్వారా ఒక వ్యక్తి, సంస్థ మొదలైన వారి సంగణక వ్యవస్థలోనికి చొరబడి సమాచారాన్ని హ్యాక్ చేయడం (దొంగిలించడం), దానిని దుర్వినియోగం చేయడం, వైరస్లను పంపడం, మెయిల్ ద్వారా మోసాలకు పాల్పడడం, బెదిరించడం మరియు డబ్బు అడగడం వంటి కృత్యాలను సైబర్ నేరాలు (సైబర్ క్రైమ్) అని అంటారు.

సైబర్ హెల్ప్ లైన్ ఫోన్ నంబర్ 1930.

## 6.4 జిల్లా న్యాయ పరిపాలన: నిర్మాణం మరియు విధులు

జిల్లా న్యాయమూర్తులు జిల్లా స్థాయిలో ప్రధాన న్యాయాధికారులుగా ఉంటారు. వారు సివిల్ వివాదాలను విచారించునప్పుడు వారిని 'జిల్లా న్యాయమూర్తులు' అని క్రిమినల్ (నేర) వివాదాలను విచారించునప్పుడు 'సెషన్స్ న్యాయమూర్తులు' అని అంటారు.

### 6.4.1 జిల్లా న్యాయాలయం

న్యాయపాలిక లేక న్యాయవ్యవస్థ రాజ్యాంగాన్ని సంరక్షించేదిగా గుర్తింపబడుతుంది. సర్వోన్నత న్యాస్థానం (సుప్రీం కోర్టు) నియంత్రణలో ఉన్నత న్యాయస్థానం (హై కోర్ట్) పని చేస్తుంది. మరియు హై కోర్టు నియంత్రణలో జిల్లా కోర్టు పని చేస్తుంది. హై కోర్టు సలహా మేరకు రాష్ట్రంలోని రాజ్యపాల్ (గవర్నర్) జిల్లా న్యాయామూర్తులను నియమిస్తాడు. జిల్లాలో చట్టానికి సంబంధించిన అన్ని వివాదాలను పరిష్కరించే అధికారం జిల్లా న్యాయాలయానికి ఉంటుంది..



జిల్లా న్యాయాలయం

ప్రతి జిల్లా న్యాయాలయానికి ఒక ప్రధాన న్యాయమూర్తి ఉంటాడు. అతడిని జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి అని అంటారు. జిల్లా న్యాయమూర్తికి అతని పనిలో ఇతర జూనియర్ న్యాయమూర్తులు సహాయం చేస్తారు. జిల్లా న్యాయాలయంలో సివిల్ మరియు క్రిమినల్ వివాదాలు రెండు విచారించబడతాయి.

**జిల్లా మరియు సెషన్స్ న్యాయాలయ ముసాయిదా పట్టిక**

- సివిల్ వివాదాలు (కేసులు)
  - జిల్లా న్యాయమూర్తి
  - అదనపు జిల్లా న్యాయమూర్తి
  - సివిల్ న్యాయమూర్తి వరిష్ఠ స్థాయి
  - సివిల్ న్యాయమూర్తి కనిష్ఠ స్థాయి
- క్రిమినల్ వివాదాలు (కేసులు)
  - సెషన్స్ న్యాయమూర్తి
  - అదనపు సెషన్స్ న్యాయమూర్తి
  - ప్రధాన న్యాయ దండాధికారి న్యాయాలయం
  - మొదటి తరగతి న్యాయ దండాధికారి న్యాయాలయం

### 6.4.2 జిల్లా న్యాయాలయం విధులు

**1. న్యాయాధికారం:** జిల్లా న్యాయాలయం జిల్లా స్థాయిలో సివిల్ వివాదాలు మరియు క్రిమినల్ వివాదాలు విచారిస్తాయి.

- **సివిల్ వివాదాలు:** అ) భూమి మరియు ఇతర ఆస్తుల యాజమాన్య హక్కులకు సంబంధించి స్వాధీనం, ఆక్రమణ మొదలైన వివాదాల వ్యాజ్యాలను విచారించడం. బ) కుటుంబ ఆస్తుల విభజన, వారసత్వ హక్కులు మొదలైన వాటికి సంబంధించిన వ్యాజ్యాలు.

- **క్రిమినల్ వివాదాలు:** 3 సంవత్సరాల కంటే అధికంగా శిక్షపడే క్రిమినల్ కేసులు నిబంధనలతో కూడిన నేరాలన్ని సెషన్స్ కోర్టులో విచారించడతాయి. ఉదాహరణకు, దోపిడి, హత్య మొదలగునవి తీవ్రమైన నేరాలు.

**2. అప్పీలు విచారణ:** జిల్లా న్యాయస్థానం అనేదే జిల్లాలోని అప్పీలు న్యాయస్థానం. దిగువ న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులపై దీనిని 'అప్పీలు న్యాయస్థానం' అని అంటారు. సివిల్ న్యాయమూర్తి (సీనియర్ స్థాయి) మరియు ప్రధాన

న్యాయ దండాధికారి నిర్ణయాలకు వ్యతిరేకంగా ధాఖలు చేసిన అప్పీళ్ల ను విచారించే అధికారం జిల్లా న్యాయస్థానానికి ఉంటుంది.

**3. పరిపాలనా అధికారాలు:** జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానాల పరిధిలోకి వచ్చే న్యాయస్థానాలలో ఉద్యోగుల నియామకం, పదోన్నతి, బదిలీ మరియు క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన చర్యలు తీసుకునే అన్ని అధికారాలు జిల్లా న్యాయస్థానానికి ఉంటుంది.

**జిల్లా స్థాయి ఇతర న్యాయస్థానాలు**

- కుటుంబ న్యాయాలయం
- వినియోగదారుల ఫిర్యాదుల నివారణ
- కార్మిక/పారిశ్రామిక న్యాయాలయం
- బాల న్యాయ మండలి



**తెలుసుకుందామా.**

**న్యాయ సేవల ప్రాధికార సంస్థ అనగానేమి?**

సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించాలనే లక్ష్యంతో 1987లో భారతదేశంలో న్యాయ సేవల ప్రాధికార సంస్థ స్థాపించబడింది. న్యాయ సేవల ప్రాధికార సంస్థ యొ క్క ప్రధాన లక్ష్యం సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలు మరియు సహాయం అందించడం. ఆర్థిక లేదా ఇతర అసమర్థతలో కారణంగా ఏ పౌరుడికీ న్యాయం నిరాకరించబడకూడదనేది ఈ న్యాయ సేవల ప్రాధికార సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటి.



## స్వీయ అధ్యయనం

**ప్ర. 1 నేనెరో చెప్పండి చూద్దాం?**

1. నేను జిల్లా మొదటి పరిపాలనా అధికారిని మరియు విపత్తు నిర్వహణ సమితి అధ్యక్షుడిని.

   ..........................................

2. గ్రామ స్థాయిలో శాంతిని కాపాడటానికి నేను పోలీసులకు సహాయం చేస్తాను.

   ..........................................

3. నేను తాలూకా స్థాయిలో శిస్తు వసూలు చేస్తాను మరియు నన్ను 'తాలూకా దండాధికారి' అని కూడా అంటారు.

   ..........................................

4. జిల్లాలో నేరాలను నివారించడానికి నేను పోలీసు యంత్రాంగానికి నాయకత్వం వహిస్తాను.

   ..........................................

**ప్ర. 2 కింది పరిస్థితులలో మీరు ఏ అధికారిని సంప్రదిస్తారు?**

1. మీ భూమి యొక్క 'సాత్ బారా' ప్రతి కావాలంటే:

   ..........................................

2. మీ ప్రాంతంలో దొంగతనం జరిగి మీరు దానిని నమోదు చేయాలనుకుంటే:

   ..........................................

3. ఇద్దరు వ్యక్తుల మధ్య భూ వివాదాన్ని న్యాయస్థానంలో పరిష్కరించాల్సి వస్తే

   ..........................................

4. 4. ప్రకృతి వైపరీత్యాల (ఉదా. వడగండ్ల వాన) వలన కలిగే పంట నష్టానికి పంచనామా చేయడానికి:

   ..........................................

ప్ర. 3 కింది పట్టికను పూర్తి చేయండి.

| అధికారులు | పనులు |
|---|---|
| జిల్లాధికారి | జిల్లా రెవెన్యూ వసూలు చేయుట మరియు చట్టం-క్రమబద్ధత కాపాడుట. |
| జిల్లా పోలీసు అధీక్షక్ | ........................................ |
| తహసీల్దార్ | ........................................ |
| జిల్లా న్యాయమూర్తి | ........................................ |
| తలారి | ........................................ |

ప్ర. 4 భావనలను స్పష్టం చేయండి.

1. జిల్లాధికారి
2. తహసీల్దార్

ప్ర. 5 'నేను జిల్లాధికారి అయితే.........' అని ఊహించి రాయండి.

భారీ వర్షాల కారణంగా మీ జిల్లా వరదల బారిన పడింది. జిల్లాధికారిగా మీరు ఏ మూడు పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు మరియు ఎందుకు?

**ఉపక్రమం**

1. జిల్లా యంత్రాంగం అమలు చేసే విపత్తు నిర్వహణ వ్యవస్థ గురించి సమాచారం సేకరించి, అత్యవసర సంప్రదింపు నంబర్ల జాబితా తయారు చేయండి.
2. "జిల్లాధికారి మరియు ఇతర శాఖల ప్రముఖులు (ఉదా. విద్య, ఆరోగ్యం) జిల్లా అభివృద్ధి గురించి చర్చిస్తున్నట్లుగా ఒక చిన్న నాటకాన్ని సిద్ధం చేయండి.
3. మీ ప్రాంతంలోని ఏ పరిపాలనా అధికారిదైనా ముఖాముఖి తీసుకోండి.
4. జిల్లాధికారి లేక తహసీల్దార్ కావడానికి ఏ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలో తెలుసుకుని దాని గురించి తరగతిలో చర్చించండి.

***

విద్యార్థులారా, మరింత సమాచారం కోసం ఇది కూడా చదవండి.












**హలో పిల్లలూ!**

ఎవరైనా మిమ్మల్ని అనుచితంగా అనగా మీ శరీరంలో తాకరానిచోట్లను తాకడం వలన మీకు అసౌకర్యంగా అనిపిస్తే మీరు మౌనంగా ఉండకూడదు.

1) మిమ్మల్ని మీరు నిందించుకోవద్దు. తప్పుగా అనుకోవద్దు.

2) మీకు ఎవరి మీద నమ్మకముందో, మాట్లాడుకోడానికి సౌకర్యంగా అనిపిస్తుందో వారికి చెప్పండి.

3) మీరు POCSO e-box ద్వారా జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్‌కు కూడా తెలియజేయవచ్చు.

మీకు ఎవరిదైనా సురక్షితంకాని చెడుస్పర్శ తగిలినప్పుడు మీకు తప్పుగా గందరగోళంగా, నిస్సహాయంగా అనిపించవచ్చు. మీరు 'చెడు' గా అనుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే అది మీ తప్పు కాదు.




ఈ బటన్ నొక్కండి.

POCSO e-box ncpcr@gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

మీరు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారైతే, ఇబ్బంది పడుతుంటే, గందరగోళంగా అనిపిస్తే, వేదింపులకు గురైతే మీ కొరకు లేదా అదే స్థితిలో ఉన్న ఇతర పిల్లల సహాయం కొరకు.....




CHILDLINE (చైల్డ్‌లైన్) 1098–అనునది జాతీయ 24 గంటల ఉచిత/టోల్‌ఫ్రీ అత్యవసర ఫోన్‌సేవ. ఇది ఆపదలో ఉన్న పిల్లలకోసం మహిళ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ మద్దతుతో చైల్డ్‌లైన్ ఫౌండేషన్ ముందంజ వేసి ఏర్పరచిన సేవ.

नए समाज की ओर
Towards a new dawn

**ఉపాధ్యాయ సూచన :** POCSO e-box గురించి, CHILD LINE 1098 గురించి విద్యార్థులకు వివరించండి. ఈ నంబరుకు ఎలా ఫోన్ చేయవచ్చో, ఎందుకొరకు చేయవచ్చో తెల్పండి. పై సందర్భంగా సహాయం కొరకు 1098 నంబరుకు రాత్రి మరియు పగలు ఎప్పుడైనాసరే ఫోన్ చేయవచ్చు అనే విషయాన్ని కూడా తెలియజేయండి.




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

इतिहास व नागरिकशास्त्र इयत्ता सहावी (तेलुगु माध्यम)

₹ 89.00